అదనైనవాఁడు-ఆకొన్నవాఁడు.

అదపద-గజిబిజి, కలవరము.

అదపు-హి. అదబ్ = గద్దింపు, అదలింపు,

అదబగుడిసె-అప్పటి కప్పుడు తయారు చేసికొన్న గుడిసె.

అదమాయించు-అదుము, గదుము.

అదరంట- ఆయువుపట్టు అంటునట్లుగా,

అదరంటు-మర్మస్థానము అంటు.

అదరఁగొట్టు } బెదరించు, అదలించు,
అదరఁజూచు }

అదరక చెదరక-కొంచెమైనను జడియక.

అదరగట్టు-ఓడకు లంగరువేయు.

అదరము-అధరః = క్రిందిపెదవి, పలు కప్పు-ఓష్ఠము.

అదరవేయు } అదరించు, అదలించు, గదుము, గద్దించు.
అదరవైచు }

అదరవ్రేయు-అదరునట్లు కొట్టు.
అదరించు-అదరఁగొట్టు, బెదరించు.
అదరిపడు-ఎగిరిపడు, ఉలికిపడు,మిట్టిపడు.
అదరిపాటు = ఉలికిపాటు, అదిరిపాటు.
అదరు-అడలు, అచురు, బెదురు, వణఁకు, అయువుపట్టు-ఉదరు.
అదరుఁగ్రోవి-అదరులు (నిప్పుకణములు) చిమ్మెడుగొట్టము-తుపాకి.
అదరుఁద్రిక్కు-గొడ్లు ఉల్కిపడు జబ్బు.
అదరుగడ = జంకు, కొంకు.
అదరుగుం(డియ)డె-పిఱికి(గుండె), పంద
అదరుచు-అదరఁగొట్టు,అదరించు, అదర్చు
అదరుటగ్గి-మిణుగుఱులు రాల్చెడు నిప్పు.
అదరులు-నిప్పుకణములు, మిణుగుఱులు.
అదరులువాఱు-బెదరు, మండిపడు.
అదరువు-ఆధార = అండ, ఆసరా.
అదరువు లేకుండు-అండ లేకపోవు.
అదరువేటు / అదరువ్రే(టు)ఁత } అదరునట్లు కొట్టెడు దెబ్బ, వ్రేలెడు బాణ సంచు.
అదలించు-కదలించు, బెదరించు, ఈసడించు, అదలుచు, అదల్చు.
అదలి(ంపు)క-బెదరింపు, అదలుపు, కదలింపు, బెదరు, ఆజ్ఞ.
అదలు-అడలు, కదలు, బెదరు.
అదలుచు-ల్చు = బెదరించు, కదలించు, ఈసడించు, తొలఁగించు, క. అదలిసు.
అదలుపు-ల్పు-కదలింపు, బెదరింపు.
అదవ-అధవః = దిక్కులేనివాఁడు, బక్క, పేద, అధవ = మగఁడులేనిది; అద్దె.

అదవకాఁపురము - ఎత్తుడు కాఁపురము, ఒకరిపై ఆసరాపడెడు బ్రతుకు.
అదవచిక్కు-అప్పుతీర్పక లోకువయగు.
అదవత్రాగుడు-ఒకరు వెలయిచ్చి పోయింపఁగా త్రాగుట, తేరత్రాగుడు.
అదవద-కలఁత, చింత, బడలిక, గజిబిజి, తాఱుమాఱు, చిందరవందర, బడలిక.
అదవద(పడు)పొందు- / అదవదలగు- } చింతిల్లు, కలఁతపడు, చులకనగు, చెల్లాచెదరగు, బడలు. [జీవితము.
అదవబతుకు - పేదరికపు బ్రతుకు, దైన్య
అదవెట్టు - దీనముగా వేడుకొను, శరణు కోరు, మొఱపెట్టు.
అదాటు-గా = హఠాత్ = ఉన్నట్టుండి, అకస్మాత్తుగా, అదాట్టుగా.
అదాల-మాం.వేఱుగా, ప్రత్యేకముగా.
అది-అయ్యది, అద్ది, ఆ, అయది.
అదిగదను-మెచ్చుకొను, లెస్సయను.
అదిగదిగో-అదె, అల్లదె, అదిగో.
అదిగాక-అంతేకాక, ఇంకను, మఱియు.
అదిగా(వు)న-అందువలన, అకారణమున.
అదిగో - గో = దూరమందున్న వస్తువును చూపుట, అద్ది(గొ)గో.
అదిర - ఆశ్చర్యప్రశంసార్థకము, అదిరా, అద్దిర, అద్దిరా, భళిర !
అదిరయ్య / అదిరా } అదిర(రా), అద్దిర(రా),ఆహా, ఔరా, భళిర-ఆశ్చర్యార్థకము.
అదిరిపడు-ఉలికిపడు,ఎగిరిపడు, అదరిపడు
అదిరిపాటు-ఎగిరిపాటు, మిట్టిపాటు.
అదివఱకు-అంతకుపూర్వము.

అదుకకపోవు-పిండి మున్నగునవి హత్తక విరవిరపోవు.
అదుకు-కూర్చు, అంటించు; అంటుకొను, సరిపడు, అతుకుట, అతికినచోటు,
అదుగో-అదిగో, అద్దిగో, అద్దుగో.
అదును-అదను,హదను, తరుణము,
అదుపు-ఆన,నియమింపు.
అదుబిదుకు-దిగులు, వణఁకు, బెదరు.
అదుము-అణఁచు, ఒత్తు, నొక్కు.
అదుముడు-ఒత్తుడు, నొక్కుడు
అదురు-బెదరు, ఉదురు, ఆయువుపట్టు.
అదురుఁగ్రోవి-తుపాకి, అదరుఁగ్రోవి.
అదురుఁద్రిక్కు-మాటిమాటికి అదరిపడెడు గొడ్లజబ్బు-అదరుఁద్రిక్కు.
అదురుకొను-బెదరు, జడియు.
అదురుగడ-జంకు, కొంకు.
అదురుగుండియ-డె=అదరుగుండె.
అదురుచు - ర్చు = బెదరించు, అదరించు,
అదురువేటు-చూ. అదరువేటు.
అదువ - అధ్రువమ్ - తిరముకానిది, అద్దె అద్దువ, దిక్కులేనిది, అధవ = నాథుఁడు లేనిది-అదవ.
అదువకాఁపు-అద్దెకాఁపు, కౌలుదారు.
అదువకాఁపురము-అద్దెకాఁపురము.
అదువుకాఁపు-కౌలుకారు.
అదె-దే = అదియే, అదిగో, అల్లదె-దే.
అదేమో-మో = ఎందులకో ?
అదేమొ(మో)కాని-ఏకారణముననో ?
అద్దంతరపుసిరి - మధ్యకాలమున వచ్చిన సంపద, నడుమంతరపు సిరి

అద్ద-అర్ధ = సగము, మట్టు, అరసోల.
అద్దంతరము-మధ్యకాలపుది.
అద్దకము - బట్టలకు రంగురంగుల పూలు లతలు అద్దుట-రంగు అద్దిన వల్వ.
అద్దగడియ-అర్ధఘటిక-పంద్రెండు నిముషముల కాలము
అద్దగోడ = చూ. అడ్డగోడ.
అద్దడి-కష్టసాధ్యత, లేడిమి, ఎద్దడి
అద్దపావు - నౌటాకు - సేరులో ఎనిమిదవ పంతు, అరసోల.
అద్దపునీడ - అద్దమునందలి రూపమువలె తిరముకానిది, అస్థిరమైనది.
అద్దమడి-కొంతభాగము మాత్రము సేద్యమున కనువగు నేల.
అద్దమణుఁగు-నాల్గువీసెలు.
అద్దమరాతిరి } - అర్ధరాత్రమ్ = నడురేయి, నిశీథము.
అద్దమరె(రే)యి }
అద్దము-అబ్దమ్ = మొగము చూచుకొను గాజుబిల్ల-అర్ధమ్ = సంగోరు-అద్ద.
అద్దముపట్టు-విష్ణుదేవునకు నిత్యము అద్దము చూపునట్టి యొకసేవ.
అద్దరి-ఆవలిదరి ఆదరి, అక్కడ.
అద్దరూపాయి-ఏబది నయాపైసలు.
అద్దలవాడ-ఉప్పుచేయుట కారంభము.
అద్దలో గిద్దవేయు-చులకనగు, సామాన్యమగు.
అద్దవద్దుపాలు-బాగుగాఇగురఁగాచినపాలు.
అద్దళించు-పిసుకు, మెసపు
అద్ది-అది, అయ్యప్, ఆయుది; బాడుగ.
అద్దించు-అంచనావేయించు, రంగువేయించు, ఇంకించు, ముంచు.

అద్దసేరు-తవ్వ, రెండు సోలలు,
అద్దికము-అధ్యక్షః = కావలి, పారా, ఇల్లడ.
అద్దికొను-అత్తుకొను, హత్తుకొను.
అద్దిగో-అదిగో, అద్దుగో. [అద్దిరన్న.
అద్దిటి-య్య = ఆహా, బళిరే, అద్దిర, అద్దిరా,
అద్దియ-బాడుగ, ఇల్లరి, రూ. అద్దె, అద్ది
అద్దిర-అద్దిరా, అదిర-రా, ఔరా!
అద్దిరన్న-బళిరే, సెబాసు, ఆహా!
అద్దిరపాటు - అబ్బురపాటు, ఏమరిపాటు,
అద్దిర(మ్మ)య్య-ఆశ్చర్యార్థకము - ఆహా,
సెబాసు-అద్దిరా. [ప్రశంసార్థకము
అద్దిరా-అద్దిర, అదిరా, ఔరా! ఆశ్చర్య
అద్దు-అదుము, ఒత్తు, తాఁకించు, ముంచు,
రంగువేయు, పూయు, తోఁచు.
అద్దుకాగితము-అద్దుటచే సిరాను పీల్చునట్టి
కాగితము.
అద్దుకొను-అదుము, తాఁకించు.
అద్దువ-అధ్రువమ్-తిరము కానిది-అదువ.
అద్దె-అద్దియ, కిరాయి, బాడుగ.
అద్దెకాఁపు-కౌలుదారు, అదువకాఁపు.
అద్దెబ-ఆహా!, ఔరా!, సెబాసు!, అద్దిరయ్యా!
అద్రుచు-అదు(ఱుమ)ర్చు, చలించు.
అద్రువ-చలింపఁగా, [కము, అనఁగా
అన-అన్న, చిగురు. ఆనకట్ట; పూజ్యార్థ
అనంతముడులు } నాగుపోఁగులు - సర్పా
అనంతునిగంట్లు } కృతిగల చెవిపోఁగులు.
అనఁగ-(గా) = అనిన పిదప, అనవుడు,
నావుడు, రూ. నాఁగన్, నాన్.
అనఁగిపెనఁగు-కలసి మెలసి యుండు,
అనఁగు-కలియు, కూడుకొను, తగులు.

అనఁటి-అరఁటి, అనంటి +, అఁటి +.
అనఁబట్టు-అనఁదగు, చెప్పఁదగు.
అనక-చెప్పక, పలుకక, ఎంచక.
అనకట్ట-ఆడ్డకట్ట, రూ. ఆనకట్ట, అణకట్ట.
అనకువ-ఆలకువ, అలసట, అలుపు.
అనగట్టు-ఆనకట్ట, అడ్డకట్ట, ఆనకట్ట.
అనచిపుచ్చు-అంపించు, అనిచిపుచ్చు.
అనద-అనాథ = నాథుఁడులేని(ది)వాఁడు.
అనదతనము-దిక్కులేమి, దీనత.
అనన్నాస-అనాస-పార్వతికము +
అనపచిక్కుడు-ఫలిక, ఒకపప్పు దినుసు.
అనయము-ఎల్లప్పుడు, మఱిమఱి, ఎన్నడు.
అనరాదుగాక-అనకూడదుకానీ.
అనరు-అదరు, సంకటము, సుస్తి.
అనరులు-కిటుకు, కీలు, గుట్టు.
అనలుఁగొనలు-ఎచ్చుమెత్తఁదనము.
అనలుఁగొనలుపాఱు-విస్తరిల్లు, పెరుఁగు.
అనవటీలు-ల్లు = ఉడికీచల్లారు, ఉమ్మగిలు.
అనవలసియను-మాటవరుసకు పల్కు.
అనవుడు-అనఁగా, రూ. అనుడు. నావుడు.
అనాక-అనక, పలుకక, ఎంచక.
అనా(గ)న్-అనఁగా, అనునట్లుగా.
అనామతు-నమ్మికపై అరువు నిచ్చుట.
అనారిలు-తోఁచు-గుర్తుకువచ్చు.
అనాస-అనన్నాస, మొగలిపనస +
అని-సేన. పోరు, అల్లిక మొదలు, చెప్పి,
అన్ని, ఒకానొక ఊఁతపదము.
అనికి-అల్లిక; కాఁగు-గాబు, బాన.
అనిగొను-పోరు, పోట్లాడు.
అనిచిపుచ్చు-అనుపు, అంపించు.

అనినన్-అనఁగా, అనినచో.
అనినది-అన్నది, పల్కినది.
అనినాఁడు-అన్నాఁడు, పల్కినాఁడు.
అనిపించు-పల్కించు, పంపించు, తోఁచు.
అనిపించుకొను - అనునట్లు చేసికొను, పెలవు తీసికొను, మాటపడు.
అనిఁబడ్డనెఱబంటులరుగుత్రోవ-సూర్యుఁడు
అనియెన్-అనెను, పలికెను
అను-అనిచెప్పు, పలుకు, చదువు, పాడు, అడుగు, అనితలఁచు, తిట్టు, అనెడు.
అనుగలించు-ఇష్టపడు, కోరు.
అనుఁగు-ఇమ్ము, మొదటి, చక్కని, నేస్త (కాఁడు) కత్తె.
అనుఁగుఁగత్తియ-త్తె = చెలికత్తె-సఖి
అనుఁగుఁదనము-చెలిమి, నేస్తము
అనుఁగుకాఁడు-చెలికాఁడు, సకుఁడు.
అనుఁగుతోడు-తోఁబుట్టువు, తమ్ముఁడు.
అనుకణఁకు-జల్లువలె పడు, పైపై పడు
అనుకనుకగు-జవజవలాడు,
అనుకు-కొంచెముపలుచని, మెత్తని, అందుబాటులోనున్న. రూ. అంకు.
అనుకొను-తలఁచు, ఊహించు.
అనుగలము-(అనుకూల) = సాయము, సాటి, ఇమ్ము, ఆప్తుఁడు, అధీనుఁడు.
అనుగలించు-కోరు, ఇచ్చగించు
అనుగుతప్పెట-గ్రంథితగరము.
అనుగులము = చూ. రూ. అనుగలము.
అనుచు-సాగనంపు, అన్చు, అంచు.
అనుట-అంట, పల్కుట, పాడుట.
అనుడు-అనేవఱకు, అనవుడు, అనఁగా.
అనుపరి-పన్నుతీసికొను ఉద్యోగి-సుంకరి.
అనుపల్లవి-పల్లవికిఁ బిమ్మటపాడు పాట.
అనుపసూడి-గుండుసూది, చిన్నసూది.
అనుపు-కావలి, సుంకము; వీడ్కొలుపు, రూ. అన్పు, అంపు.
అనుపుపఱచు-బలపఱచు.
అనుపుపెట్టు-తోడుపంపు [కుక్క.
అనుమంతిగాఁడు - హనుమాన్ = వేఁట
అనుమ (ఁడు) - హనుమ (ంతుఁడు)
అనుమగొండలు-1000టిలోనొకతెలికశాఖ
అనుము-అన్ము, ఒప్పు, ఒక పప్పుదినుసు.
అనుముమినుములేకుండు-మౌనముతాల్చు.
అనుములు-ఒక దినుసు కాయధాన్యము.
అనువందు-అనువొందు, ఒప్పు, తగు.
అనువగు-లోఁబడు, వీలుపడు.
అనువరి-నెరవరి, నేర్పరి, ఉపాయశాలి.
అనువారు-అనువందు, వీలుపడు, తగు.
అనువు-ఇమ్ము, ఒప్పు, నేర్పు, వీలు.
అనువుకాఁడు-అనువరి, నేర్పరి.
అనువుకొను-అనుకూలించు, తగు.
అనువుకొలుపు - ల్పు } అనుకూలపఱచు,
అనువుచేయు } అయత్తపఱచు.
అనువుదప్పు-వీలుచెడు, పసచెడు.
అనువుపడు-వీలుపడు, నెఱవేఱు.
అనువుపఱచు-పొందుపఱచు.
అనువుసేయు-వీలుచేయు, నెఱవేర్చు.
అనువొందు } ఒప్పు, వీలగు, రూ.
అనువొప్పు } అనువందు.

అనుసరి-చూ. అనుపరి, సుంకరి.

అనుసు-లోహపు(పొన్ను)కట్టు, తొడుగు.

అన్చు-పుచ్చు, సాగనంపు-రూ. అంచు.

అన్నన్-అనఁగా, అనిన, అనేవఱకు.

అన్న-తండ్రి, రూ అన్నయ, అన.

అన్నగళమాట-కటికవారలమాట.

అన్నగ(ళ)ళి
అన్నగార్లు
అన్నగున } అన్నగారు, కంచుకి, కొజ్జా, కటికవాఁడు, దూబ. పంద, అంతఃపురకావలి

అన్నట్లు-స్మృతికిఁదెచ్చుకొనుట, అనినట్లు.

అన్నఁడు-అనాఁడు, ఆరోజున.

అన్నన్న(న్నా) - ఔరా, అన్నా, అహా.

అన్నబేది-కాసీసమను మందుదినుసు.

అన్నయ్య-పెద్దన్న, అగ్రజుఁడు.

అన్నా-అహా! ఔరా! అన్నన్నా!

అన్నాదమ్ములు-అన్నయు తమ్ముఁడును.

అన్ని-అన్నియు, అల్లిక మొదలు.

అన్నింటితిండి(కాఁడు)పోతు
అన్నిఁదినువాఁడు } అన్నింటిని దినువాఁడు

అగ్ని, సర్వభక్షకుఁడు.

అన్నియము - (అన్యాయ) = కళంకము, దోషము. రూ. అన్నెము. [నుండు.

అన్నియుండు - లోటులేకుండు, నిండుగా

అన్ను-మ త్తిల్లు, మైమఱపు, సొగసు, ఇంతి.

అన్నుకొను-మత్తుకొను, కలిసికొను.

అన్నుకొలుపు-చొక్కించు, మైమఱపించు.

అన్నుపన్ను-పన్ను మొదలగునవి.

అన్నువ-ఆఁడుది; చక్కని, చిన్న, అలకన.

అన్నువు-మైమఱపు. సొమ్ము. స్త్రీ, అన్ను.

అన్నెకాఁడు-చాడీలమారి, టక్కరి.

అన్నెకారి-చెఱుచునది, చాడీలమారి.

అన్నెక్కు-మత్తెక్కు, మత్తుగొను.

అన్నెము-అన్యాయ = పాపము, పరాయి.

అన్పు-రూ. అనుపు, అంపు, అంచు.

అన్ము-అనుము, ఒప్పు, ఒక పప్పుదినుసు.

అప-(అంబ)-అప్ప, తండ్రి, తల్లి, అక్క.

అపక-అగప, అబకి.

అపదూఱు-కానిమాట, అపనింద.

అపన(మ్మిక)మ్మకము-అవిశ్వాసము.

అపనెపము-కానిమాట, అపనింద.

అపరంజి-మేలిమిబంగారము.

అపరాతిరి-నడురేయి-అర్ధరాత్రము.

అపరాలు-పప్పుదినుసులు, కాయధాన్యాలు.

అపిని-పేరాస-అత్యాశ.

అపినిగొట్టు-తిండిపోతు, తిఠి.

అపుడు-ఆవేళ, అప్పుడు, అప్డు, ఆప్రొద్దు-

అపురూపము-అపురూప = అరుదు, వింత.

అపూటము-పూర్తిగా, అన్నిరీతుల.

అపోసానము = అపోశనము.

అపోహపడు-భ్రమపడు. భ్రాంతిచెందు.

అపోహపుచ్చు-చెడఁగొట్టు, భ్రమపెట్టు.

అప్డు-అపుడు, అప్పుడు, ఆప్రొద్దు.

అప్ప = అప! అహా! ఆశ్చర్యార్థకము.

అప్పఁజెప్పు-అధీనములో నుంచు.

అప్పఁడు - (అంబః) తండ్రి, స్వామి, దేవుఁడు.

అప్పగించు-అర్పించు, ఒప్పగించు.

అప్పగింత = ఒప్పగింత, అర్పణము.

అప్పచి(చ్చి)-అపూప = అప్పము, ఒకానొక బాలక్రీడ.

అప్పచ్చిలు-ఒకబాలక్రీడ, అప్పము, అట్టు.

అప్పటప్పటికి-అప్పుడప్పుడు.
అప్పటము-కల్తీలేనిది, అచ్చము.
అప్పటి-ఆనాఁటి, మరల మరల.
అప్పటికి-ఆసమయమునకు, ఆవేళకు
అప్పటిది-ఆకాలమునకు సంబంధించినది.
అప్పటివాఁడు - ఆకాలమునకు సంబంధించినవాఁడు. [శము
అప్పడము-అర్పట = పర్పటము, అప్ప
అప్పడాలకఱ్ఱ-లట్టణిగ, లట్టెనిగ
అప్ప(ణ)న-అర్పణ = కానుక, అనుమతి,
అప్పనగొను-కానుక (అనుమతి) గొను.
అప్పనచేయు-అర్పించు = అప్పగించు
అప్పనమగు-కానుకగానిచ్చు. అర్పించు,
అప్పనము-అర్పణ కానుక, అప్పగింత.
అప్పనముగొను-పన్ను తీసికొను.
అప్పనముచే(సే)యు-అర్పించు, ఇచ్చు.
అప్పనసేయు-అప్పనచేయు, అర్పించు.
అప్పప(ళ)ళ్లు-అప్పాలపళ్లు, అప్పాలు.
అప్పప్ప ఆశ్చర్యప్రశంసార్థకము.
అప్పము-అపూపః = అప్పచ్చి, అట్టు.
అప్పల(శ)ము-అప్పడము, చలపు, వడి.
అప్పలు - అప్పాలు-గుడాపూపము.
అప్పళములు-పిల్లల ఒకఆట.
అప్పళించు-అంటు, అద్దు, కొట్టు, తట్టు, తుడుచు, పూను, మూయు, చఱచు.
అప్పళింత-ఆస్ఫాలనమ్ = చఱపు
అప్పసము - అభ్యాస = అలవాటు, చిన్న కాలువ, ఎల్లప్పుడు ఎడతెగక నీరు వ్యాపించునది.
అప్పా-అప్ప, అప్పప్ప, ఆహా! ఆశ్చర్య వాత్సల్యయుక్త సంబోధనార్థకము.
అప్పాట-అప్పుడు, ఆతఱి, రూ, ఆపాట.
అప్పించు-అప్పగించు-అర్పించు
అప్పు-అచ్చుదల, ఋణము, రవడి.
అప్పుడు-అపుడు, అప్డు, ఆప్రొద్దు.
అప్పుడేనిగుఱ్ఱాలు - వానవెలిసిన పిదప గుంపులుగా గన్పడు ఎఱ్ఱ పురుగులు.
అప్పుతాత-ఆకసము, ఉప్పరము.
అప్పుపెట్టు-అప్పిచ్చు.
అప్పుపొడుచు-అప్పుచేయు.
అప్పుల(కాఁపు)పోతు - అప్పు తీసికొన్నవాఁడు-అరువరి
అప్పులముంచు-అప్పులపాలుచేయు.
అప్పులవాఁడు-అప్పు ఇచ్చువాఁడు.
అప్పువడు-బాకీపడు, ఋణపడు,
అప్పుసప్పులు-అప్పులు, బాకీలు
అఫరాతఫరీ-తాఱుమాఱు, తేడా.
అబందర-అబంధుర = తాఱుమాఱైనది. అందము చెడినది, తెలియనివాఁడు.
అబందరమగు పరుసతప్పు.
అబిక-అభ్రికా = కొయ్యగుద్దలి, పెంకాయ చిప్పగరిఁటె-అగప.
అబాసి-ఆభాసి = తుంటరి, తులువ.
అబాసు-ఆభాస = అల్లరి, హేళన, అభాసు.
అబాసుచేయు-చెఱచు, గేలిచేయు.
అబిందరగు-క్రమముచెడు.
అబిసీ-(గుఱ్ఱపు)రౌతు. రూ, హబిసీ.
అబిసీలు-గాలి సికారు, వ్యాహ్యాళి.
అబేసుచేయు-తెరచాప పైకెత్తు.
అబ్బ-(డు-ఆర్య. అయ్య. అప్ప - అబ్బా.
అబ్బకా(గా)ఁడు-అభాగ్యుఁడు, వెంగలి.

అబ్బగించు-ఓర్చు, తాళు, సహించు.
అబ్బనెంచు-తిట్టు. దూఱు.
అబ్బపేరుఱేఁడు-జనకరాజు.
అబ్బబ్బ-తండ్రితండ్రి, తాత, అబ్బబ్బా.
అబ్బబ్బా-ఆశ్చర్యసంతాపసూచకము.
అబ్బరము-అపారమ్-అమితము, ఎక్కువ
అబ్బాటు-ఉక్కు, కాక, వెంటనే-డబ్బాటు.
అబ్బాయను-వెతనొందు, వగచు.
అబ్బాయి-అంబిక- అబ్బిగాఁడు, కొడుకు.
అబ్బాలాడు-తొట్రుపడు, తడఁబడు.
అబ్బిగాఁడు-అబ్బాయి, కొడుకు, కొద్దివాఁడు
అబ్బు-దక్కు, దొరకు, అలవడు
అబ్బుకొను-చుట్టుకొను, దక్కించుకొను.
అబ్బురపడు-వింతపడు. రూ. అబ్రపడు.
అబ్బురపాటు-వింత - రూ. అబ్రపాటు.
అబ్బురము-(అపూర్వమ్)వింత. అబ్రము.
అబ్బెంద-ఒకవినుసు చెట్టు.
అబ్బె-అనాదరము, విషేధము, అభావము సూచించుమాట. రూ. అబ్బే.
అబ్బెగాలు- బిడ్డలు ప్రాఁకుచు వంపుగాఁ బెట్టిన కాలు. [సమ్ము.
అబ్బెసము-అభ్యాసః = అలవాటు, అప్పు
అబ్బే = చూ. అబ్బె.
అబ్బో = అనాదరాశ్చర్యప్రశంసార్థకము
అబ్బోయను-అచ్చెరువందు.
అబ్రపడు-వింతపడు, నివ్వెఱపడు.
అబ్రము = అబ్బురము, వింత, అపూర్వము
అభాండము-వా. అపనింద.
అభా(సము)సు-చెఱుపు, రసభంగము
అభిని-అహిఫేనమ్-నల్లమందు.

అమంజి-అమిజి-వెట్టిచాకిరి.
అమ-అంబ = తల్లి, పూజ్యస్త్రీ. రూ. అమ్మ
అమడ-జంట, జత. [లను వడ్లు.
అమడలు-(యమలః) = కవలు; దూపరు
అమదు-అమృత = నైవేద్యము- అముదు.
అమయు-ఉపయోగించు, సిద్ధమగు.
అమరకము-భూమిని కౌలుకిచ్చుట, మక్తా.
అమరకమిచ్చు-భూమిని కౌలుకిచ్చు.
అమరగాఁడు-రాజసేవకుఁడు, బంటు.
అమరనాయఁకరము - యుద్ధకాలమున సాయపడుట కిచ్చిన గ్రామములమీఁది దొరతనము. [నేలువాఁడు.
అమరనాయఁకుఁడు-అమరపు గ్రామముల
అమరము - పాళెగాండ్రకు రాజిచ్చు గ్రామము, భూమి, మాన్యము మొ॥
అమరారు-ఒప్పు, తగు
అమరించు-అమరుచు, ఏర్పఱచు.
అమరిక-ఒద్దిక, కుదిరిక, పొందిక.
అమరు-ఒప్పు, చేకుఱు, పూను.
అమరుచు-(ర్చు) = అమరఁజేయు.
అమరుట-అల(రా)రుట. అరుట.
అమరువాఁడు-అందకాఁడు, ఎమ్మెకాఁడు.
అమలగు-నిర్ణయము అలవాటులో పెట్టు.
అమలు-ఆచరణము, అలవాటు, దొరతనము
అమలుచేయు-ఆచరణలో పెట్టు.
అమలుదారు-పన్ను వసూలుచేయు అధికారి
అమలుపెట్టు-ఆచరణలో పెట్టు.
అమవస-అమావాస్య-అమాస.
అమాంతగాఁడు-చిల్లరబేరగాఁడు.
అమాంతము-చిల్లరబేరము, అరాత్తు.

అమాంబాపతు-మొత్తము, హమాంబాపతు
అమానత్తు-అనామత్తు, వశము.
అమావి-ప్రభువుల విచారణ కలది.
అమానుదస్తా-చిన్నలోహపురోలు. రోఁకలి
అమారతు-ప్రభుత్వ కార్యాలయము.
అమారు-ఓడలంగరుమోకు, సిద్ధము.
అమాస-అమావాస్య, అమవస, కృష్ణపక్ష మందలి కడపటిదినము-కుహూవు.
అమిజి-ఽమంజి, వెట్టి, కూలిలేమి.
అమీ(నా)ను-తీర్పు లమలుజరుపువాఁడు,
అమీరు-ధనికుఁడు, రాజు, పాదుసా.
అముదు-చూ. రూ. అమదు.
అముదుపడి-నైవేద్యపుటన్నము.
అములు-విచారము, దొంగతనము.
అమేషా- ఎల్లప్పుడు. రూ. హమేషా.
అమ్మ-అంబ = పూజ్యస్త్రీ,తల్లి (ఓమునది) ఔరా, అహా, పురుష నామాంత్యపదము-తాతమ్మ, పాదమ్మ
అమ్మంగ(గా)రు- అమ్మగారు. పూజ్యస్త్రీ.
అమ్మకచెల్ల = అమ్మచెల్ల ! ఔరా !
అమ్మకము-అమ్ముట, అమ్మగావచ్చినసొత్తు
అమ్మక్క-అమ్మచెల్ల, అమ్మరో, ఔరా!
అమ్మక్కరో-రో = ఔరా, అమ్మచెల్ల !
అమ్మక్కలు-అమ్మలక్కలు,
అమ్మగారు-తల్లి, దేవత, రాణి, అమ్మవారు
అమ్మగుడి-అమ్మవారిగుడి, గ్రామదేవతాలయము,
అమ్మచెల్ల-అమ్మకచెల్ల, అమ్మరో !
అమ్మజియ్య-అమ్మవారు, దేవునిభార్య.
అమ్మడుగులు- అమ్మవారి పాదాకృతిగల స్త్రీల మెడనగ.

అమ్మణ్ణి-తల్లి, అమ్మల్ల (వగ)
అమ్మతల్లి -అమ్మవారు. మశూచి.
అమ్మనబోంట్లు - దొంగతొత్తులు. ఒక దినుసు బాలికాక్రీడ, [కాయ(లాట)లు.
అమ్మన(ము)లు-గవ్వ (లాట) లు. గచ్చ
అమ్మనేఁజెల్ల-అమ్మకచెల్ల !
అమ్మమ్మ-అవ్వ, తల్లితల్లి; ఔరా! అహా!
అమ్మయ్య- అలసినపుడును మనశ్శాంతి కల్గినపుడును వాడెడు పదము.
అమ్మయ్యో-భయసూచకపదము
అమ్మరో-రో = అమ్మచెల్ల ! అహా !, అమ్మను పిలుచుట
అమ్మలక్కలు-అమ్మ అక్క అని పిలుచుకొనెడి ఇరుగుపొరుగు స్త్రీలు.
అమ్మల్ల-అమ్మణ్ణి.
అమ్మవారు-మారి మశూచి మున్నగు రోగముల యధిష్ఠాన దేవత, పూజ్య స్త్రీ, బ్రాహ్మణ స్త్రీ, అమ్మగారు.
అమ్మాయి-ఆఁడుపిల్ల, కూఁతురు, అమ్మి.
అమ్మాళు-అమ్మాయి, పాప, పిల్ల.
అమ్మి-అమ్మాయి, పెండ్లాము, పామరస్త్రీ.
అమ్మించు-అమ్మఁజేయు.
అమ్మిక-అంబిక-జగదంబ, పార్వతి.
అమ్ము-వెలకిచ్చు, బాణము. రూ. అంబు.
అమ్ముకొను-వెలకిచ్చు, అమ్ముడుపెట్టు.
అమ్ముడగు-అమ్ముడుపోవు.
అమ్ముడు-అమ్మకము, అమ్ముట.
అమ్ముడుకడము- పెండ్లి కూఁతురు అత్తవారింటికేగు, అమ్ముడగు.
అమ్ముడుపడు-అమ్ముడగు.

అమ్ముడుపెట్టు-వెలకిచ్చు, అమ్ము.
అమ్ముడుపోవు-అమ్ముడగు, లోఁబడు.
అమ్ముడువాణిగెలు-ఒకజాతి వడ్లు.
అమ్ములు-వీఁపువందలి గోఁటినొక్కులు.
అమ్ములపొది-అంబులపొది, ఇషుధి.
అమ్మువేటునేల-బాణము పోవునంత మేర.
అమ్మెయి-ఆరీతి, ఆమేను.
అమ్మొత్తు-అదుముడు, ఒత్తుడు.
అయ-అర్య = పూజ్యుఁడు, అప్ప, అబ్బ.
అమ్మో-హంహో = అమ్మయ్యో!
అయగాండ్రు-పూజ్యులు-అయ్యగాండ్రు.
అయగా(వా)రు-పంతులు - చదువులయ్య.
అయయొ(యో)-అయ్యొ(య్యో).
అయ(యా)రె-రే = అయ్య(య్యా)రె(రే)
అయాలతు-ప్రభుత్వము, దొరతనము.
అయి-అగు ధాతుత్వార్థకము-ఐ.
అయిగాండ్లు-(శా)గ్రామాధికారులు, సేవకులు
అయితి-అలవి, కొలఁది, శక్యము-ఐతి.
అయితే-అట్లయినచో-ఐతే.
అయిదన్-వెంబడి, వెంట, వెనుక, ఐద.
అయిదగలవారు-తోడు-ఉండువారు.
అయిదవది-పంచమము, ఐదవది.
అయిదవెట్టు-వెంబడిచను, వెన్కకేగు.
అయిదు-ఏను, చొవంచ. రూ. ఐదు.
అయిదుకైదువులజంత-మన్మథుఁడు.
అయిదుగురు-అయిదుమంది-ఏగురు.
అయిదు(తెగల)తూపులజోదు-మన్మథుఁడు.
అయిదుదాయులు = ఐద్దాయులు.
అయిదువది(గావించు)సేయు - మ్రొక్కు-నటకు, వెనుదీయు, ఓడు.

అయిదుమైదినుసులు - పంచేంద్రియములు.
అయిదు మోములవేల్పు-శివుడు.
అయిదువ - మంగళసూత్రము, పసుపు, కుంకుమ, గాజులు, చెవ్వాకు అను అయిదు అలంకారములు కల యాఁడుది-పుణ్యస్త్రీ.
అయిదువతనము-సౌభాగ్యము.
అయిదువత్రాడు-మంగళసూత్రము. తాళి.
అయిదువరాలు-మగనాలు, పునిస్త్రీ.
అయినన్-అయినచో, ఏని, రూ. ఐనన్.
అయినట్టి-అయినటువంటి ఐనట్టి.
అయినవాఁడు-చుట్టము, చెలికాఁడు.
అయినింటివాఁడు-గొప్పయింటివాఁడు.
అయినిల్లు-నట్టిల్లు, మంచికుటుంబము.
అయిపు-జాడ, తప్పు, నేరము, రూ. ఐపు.
అయిపోవు-ముగియు, చెల్లు, వెచ్చమగు.
అయిమాయిషి-అజిమాయిషి, అంచనా.
అయిమూల-రెండుదిశల నడిమిదిక్కు.
అయియు-అయినను-అయ్యు, ఐయు.
అయిర-ఆపిరి, కంటికలఁక, తిన్నన.
అయిరకొను-చక్కనగు, పెంపెక్కు.
అయిరగట్టు-నాఁగలియొక్క పనిముట్టు.
అయిరగు-కండ్లయందు పుండగు-ఐరేగు.
అయిరానపడు-ఆయాసపడు, హైరానపడు.
అయిరానిరూకలు-పెండ్లిరూకలు.
అయిరేని(కుండలు)-(అరివేణి)ఐచ్చెనపని చేసిన పెండ్లికుండలు-పూజెగులు.
అయిలారము-ఒకమందువేరు, ఐలారము.
అయివచ్చు-అచ్చివచ్చు, కలిసివచ్చు.
అయివ(వే)జు-రాఁబడి, పెట్టుబడి, బదులు.
అయొ-యో = అయ్యో! ఎంతకష్టము!

అయ్య-అర్య = అయ, తండ్రి, పూజ్యుఁడు, మానవుఁడు. స్త్రీనామాంత్యపదము-ఉదా-నాగ(మ్మ)య్య.
అయ్యం (గ) గారు - పూజ్యుఁడు - అయ్య గారు, వైష్ణవబ్రాహ్మణ నామాంత్యమున చేర్చు పదము.
అయ్యగాండ్రు-అయగాండ్రు.
అయ్యగారు-అయగా(వా)రు, బాబుగారు.
అయ్యజియ్యలుపెట్టు-మర్యాదచూపు.
అయ్యది-ఆయది, అది, అద్ది.
అయ్యదె-అల్లదె, అదె, రూ. అయ్యదియ.
అయ్యనులు-దేవాలయసేవకులు.
అయ్యమ్మ-నాయనమ్మ, తండ్రితల్లి.
అయ్యయి-అయ్యాయి, ఆయాయి, అయ్యై.
అయ్యయొ(యో), అయ్యయ్యొ(య్యో) - అకటా! అయ్యో! ఎంతకష్టము!
అయ్యరు-అయ్య. దక్షిణదేశపు స్మార్త బ్రాహ్మణుల నామాంత్యపదము
అయ్యరె(రే)-ఔరా!, ఎంతకష్టము!, మెప్పు.
అయ్యలు-అకటా! అయ్యో! ఔరా!
అయ్యల్ల-తండ్రి, కోమటి.
అయ్యవారు-దేవాలయ పరిచారకులు.
అయ్యవార్లు-అయ్యంగారు, పూజ్యులు.
అయ్యాయి-ఆయాయి, అయ్యై.
అయ్యారె-రే-ఔరా! అకటా!-అయ్యరె(రే)
అయ్యున్-అయియున్, అయినప్పటికి.
అయ్యెడన్-ఆయెడ, అక్కడ, అడ.
అయ్యెడిని(డును), అయ్యెడమ - అగును, అగుఁగాక, ఆశీరర్థకము.
అయ్యెని-అయ్యెడిని-అగును.
అయ్యై-అయ్యై, ఆయాయి, అయ్యాయి.
అయ్యొ(య్యో) = అయ్యో! ఎంతకష్టము!
అర - అర్థ = సగము. శంక, గది, అఱ
అరంగు-అరఁగు, తిన్నె, అరుఁగు.
అరంజోతి-అరుంధతి = వసిష్ఠపత్ని.
అరఁగఁదీయు-నాపిడిచేయు.
అరఁగు-అరంగు, అరుఁగు, తిన్నె, వేదిక.
అరఁటి-అరంటి, అనఁటి, అంటిచెట్టు.
అరక-అఱక, నాఁగలి, మడక, మూఁపు.
అరకగిత్త-దుక్కిఎద్దు.
అరకట(ము)-కంటియొక్క పార్శ్వము.
అరకటి-అర్ధకట-నితంబపార్శ్వము.
అరకన్ను-సగము మూసిన కన్ను.
అరకము-అజీర్తి, అన్నమఱుగని జబ్బు.
అరకాఁడు-సేద్యకాఁడు, రైతు, కర్షకుఁడు.
అరకాని-ఏగాని, అరకాను.
అరకాల నేలరాచు-నాశనముచేయు.
అరకాలు-నట్టడుగు, క్రిందియడుగు.
అరకుత్తుక-సగము గొంతుక.
అరకూఁక-కూఁతవేటునేలలో సగము.
అరక్రొన్నెలతూఁపు-అర్ధచంద్రాకృతిబాణము
అరఖు-ద్రవరూపముగల మందు-అర్కు.
అరగడము-వయసుచెల్లిన ముదుసలి.
అరగడి-పొట్టిగోడ, అద్దగోడ.
అరగడియ-అర్ధఘటిక. 12 ని॥ కాలము.
అరగన్ను-సగముమూసిన కన్ను.
అరగలి-జంకు, పెడమొగము
అరగలిగొను-కొంకు, జంకు సందేహించు
అరగాణి-చెఱువులో పరదపాటెడుచోటు.
అరగూఁడు-గోడయందమర్చిన గూఁడు.

అరగొను-అరగలిగొను.
అరగొరలాడు-అస్పష్టముగాఁజేయు.
అరచట్ట-చొక్కాయ,పావడ.
అరచె(చే)యి-లోఁజేయి, అఱచేయి.
అరచావు-సొమ్మ, సొలపు, మూర్ఛ.
అరజుట్టు-ఒక పందెపు కోడిపుంజు.
అరడ-చిన్నతెప్ప, పూన బొగడ.
అరడా - కత్తియొఱయొక్క మూతికట్టు, వెండిపల్లకి బొంగునకు వేసెడి అడ్డ, మంచపు టలంకారము-అఱడా.
అరణమిచ్చు-వధూవరులకు కాన్కలిచ్చు.
అరణము-హరణ=సారె, కానుక.
అరతన్-సమీపమున-అఱతన్.
అరతా(బ-యి)వు-అరితావు కాగితము.
అరతులము-తులములో సగము.
అరదండాలు-సంకెలలు, అడ్డగడియలు.
అరదట్లు-నీరు చాలని బెట్టసమయము.
అరదపురూపురిక్క-రోహిణి*, 5 నక్షత్రముల గుంపు.
అరదము-రథ=తేరు, బండి-శకటము
అరదాసు-(శాసన) వినతిపత్రము.
అరదివియ-(శాసన) అఖండదీపభేదము.
అరదుడ్డు-కానిలో సగము, ఏగాని.
అరదే(శి)సి-చుట్టము, పరదేశి
అరప-చిన్నచప్పరము, మంచము.
అరపది-పదిలో సగము-ఐదు, ఏను.
అరపదిమోములవేల్పు-శివుఁడు.
అరపమీసలు-నెరసిన మీసములు.
అరపరలు-సన్నము, శూన్యము.
అరపు-సాధ్యమగు, అఱపు.
అరపుట-దక్కుట, చేకూఱుట.
అరపూస-అరిపూస, గుగ్గిలము.
అరపొరడు-పొట్టివాఁడు, మఱుగుజ్జు.
అరబంద-రెండు పావుటావు కాగితములు.
అరబారతల్లుల యరిదిబిడ్డ-కుమారస్వామి.
అరబి-బీ=అరేబియాభాష-తురకము.
అరబ్బి-బ్బీ=అరేబియాదేశపు గుఱ్ఱము.
అరమర-జంకు, కొంకు, తేడా, గుట్టు-
అరమరపడు-జంకు, జడియు, మోసపడు,
అరమ(రము)రిక-శంక, జంకు- తేడా,
అరమీటుమొన-ఒకానొక జెట్టి పెనఁకువ,
అరముడి-మాటిమాటికి, పదేపదే,
అరమెయి జోటివాఁడు - సగముమేను ఆఁడుది యైనవాఁడు-సాంబశివుఁడు.
అరమోడుచు-డ్చు=కన్నుసగముమోడ్చు
అరమోడుపు-ప్పు=సగము ముడుచుట.
అరమోముచేయు-పెడమొగము పెట్టు,
అరయించు-వెదకించు, నెమకించు.
అరయిక-వెదకుట, అరయుట.
అరయు-వెదకు, చూచు, వగచు-అరయు.
అరరె(రే)= అరె, ప్రశ్నఁసాద్యర్థకము, పిలుపు. రూ, అరెరె(రే).
అరలు-ప్రాఁకు, విస్తరిల్లు, విరియు,
అరలువడన్-సగముఁగాఁగా.
అరలేకిచ్చు-లోటులేకుండ ఇచ్చు.
అరవ-కొండదారి, ద్రవిడుఁడు.
అరవయేడ్పు-చావుకు ఇతరులచే కూలి యిచ్చి ఏడ్పించుట.
అరవడి-అప్పు, రవడి, చార, గీఁత.
అరవము-ద్రావిడభాష, తమిళము.

అరవరయగు-కలఁగు, క్షోభిల్లు.
అరవరలు-తునకలు, చిద్రుపలు,ఎండినవి.
అరవరి-అప్పు కై కొన్నవాఁడు-అరువరి.
అరవలు-తమిళులు. ద్రావిడులు
అరవాయి-బెదరు, కొంకు, లోటు
అరవాయిగొను-వెనుదీయు. జంకు
అరవిరి-సగము విరిసిన పూవు. (మొగ్గ)
అరవీసె-పదలము, 60 తులములు.
అరవుడు-తునుక. ముక్క-అరువుడు.
అరవై-ఆఱుపదులు-అరువది.
అరసంజ-ప్రదోషకాలము. మునిమాపు.
అరసము-హర్షః - ప్రీతి, ఆత్మ. బ్రహ్మము
అరసావు = సొమ్మ, మైమఱపు-మూర్ఛ.
అరసించు-వెదకు, అరయు.
అరసు-రాజు (దేవరసు, తిమ్మరసు)
అరసేయు-మోసగించు, కీడురించు
అరసోల-సోలలోసగము. 2 గిద్దలు
అరహము-అర్హ = తగినది, యోగ్యము.
అరహుఁడు-తగినవాఁడు, యోగ్యుఁడు.
అరాచకము-రాజులేనిది, అల్లరి.
అరాబా-(శాసన) ఫిరంగిబండి.
అరాలు-ఫిరంగులమర్చిన కోటబురుజు.
అరాయించు-హరించు, మాయమగు, అరిగించుకొను. [మతుబర్ధము.
అరి-కప్పము, అల్లెత్రాడు, మేర, అడ్డు,
అరికట్టు (కొను)-ఆకట్టు, ఆఁపు, అడ్డు, చుట్టివచ్చు; వేఁటకట్టు, వల్లెవాటు
అరికట్లు-కండువా రెండు బుజములనుండి వ్రేలాడునట్లు వైచినరీతి.
అరికాలు-అఱకాలు, కాలు క్రిందిభాగము.
అరిగ-డాలు, తోలుపలక, ఒకబిరుదు, ఒక రాచచిన్నె.
అరిగాఁపులు-పన్నుకట్టువారు, సామంతులు
అరిగాపు-నడిగాపు, కంచెకోట,
అరిగాపు వెట్టు-కావలి పెట్టు.
అరిగాళ్ళు-దారబందపు నిలువు కమ్ములు.
అరిగించు-అరుగునట్లు చేయు.
అరిగిపోవు-అరుగు, తగ్గు.
అరిగె-చూ. రూ. అరిగ, హరిగ.
అరిగొను-అడ్డపడు, కప్పముగొను.
అరిగోరులు-ధాన్యరాశి, పాలు,అంబారము.
అరిగోలు-ఏఱుదాటించు తెప్ప-అరడ.
అరిచేయి-అరచేయి-లోఁజేయి
అరిజె-పొట్టిచేఁప.
అరిణ-తాటిదోనె, కారెము. రూ. అరిణు
అరిణపెట్టు-నీళ్లుపాఱుటకై దోనెతీయు.
అరి(ణు)జె-మళ్లకునీళ్లెత్తు తాటిదోనె.
అరితి-కూరిమి మెడ, అర్మిలి, భక్తి.
అరితికాఁడు-కూర్మికాఁడు, చెలికాఁడు.
అరితోసి-వింటినారి నడిమికట్టు
అరిదళము-హరితాళమ్ = పసుపువన్నె గల ఒక ధాతువు-హరిదళము.
అరిది - వింతయైన, దొరకని, ఓర్వరాని, శక్యముకాని, అచ్చెరువు.
అరినెల్లి-ఒక దినుసుచెట్టు.
అరిపడు-అడ్డపడు, అరిగొను.
అరిపూస-గుగ్గిలము, గుగ్గులువృక్షపుబంక.
అరిపె-ఒకజాతి యెలుక.
అరిపెట్టు-కప్పము కట్టు.
అరిపోయు-బాణము ఎక్కుపెట్టు

అరిపోపి-చూ. అరితోపి.
అరిమి-పిల్లల గొంతుజబ్బు. రూ. అర్మి.
అరిమిలి-కోరిక, మక్కువ. రూ. అర్మిలి.
అరిమురితనము-కంగారు, కలఁత.
అరిమెనకుండలు - బచ్చెనపనిచేసిన పెండ్లి కుండలు-అయిరేని కడవలు.
అరివాణము - హారివాణ = చిన్నపళ్లెము, గిన్నె, వరుమానము, పంట.
అరివి-కూలినట్టిది.
అరివోయు-వింటికి బాణము సంధించు.
అరిసికి-వంగలకట్టు [సము.
అరిసము - హర్ష = సంతసము, అర(రు)
అరిసియ(పె)-అర్శ = మూలవ్యాధి. ఒక తీఁపి పిండివఁట.
అరుగుట-అరుదెంచుట, ఏతెంచుట.
అరిసెము-హర్ష = సంతోషము, అరిసము.
అరు-మెడ-కుత్తుక, అట్టు, మధ్యమపురుష బహువచన ప్రత్యయము.
అరుఁగు-తిన్నె, తీనె, వేదిక. రూ.అరఁగు.
అరుకలి-పందెకాఁడు, వేఁటకాఁడు.
అరుగు-ఏగు, చెడు, అర్గు, వెళ్లు, పోవు.
అరుగుడమ్మ, అరుగుడు - కదలిపోక, ఏగుడు, కదలుడు-తరలుడు.
అరుగుదెంచు(దేరు)-వచ్చు.రూ. అరుదెంచు
అరుచి-మాంసము, పొలసు.
అరుజాతి-ఆకతాయ, గుండగొయ్య.
అరుజు-ఒక దినుసు చేఁప.
అరుట-విడిచిపెట్టుట.
అరుదందు-వింతపడు, అబ్బురపడు.
అరు(దగు)దారు-వింతగు, అందగిల్లు.
అరుదు-వింత, అచ్చెరువు, ఒక నగ.
అరుదుపడు-అచ్చెరువడు, అబ్బపడు.
అరు(దెంచు)దేరు-వచ్చు, పోవు.
అరుపుపేయు-అడ్డుపెట్టు.
అరులు-కూరిమి, అర్లు,అయర్లు.
అరులుమరులు - మతిభ్రమ, వెఱ్ఱిప్రేమ, ముదిమియందుఁగలుగు తబ్బిబ్బు.
అరువన(ణ)ము - (శాసన)మాన్యములపై విధింపఁబడిన అణువణముల పన్ను.
అరువము-ఆస, వేడుక, కోరిక, ఇచ్ఛ.
అరువరి-అరవరి.
అరువిచ్చు-చేబదులిచ్చు.
అరువు - అప్పు, రొక్కమునకైన పూచీ, ఎఱుక, తెఱువు.
అరువుఁద్రిక్క-గొడ్లసొమ్మజబ్బు.
అరువుఁబూఁట-జామీను, తాఁకట్టుసొత్తు.
అరువుడు-తూఁటు,తునుక. రూ. అరవుడు.
అరుసము - హర్ష = వేడుక, రూ. హరుసము, అరిసము, అరసము.
అరుసీలు-కండ్లకోడు, ముక్కద్దములు.
అరుసు-అరసు = ఏలిక, ప్రభువు, రాజకీయోద్యోగి, ఒకానొక బిరుదనామము.
అరుసోద్దెము-అరుదైన, చోద్యమైన.
అరుస్పు-కురుపు, గాయము, పుండు.
అరుహుఁడు-అర్హ = తగినవాఁడు.
అరె-రె(రే)-ఆశ్చర్యము, పామర సంబోధనము, బాపురె-రే, ఒరే.
అరేయ్-ఒరేయ్, ఒరే! నీచసంబుద్ధి.
అర్కట-అఱకట, మూఁపు, స్కంధము.
అర్కలి-చంక, రొండి, మూఁపు, అరకలి

అర్కాతుసేయు-గంతులువేయు.
అర్కారా-దూత, వేగరి, హర్కారా.
అర్గు-అరుగు, అఱుగు, పోవు.
అర్గుట-అరుదెంచుట, ఏతెంచుట
అర్జి(ర్జీ)-దరఖాస్తు-మనవి
అర్జు-వడ్లకొలఁత-అంధాజా.
అర్తము-(అర్థ) ధనము.
అర్మ-ప్రేమ, అరిమి, క. అరుమె.
అర్మిలి-కోరిక, దయ, రూ. అరిమిలి
అర్ము-అఱుము.
అర్యాచేయు-చాపలు దించు.
అరు-అరులు, వాత్సల్యము.
అర్లుపెట్టు-ప్రాఁకుడుపెట్టు-అల్లుపెట్టు.
అర్లుమర్లు-మతిభ్రమ, వెఱ్ఱిప్రేమ,తబ్బిబ్బు
అర్వది-అఱువది, అఱుపదులు.
అర్సీలు-అద్దము, కండ్లజోడు.
అఱ-అర్ధ = సగము,కీడు,జడుపు,ధర్మము లోయ, తేడా, చింపిగుడ్డ, దాఁపఱికము.
అఱక-అరక, నాఁగలి. మూఁపు, అజీర్తి.
అఱకట-(ము) } మూఁపు. ప్రక్క, చంక
అఱకడ-(ము) } అఱక
అఱకన్ను-సగము మూసినకన్ను.
అఱకము-అఱకువ, అజీర్తి, అఱమి.
అఱకలి-మూఁపు-అఱకడ, అఱక.
అఱకాలు-పాదము క్రిందిభాగము.
అఱకువ-అజీర్తి, లోటు, తక్కువ.
అఱకూడు-కడుపునిండని కూడు,
అఱకొండెము-అఱగొడ్డెము చెడుపని.
అఱకొఱ-లోటు- తేడా, మోసము.
అఱగమి-అజీర్తి-రూ. అఱమి.

అఱగాలు-పూర్తిగా కాలిపోవు.
అఱగొండెము- } అర్ధకుట్టు-చెడ్డతనము,
అఱగొట్టె(డ్డె)ము- } దుండగము.
అఱగొ(డ్డియ)డ్డె-దుండగీఁడు. తుంటరి.
అఱగొడ్డె(తన)ము-తుంటరితనము, దుండగము.
అఱగొఱ-కొఱఁత, తేడా, లోటు.
అఱగొఱసేయు-చిన్నపుచ్చు.
అఱచట్టు-చిన్నచొక్కా. పొట్టిషరాయి.
అఱచు-కూయు. ప్రేలు. ఏడ్చు. అర్చు.
అఱచె(చే)యి(య్యి)-లోఁజెయ్యి కరతలము
అఱచేయు-మోసగించు, దాఁచు.
అఱజాతి-తుంటరి. అడిబండ, అడిగొట్టు.
అఱఁటి-అనఁటి-అంటి, రంభావృక్షము,
అఱడ-డా } -ఒకమెడనగ, జడమీఁది కుచ్చు
అఱడు } పూస, పల్లకీ బొంగుకొనకు వేసెడు సింహ లలాటపు తగడు,
అఱతాలు-పాలకి క్రింది అడ్డకొయ్యలు
అఱప = అరప, మంచె.
అఱపది. పదింట సగము, అయిదు,
అఱపదిమోములవేల్పు-శివుఁడు
అఱపీనుఁగు - చావనున్నవాఁడు, సొమ్మసిల్లినవాఁడు,
అఱపు-కూఁత, కేక, మొఱ్ఱ అరపు,
అఱపొఱడు-కొంచెము గూను, పొట్టి (ది) వాఁడు,
అఱమపాఱుఁడు-దుష్ట బ్రాహ్మణుఁడు.
అఱమ(ర)రిక-జంకు,కొంకు పెడమొగం,
అఱమఱ-లేనిది తలఁచుట, భ్రమ,
అఱమఱచేయు-తాఱుమాఱుచేయు.

అఱమాట-వంకరమాట, వక్రోక్తి.
అఱమీఁటుమెుత-ఒకజెట్టిపెనకువ.
అఱమి = అజీర్తి. అఱుగమి, అఱకువ.
అఱము-దండెత్తు, గద్దించు.
అఱమెుఱపడు-కలఁగు, తడఁబడు.
అఱవ-తమిళుఁడు, అఱజాతి, తుంటరి, వికారి, పెంకెయావు, నగమునోరు.
అఱవడు-సస్యవిశేషము.
అఱవచాకిరి-అంతుపంతులేని చాకిరి,
అఱవత-ద్రవిడదేశస్త్రీ.
అఱవము-తమిళము, ద్రావిడభాష.
అఱవఱయగు-అరవరయగు.
అఱవఱలు-తునుకలు. గంట్రలు
అఱవఱ సేయు-నఱకు, చెఱచు, తఱుగు.
అఱవలు-తమిళులు, జాలిలేనివారు.
అఱవు(ళ్లు)చేయు-ముక్కలుచేయు.
అఱసంజ-అర్ధసంధ్య-మునిమాపు.
అఱసేయు-నఱకు, భేదము కల్పించు.
అఱి-బాణాదిసంధానము.
అఱిగించు-అఱుగఁజేయు.
అఱిమించు-డీకొల్పు, బాధింపఁజేయు.
అఱిమికొను-గొంతురోగము కలుగు
అఱిముఱి-వెంటనే, తాఱుమాఱుగా, తఱచుగా, నిక్కముగా, మిక్కిలి; కలఁత, ముందువెన్కలు.
అఱిముఱితనము-కలఁత, తొందర.
అఱిముఱిపడు-కలఁగు, తొట్రుపడు.
అఱిముఱియగు-తఱచగు. [కుండలు.
అఱిమెునకుండలు-బచ్చెన పనిచేసిన పెండ్లి
అఱిమెుఱిపడు-కలఁగు, తడఁబడు.

అఱియ-ఆర్య = పురుషనామాంతపదము. ఉ॥ ముప్పఱియ. ముప్పర్య.
అఱియు-చెడు, పాడగు, నశించు.
అఱి(పియ)సె-అతిరసమను ఒక భక్ష్యము.
అఱు-మెడ, దగ్గఱ, చేరిక, క్షయరోగము; చెత్త, తఱుఁగు, చేరు-అఱ్ఱు.
అఱుఁగు-అరుఁగు, తిన్నె, తీనె, వేదిక.
అఱుఁ(గు)దెవులు-క్షయ, రాజయక్ష్మ.
అఱుకువ-అజీర్తి, అఱుగమి.
అఱుక్రమ్ము-చుట్టుకొను, కవియు.
అఱుగఁదీయు-తోము, రాచు.
అఱుగమి-అజీర్తి, అజీర్ణి, అఱకము.
అఱుగు-అఱువు, తఱుగు, జీర్ణమగు.
అఱుగుఁదీయు-అఱిగించు.
అఱుగుఁదెగు(వు)లు-రాజయక్ష్మ, క్షయ.
అఱుగు(దల)కు - అఱుగుట, ముక్క. అఱిగినది-రూ. అఱువుడు.
అఱుగుళ్లు-తునకలు, తూఁట్లు.
అఱుగువడు-తఱుఁగు, చెడు, నశించు.
అఱుట-విఱుపు, ఈవి, చెడుట.
అఱుత-దిగ్గఱ, కంఠమున; గొంతు.
అఱుదెవులు-క్షయరోగము, రాజయక్ష్మ.
అఱుపు-అఱిగించు, దక్కించు, ఇముడ్చు.
అఱుపుకొను-దక్కించుకొను.
అఱుము-వేచియుండు, తెగించు,ఆవరింత. మగఁటిమి, బిగువు, ఎదుర్కొలు-అర్చు.
అఱువంద్రు-అఱువదిమంది.
అఱువది-అఱుపదులు, అర్వది, అఱువై.
అఱువు-అఱుగు, జీర్ణమగు
అఱువుడు-అఱుగుడు, అఱిగినది.

అఱువుఁదెగులు-క్షయరోగము.
అఱువుళ్లు-తునకలు. తూఁట్లు.
అఱువై-అఱువది, అర్వది.
అఱ్ఱ-గది, పెట్టెయఱ, పెంకెయావు.
అఱ్ఱము-ముండ్లమోఁపు. [రము.
అఱ్ఱాఁక-అడ్డంకి, వెత, మఱుఁగు, బలాత్కా
అఱ్ఱాఁకలి-ఎక్కువ (నగము) ఆఁకలి.
అఱ్ఱాఁకయిడు } అడ్డుపెట్టు, బాధించు.
అఱ్ఱాఁకలువెట్టు }
అఱ్ఱాఁ(గు)చు-బాధించు, గొంతుపట్టుకొను
అఱ్ఱాడు-నడయాడు, తహతహపడు, చుట్టి చుట్టి వెన్నంటి తిరుగు.
అఱ్ఱావు-అడవియావు.
అఱ్ఱియము-అజీర్తి, అఱుగమి, అఱకము.
అఱు-ఆఱు. మెడ, దగ్గఱ, కీడు. ఆపద.
అఱుఁజూచు-పేరాసపడు.
అఱ్ఱుకడుగు-విశ్రాంతినిచ్చు
అఱ్ఱెము-అజీర్తి, అఱకము, అఱుగమి.
అఱ్ఱోడు-దుర్బలస్థితి, పాడగు
అల-కెరటము, ప్రసిద్ధమైన.
అలంగము-కోటకొఱడు, కోటచుట్టువేయు మట్టితిన్నె-వప్రము.
అలందురు-దుఃఖము, వగపు.
అలఁగు-ఏడ్చు, నలఁగు, జంకు.
అలఁగుట-కోపించుట, జంకుట.
అలఁచు-ఏడ్పించు, బెదరించు, పీడించు.
అలఁచుట-నొగులుపడుట, ఈసడింపు,
అలఁత-వెత, బడలిక, రూ. అలంత.
అలఁతి-అలంతి, కొంచెము, పరిమితి, పూనిక, సన్నము, అలకన; అల్పుఁడు.
అలఁతికిఁదెచ్చు-మితికిఁదెచ్చు. కొలుచు.
అలఁతినగవు-చిఱునగవు, మందహాసము.
అలఁది-హరిద్ర-పసుపురంగు రూ.హళఁది
అలఁదు-పూయు, రాచు, రూ. అలందు.
అలఁదురు-వగచు, కలఁతపడు.
అలక-సన్నని, పల్చని, తేలికైన, అల్క-
అలకన-పలుచన, సన్నన, అలతి.
అలకని-పలుచని, సన్నని, చిటిపొటి.
అలకా-హీనకులము.
అలకి-ఆలుక = కుండ, చెంబు, గిండి
అలకిపుట్టువు-కుండయందుఁ బుట్టినవాఁడు, ద్రోణుఁడు, అగస్త్యుఁడు,ఘటోత్కచుఁడు.
అలకువ-అలయిక, అలపు, అలసట సిగ్గు లోటు, ఒల్లమి, రూ అనకువ.
అలగము-చూ. అలంగము, పడుగు.
అలగాజనము-నీచులు, కార్మికులు.
ఆలగిచ్చ-బావంచాలు, వాకుచి
అలగు-పేడనీళ్లతో కళ్లము అలుకు.
అలచందలు-అలసాంద్ర = పెద్దబొబ్బర్లు.
అలచు-ఈసడింపు. రూ. అలుసు.
అలజడి-అగచాట్లు. అలమట.
అలజడిచేయు-అల్లరిపెట్టు-కలఁచు.
అలజడిదరి-ఒకజాతి పిట్ట,
అలజడిపడు-కలఁగు, అదరు, వెతనొందు
అలజడిపెట్టు-కలవరపెట్టు.
అలజళ్లమాన్పు-బాధలణఁచు.
అలతబెట్టు-బాధించు, కస్తిపెట్టు.
అలపటించు-ఎక్కువగా దుఃఖించు.
అలపరించు-అలవాటు చేసికొను,
అలపు-అలయిక, నలుగుడు, వేయి. సేవ కుఁడు రూ. అలవు,

అలబ(డి)రి-విరుపేదలు, అలగాజనము.
అలబడిశాదవ-పరువుతక్కువపని.
అలబలము-అల్లరి, పెద్దమ్రోఁత, అంబలము
అలమట-అడ(రు)లు-అలజడి, రూ. అలసట, అడలడి, అడజడి.
అలమటపడు-ఆయాసపడు, వగచు.
అలమటి(రి)ంచు-కలఁతపడు, వగచు.
అలమరు-అటమటించు.
అలమరింపు-అటమటింపు, కలఁత.
అలమరుగు-మిక్కిలి వగచు.
అలమా(ర)రా / అలమారు } అల్మారా, అల్మారు, సామగ్రులుంచుటకై గోడలో అమర్చిన కఱ్ఱపెట్టె.
అలమారుచు-బండికి ఎడ్లను మార్చి కట్టు.
అలమిపట్టు-క్రమ్మిపట్టుకొను
అలము-చుట్టుకొను, కౌఁగిలించు, పూయు, కప్పు, ఒత్తు. పిందె, తీఁగ, కలుపుగడ్డి.
అలముకొను-చుట్టుకొను, పైకొను, అంతట నిండు, కలసిపోవు, కప్పు, పొందు.
అలమేలుమంగ--శ్రీ తిరుపతి వేంకటేశ్వరుని రాణి-పద్మావతీదేవి.
అలయించు-ఆయాస (అలసట) పెట్టు.
అలయిక-అలసట, అలపు, అలవు.
అలయు-బడలు, విసుగు, వగచు,
అలరమ్ము-అలరుటమ్ము, పూవుటమ్ము.
అలరారు-పూచు, కలుగు, అలరు.
అలరించు-సంతోషపెట్టు, అలర్చు, చేయు
అలరిం(త)పు-సంతోషపెట్టుట, అలర్పు.
అలరు-ఒప్పు, వెలయు, కలుగు, సంతసించు; పూవు. అమరిక, సంతసము.

అలరుజిరాజోదు-మన్మథుఁడు.
అలరుపాయము-చిన్నతనము, బాల్యము.
అలరుఁబోఁడి(జి)- పువ్వువంటి మెత్తని మేనుకలది-ఆఁడుది, పూఁబోఁడి.
అల(రుచు)-ర్చు = అలరించు.
అలరువిలుకా(ల్కా)ఁడు = మన్మథుఁడు.
అలరువిలుకా(ల్కా)నియన్న-బ్రహ్మ.
అలరు ఏలుతు(ల్తు)ఁడు-మన్మథుఁడు.
అలరువిలుదా(ల్దా)లుపు-మన్మథుఁడు.
అలరువిల్తునిమేనమామ-చంద్రుఁడు.
అలరుసాయకవైరి-శివుఁడు-అనంగవైరి.
అలరొందు-సంతసించు, కోఖిల్లు.
అలవ-కంచెగోడ, దడి, గడ్డితొట్టి.
అలవటించు-ఎక్కువగా దుఃఖించు.
అలవడు-ఈడేఱు, ఏర్పడు, అబ్బు, తగు.
అలవరి-కోటకొఱడు-అడు(ఖ)వరి.
అలవరించు-అలంకరించు, చేయు, పూను, తాల్చు, ఒప్పించు, కూర్చు, చక్కఁబఱచు.
అలవరులు-ఒక దినుసు వడ్లు.
అలవలముసేయు-కలకలము చేయు.
అలవాటు-అభ్యసము, వాడుక.
అలవాటుపడు-వాడుకయగు.
అలవి-కొలఁది, రీతి, తరము.
అలవు-అలపు, కత్తి, రీతి, చేవ.
అలవోక-పూనికలేమి, ఉబలాటము, ఉపేక్ష.
అలవోకగా-అవలీలగా, అరాత్తుగా, అశ్రద్ధతో, ప్రొద్దుపోక.
అలసందలు / అలసందియ(దె)లు } అలసాంద్ర = పెద్ద బొబ్బర్లు, అలచందలు
అలసగు-అలుసగు, చుల్కన యగు.

అలసట-అలయిక-అలపు.
అలసపడు-మందమగు.
అలసు-అఱచు, లోకువ. రూ. అలుసు.
అలసుచిక్కు-సందుదొరకు, వీలగు.
అలా-పిలుపు; అట్లు, అల్లా.
అలాక(కు)-పనికిరానిది, తేలిక, దండుగ.
అలాకుపలాకు-చెల్లాచెదరు, తేలిక,పమ్కు.
అలాగు-అలాగు, అల్లాగు, అరీతి.
అలాయిదా-వేఱుగా, ప్రత్యేకముగా.
అలి-అందు, దానిలో, ఉత్తమమైన.
అలికమగు-సన్నమగు.
అలికిడి-చప్పుడు, రూ. అల్కిడి.
అలికిపెట్టు-ఆస్తి పూర్తిగా వెచ్చించు.
అలిగించు-కోపగింపఁజేయు.
అలిగిరి-దొంగ.
అలిది-పచ్చన, తెల్లతెగడ +, అళిది.
అలిపిరి-బక్కది, బక్కవాఁడు, రూ అల్పిరి.
అలిపిరిది-సన్ననూలు వడకునది.
అలిపిరివాఁడు-బక్కవాఁడు
అలిపీ-గుండుసూది.
అలియించు-అలయించు.
అలియు-బడలు, ఆలసించు, రూ.అలయు,
అలుగు - కత్తి, బాణపుములికి, నీటిదారి, చెఱువు నీటిగండి. రూ. అల్గు. అలువు.
అలుగురూపురిక్క-పుష్యమి *
అలుగులువాఱు } ఎక్కువగాపాఱు, ఎక్కువగు,
అలుగులువెడలు }
అలుక-అలక, అల్క, కోపము, పగ.
అలుకన-పలుచన, తేలికతనము.
అలుకము-దేవాలయము, గుడి.

అలుకు-పేడతోరాచు, చల్లు, నారునాటు, ఊడ్చు, బెదరు, అదరు, జడుపు, పూఁత-
అలుకుఁజుట్టు-అలుకుగుడ్డ.
అలుకుట } ఉలుకుడు, చప్పుడు, రూ. అలికిడి
అలుకుడు }
అలుకువ-కినుక, పగ, జంకు, అలుక.
అలుగ-చెఱువు నీరుపోవు గండిదారి.
అలుగనోడు-కోపింపవెఱచు.
అలుగు-కోపించు, కినియు-అల్గు.
అలుగురాజనాలు-ఒకజాతివడ్లు.
అలుగుల-నలుగుడు, ఒత్తుడు
అలుగులపడు-కలఁగు, నలఁగు.
అలుగులము-నలుగుడు,అదుముడు, కలఁత
అలుగెల్లు-కినుకచెందు, కినియు.
అలుచు-అలుపుఁడు, సోమరి.
అలుపటిపని-అలికి ముగ్గులుపెట్టి వంటసామగ్రిమున్నగువానిని శుద్ధిచేయుకార్యము.
అలుపము-కొద్ది, సన్ననూలుపోగు.
అలుపుఁడు-అల్ప = తక్కువవాఁడు.
అలుము-కలుపు, అలము.
అలువు-కోపించు; చెఱువునీరుపోవు గండిదారి. రూ. అలుగు.
అలుసగు-తేలికయగు, లోకువగు.
అలుసు-తేలికతనము, లోకువ, అలసు.
అల్క-అలుక, కినుక, అక్కసు.
అల్కన-అలుకన, చులకన, పల్చన,
అల్కా-సన్నని, తేలికైన. రూ. హల్కా.
అల్కు-చూ. అలుకు.
అల్కుడు-అలుకుడు, అలికిడి, సవ్వడి.
అల్గించు-కోపింపఁజేయు, అలిగించు.

అల్గు-కినియు, కోపించు. రూ. అలుగు.

అల్గోజా-పిల్లనగ్రోవి-మురళి.

అల్జడి-అలజడి, అకజడి. అపలడి.

అల్దు-ఆలదు, మేదు, పూయు.

అల్పిరి-అలిపిరి, బక్క(చి)వాఁడు.

అల్మే(లా)లీ-హి. షోకిల్లా ఆఁడుది.

అల్మారా(రు) } హి. గోడబీరువా, నిలువు
అల్మైరా } పెట్టె-అలమారు.

అల్యూమినియము-ఆం. సీమవెండి.

అల్ల - అ; దళసరి, గొప్ప, మెల్లన, కొంచెము, వరుసగా.

అల్లంతన-అంతటిలో, ఈలోపున, కంటికగపడునంత దూరమున. [గము.

అల్లకము-అల్లుడు, అల్లిక, గోఁచి, పన్నా

అల్లకల్లోలము-కలఁత, తారుమారు.

అల్లట-ఇబ్బంది, కీడు, వంత.

అల్లటపెట్టు-శ్రమపెట్టు, పీడించు.

అల్లటివేయు-వెనుకకు మొగ్గవేయు.

అల్లదనము-అందము, సొగసు, అంగు.

అల్లది-అయది, దూరపుది, పూర్వపుది.

అల్లదిగొ-గో } అదిగో అదేయని నిర్దే
అల్లదుగొ-గో } శించి చూపఁబడినది, వె
అల్ల(దియ)దె } నుక చెప్పఁబడినది.

అల్లన-ఒయ్యన, తిన్నన, మెల్లన.

అల్లనల్లన-మెల్లమెల్లగా, వరుసగా.

అల్లని-మెల్లని, క్రమమైన.

అల్లనేరె(రే)డు-పెద్దనేరేడు +

అల్లపుగడ్డి-అర్ద్రికఘాస +

అల్లమ-ఒకానొక జంగాల దేవత.

అల్లము-అర్ద్రిక-శృంగబేరము.

అల్లరాయి-ఎల్లరాయి, హద్దురాయి.

అల్లరి-(అల్లుకొమనది)గలాటా. గోల.

అల్లరిచేయు-గలాటా(గోల)చేయు.

అల్లరిపడు-గోలపడు, వీధిఁబడు.

అల్లరిపెట్టు-గొడవ(గోల)పెట్టు.

అల్లరియగు-గోల(గలాటా)యగు.

అల్లలనాడు } కలఁతపడు, తహతహపడు.
అల్లలాడు } రూ. అల్లాడు.

అల్లల్ల(న)-మెల్లమెల్లగా, వరుసగా.

అల్లల్లాడు-కలవరపడు, కదలు.

అల్లా-తురకలదేవుఁడు, పరదేవత, తల్లి.

అల్లాటప్పయ్య-తెల్వితేనివాఁడు.

అల్లాటప్పాలు-వట్టి ఆడంబరములు.

అల్లాటము-కదలిక, కలఁత, వెత.

అల్లాడిపోవు } తహతహపడు, కదలు,
అల్లాడు } కలఁతపడు.

అల్లా(రుచు)-ర్చు = కలఁతనొందించు.

అల్లా(రుపు)-ర్పు = కదలిక, ఆడించుట.

అల్లారుబెల్లము } మిక్కిలి(మక్కువ) చక్కఁ
అల్లారుముద్దు } దనము.

అల్లార్పుఁజూపు-కదలెడుచూపు.

అల్లి-ఒక నీటిపువ్వు, ఒక చెట్టు, తెల్లకల్వ. ఒక బాలక్రీడ

అల్లిక-అల్లుట, నేఁత, కూర్పు. పెని.

అల్లికబిల్లిక-అల్లిబిల్లి.

అల్లికము-గోఁచి, గోణము. [బలపము.

అల్లికాయ - మడుగులలో ఎదిగెడుగడ్డ,

అల్లిగాలి } చలిగాలి - ఈఁద, పిల్ల
అల్లితెమ్మెర } తెమ్మెర.

అల్లిపట్టు-గంజికావడి అను బాలక్రీడ.

అల్లిబిల్లి(క)-కలిసియుండునది. దట్టమైనది, పెనకువ, ఒద్దిక, ఒక బాలక్రీడ.
అల్లిబిల్లిగొను-అల్లుకొను, గుంజులాడు.
అల్లిబిల్లియగు - కౌఁగిలించుకొను, నెయ్యమేర్పడు, భ్రమియు. [జెట్టిపెనకువ.
అల్లిమత్తు-ఒకతెగ కత్తిసాము, ఒకానొక
అల్లియ-వింటినారి, ఒకచేఁప, రూ. అల్లె,
అల్లియము-మనుగుడుపు, అల్లునితనము.
అల్లు-నేయు, పెనఁగొను, అల్లుడు.
అల్లుగుఱ్ఱ-మేనల్లుఁడు, అల్లుఁడైనబాలుఁడు
అల్లుఁడు - (క. అళియ) కూఁతుమగఁడు; ఇతరవంశముతో సంబంధమును అల్లుకొనువాఁడు, రూ. అల్లువాఁడు.
అల్లుఁదనము-అల్లుఁడగుట.
అల్లుకొను-పెనఁగొను, ప్రాఁకు
అల్లుడు-అల్లుట, అల్లకము, అల్లిక,
అల్లుబచ్చలి-తీఁగబచ్చలి, కలంబి +
అల్లువ-అల్లుఁడు, పందిరి.
అల్లువాఁడు = అల్లుఁడు-జామాత.
అల్లె-త్రాడు-అల్లియ = వింటినారి-మౌర్వి.
అల్లెదమ్మ-ఒకదినుసు చేఁప.
అల్లెము-అల్లునివరుస, మనుగుడుపు.
అల్లొనేరె(రే)డు-, అల్లోనేరేడు - పెద్దనేరేడు, నేరేడు, పిల్లల (ఆట) పాట.
అల్వరించు-అలవాటుచేయు, అలవరించు,
అళఁది-హరిద్ర = పసుపు, పెద్దసాలీఁడు
అళఁదికాయ - పట్టునూలి పురుగు గూడు-బట్టను పచ్చరంగు కలదిగా చేసెడుకాయ.
అళకము - అలర్క = 8 కాళ్ళు, వాఁడి కోఁఅలు, సూదులవంటి రోమములు గల పురుగు.
అళఘారతి-ఆరాత్రికవిశేషము.
అళది-తెల్లతెగడ + సరళవృక్షము.
అళము-ఉప్పుమడి, ఉప్పుకొటారు.
అళవి-అలవి, శక్యము
అళాకు-పడిలో ఎనిమిదపవంతు
అళికించు-బెదరించు, కష్టపెట్టు.
అళిది-పచ్చని, అళసి, హాళది.
అళియ-అల్లుఁడు-అళె
అళుకరి-పిఱికి, వెఱపరి కోళె.
అళుకు-అలుకు, అడలు, అదరు; జడుపు.
అళుకు(ట)డు-అలుకుడు, అడలుట.
అళుకుమాలు-నిర్భయమగు.
అళువాయి-ఒకానొకజెట్టి మెలకువ.
అళువుసేయు-అల్లరిపెట్టు, గోలపెట్టు.
అళె-అళియ, అల్లుఁడు, అల్లువాఁడు.
అళ్కు = అళుకు, అలుకు, అడలు.
అవ-తల్లి, తల్లిదండ్రులతల్లి, రూ. అవ్వ. తెలుఁగుసంఖ్యలపై పూరణార్థమునవచ్చు ఆగమము.
అవకతవక-సందర్భశుద్ధి లేనిది.
అవకతవక యగు-తాఱుమాఱగు.
అవగడము-అవకటమ్ = అగడము,ఏమఱుపాటు, చేటు, హాని, చెడ్డది, సాధ్యము కానిది, కష్టమైనది, కీడుచేయునది
అవగూద-ఆబూద-ఉరువుడు +
అవఘళము-దిటవు,లావు,సత్తువ,అవరింత; చేయరానిది, అలవికానిది, ఎక్కువైనది.
అవఘళించు-విస్తరించు, అడచు, బోలు.
అవఘళుఁడు-దిట్టరి, లావరి.
అవచాటము-అకస్మాత్తుగా.

అవడు-అగడు-అపవాదము
అవణు-పొందిక, ఒప్పిక, రూ. హణువ.
అవతల-పిమ్మట-ఆతల. ఆవల.
అవద-అవద్య = చెడ్డది, నింద్యము.
అవదగాకి-పలుగాకి, గుండగొయ్య.
అవదూరు-నింద, అరడి. ఆఱుదూఱు.
అవధాఱు-అవధరింపుము, చిత్తగింపుము.
అవనాయము-(శాసన) ఒకవిధమైనపన్ను.
అవయమగు-తగు, ఒప్పు.
అవయము-అనువైనది, తగినది.
అవయించు-చీల్చు, గాసిచేయు.
అవయు-ముక్కలగు, వగచు.
అవరించు-ఆవరించు, చుట్టుకొను.
అవల-అవతల, ఆవల, అవ్వల.
అవలఁజను-తొలఁగు, తప్పుకొను.
అవలికించు-అవలకుఁ దొలఁగించు.
అవలినాఁడు-ఆవలియెల్లుండి.
అవస(డి)రి-అట్టు, అఱడి, దూఱు.
అవసరదార్లు-ఒక దినుసువడ్లు
అవాంత్రము-అవాంతర = అడ్డు, అలజడి.
అవాకులు చవాకులు-నోటికి వచ్చిన అడ్డదిడ్డపు (వంకర టింకర) మాటలు.
అవాజా-పుకారు, వదంతి, గాలిమాట
అవాటము-చిక్కు, అడ్డంకి.
అవాయి-చువ్వ = తారాజువ్వ, ఎకసక్కెము
అవాయియగు-వదంతి (పుకారు) పుట్టు.
అవారి-అపార = అడ్డులేని, ఎక్కువైన
అవారిగా-ఎక్కువగా, అడ్డులేకుండా.
అవాల్తాపడు-పూచీపడు,హామీయిచ్చు.
అవి-ఆ వస్తువులు-అవ్వి, ఆయవి.
అవికిరి-నలికిరి, నలికండ్లపాము.
అవిగో-గో = దూరపువస్తువులను చూపుటను సూచించుపదము.
అవిటి-అవయవలోపము కల(ది)వాఁడు.
అవిధిపడు-శ్రమపడు, ఆయాసపడు.
అవిధిపెట్టు-శ్రమపెట్టు, ఆయాసపెట్టు.
అవియఁ(బడు)బాఱు-పగులు. చీలు.
అవియించు-పగుల్చు, చీల్చు.
అవియు-పగులు,చెదురు.పొంగు.ఉబుకు.
అవిరి-కంటిజబ్బు-అయిర. నీలిమొక్క.
అవిరేణి-చూ. అరివేణి.
అవిశసంచి-బిచ్చపుసంచి, పెద్దసంచి.
అవిసి-అగస్త్య = అగి(సి-య)సె.
అవిసిపోవు-చితుకు, చీలు,
అవిసియ-సె = అతసి,అవిసి, అగిసె.
అవిసెనూనె-అగిసెవిత్తులనూనె.
అవు-అగు, ఔ, కలుగు, అట్లే.
అవుఁగదే-ఆహా! అగుఁగదే, ఔఁగదే.
అవుఁగా-నమ్మతి, అవునుగదా.
అవుఁగాక-అగుఁ(ఔఁ)గాక, అట్లేకానిమ్ము
అవుఁగాదను-అవునుకాదు అనివిమర్శించు.
అవుఁగాములు-అగుట, కాకపోవుట.
అవుఁగు-పాలవంటకము, ఔఁగు.
అవుకాఁపు-అద్దెకాఁపురము, ఔకాఁపు.
అవుకు-జంకు, కొంకు, లోటు; బలము లేనిది, చెడినది, వెనుదీయు; రూ. ఔకు.
అవుఘళము = చూ. అవఘళము.
అవుజు-బురద, క్రీడాసరస్సు. జలయంత్రములుకలగుడు, బావి. కాలువ. రూ.ఔజు.
అవుటము-ఏన్గులు పుట్టు తావు.

అవుడు-పెదవి, క్రిందిపెదవి, పల్లు. ఔడు.
అవుడుకఱచు-కోపమునపెదవికొఱుకుకొను
అవుడుమాయు-పెదవిదాఁటు, నోరుజాఱు.
అవుతుఖానా-స్నానపు(తొట్టి)గది, తొట్టి.
అవుదరి=ఔదరి, కాలువ.
అవుదల-తల, ముందల-రూ. ఔదల.
ఆవుదు=అవుజు, కాలువ. జలయంత్రముకల దిగుడుబావి, రూ. ఔదు.
అవును-అగును, ఔను, ఒప్పుకోలు.
అవునే-అగునా, ఔనె (భార్యనుపిలుచుట)
అవుబలము-ఒక జెట్టిపెనకువ.
అవుర-రా=ఔర, ఔరా! ఆహా! ఆశ్చర్యార్థకము, రూ. అగు(ర)రా.
అవురడి-ఈసడింపు, ఔరడి.
అవురవుర(రా)-ఆహా, అవురా ఆహాహా.
అవురు-అగురు, అవురుగడ్డి, ఔరు.
అవురుసవురు-నలఁగి(తరిగి)నది, డస్సినది.
అవురుసవురగు-నలఁగు, తగ్గు, కృశించు.
అవుల-పిదప, ఆవల, అక్కడ రూ. ఔల.
అవులఁబెట్టు } తొలఁగించు, త్రోయు, విర
అవులజరపు } మించు.
అవులు-అగులు, ఊడు, పగులు, ఔలు.
అవులెమ్మ } ఔనౌను, ఔనులే, ఔలెమ్మ.
అవులే } ఔలే.
అవుసలి-అగసాలి, కంసాలి. [ఔసు.
అవుసు-వయః=సొగసు, ఒయ్యారము,
అవుసుక(త్తియ)త్తె-ఒయ్యారి, సొగసుకత్తె.
అవుసుకాఁడు-వయస్వి=అందగాఁడు, సీటుకాఁడు. రూ. ఔసు(హౌసు)కాఁడు.
అవ్వ-అంబ=చూ. అవ.

అవ్వరొ-రో=ఓ తల్లి! (పిలుపు).
అవ్వగూరపండు-శౌరిపండు.
అవ్వల-అవతల, ఆవల, అవల, ప్రక్క.
అవ్వలఁద్రోలు-త్రోసిపుచ్చు.
అవ్వలికించు-ఆవలకుఁ దొలఁగించు, పూను.
అవ్వలికించుకొను-త్రోసివేయు, చెరుగు, అలముకొను, మాఱుమొగముపెట్టు.
అవ్వలించు-పూను, పెడమోముపెట్టు.
అవ్వారి-అవారి, అపరిమితము.
అవ్వి-అవి, ఆయవి.
అష-అఁట (ఛాందసప్రయోగము)
అషడ్డాలముగా-అసమానముగా.
అసటఁబెట్టు-బురదలోఁబెట్టు, కీడుచయు
అసడ్డ-అశ్రద్ధ=ఉపేక్ష, ఈసడింపు.
అసడ్డచేయు-అశ్రద్ధచేయు, ఉపేక్షించు.
అసదు-అసత్=సన్నని, చిన్న.
అసమడించు-లెక్కపెట్టు
అసము-యశః=చనవు, కీర్తి, గర్వము
అసమెక్కు-ప్రసిద్ధికెక్కు
అసరలు-రక్కసులు, పూర్వదేవులు.
అసరవేయు-జాగువేయు, ఆలసించు.
అసరసం(జ)జె-అసురసంధ్య, మునిమాపు-అసరసంజ.
అసరు-ఆకుపసరు, చిక్కు; లేఁతది.
అసలా(డు)రు-ఎసలారు, ఒప్పారు, మీఱు.
అసలు-అడుసు, బురద, రొంపి.
అసలు-మొదటిసొమ్ము, సంచిమొదలు.
అసలుఁబుట్టువు-తామర-పంకజము.
అసలుకొను-బురదయగు.
అసలుకొలుపు-బురదచేయు.

అసఁడమసఁడు-ఒప్పు, పెరుగు.
అసలుసందె-మువిమాపు.
అసవస-జాగు, ఆలస్యము.
అసాదు-బళీ, శబాసు-హసాదు.
అసారు-వీలు, విశ్రాంతి.
అసి-చిన్నది, కొంచెము
అసిఁబోవు-తప్పిపోవు, చెదరు.
అసికిపోవు-పైకి పొక్కకుండు.
అసికోఁత-చిన్నముక్కలుగా కోయుట.
అసిగాయము-కత్తిదెబ్బ, పుండు
అసిమి-చిన్నగోనె, రొక్కపుసంచి.
అసిమిగొల్లెన-గోనెల గుడారము, డేరా
అసియాడు-అల్లలాడు, కదలు, వడఁకు.
అసియారుచు - ర్చు = కదల్చు, త్రిప్పు, వడఁకించు.
అసిరమ్మ-ఒకానొక గ్రామదేవత, మశూచి.
అసిలేరు-ఆశ్లేష = అశ్రేష *
అసివారు-సవారిమార్గము [టము.
అసివాఱు-మెల్లనినడక, వాహ్యాళి + చెరలా
అసివాఱుపోవు-స్వారిచేయు, విహరించు.
అసివోవు-తగిలి తప్పిపోవు, నశించు.
అసురుసురిగు-బడలు, సాకముడిగి తూలు.
అసురుసురు-శ్రమచే ఉస్సురనుట.
అసురుసురుమను-శపించు, తిట్టు.
అసె-సే = అసేయ్, ఒసేయ్, ఒసే.
అసోగము-అశోక = కంకేళి +
అస్తమానము-పొద్దుగ్రుంకు వేళ, ఎల్లప్పుడు.
అస్తము-హస్త = అత్తము, గుత్తి.
అస్తరు-వు = అతుకు, మాసిక.
అస్తావేస్తము-పిచ్చి, వేదుఱు.
అస్త్రి-అస్తరు అతుకు.
అస్తుపిస్తగు-తాఱుమాఱగు.
అస్తోపిస్తగు-ఎటూ తేలకుండు.
అస్సురు-అసురుసురు.
అహ(హ)హా-అహాహా, ఆహా, ఔరా,
అహా(రె-రే)హ(హా) - చూ. పై.
అహై-కుడిచేతిప్రక్క యెద్దు.
అహోరాబహోరా-మాటిమాటికి.

ఆ

ఆ-ఏని, యెడల(తప్పి(రా-రేని)నయెడల.
ఆంక-ఆఁక.
ఆంక్ష-సంఘబహిష్కారము, వెలి.
ఆండారి-ఏలిక, ప్రభువు, శివభక్తులబిరుదు
ఆండి-విశ్వకర్మల పురుషనామాంత్యపదము
ఆండ్రు-ఆఁడువాండ్రు.(ఏ.ఆలు), భార్యలు.
ఆండ్రెబ్బ-పిల్లల అల్లరి, పెంకెతనము
ఆంత్రటీక-ఒకానొక జెట్టివిసరు,
ఆంబురము-ఆమ్ల = చింతపండుచారు.
ఆంబోతు-ఆఁబోతు, అచ్చుబెద్దు.
ఆంబ్యాద-అమాయికత. [చెఱసాల, వెలి
ఆఁక-ఆంక, అడ్డు, ఆన, కట్టుపాటు, గట్టు.
ఆఁకగొను-ఆఁగు, ఆఁపఁబడు.
ఆఁకట్టు-అరికట్టు, నిల్వయుంచు, లోఁగొను, తన దనిపించుకొను.
ఆఁకగొలుపు-లాగు, అడ్డగించు
ఆఁకట్టుకొను-తన దనిపించుకొను.
ఆఁకతోఁట-కంచెవేసిన తోఁట, రాజునకై ఆఁకట్టియుంచిన తోఁట.
ఆఁకత్రాడు-కవ్వపుత్రాడు
ఆఁకనుబెట్టు-ఆనపెట్టు, శాసించు.

ఆఁకపడు-అడ్డ(గింపఁ)బడు.

ఆఁకపెట్టు } అడ్డగించు, ఆనపెట్టు, ఆఁకిడు.
ఆఁకయిడు }

ఆఁకయిల్లు-చెఱసాల-బందికానా, కారా.

ఆఁకయొనర్చు-ఆఁకట్టు, అడ్డగించు.

ఆఁకర-ఆకురాయి.

ఆఁకరము-అగ్రహా = పగ. పొగరు, అము.

ఆఁకలి-ఆఁకొన్నతనము, క్షుత్తు.

ఆఁకలి(ళి)ంచు-బోధపఱచుకొను.

ఆఁకళిం(త)పు - లెస్సగా తెలిసికొనుట, పొగడిక, పనిసేఁత.

ఆఁకలువిడుచు-కట్లువిప్పు.

ఆఁకవిరితోఁట-ఆఁకట్టిన పూలతోఁట.

ఆఁకవెట్టు-అడ్డగించు, ఆనపెట్టు.

ఆఁకించు } అడ్డుపెట్టు, ఆఁకయిడు, బాధించు.
ఆఁకిడు }

ఆఁకొను-ఆఁకలిగొను.

ఆఁకొన్నతనము-ఆఁకలి-క్షుత్తు

ఆఁగాఁకర-అడవికాఁకర-కంకసి.

ఆఁగించు-ఆఁపు, అడ్డగించు.

ఆఁగికొను-అడ్డుకొను, విరోధించు.

ఆఁగు-అడ్డగించు, అఱఁగు. ఓర్చు, ఉడుగు, కాపాడు, తాళు, మోఁచు.

ఆఁగుదెంచు-ఆఁగఁజొచ్చు, ఆఁగు.

ఆఁచికొట్టు-నిదానించికొట్టు, గట్టిగాకొట్టు.

ఆఁచికొను-కొల్లగొను, దోఁచుకొను.

ఆఁచికోలు-కొల్ల, దొంగతనము.

ఆఁచు-ఆఁగించు, ఆఁపు, అణఁగించు.

ఆఁటగు-చాలు, తాళు. [యాలు.

ఆఁటది-ఆఁడునట్టి బాలిక, ఆఁడుది, వెల

ఆఁటివచ్చు-సరిపోవు, కలిసివచ్చు.

ఆఁటు-చాలు, తాళు, సరిపడు; ఆఁడుది.

ఆఁటుగొను-వెనుదీయు, తాళు, చాలు.

ఆఁటుఁబోటు-వంత, వెత.

ఆఁడంగి(లేకి)-ఆఁడుచిన్నెలుగల మానిసి, పేఁడి, కొజ్జా.

ఆఁడంగులు-ఆఁడువాఁడ్రు, ఆండ్రు.

ఆఁడది-ఆఁడుది, ఇంతి, అతివ.

ఆఁడపిక-పిల్ల, కన్నె, బాలిక.

ఆఁడబ్బి-ఆఁడంగి, కొజ్జా, పేఁడి.

ఆఁడారిమాట-చేతకాని మాట.

ఆఁ(డి)-డు = మతుబర్థక ప్రత్యయము. (ఉ॥ వన్నెలాఁడి వన్నెలాఁడు) మొ॥

ఆఁడుగట్టు-ఆఁడుదాని కోకకట్టు.

ఆఁడుఁగూచి-గయ్యాళి-ఱాగ.

ఆఁడుఁగూఁతురు-ఆఁడుది. ఇంతి.

ఆఁడుఁగోల-స్త్రీహత్య.

ఆఁడుఁదనము-స్త్రీత్వము

ఆఁడుఁదోడు-తోఁబుట్టు(గు)వు, సోదరి.

ఆఁడుఁబడుచు-మగనిసోదరి, కూఁతురు.

ఆఁడుఁబాప-ఆఁడుపిల్ల, పడుచు, కన్నె.

ఆఁడుఁబుట్టువు-ఆఁడుదిగాఁ బుట్టుట

ఆఁడుగుఱి-ఒడికట్టు, పంగు, బుత్త, బుయ్య.

ఆఁడుతోడు-సోదరి-ఆఁదోడు

ఆఁడుది-ఆఁడది. ఆఁటది, స్త్రీ.

ఆఁడుదొంగ-దొంగతనము చేసిన ఆఁడుది.

ఆఁడుపడుచు-ఆఁడుఁబడుచు.

ఆఁడు(పాప)పిల్ల-అమ్మాయి, ఆఁడుబిడ్డ.

ఆఁడుపుట్టువు-స్త్రీ, ఆఁడుదిగాఁ బుట్టుట.

ఆఁడుబిడ్డ-కూఁతురు, ఆఁడుఁబడుచు.

ఆఁడుబీలు-ఆఁడుజాతి బీలు +
ఆఁడుమళయాళము-స్త్రీల సంఘము.
ఆఁడుమొత్తము-స్త్రీ సమాజము.
ఆఁడుమొలు-ఆఁడుదాని కుయ్యి.
ఆఁదోఁక-ఆవుతోఁకవలె పోనుపోను సన్న
నైన రూపు.
ఆఁదోఁకపడు-ఆఁదోఁకగా నుండు.
ఆఁదోఁకపాటు-ఆవు తోఁకవలె నగుట.
ఆఁదోడు-ఆఁడుఁదోడు.
ఆఁపివెట్టు-ఆఁపువెట్టు,
ఆఁపు-ఆఁచు, అడ్డగింత-ఆఁక.
ఆఁపుదల-నిలుపుదల.
ఆఁపువెట్టు-ఒకరిని నిలిపిపెట్టు.
ఆఁపుసేయు-అడ్డగించు,నిలుపు, బంధించు.
ఆఁబడ్డ-లేఁగ, పాలు విడిచిన ఆవుపెయ్య.
ఆఁబసి-ఆవు, మొదవు, గోవు.
ఆఁబెయ్య-ఆవుపెయ్య, దూడ, ఆఁబేయ.
ఆఁబెరుగు-ఆవుపెరుగు-గోదధి.
ఆఁబేయ-ఆఁబెయ్య, ఆవుపెయ్య, ఆబడ్డ.
ఆఁబోతు-ఆలపోతు,అచ్చుబెద్దు,ఆంబోతు
ఆఁబోతురౌతు-శివుఁడు-కోడెరౌతు.
ఆఁబోతుసొరము-ఋషభస్వరము. [ధ్వని)
ఆకట-అక్క(ట)టా (క్రాఁగుటయందగు
ఆకడ-అక్కడ, ఆడ.
ఆకతాయ-యి = ఆతతాయి, తుంటరి.
ఆకరణి-ఆరీతి
ఆకరి-ఒకతెగ కోయవాఁడు.
ఆకరు-వు = అకరు, కేసరము.
ఆకలము-ఆకుకూర,పత్రశాకము.
ఆకలించు-చూ. ఆకళించు.

ఆకలింత-పొగడిక, అగ్గింపు.
ఆక(లి)ళించు-బోధపఱచుకొను,కవిఁగించు.
ఆకళింపు-బుద్ధికెక్కించుకొనుట.
ఆకసము-ఆకాశ = మిన్ను, నింగి, దివి.
ఆకాత్యము-ఆగాయిత్యము.
ఆకాశగరుడి-రాకాసితీఁగె, మురుదొండ.
ఆకాశరామన్న-ఊరుపేరు లేనివాఁడు.
ఆకిడు-చీటియిచ్చు, ఆనతిచ్చు.
ఆకి(క్రీ)తము-అంతకుమునుపు.
ఆకిరాలు-పెండ్లాడు, ఆలు.
ఆకి-చెట్టు ఆకు, తాటాకు, తములపాకు,
బండికంటియాకు, విస్తరాకు, చెవికమ్మ,
నాఱు, పుట, అప్పుపత్రము, కమ్మ.
ఆకుఁగూర-గోఁగుకూర తోఁటకూర మొ॥
ఆకుఁజిఱుత-ఒకతెగ చిఱుతపులి.
ఆకుఁజిలుక. తెల్లచుక్కలు పెద్దఱెక్కలు
కల ఒక జాతిపురుగు,
ఆకుఁజెప్పులు-పల్చని అట్టచెప్పులు.
ఆకుఁదేలు-ఆకుమీఁది పచ్చపురుగు.
ఆకుఁబచ్చ-ఆకును బోలిన పచ్చరంగు.
ఆకుఁబత్రి-ఒకానొకపత్రి, లవంగపత్రి.
ఆకుఁబాచి-ఒక దినుసు పాచి-కుంభిక.
ఆకుఁబీఁకెలు-బూరాలకు ఆకుతో నమర్చిన
పీఁకెలు, పిల్లల ఒక ఆట
ఆకుఁబురుగు-ఆకుమిడత, పచ్చపురుగు.
ఆకుచుట్ట-తములపాకుల చుట్ట.
ఆకుజెముడు-ఒక ముండ్లచెట్టు,పత్రస్నుహి
ఆకుజెల్ల-ఒకదినుసు చేఁప.
ఆకుటి(క్క)ల్లు-గుడిసె, పాక.
ఆకుతెగుళ్లు-పాదులకు పట్టు పురుగు.

ఆకుతోఁట-తములపాకుల తోఁట. [చల్లు.
ఆకువోయు-నారువోయు, మడిలో వడ్లు
ఆకుప్పు-ఆకులు వండి చేసిన యుప్పు
ఆకుబుట్ట-తములపాకుల బుట్ట.
ఆకుమచ్చతెగులు-కొబ్బరియాకులకు బూడి
దరంగు మచ్చలేర్పడు తెగులు.
ఆకుమడి-నారుకై వడ్లు చల్లిన మడి.
ఆకుమడుపు - సున్నమురాచి ఈనెలుతీసి
మడిచిన తములపాకుల చుట్ట
ఆకుమళ్ళపట్టు-వరినారు వోయుటకై ఉప
యోగింపఁబడు పొలము.
ఆకుమిడుత-ఆకుపచ్చని మిడుత.
ఆకురాల్చు కారు-శిశిరఋతువు.
ఆకురా(తా)యి-లోహములను తాచుటకై
యుపయోగించు గరుకైన పనిముట్టు.
ఆకురాలుపుగళ్లు-ఆకులు రాలినపిమ్మట చెట్ల
యందుఁగనవచ్చు చిన్న గుంటలు.
ఆకులపాటు-కలఁత, బెదరు.
ఆకులువేసికొను-తాంబూలము వేసికొను.
ఆకుసంపెంగ - ఆకులవంటి పూలుగల
సంపెంగ-చంపకము.
ఆకుసంబేళ-తాంబూలపు తిత్తి, పొందాను.
ఆకుసన్నములు-ఒకదినుసు వడ్లు
ఆకె-ఆపె, ఆమె, ఆస్త్రీ, ఆపూజ్యురాలు.
ఆకెరువు-ఆకుల యెరువు.
ఆకొత్తు-అడకొత్తు, పోఁకకత్తెర,
ఆఁకొంట-ఆఁకలిగొనుట.
ఆఁకొను-ఆఁకలిగొను.
ఆఁకొన్నవాఁడు-ఆఁకలి గొన్నవాఁడు.
ఆక్టు-అం-చట్టము-ఏక్టు.

ఆఖరు-చివర, తుద, కడ.
ఆగండాలు-అబద్ధాలు.
ఆగడకాఁడు అకార్యము చేయువాఁడు.
ఆగడపలు-దొంతులుగా నేర్పడు మబ్బు
తునుకలు-అడిపలు, ఆడెబలు, ఆడెలు.
ఆగడము-అకార్యమ్ = కొంటెపని చెడ్డ
పని, రట్టు, వేరము, మోసము.
ఆగడించు-అవ్వపెట్టు, ధిక్కరించు
ఆగడీఁడు-ఆగడకాఁడు, దుండగీఁడు.
ఆగడులు-కొంటెపనులు.
ఆగము-తొందర, అల్లరి, గలాభా.
ఆగముచేయు-అల్లరిచేయు, వమ్ముచేయు.
ఆగాడి-ధాన్యపుపొల్లు, పొల్లువడ్లు.
ఆగా(యి)త్యము- అఘాధిక్యము = అలుపు,
అల్లరి, ఎద్దు, ఓగాత్యము-ఆగాయిత్తు-
ఆగారము-ఆహారము, దేవికిచ్చుబలి.
ఆగిచేయు-అల్లరిపెట్టు- యాగీచేయు
ఆగిడి-అడ్డు, అడ్డంకి.
ఆగివచ్చు-ఒదిగివచ్చు, ఆటివచ్చు.
ఆగు-ఉండు, తాళు, నిలుచు.
ఆగుబ్బతిలు-ల్లు-పెంపెక్కు,మించు,మీరు.
ఆగుబ్బు-పెంపు, అధికసంఖ్య, మెండు.
ఆగుబ్బుకొను } పెంపొందు, ముమ్మరిం
ఆగుబ్బులురేఁగు } చు, పేర్చు, నిక్కు.
ఆగొష్టు-అం, ఆగష్టునెల.
ఆఘా(యి)త్యము = ఆగాత్యము.
ఆచక్కి-ఆదరి, ఆవలను,
ఆచూకి-కీ = జాడ, పోబడి, ఆచోకీ.
ఆచూచు-లోనిగుణమును చూచు.
ఆచోకితీయు-జాడతీయు, కనిపెట్టు.

ఆచోటు-అచ్చోటు, అచొటు.
ఆజమాయించు-పరిశీలించు.
ఆజీలు-హాజరు, ఎల్లకాలము
ఆట-క్రీడ, నింద, గేలి గానుగ- వేడుక, పనిచేయుట, స్నానము, ఆడిక.
ఆటంకపఱచు-అడ్డుపెట్టు, ఆఁపు. [ము
ఆటంకము-అడ్డు, అడ్డంకి, అంకిలి,ఆతంక
ఆటకట్టు- స్తంభించు, ఓడించు.
ఆటకడాలు-ఒకదినుసు వడ్లు.
ఆటకత్తియ- త్తె-ఆటచేడియ-నర్తకి
ఆటకాఁడు-ఆటరి, దొమ్మరి.
ఆటకాయ-పోమరి క్రీడాసక్తుఁడు.
ఆటకొలను-క్రీడాసరస్సు.
ఆటగడలు-ఆ్రటగడాలనెడు వడ్లు
ఆటగించు-ఆటలాడు, క్రీడించు
ఆటగీము-విహారగృహము
ఆటగొట్టు-ఒక దున్నకపు పనిముట్టు.
ఆటచేడియ-ఆటకత్తె-నర్తకి.
ఆటడిగ్గియ-జలక్రీడలాడెడు నడబావి
ఆటతిప్ప-క్రీడాద్రి-కృతకాద్రి.
ఆటతెలవ-ఆటచేడియ, ఆటకత్తె.
ఆటతోఁట-హౌసుతోఁట-ఆరాము.
ఆటది-ఆటకత్తె ఆటచేడియ.
ఆటపట్టు } కాఁపురముండు చోటు, నర్తన
ఆటపాక } శాల, క్రీడారంగము.
ఆటపాటలు-క్రీడలు.
ఆటరి-ఆటకాఁడు, దొమ్మరి
ఆటలమ్మ-చిన్నమ్మవారు పొంగు.
ఆటలాడు-ఆడుకొను, ఆటాడు.
ఆటలుపాటలగు-శ్రమలేకుండ జరుగు.

ఆటవాఁడు-ఆటకాఁడు, ఆటరి, దొమ్మరి.
ఆటవిడుపు-బడిసెలవు, విశ్రాంతివేళ.
ఆటవెలఁది-ఆటకత్తె, పద్యభేదము.
ఆటసాగు-చలామణియగు, కొనసాగు.
ఆటాడు-నవ్వులాడు, ఆటలాడు.
ఆటివచ్చు-అచ్చివచ్చు, చాలివచ్చు.
ఆటు-అడుపు, వెత, వగపు, తగ్గుట.
ఆటుఁబోటు-పెంపు, వగపు, సముద్రపు టలల రాకపోకలు.
ఆటువారము-ఖిచ్చము,అయ(యి)వారము,
ఆటొచ్చు-అచ్చివచ్చు, కలిసివచ్చు.
ఆ్రటగడాలు-ఒకదినుసు వడ్లు.
ఆట్లఁడు-తుంటరి, ఉలిపికట్టె,
ఆట్లమ్మ-ఆటలమ్మ, తట్టు, పొంగు.
ఆట్లాట-క్రీడ, ఎగతాళి.
ఆడ-అక్కడ, ఆచోటు.
ఆడపాప-జమీందారుల నగళ్లలోదాసి.
ఆడవండు-(శాసన) ప్రభువు, అధికారి.
ఆడాడ-అక్కడక్కడ,
ఆడాలు-తుప్పజాతి-చంద్రశూర +
ఆడి-ఆడీ, నీరుకోడి. బాతు.
ఆడించు-కదల్చు, పల్కించు, ఆర్చు.
ఆడిక-నింద, ఆట, ఆడికోలు, ఆరడి.
ఆడికపడు-దూఱువడు.
ఆడికొను-ఆలుకొను.
ఆడికోలు-ఆరడి, నింద, కప్పము.
ఆడితప్పు,మాటతప్పు, బొంకు,
ఆడినెల-ఆషాఢమాసము.
ఆడిప(బ)లు - మబ్బుదొంతరలు, ఆగడపలు, రూ. ఆడెపలు, ఆడెబలు.

ఆడిపోసి(సు)కొను-దూఱు, ఏకు.
ఆడీ-ఆడి. ఆడె(డే)లు, నీరుకోడి.
ఆడు-నడయాడు, ఆడిపోసికొను, ఆటాడు, మాటాడు, వేఁటాడు, గానుగాడు, చేయు.
ఆడుకొను-మాటాడు, తిట్టాడు.
ఆడుకొ(నుము)-మ్ము = ఆడుకో.
ఆడువరి-కోట చుట్టుగోడ, అలంగము.
ఆడువా(రలు)-ళ్లు - ఆళ్వార్లు = ద్రావిడ ప్రబంధకర్తలగు విష్ణుభక్తులు.
ఆడె-ఆరెపూవు, ఏఱుజాజి, పొత్తమునందొక భాగము
ఆడెప(బ)లు = మెట్లవంటిమబ్బుతునకలు.
ఆడె(డే)లు-ఆరణపక్కి. బాతు. నీరుకోడి.
ఆడ్లపట్టు-అడ్లు(ఆరికలు)పండుపొలము.
ఆడ్వాని, ఆడ్వారు } ప్రభువు.
ఆణంగులు-అఁడంగులు, ఆంధ్రు.
ఆణి - ముత్తెపుగుండ్రఁదనము, కీలకము, ఆయువుపట్టు. ముత్తెము; మేలైనది.
ఆణికాఁడు-కీలెఱిఁగినవాఁడు.
ఆణిపూస-ముత్తెము, హారుమంజి.
ఆణిపోటు-ఆయువుపట్టునఁబొడిచిన పోటు.
ఆణిమ-మేలుతరము, ఎక్కుడు, లెస్స.
ఆణిముత్తెము-గుండ్రనిముత్తెము-కట్టాణి
ఆణియ-ఆనియ, ఆణె, కంతి, దద్దురు.
ఆణియము - అనేక పట్టణములు గల భూభాగము-మాగాణి-నాడు, ఆణెము
ఆణీ-ఆణి, ఆను. కిటుకు, గుండ్రని.
ఆణె-ఆణియ.
ఆణెము-ఆణియము, పశువుల మేలుజాతి.

ఆణ్ణి-స్త్రీ నామాంతములందు చేర్చుపదము.
ఆత(గా)ఁడు-ఆ మనుజుఁడు, అత(ఁడు)ను.
ఆతట్టు-ఆప్రక్క- ఆవైపు.
ఆతను-ఆతఁడు, ఆతగాఁడు.
ఆతల-ఆవల, పిదప, ఆవలిచోటు.
ఆతలీతలసేయు-అట్టిట్టుచేయు.
ఆతు-ఉపస్థరోమము.
ఆతుది-నాటిది, ఆచివర.
ఆతుమ-ఆత్మ. జీవాత్మ, పరమాత్మ.
ఆతురపడు-కలఁతపడు, పాటుపడు.
ఆత్రగాఁడు-తడఁబడినవాఁడు.
ఆత్రము-తొట్రు, బెడద, చేటు-ఆత్తరము.
ఆత్రపడు-కలఁతపడు, ఆశపడు
ఆద-ఆధి = చింత, ఆత్మ = ఎడఁద.
ఆదంపట్టి-తురకల ఏలుబడిలో కార్మికులపై విధించిన పన్ను.
ఆదట-దయ, జాలి, ఆస, తృప్తి; పిదప.
ఆదటపో(వో)వు-తనివినొందు.
ఆదమఱచు-మైమఱచు, ఏమఱు.
ఆదమఱపు-పరాకు, ఏమఱుపాటు.
ఆదర(రా)బాదర(రా)-మిక్కిలి తొందర.
ఆదరికము-ఆదరణ.
ఆదరువు-ఆధార = అండ, మేలు.
ఆదా-హి. ఆదాయము, నిల్వ.
ఆదలాబాధలా, ఆదాబాదా } తొట్రుపాటు, గాబరా, కంగారు-ఆదరాబాదరా
ఆది-నమూనా, మచ్చు, గుఱి.
ఆదికొను-అదుము, ఎదుర్కొను, కన్నువేయు, పొంచియుండు.
ఆదివెలమలు-ఒకతెగ వెలమలు.

ఆగుకొను-కాపాడు, అండయగు.
ఆదుర్దా-తొందర, కలంత, తహతహ.
ఆదెరువగు-ఆధారము కల్పించు
ఆదెరువుచూపు-బ్రతుకుదెరువు చూపు.
ఆదొండ-ఆరుదొండ +, అడవిదొండ.
ఆదోబాదో-లాభమో నష్టమో.
ఆన-ఆజ్ఞ = ఆనతి, తోడు, ఒట్టు, ప్రతిన, సాక్షి, క్రీస్తుశకమునకు గుర్తు.
ఆనక-కొంతసేపైన పిదప.
ఆనకట్ట-ఏటి అడ్డకట్ట, వంతెన.
ఆనకట్టు-ఆనకట్ట, ముల్లువిఱిగి చర్మముపై కాయగాచు.
ఆనకపోవు-లెక్కలో పడకపోవు
ఆనగపుకాయ-సొరకాయ.
ఆనటము-చెలిమి, నేస్తము, ఆనుట
ఆనతి-ఆజ్ఞప్తి = సెలవు, అనుమతి
ఆనతి(యి)చ్చు-సెలవిచ్చు, చెప్పు
ఆనప(కాయ)-సొరకాయ అలాబుపు.
ఆనపెట్టు / ఆనవొడుచు } ఆజ్ఞాపించు, ఒట్టుపెట్టు, ఉపదేశించు.
ఆనపోవు-ఒట్టుపెట్టుకొను.
ఆనబ-అలాబువు, సొరకాయ.
ఆనవాయి-పరంపరగావచ్చు ఆచారము.
ఆనవాలు - గుఱుతు, జెండా, రుజువు, మఱగఁగాచిన పాలు. రూ. ఆనాలు.
ఆనవాలుపట్టు-గుర్తించు, రుజువుచేయు.
ఆనవాలుపెట్టు-గుర్తుపెట్టు.
ఆనాది-బోయ, చెంచు ఆకరి,
ఆనాలు-ఆనవాలు, మచ్చ, భక్ష్యవిశేషము.
ఆనించు-అంగఁజేయు, తాఁకించు.

ఆనిక-అండ, ఆసరా, చేవ, త్రాగుడు.
ఆనియ-ఆనె, ఆణియ.
ఆను - అంటు, అందఁజేరు, అడ్డగించు, అణఁచు, ఓర్చు, కానఁబడు, తాల్చు, పొందు,రుచిచూచు-ఊను,మోచు;కీటుకు.
ఆనుకంట్లము-ఒక దినుసునంచి
ఆనుకఱ్ఱ-ఊఁతకోల.
ఆనుకొను-ఆఁకట్టు, ఊఁతగొను
ఆను(గ-ము)గు-సొర, ఆనప, తుంబి +
ఆనుట ఆనిక, క్రోలుట త్రాగుట.
ఆనుడుబిల్ల-(ళ్ల) = తలగడ-గబోళి.
ఆనుపానులు-పుట్టుపూర్వోత్తరాలు.
ఆనువాయితి-అలవాటు, ఆచారము.
ఆనువు-ఆనిక, ఆసరా, అండ, ఊఁత.
ఆనె-దద్దురు--ఆనియ, ఆణె.
ఆపడ్డ నాఁగలి కట్టఁదగిన పశువు
ఆపము-అప్పము, అపూపము [సురులు.
ఆపనోపాలు-జ్వరతీవ్రతచేఁ గల్గు ఆసురు
ఆపాటున-అకస్మాత్తుగా, అప్పుడే.
ఆపుచేయు-నిలుపుదలచేయు
ఆపె-ఆమె, ఆకె, ఆయమ ఆ స్త్రీ.
ఆపొసనము-అపోశనమ్ = భోజనమునకు నకు ముందు జలము పుడిసిటఁబట్టి అభిమంత్రించి త్రాగుట.
ఆపొసనమెత్తు-ఆపోసనము పట్టు.
ఆపోక-ఆపోవుట, తనివి, తృప్తి.
ఆపోవు-తనివిసెందు, తనియు.
ఆపోస(సా)నము-ఆపొసనము.
ఆబ-కంటినల్లగ్రుడ్డు. పేరాస.
ఆబకారి-కల్లుసారాయీల పన్ను.

ఆబపడు-పేరాసపడు.
ఆబరించుకొను-సమకూర్చుకొను
ఆబలు-ఆవలు,ఆవాలు
ఆబాది-గ్రామకంఠము.
ఆబాదు-చక్కఁబడినది.
ఆబిడ-డె = అబిడ్డ,ఆవిడ-డె
ఆబు(బూ)రి-ఆబూరి. గణ్యము.
ఆబువ్వతీఁగ-ఒకానొక ఓషధి.
ఆబూతి-ఆభుక్తి = ఎక్కువతిండి.
ఆబూతికాఁడు-తిండిపోతు, తిండీఁడు
ఆబోరుదక్కించు-పరువు నిలఁబెట్టు
ఆభాసు-లేనిదున్నట్లు తోఁచుట
ఆమంబులుపేయు-అపక్వముగా నుంచు.
ఆమడ-రెండుక్రోసులు-యోజనము
ఆమడ(డా)లు-కవలపిల్లలు కవలు.
ఆమతి-ఆమంత్రణ-పిలుపు,సెలవు.చోటు
ఆమతించు-పిల్చి విందిడు, పూజించు.
ఆమతింపు విందు, పిలుపు, ఆరగింపు.
ఆమతికొలుపు-ల్పు = ఉంచు, నెలకొల్పు.
ఆమతిలు_ల్లు = పుట్టు. కలుగు.
ఆమదము-ఆమండ = ఆమిద(దె)ము.
ఆమ(ణి)ని-వేసవి, పెంపు, కళ్లము, పంట ఒబ్బిడి, పండుగ-ఆమెత,
ఆమనిచెలి-మన్మథుఁడు-కంతుఁడు.
ఆమనిజేఁడు-వసంతుఁడు.
ఆమము-(వ్యా)ఆనము. కుమ్మరావము.
ఆమవడ-ఆమ్లవటిక, ఆవడ.
ఆమి-ఆము. అహమ్ = మత్తు, పొగరు.
ఆమిక-హామిక _ కావరము, మదము
ఆమికొను = ఆముకొను.
ఆమిఏనుఁగు = మదించిన యేనుఁగు.[తి-
ఆమి(త)తి-ఆమంత్రణమ్ = పిలుపు. ఆను
ఆమీలు-(హిం. అమీర్) అమలుదారుఁడు
ఆము-ఆమి, క్రొవ్వు, అహము.
ఆమిద(దె)ము-ఆమండ-దివ్వెచమురు.
ఆముకొను-పొగరెక్కు, పైకొను,అలము కొను ఆమెక్కు.
ఆముఏనుఁగు-మదగజము,
ఆముదపుచెట్టు-ఏరండవృక్షము
ఆముదము-దివ్వెచమురు, ఆమిదము.
ఆముదమురాయు-ధనమపహరించు
ఆముదాలు-ఏరండ బీజములు.
ఆమునీరు-మదజలము.
ఆమురతము-రోషము, గర్వము.
ఆమువలచు-ఆమెక్కు, గర్వించు.
ఆమె-ఆపె, ఆకె, ఆయమ.
ఆమెక్కు-పొగరెక్కు. చుట్టుకొను
ఆమెత-ఆమతి, ఆమి(త)తి, పండుగ.
ఆమెతపెట్టు-విందుచేయు, పిలుచు.
ఆయక-ఆయప, ఆయమ, ఆకె, ఆస్త్రీ.
ఆయకట్టు-సాగునేలమొత్తము, వచ్చుబడి.
ఆయకము-ఆహక = కుదువ, తాకట్టు.
ఆయకాఁడు-పన్ను వసూలు చేయువాఁడు.
ఆయగము-ఆయోగ = కత్తిపిడి, చిత్ర కంబళము.
ఆయతము-ఆరంబము, పూనిక, ఉంకింపు
ఆయతి-కారు, తఱి, కందాయము.
ఆయతించు-అస్తరింపఁజేయు.
ఆయతికాఁడు-గడనకాఁడు.
ఆయతిచూపు-విస్మృతితెలుపు.

ఆయత్తపడు-సిద్ధపడు. పూను.
ఆయది-అయ్యది, అది, ఆవస్తువు.
ఆయన-ఆపూజ్యుఁడు, ఆత(గా)ఁడు.
ఆయన-ఆయమ, ఆయక, ఆపె, ఆ స్త్రీ.
ఆయపఱచు-ఆదాయము కల్గించు.
ఆయమ-ఆయన, ఆయక, ఆమె, ఆయమ్మ.
ఆయము - ఆయువు (పట్టు) గుట్టు. ఆదాయము, గుత్తాలసాల, సుంకము.
ఆయమెఱుఁగు-ఆదాయము తెలిసికొను.
ఆయయి-ఆయాయి, ఆయా, అయ్యాయి.
ఆయర్లు-దయ, మాలిమి, అరులు.
ఆయలు-సుంకము, ఆయము.
ఆయలె(లే)-ఆయెను లెమ్ము.
ఆయవారమెత్తు-బిచ్చ(తిరిప)మెత్తు.
ఆయవారము-యాయావర = బిచ్చము.
ఆయసుంకము-సుంకాదాయము.
ఆయా-హి దాసి, సేవకురాలు. [ఆయై.
ఆయా-యి = అయ్యాయి, ఆయ్యా-యి.
ఆయాసపడు-బడలు, అలసటపడు
ఆయాస(పఱచు)పెట్టు-కష్టపెట్టు.
ఆయి-(బాలపరిభాష)వేఁడి, నిప్పు, ఆవి.
ఆయికము వెట్టు-తాకట్టుపెట్టు
ఆయిటి-బూరుగ-గు. శాల్మలి +
ఆయితపడు-సిద్ధపడు, సంతనకట్టు.
ఆయితపాటు-తయారగుట, పూనిక.
ఆయితపెట్టు-తయారుచేయు.
ఆయితము-ముస్తాబు, సన్నాహము.
ఆయితు-తగినది, ఆయిత్తు.
ఆయిత్తపడు-సిద్ధమగు, ఆయత్తపడు.
ఆయిత్తపాటు-సన్నాహము, తయారు.

ఆయిత్తము-ఆయితము, ముస్తాబు.
ఆయిత్తు-సాధ్యమైనది, తగినది.
ఆయిదము-ఆయుధ = కత్తి మొ॥
ఆయివారము-బిచ్చము, ఆటువారము.
ఆయివెట్టు-ఆవిరికి ఉడికించు, ఆవిరివలన చెమట పుట్టించు.
ఆయిని-ఆర్యాణి = పూజ్యురాలు.
ఆయుగము-ఆయగము.
ఆయుర్దాయము-ఆయువు, జీవితకాలము.
ఆయెడన్-అయ్యెడన్, అక్కడన్, ఆడన్.
ఆయెనా-అయినచో, అయినదా.
ఆయై-ఆయాయి, అయ్యై, అయ్యాయి.
ఆర-ఆరా, పిలుపు (బాలికలారా).
ఆరంగపువక్క-మేలుజాతి వక్క.
ఆరంజోతి-అరుంధతి-అరంజోతి.
ఆరంబము - ఆరంభ = పూనిక, తొలకరి పైరు, మొదలుపెట్టుట రూ. ఆరబము.
ఆరఁగన్-నిండుగా, ఒప్పుగా.
ఆరఁగూరు-లెస్సగా నాటు, నిండు.
ఆరఁబండు-విఱుగఁబండు, మిక్కిలి మగ్గు.
ఆరఁబారు-ఎండఁజొచ్చు, విస్తరిల్లు
ఆరఁబెట్టు-ఎండవేయు, ఇగిరించు.
ఆరకాటి-ఓడసరంగు, ఓడంగి.
ఆరకాఁడు-సేద్యకాఁడు, రైతు.
ఆరకూడు-పూటకొకచోఁ దినుట.
ఆరగించు-ఆహారించు = ఆను, తిను.
ఆరగింత-కుడుపు, సాపాటు, విందు.
ఆరగింపఁజేయు-తినిపించు.
ఆరగింపు-ఆరగింత, ఎర, తిండి.
ఆరగింపుచేయు-దేవునకు నివేదించు.

ఆరజకాఁడు-చూ. ఆవజకాఁడు.
ఆరజము - ఇంపు,లీల,రుంజవాద్యము, మధురధ్వని. రూ. ఆర్జము, ఆవజము.
ఆరజీఁడు-చూ. ఆవజకాఁడు.
ఆరట-వగ, వంత, విశ్రాంతి. రూ. ఆరాట.
ఆరటపడు-ఆరటించు, వగచు
ఆరటపఱచు-ఆరటపెట్టు. పీడించు.
ఆరటపాటు-వంత, వగ. వగపు.
ఆరటపెట్టు-బాధించు. పీడించు.
ఆరటము-ఆరాటము, వంత. వగ.
ఆరటించు-కాఁగు, వగచు, ఆరాటించు.
ఆరడము-పూనిక, హెచ్చరిక.
ఆరడి-ఆఱడి. అవ్వ. ఱట్టు, ఆడిక.
ఆరణపక్కి-ఆడేలు, బాతు, కొక్కెర.
ఆరణాలు - ఆరణ్యకమను వేదమందలి కొన్ని పనసలు.
ఆరతి-ఆరాత్రికమ్ = హారతి-నివ్వాళి.
ఆరదొండ-ఆరుదొండ, ఆదొండ +
ఆరబము-ఆరంబము, పూనిక, పైరు.
ఆరబముసేయు-మొదలుపెట్టు. పూను.
ఆరముగ్గు-మిక్కిలి పరిపక్వమగు.
ఆరయు-వెదకు, వగచు, చూచు. అరయు.
ఆర(రె)రే-అరెరే, బాపురే, ఒరే.
ఆరవేయు-గాలిపారనిచ్చు, ఎండించు.
ఆరళ్లు-ఒక దినుసు వడ్లు.
ఆరా-కూపీ, ఆచూకీ, గుట్టు.
ఆరాట-ఆరట, వెత, వగపు.
ఆరాటపడు-ఆయాసపడు, వగచు.
ఆరాటము-ఆరటము, అలసట, వెత.
ఆరాటించు-వగచు, తహతహపడు. రూ. ఆరటించు.
ఆరాతీయు-ఆచూకీతీయు, కూపీతీయు.
ఆరాము-ఆటతోఁట, విశ్రాంతి, ఆరెము
ఆరి-ఒక దినుసుచెట్టు, గ్రామసీమలు.
ఆరించు-ఆరఁజేయు, ఎండించు.
ఆరింపా - అడితిదారు, నేర్పరి, మూటలు మోయువాఁడు.
ఆరిక(కె)లు-అరుకలు, అరుగలు, ఆళ్లు.
ఆరియము ఆటతోఁట-ఆరెము. ఆరాము.
ఆరితి-ఆర్తి = వంత, వగ, పీడ.
ఆరితీ(తే)ఱు-గడిదేఱు, దిట్టపడు
ఆరివేరపుఁదపసి-నారదుఁడు.
ఆరివేరము-అరివీర్య = కయ్యము, చింత.
ఆరు-కలుగు,ఒప్పు, నిండు; నింద, అవ్వ. స్త్రీల కడుపుమీఁది నూగారు, గుంటక యను పనిముట్టులోని ముఖ్యభాగము
ఆరుక(గ)లు-ఒక దినుసువడ్లు-ఆ(ర్లు)ళ్లు.
ఆరుచు-అణఁగించు, ఆడించు, ఎండించు, పలికించు, స్నానముచేయించు, ఱెప్పలు కదలించు, వీచు. రూ. ఆర్చు.
ఆరు(ట)డు-కల్గుట, నిండుట, ఒప్పుట.
ఆరుదూఱు-అల్లరి, అవ్వ, ఱట్టు.
ఆరుదొండ-అడవిదొండ,ఆ(ర)దొండ +
ఆరుద్ర-(ఆర్ద్రా)గొల్లకావడి చుక్కలగుంపు.
ఆరుద్రపురుగు-పట్టు(పసిఁడి)పురుగు.
ఆరునూరగు-తలక్రిందగు, తార్మారగు.
ఆరునొ(న్నొ)క(క్క)టి - ఏడు.
ఆరుపు-కేక, బొబ్బ, అర్పు.
ఆరుపోరు-ఎడతెగనిపోరు దొమ్మి ఇబ్బంది.
ఆరుపోరు లేకపోవు-జాడ తెలియకపోవు.
ఆరుబైలు-పైకప్పులేనిచోటు, ఆరబయలు.

ఆరుమూడగు - గచ్చుబిచ్చగు, వమ్మగు, సగానికి సగమగు.
ఆరువంట్య-చలిపందిరి, పానీయశాల.
ఆరువాపి-కొంత పేలురకము.
ఆరె - చెప్పులుకుట్టు సూది, ఒక దినుసు బాణము, ఒక చెట్టు, మరాటివాఁడు, అరెరె.
ఆరెకుఁడు-ఆరక్షః = తలారి, కొత్వాలు.
ఆరెకోల-బరికోల, మునికోల.
ఆరెతీఁగ-పానీయవల్లి + [జాజి +.
ఆరెపువ్వు-ఒక సుగంధ ద్రవ్యము, ఏలు
ఆరెబొట్టె-కోడికాలి ఒంటిగోరు.
ఆరెమరాటీలు-బొమ్మలాటగాండ్రు.
ఆరెము-ఆరాము, ఆటతోఁట, అరవము.
ఆరెవడ్లు-సూదులవంటి కొనలుగల వడ్లు.
ఆరేరు-నాగేళ్లబారులో రెండవది.
ఆరోగి(గ)ణము-ఓగిరము, ఆరగింత.
ఆరోగిణమొనర్చు-కుడుచు, సాపడు.
ఆర్గురు-ఆరుగురు, ఆర్వురు.
ఆర్గురుతల్లులకొమరుఁడు-కొమరసామి.
ఆర్చు-ఆరుచు, అఱచు, బొబ్బరించు,
ఆర్చుతీర్చు-కోర్కెతీర్చు, ఊరార్చు.
ఆర్చుపేర్చు-చెలరేఁగు, ముమ్మరించు.
ఆర్జము-చూ. ఆరజము.
ఆర్తి-ఆరితి, వంత, వగపు, పీడ.
ఆర్దము-ఆఱుతూములు-ఆఱుము.
ఆర్పు-ఆఱుపు, ఆఱావు, బొబ్బరింత.
ఆర్వేరము-ఆరివేరము, జగడము.
ఆర్వేలవారు-నియోగిశాఖీయులు.
ఆఱ(గట్టు)బెట్టు-బట్ట ఎండవేయు.
ఆఱడి-ఱట్టు, దూఱు, వమ్ము, చెడ్డ, వెత.
ఆఱడిచేయు-చెఱచు, వమ్ముచేయు, తిట్టు.
ఆఱడిపడు-ఱవ్వపడు, పొల్లపోవు.
ఆఱడిపుచ్చు-వమ్ముచేయు, ఱవ్వపెట్టు.
ఆఱడిపె(వె)ట్టు-దండుగచేయు, కష్టపెట్టు.
ఆఱడిపోక-వమ్మగుట, వగచుట.
ఆఱడిపో(వో)వు-వమ్మగు, చెడు.
ఆఱవసంద్రము-పాల్కడలి-క్షీరాబ్ధి.
ఆఱావు-అఱుపు, ఆర్పు, బొబ్బ.
ఆఱిచను-ఆఱిపోవు, నశించు, పోవు.
ఆఱిపోవు-నశించు, చెడు, నష్టపోవు.
ఆఱు - ఇంకు, తగ్గు, చచ్చు; నూగారు, ఎండు, అయిదునొకటి.
ఆఱుగంట్లకచోరము-గంధమూలి +
ఆఱుగాళ్లజీవము-సాలీడు.
ఆఱుగురు-ఆర్గురు, ఆర్వురు, ఆఱుమంది.
ఆఱుచు-ఆర్చు, అఱచు, ఎండించు.
ఆఱుదూఱు-నింద-ఆడిక, ఆరడి.
ఆఱుదొండ-ఆదొండ, అడవిదొండ.
ఆఱుపు-జెట్టీల బొబ్బరింత, కూఁత.
ఆఱుము-ఆర్దము, ఆఱుతూములు.
ఆఱుమ్రూఁడగు-తాఱుమాఱగు, చెడు.
ఆఱుమ్రూఁడుచేయు-చెఱచు, తగ్గించు.
ఆఱుమోముల(వేల్పు)సామి-కుమారస్వామి
ఆఱురిక్కలప్రోఁగు-కృత్తిక *
ఆఱువ-సీమ-ఎల్ల-హద్దు, మేర.
ఆఱువాళవారు-ఆళువారు, శివభక్తులు.
ఆఱువాళ్లు-వడ్లు కొంచెమెండుట.
ఆఱువురు-ఆఱుగురు, ఆర్వురు.
ఆఱువేలవారు-నియోగి బ్రాహ్మణులు.
ఆఱుస-ఆఱుకుంచముల కొలఁత.

ఆలం(క)కి(గుడి)-కుర్చీవంటి ఒక పల్లకి, ఒకానొక బాలక్రీడ.
ఆలకా(పు)పరి-పసులఁగాచు గొల్ల.
ఆలకి-ముండమోపి, దిక్కులేనిది.
ఆలకించు-ఆలక్ష్ = ఆలించు, చెవియొగ్గు.
ఆలగోడు-పశువుల కష్టము.
ఆలచాలు-చేప నీటిలో పోయినదారి.
ఆలతి(త్తి)-ఆలప్తిః = రాగాలాపము.
ఆలతిసేయు-రాగ మాలాపించు.
ఆలన-మొఱవినుట, ఏలుబడి.
ఆలపించు-కళలువేయుచు రాగముపాడు.
ఆలవుఁదిండయగారు-నారదుఁడు.
ఆలపుచ్చు-త్రోసిపుచ్చు, ఉపేక్షించు.
ఆలవుటాలము-వేడుకపోరు,
ఆలపోతు-ఆఁబోతు, అచ్చుపెద్దు.
ఆలము-కల్ల, వేడుక, పోరు, ఆలవోక,
ఆలముచేయు-పోరునల్పు, ఉపేక్షించు.
ఆలమెకము-నక్క-ఊళమెకము.
ఆలయము-గుడి, కోయిల.
ఆలరి-తుంటరి, ఆకతాయ. అవివేకి.
ఆలఱేఁడు-ఆఁబోతు, బసవఁడు.
ఆలవట్టము-ఆలావర్త = రాజులకు పట్టెడు తెల్ల(గుడ్డ)గొడుగు-సూరెపాను.
ఆలసించు-జాగుచేయు, తడయు.
ఆలాకు-దండుగ, వమ్ము. రూ. ఆలాకు.
ఆలా(గు)-ఆ రీతిగా, ఆ మాదిరిగా.
ఆలాగే-అట్లే. ఆ రీతిగనే
ఆలాపించు-చూ. రూ. ఆలపించు.
ఆలాయమగు-పాల్పడు, తయారగు.
ఆలాయము-సిద్ధము, తయారు, పాత్రము.
ఆలావట్టము-చూ. ఆలవట్టము.
ఆలి - ఇల్లాలు. ఆలు, ఎగతాళి, కపటము, పిచ్చి, వాలి, గట్టు, కట్ట.
ఆలించి విను-శ్రద్ధతో విను.
ఆలించు-ఆలక్ష్ = ఆలకించు, ఆదరించు
ఆలిఁ(గొను)జేయు - గేలిచేయు. వెఱచు. గెంటు. మోసగించు.
ఆలిఁబుచ్చు-చిన్నపుచ్చు, క్రించుచేయు.
ఆలిచిప్ప-నత్త(కప్ప)చిప్ప. కాకిచిప్ప.
ఆలితనము-దీనత, భార్యాత్వము.
ఆలిసేయు-గేలిచేయు, వెఱచు,ఈసడించు.
ఆలిపైదోడు-భార్య తోఁబుట్టువు.
ఆలు - ఇల్లాలు, ఆఁడుది, ఆవులు, పురుష నామాంత్యపదము ఉ॥ రేవణకాలు.
ఆలుగడ్డ-ఉరలగడ్డ, బంగాళాదుంప.
ఆలుచిప్ప-ఆలిచిప్ప-శంబూక.
ఆలుడి-మంచి నడవడి, శీలము
ఆలుపు-జారీచెంబు, ఉర్లగడ్డ, పడవ.
ఆలుబక(బొఖా)ర-ఆరుక-కమ్మరేఁగు +
ఆలువరి = చూ. ఆడువరి.
ఆలువు-మెట్టతాఁబేలు
ఆలెగాఁడు-ఇంటినౌకరు, కొల్వుకాఁడు.
ఆలెప్రొయ్యి-పెద (జంట) ప్రొయ్యి,
ఆల్తి-కొలఁత నమూనా-ఆది,
ఆల్బకరా-ఆల్బకోడా, కమ్మరేఁగు +
ఆళతి-ఆలతి, రాగాలాపము
ఆ(ళతి)ళీ-కొలఁత నమూనా-లెవె-ఆళతి.
ఆళుగ-ఉడుమువంటి ఒక అడవిజంతువు.
ఆళుతనము-దొరతనము, పదవి.
ఆళులు-కింకరులు, వరగలు, ఆళ్లు.

ఆళువ-చూ. రూ. ఆళుగ
ఆళువరి-ఆలు (డు) వరి. అలంగము.
ఆళువారు-జ్ఞాని, విష్ణుభక్తుఁడు,గరుడుఁడు.
ఆళ్లకోస-చెమరుఁగాకి, ముదికాకి.
ఆళ్లు-ఆరికెలు, ఆరుగలు, వరగలు
ఆళ్వారు = ఆళువారు
ఆళ్వారుగడ్డ-చిలగడదుంప
ఆవంకవ్-ఆయెడ. ఆవైపు. ఆప్రక్క.
ఆవంత-ఆవగింజంత-రవ్వంత
ఆవ-ఆవగింజ, చీడ. గుర్తు. మాగాణి, గడ్డి వామి, మేట.
ఆవకాయ-మామిడికాయల ఊరుగాయ.
ఆవగించు-కూరలకు ఆవ రుబ్బిపెట్టు.
ఆవజకాఁడు-రుంజ మ్రోగించువాఁడు.
ఆవజము-అవాద్యమ్ = రుంజయనువాద్యము. రూ. ఆరజము.
ఆవజీఁడు-చూ. ఆవజకాఁడు
ఆవటమగు-తగు, శోభిల్లు.
ఆవటము-పొందిక. తయారు. సిద్ధమైన.
ఆవటముచేయు-, ఆవటించు- } పొత్తుచేయు. తిను. కూర్చు. పూను. సేకరించు
ఆవటిలు-ల్లు = కలుగు, పొత్తగు.
ఆవడ-ఆమవడ. ఆడవిబీలు +
ఆవడబీలు-ధామార్జనము
ఆవడి-ఆపద, అవ(లి)ళి. ఆవిడి.
ఆవడిసేయు-బాధపెట్టు.
ఆవపాలు-తోఁచు, గుర్తుకువచ్చు.
ఆవమల్లె-ఒకదినుసుమల్లె.
ఆవము-అవాపః-ఇటుకలబట్టి, ఈసడింపు, ఆడిక, అవడు.

ఆవరించు(కొను)-చుట్టుకొను.క్రమ్ము.కప్పు
ఆవరింత-ఆవరించుట, అప్పళింత
ఆవర్జా-కాతాపుస్తకము, దినచర్య.
ఆవర్జు-ఇచ్చిపుచ్చుకోలు లెక్క.
ఆవర్దా-ఆవర్జా, కాతాపుస్తకము,
ఆవల-ఆవైపు. అవ(వు)ల, ఆవలిది.
ఆవలి-ఆవడి, ఆవళి, ఆవిడి. చీఁదఱ.
ఆవలించు-నోరుతెఱచు, వగులు.
ఆవలింత-ఆవలించుట, ఆవులింత.
ఆవలింతలు వచ్చు-విసుగుకల్గించు.
ఆవల్నాఁడు-ఎల్లుండికి పరదినము.
ఆవలిమొన్న-మొన్నటికి పూర్వదినము.
ఆవలిమోమిడు-అనిష్టము తెలుపు.
ఆవలియెల్లుండి-ఆవలినాఁడు.
ఆవలు-ఆవాలు, ఆబలు.
ఆవళి-ఆవడి(లి),-చీఁదఱ-హావ(ళి)డి.
ఆవాలు-ఆవగింజలు, ఆవలు, సాసూలు.
ఆవి-ఊపిరి, ఊరుపు. ఆవిరి, ఉక్క.
ఆవించు-ఆవిరిపై ఉడికించు, ఊర్చు.
ఆవికుడుము-ఆ(విరి)యి కుడుము.
ఆవిగొను-ఉడుకు, వెచ్చగిలు.
ఆవిడ-ఆబిడ(డ్డ). ఆవిడె, ఆ(పె)మె.
ఆవిడి-ఆపద, చీఁదఱ, ఆవ(డి)(లి)ళి.
ఆవిడె-ఆబిడె-ఆమె, ఆపె, ఆకె.
ఆవిరి-వేఁడినీటి పొగ-ఆ(వి)యి.
ఆవి(రి)పట్టు-ఆవిరిని పీల్చు.
ఆవిరిల్లు-ఆవిరిచే చెమర్చు, కలఁతపడు,
ఆవిలి-మాంత్రికుని గాజుపాత్ర, బట్టి.
ఆవు-ఆఁబసి, గిడ్డి, తొడుకు-గోవు.
ఆవుఉచ్చ-పంచితము, బ్రహ్మాంబువు.

ఆవునోటివాఁడు-గుట్టుదాఁచనివాఁడు.
ఆవుర-నోరు తెఱచుట-ఆవురింత.
ఆవురావురను-తిండికై తహతహపడు.
ఆవురించు-నోరుతెఱచు, చచ్చు.
ఆవురింత-నోరు తెఱచుట-ఆవుర.
ఆవురు-ఏడుపుయొక్క మ్రోఁత, తహతహ.
ఆవురుకొను-ఉమ్మగిలు అమరుకొను
ఆవురుగడ్డి-వట్టివేరు, ఉశీరము
ఆవులించు-చూ. ఆవలించు.
ఆవులింత-ఆవురింత-హాఫిక.
ఆవులింపించుగాలి-దేవదత్తము.
ఆశెగాఁడు-హాస్యగాఁడు-గందోళిగాఁడు.
ఆషామాషీ-అశ్రద్ధ, ఉపేక్ష, అలవోక
ఆషూర్ఖానా-ధర్మశాల, సత్రము.
ఆస-ఆశా = కోరిక, దిక్కు.
ఆసకప్పెరగాడు-పాలపిట్ట.
ఆసగత్తె-వలపుగత్తె, అంటేగది.
ఆస(గొను)చేయు-కోరు, వలచు.
ఆసత్తి-ఆసక్తి = చేరిక, కోరిక.
ఆసపడు-కోరు, వలచు, ఇచ్ఛగించు.
ఆసపాటు-కోరుట, వలపు.
ఆసపెట్టు-కోరిక పుట్టించు.
ఆసమాలు-నిరాశపడు
ఆసము-దోసెవంటి తినుబండారము.
ఆసయిచ్చు-ఆశకల్పించు, ఆసపెట్టు.
ఆసరా-ఆశ్రయ = అండ, ఆనిక, ఊఁత.
ఆసరాయగు-అండయిచ్చు, తోడ్పడు.
ఆసరు-అలయు, బడలు. వేసరు.
ఆసవిఱుపు-ఆశాభంగము, నిరాశ.
ఆససేయు-కోరు, ఇచ్ఛగించు.

ఆసాది(వాఁడు)-మాదిగ, పూజారి, నటుఁడు.
జాతరలలో బూతులు తిట్టువాఁడు
ఆసాదించు-సిద్ధపఱచు, పూన్చు
ఆసాదు-నాటకము లాడువాఁడు.
ఆసాను-అండ, ఆసరా, ఆనిక.
ఆసామి-మీ = పొలముకాఁపు, వ్యక్తి, ఏలిక.
ఆసామీవారీ-పేర్లపరుసప్రకారము,
ఆసారి-ఆచారి, ఆచార్యుఁడు.
ఆసాప-అత్యాశ-పేరాస, దురాశ.
ఆసించు-ఆసపడు, కోరు. ఇచ్ఛగించు.
ఆసిక-కూర్చుండుట.
ఆసికింత-కొంచెము, కాసింత.
ఆసిగము-ఎగతాళి, హాస్యము
ఆసితి-ఆపద, జబ్బు
ఆసు(గ్రోవి)-ఆసుమ్రాను చేపలుపట్టునది.
ఆసుపత్రి-దవాఖానా, వైద్యశాల,
ఆసుపుల్ల-ఆసుగ్రోవి, ఆసుమాను.
ఆసువో(వో)యు-నూలు ను ఆసునఁదోడు.
ఆసుమ్రాను-ఒక నేఁత పనిముట్టు.
ఆసెగాఁడు-హాస్యగాఁడు, గందోళిగాఁడు.
ఆసోది-చూ. ఆసాది.
ఆసోబా-తీఱిక, విశ్రాంతి, సేద.
ఆస్కారము-శక్తి, ఆసరా
ఆస్తి-సొత్తు, ఇష్టము. ఆసక్తి.
ఆస్తికాఁ(డు)పు-కలవాఁడు, ఆమ్చకుప్ప.
ఆస్ప(త్రి)టాలు-వైద్యశాల, దవాఖానా.
ఆహకము-ఆయకము, కుదువ, తాకట్టు.
ఆ(హ)హా-ఔరా. అక్కటా-అ(హ)హా.
ఆహాకొట్టు-బాగను, సెబాసను.
ఆహి-ఆధి = కుదువ, తాకట్టు.
ఆహిపె(వె)ట్టు-కుదువ (తాకట్టు) పెట్టు.

ఇ

ఇంక-ఈపైన,ఇఁకముందు, మఱియు.
ఇంకఁగొట్టు-ఇనుకఁజేయు, ఇంకించు.
ఇంకఁబాఱు-ఇంకు, ఇగురు
ఇంకట-విరహబాధ-ఇనుకట.
ఇంకను-ఇంక, మఱియు
ఇంకించు-ఇగిరించు, ఎండించు.
ఇంకు-ఈఁకు, ఇనుకు, ఇగురు
ఇంకుడు-ఇగురుడు, ఇనుకుడు
ఇంకువ-ఇక్కువ, ఈఁకువ, గుర్తు, చోటు.
ఇంగలంపెట్టు-కోపించు, నిప్పుపెట్టు
ఇంగ(గా)లము-అంగార = బొగ్గు, పిడక నిప్పు.
ఇంగడించు-నర్దు, ఏర్పఱచు, చేయు
ఇంగళింపు-ఒకానొక జెట్టిపట్టు
ఇఁగారా-ఇటురమ్ము, ఇలా రమ్ము.
ఇంగిలము-ఇంగలము, ఇంగాలము-నిప్పు
ఇంగిలాయ-దివటీ, ఒకజాతి చేఁప.
ఇంగిలాయి-ఒక దినుసుచేఁప
ఇంగిలించు-వాఁగుకొను, వేఁగు.
ఇంగిలి(లీ)కము - హింగుళ = ఎఱ్ఱని ఒక జాతి (ఖనిజము) చేఁప. కొండముచ్చు, ఒకచోట నిఱవని యాఁచుది.
ఇంగిలికాయలు-చిన్న మంచినీటి చేఁపలు.
ఇంగిలీ(కి)కు-ఒకజాతి జంతువు.
ఇంగిలీజు-ఇంగ్లీషు-ఆంగ్లము.
ఇంగువ-హింగువు,రామఠము.
ఇంచి-మీఁదై, ఇంచు.
ఇంచించుక-కొంచెకొంచెము.
ఇంచిమంచి-ఉంచిమంచి, చిఱుతిండి.
ఇంచు-ఇంపగు, మించు, ఒప్పు, కోరు.
ఇంచు-ఇక్షువు = చెఱకు,వలఁపు,కొంచెము
ఇంచుఁబిడఁతి-అంధ్రకత్తె, సుందరి.
ఇందుఁబో(ఁడి)ణి-చెఱకువలెఁ బ్రియమైన మేను కలది-స్త్రీ
ఇంచుక-కించిత్ = కొంచెము, కొద్ది.
ఇంచుకంత-ఇసుమంత, ఒకింత,
ఇంచుట-మీఱుట, ఎచ్చుట, మించుట.
ఇంచుటలుక-పొలయలుక-ప్రణయకోపము
ఇంచు(పాల)కడలి-చెఱకు సంద్రము.
ఇంచుమాను-చెఱకుగడ-తియ్యమాను.
ఇంచుమించు-ఎచ్చుతగ్గులు, రమారమి.
ఇంచుమించుచేయు-దాదాపుగా సరిచేయు.
ఇంచుమించులాడు-ఎచ్చుతగ్గులు పలుకు.
ఇంచుమ్రాను-కన్నులమ్రాను-చెఱకు.
ఇంచులాఁడి-చెలికత్తె, ప్రియురాలు.
ఇంచువింటిదెంచు-మన్మథుఁడు.
ఇంచువిలు-చెఱకువిల్లు-ఇక్షుధనువు.
ఇంచువిలుకా(ల్గా)ఁడు } చెఱకువిల్లుగాఁ గల
ఇంచువిలుతు(ల్తు)ఁడు } వాఁడు-మన్మథుఁడు
ఇంచువిలుదా(లుపు)ల్పు-మన్మథుఁడు.
ఇంచువిలుదాల్పుచెయ్వు-రతి, సంభోగము.
ఇంజినీయరు-ఇం. వాస్తుశాస్త్రవేత్త.
ఇంజేటి-ఈఁజేటి = తియ్యకంద +
ఇంజావు-ఇంటి అడ్డదూలము.
ఇంజు-చిక్కుతీయు, చీల్చు.
ఇంటరము - ఎక్కువ తక్కువ మాటలు, ఇఱుకు, ఇక్కట్టు.
ఇంటా(త(డు)యన- మగఁడు,యజమాని.

ఇంటికప్పు-పైకప్పు. పరువు.
ఇంటికాఁపు-ఇలుదొర = గేస్తు
ఇంటికిఁగాకపోవు } కడకేగు, ముట్టగు,
ఇంటికిదూరమగు } బహిష్ఠయగు
ఇంటిగరిత-ఇల్లాలు-గేస్తురాలు.
ఇంటిచూర్పు-పైకప్పు-పరువు, పెణక.
ఇంటినడికొప్పు-వెన్ను, కొప్పు.
ఇంటిపట్టు-ఇంటిదాపు. నివేశనము.
ఇంటిపాప-దాసి, ఉంపుడుకత్తె.
ఇంటిపేరు-వంశనామము.
ఇంటిపైకప్పు-టొపారము, పెణక.
ఇంటిబిడ-దాసి. ఇంటిపాప.
ఇంటిమగఁడు } భర్త. ఇంటియజమాని.
ఇంటియత్తఁడు } ఇంటాయన.
ఇంటియ(యె)లపాది-ఇంటిల్లపాది
ఇంటియాలు-ఇల్లాలు. గేస్తురాలు. [విల్లు.
ఇంటిలి(దబ్బ) - ఉండేలు. ఉండలువేయు
ఇంటిల్ల(ల్లి)పాది-ఇంటనున్న వారెల్లరు.
ఇంటివాఁడు-గేస్తు, ఇంటి యజమాని.
ఇంటివిడ-దాసి, ఉంపుడుకత్తె.
ఇంటివేలుపు-ఇలువేల్పు. కులదైవము.
ఇంట్రపడు-ఇఱుకుపడు. ఇక్కట్టుపడు.
ఇంట్రము-రూ. ఇంటరము
ఇండి-ఇఁడి, నఞ్ అర్థకము, ఇందు.
ఇండు-ఈఁదు +, ఈఁత +
ఇండుగు-ఇండుగు, చిల్ల, కతకము +
ఇండుపగింజ-అంబుప్రసాద
ఇండె-పూలదండ,ఎముకకీలు,చీలిక,తొడ.
ఇండెగట్టు-మాలగ్రుచ్చు.
ఇండెగొట్టు-గొడ్డలితో గాడిపెట్టు.

ఇండెఁబా(వా)యు } సీలు, పగులు, ఇడియు.
ఇండెవాలు }
ఇండెలుపెట్టు-చిన్నకుప్పలుపెట్టు.
ఇండ్రిక్కు - అఁబోతును పోరాటమునకు పురికొల్పు సంజ్ఞ
ఇంత-ఈకొలఁది. ఇదియంతయు.
ఇంతంత-ఇంత పరిమితికల.
ఇంతకుమున్ను-ఇంతకంటె ముందు.
ఇంతట-ఇంతలోపల, ఇచ్చట.
ఇంతటినుండి-ఇప్పటినుండి.
ఇంతటివాఁడు-ఈమాత్రపువాఁడు.
ఇంతకుమున్ను-ఇప్పటికిముందు,
ఇంత(దను)దాఁక-ఇంతవఱకు. ఇందాఁక.
ఇంతనాఁడు చిన్ననాఁడు. బాల్యము.
ఇంతలింతలు-ఇంతింతలేసి.
ఇంతలింతలుచేయు-చిన్నవిచేయు.
ఇంత(లు)లేని-ఇంతటి,ఇటువంటి,ఇంతేసి.
ఇంతవ(డి)ట్టు } ఇంతయు, ఇంత సేపు.
ఇంతవఱకు } ఇందాక, ఈమాత్రము.
ఇంతవాఁడు-ఈమాత్రపువాఁడు.
ఇంతి-స్త్రీ = పెండ్లాము చెలికత్తె, వధువు.
ఇంతింత-ఈ కొలఁదిది-ఏతన్మాత్రము.
ఇంతింతగు-చిన్నది వరుసగా పెద్దదగు.
ఇంతింతలు-చిన్నచిన్నవి. ఈమాత్రపువి.
ఇంతికొపుంజు - ఇంద్రుఁడు - అహల్యాజారుఁడు.
ఇం(తియ)తె(తే)-ఈకొలఁదియే, ఇంతటిదే.
ఇంతేసి-ఇంతచొప్పున, ఇంతలేసి.
ఇంతోటు-ఈపాటి, ఈమాత్రము.
ఇందండి-ఇదిగో తీసికొనండి.

ఇంద-ఇదిగో, ఇందము.
ఇందకో-ఇదిగో, అందుకొమ్ము.
ఇందడవు-ఇంతవఱకు, ఇందాఁక.
ఇంద(న)నుక-ఇంతదనుక, ఇందాఁక.
ఇందమను-ఇదిగోతీసికొమ్మను,ఇందయను
ఇందము-ఇంద, ఇదిగో కైకొమ్ము, రీతి.
ఇందఱు-ఇంతమంది, ఇందొఱు.
ఇందలమందల-క్రమమైన పనితెన్ను.
ఇందలి-ఇందున్న, ఇటనున్న.
ఇందాఁక-ఇంతదాఁక, ఇప్పటివఱకు.
ఇందాపనెల-ఆశ్వయుజమాసము.
ఇందు-ఇముడు,పీలుపడు,రుచించు,ఇచ్చట
ఇందు(గ)గు } చిల్లగింజ, ఇన్నుగ. రూ.
ఇందుప } ఇండు(గు)వు. [యుప్పు.
ఇందుప్పు - సింధు = చెందుప్పు, జాతి
ఇందుల-ఇందుఁగల, ఇందలి, ఇందున్న.
ఇందులకు-ఇక్కడకు, ఇందుచే.
ఇందువు-చిల్లగింజ-ఇందుగు, ఇండువు.
ఇందెపడు-రాపిడిచే అరలు కట్టు.
ఇంద్రికుడుములు-భక్ష్యవిశేషము.
ఇం(పగు)పారు-సొగసగు, అందగిల్లు.
ఇం(పి)పతము-ఇంపు, సొగసు,సువాసన.
ఇంపు-ఇంబు, ఇమ్ము, సొంపు,నెయ్యము.
ఇంపుసొంపారు-మిక్కిలి ఇంపగు.
ఇంపెక్కు-అందగిల్లు, ఇంపగు, ఇంపారు
ఇంపెసలారు-అందగిల్లు, శోభిలు.
ఇంపొ(ందు)లయు-ఒప్పు, సంతసించు,
ఇంబు-ఇంపు, ఇమ్ము, ఇచ్చ, ఇయ్య.
ఇఁక-ఇంక, ఇఁగ, మఱల.
ఇఁకమీఁద-ఈపైని, ఇఁకముందు.

ఇఁగ-ఇందుమీఁద, ఇంతవఱకు.
ఇఁడి-లేని(ది)వాఁడు అను ప్రత్యయము.
ఇకిలించు-వెకలిగా నవ్వు. ఇగిలించు.
ఇకిలిం(త)పు = వెకలినవ్వు.
ఇక్క-ఇల్లు, అండ, ఇక్కువ, ఇమ్ము.
ఇక్కట్టు-ఇబ్బంది, ఒత్తుడు, ఇంట్రము.
ఇక్కట్లుపడు-అగచాట్లుపడు.
ఇక్కడ-ఈచోటు, ఈలోకము.
ఇక్కపట్టు-ఇల్లు, అండ, ఉనికిపట్టు.
ఇక్కపాటు-ఇఱుకుపాటు.
ఇక్కము-ఇక్కట్టు, ఇఱుకాటము.
ఇక్కలువడు-కదలు, ఉనికిచెడు.
ఇక్కిలి-మెత్తన, మార్దవము.
ఇక్కు-ఇఱుకు, నడునెత్తి, నడుము.
ఇక్కుపడు-ఇఱుకున పడు. ఇంట్రపడు.
ఇక్కుపాటు-ఇబ్బంది, ఇక్కట్టు
ఇక్కువ-ఇక్క ఈగడ, గుర్తు, చోటు.
ఇక్కుమట్టు-నడుముపట్టు, ఇబ్బందికల్గు.
ఇక్కువము-అంతులేనిది.
ఇక్కెన-చొప్పరాశి, కంకులకుప్ప.
ఇగటము-హాస్యము, ఎగతాళి.
ఇగము-హిమమ్ = మంచు, ఇవ(క)ము.
ఇగముదుల్పు-మాంద్యము వదల్చు.
ఇగమెక్కు-మంచెక్కు, చెమ్మగిలు.
ఇగరఁబెట్టు-ఇంకునట్లు చేయు.
ఇగిడించు-ఏయు, కూర్చు, నిగిడించు.
ఇగిరించు-ఇంకఁజేయు, చిగిరించు.
ఇగిరిక-కె = అత్తెసరు, హవిస్సు.
ఇగిర్పించు-చిగిరింపఁజేయు, ఇగురఁజేయు
ఇగిలించు-నోరుతెఱచు, నగు, గుబ్బము
కూయు-ఇవ(లుచు)ల్చు.

ఇగిలిం(త)పు-ఇగిలించుట.
ఇగురఁగట్టు-తిండిలేకుండా చేయు
ఇగురఁబెట్టు-అత్తెసరుచే ఇగుర్చు
ఇగురము-పనినేర్పు, పొందుపు, ఇవురము.
ఇగురాకు-ఇగురు, చిగురు.
ఇగురాకుఁబోఁడి-ణి = చిగురువంటి మెత్తదనము గలది.
ఇగురించు-ఇగుర్చు, చిగుర్చు, నానఁబెట్టు.
ఇగురు-ఇవురు, చిగురు, (వేపుడు) కూర, పంటిచుట్టునుగలకండ, ఇంకు, చిగుర్చు.
ఇగురుఁగైదువుజోదు-మన్మథుఁడు.
ఇగురుఁబోఁడి-(ణి)-చిగురుఁబోఁడి
ఇగురుకూర-ఉడికించి వార్చి పొంగచినకూర
ఇగురుకొను } చిగురించు, ఇగురఁజేయు,
ఇగురుచు } ఇగుర్కొను,
ఇగురుచూపు-చిగుర్చు, తలయెత్తు.
ఇగురుట-ఇంకుట, ఆవిరి యగుట,
ఇగురులుకుట్టు-మర్మములు ఛేదించు.
ఇగురువిలుకా(ల్లా)ఁడు } మన్మథుఁడు -
ఇగురువిలుతు(ల్తు)ఁడు } చిగురువిల్తుఁడు.
ఇగురువెట్టు } చిగుర్చు, పొడచూపు, కలుగు,
ఇగురొత్తు } అనురక్తమగు.
ఇగుర్కొను-ఇగురుకొను, చిగురించు.
ఇగుర్చు-చిగిరించు, పుట్టు, ఇ(గురు, గ్రు)చు
ఇగులుచు-ల్చు = ఇగిలించు.
ఇగుళ్లు-చిగుళ్లు, పంటికండలు
ఇగో-ఇదిగో, ఇదికొమ్ము, ఇదె, ఈలాగే.
ఇగ్గామొగ్గా-సమృద్ధిగా ఉండుట.
ఇగ్గించు-ప్రోత్సహించు, ప్రేరించు.
ఇగ్గు-కదల్చు, సంతసించు, బడాయి.
ఇగ్గు(కొను)-లాగు, తన్ను, ఒఱఁగు, పెనఁగు. [ప్రయాస, ఒఱగుటలు.
ఇగ్గులాట - పెనఁగులాట, గుంజులాట.
ఇగ్గులాడు-లాగు, పెనఁగు, ఈగులాడు.
ఇగ్గుళ్లు-అప్పుల తగాయిదాలు.
ఇగ్రుచు-పుట్టు, ఇగుర్చు ఇవ్రుచు.
ఇగ్రువగు-ఇగుర్చు, చిగిరించు, పుట్టు.
ఇచట-ఈచోటున, ఇచ్చట, ఇంచు.
ఇచ(వొ)టు-ఇచ్చటు, ఇచ్చట, ఇచ్చొటు.
ఇచ్ఛ-ఇచ్ఛా = కోరిక, ఇయ్య, ఇంపు
ఇచ్ఛకదారి = ఇచ్ఛగొండి, ఇచ్ఛకాలమారి
ఇచ్ఛకబుచ్ఛకములు-ఇచ్ఛకములు
ఇచ్ఛకమాడు-అచ్చికబుచ్చికలాడు.
ఇచ్ఛకములు-ముఖప్రీతికై పల్కెడుమాటలు.
ఇచ్ఛకాలమారి = ఇచ్ఛగొండి,
ఇచ్ఛకాలాడు-ముఖప్రీతిగా మాట్లాడు
ఇచ్ఛకుఁడు-ఇచ్ఛకాలమారి, ఇచ్ఛగొండి.
ఇచ్ఛగించు-కోరు, ఒడఁబడు, సంతసించు.
ఇచ్ఛగింత-కోరిక, ఒడఁబాటు
ఇచ్ఛగొండి-ముఖప్రీతికై మంచి పనులు చేయుఁవాడు, ఇచ్ఛకాలమారి.
ఇచ్ఛకొను-కోరు, ఇయ్యకొను.
ఇచ్ఛట-ఇచట, ఈచోటు, ఇందు.
ఇచ్ఛటు-ఈచోటు, ఇచటు, ఇచ్చోటు.
ఇచ్ఛపుట్టు-కోరికకలుగు, ఇంపుపుట్టు.
ఇచ్ఛమానికము-కోర్కెలిచ్చు మణి.
ఇచ్ఛారచ్ఛ-ఇష్టానుసారము-స్వేచ్ఛ.
ఇచ్చు-ఇడు, చేయు, సమ్మతించు.
ఇచ్చుకెంపు-చింతామణి, ఈగులకెంపు.
ఇచ్చుత-ఇచ్చుఁగాక, ఈవుత.

ఇచ్చొటి-ఇచ్చోట, ఇచ్చో, ఈచోట.

ఇచ్చొటు-ఈచోటు, ఇచొటు, ఇవ్చోటు.

ఇచ్చో-ఈచోటున, ఈచో.

ఇచ్చోటు-ఈచోటు- ఇచ్చొ(చ్చ)ట.

ఇజాఫా-మిగత, హెచ్చు, పెంపు

ఇజా(రతి)రా-నేలను గుత్తకుఁగొనుట.

ఇజారాదారు-గుత్తకాఁడు, పాలెగాఁడు.

ఇజారాపాడు-గుత్తకుఁదీసికొను.

ఇజారు-పొడుగులాగు-చల్లడము,హిజారు

ఇజాలు-వట్టలు, వృషణములు.

ఇజు(కు)గు-అలయిక, ఇక్కట్టు

ఇజుకు సేయు-శ్రమపెట్టు, అలయించు.

ఇట-ఇక్కడ, ఈడ, ఇచట

ఇటఁబట్టి-ఇంతటి (ఇప్పటి) నుండి

ఇటక-ఇష్టకా = ఇటిక, ఇటుక.

ఇటకావము - (ఇష్టకావాప) - ఇటుకలు కాల్చుట కేర్పఱచిన సెగపట్టు.

ఇటకు-ఈడకు, ఇచ్చటకు.

ఇటమీఁద-ఇఁకముందు, ఈపైని.

ఇటయట పడు-చిందరవందరగు.

ఇటిక-ఇష్టకా = ఇట్టిక, ఇ(టు)ట్టుక.

ఇటికపగడము-మట్టిపగడము, తిక్కణిక.

ఇటికె-ఇష్టకా = ఇటిక, ఇటికె, ఇటక.

ఇటీవల-ఈనడుమ, ఈమధ్య.

ఇటు-ఈవైపు ఈరీతి, ఇట్టు.

ఇటుక-(ఇష్టకా) ఇటక, ఇటి(క)కె.

ఇటుఁగూడు-ఈరీతిగా జరుగు.

ఇటునటు-అన్నివైపుల, అంతట.

ఇటుపట్టు-ఈరీతిగా పట్టు.

ఇటులు-ఈలాగు. రూ. ఇట్టులు, ఇట్లు.

ఇటువంటి-ఇట్టి. ఈరూపుకల.

ఇటువలె-ఇట్లు ఈరీతి.

ఇటువైపు-ఈవైపు-ఇచ్చట, ఇట్టు.

ఇట్టకలు-ఒకతెగ బాలక్రీడ.

ఇట్టట్టగు-తలక్రిందగు, తాఱుమాఱగు.

ఇట్టట్టాడు-ఊగియాడు, బెసకు.

ఇట్టట్టు-తాఱుమాఱు, అవకీవల.

ఇట్టట్టను-మార్చి మాట్లాడు, దూఱు.

ఇట్టట్టుచేయు-తాఱుమాఱుచేయు [పడు.

ఇట్టట్టుపడు - తడఁబడు, చిందరవందరగా

ఇట్టలమగు-ఎక్కువగు. (క ఇట్టళ్)

ఇట్టలము-ఎక్కువ. గొప్ప. గట్టి. నిట్టలము.

ఇట్టి-యష్టి = ఈపెై, ఈలాటి (త. క. ఇట్టి)

ఇట్టిఁడు-ఇట్టివాఁడు, ఈలాటివాఁడు.

ఇట్టిక = ఇటిక (త. ఇట్టిగై)

ఇట్టికలాడు-ఒప్పులకుప్పాట లాడు.

ఇట్టికాఁడు-ఈఁటెకాఁడు, కౌంతికుఁడు

ఇట్టికావము = ఇటకావము

ఇట్టిది-ఇటువంటిది, ఈలాటిది, ఈలాటి

ఇట్టిపాటి-ఇట్టి, ఈపాటి

ఇట్టు = ఇటు. ఈవైపు, ఈరీతి.

ఇట్టుక-ఇష్టకా = ఇట్టిక, ఇ(టు, టి)క.

ఇట్టుపు-జుట్టుపు + -అజశృంగి +

ఇట్టులు-ఇట్లు, ఇటులు, ఈరీతి.

ఇట్టువోలె-ఇట్లు. ఈరీతిగా, ఇటువలె.

ఇట్టె-ట్టే = వెంటనే. క్షణములో.

ఇట్లు-ఇట్టులు, ఇటులు, ఈ విధముగా.

ఇడఁగను-ఇచ్చు వీలుకల్గు.

ఇడవలి-ఒక బిరుసుగడ్డి

ఇడికండ్లు-ధనము. ద్రవ్యము.

ఇడి(కుడక)-సేమియాలు, సేవి(క)య.
ఇడిపోవు-కాపు ఉడిగిపోవు-ఈటిబోవు.
ఇడిమాకులు - ఇడుపులు, ఇంటిముందరి ప్రాంగణము.
ఇడిముళ్లు-ఇబ్బందులు, పేచీలు, అడ్లు.
ఇడియఁగొట్టు-జారవిడుచు, పోఁగొట్టు.
ఇడియు-చినుఁగు, నలఁగు,విఱుగు,పోవు.
ఇడిసిపడు-ఇందెవాయు, చీలిపోవు.
ఇడు-ఇచ్చు, ఉంచు, కట్టు, నాటు.
ఇడుకొను-ఉంచుకొను, నిలుపు [ఈర్ష్య.
ఇడుగడ-అవమానము, వెత, ఈడుపు,
ఇడుగడ వడు-వగచు, ఈర్ష్యచెందు.
ఇడుగడసేయు-అసూయపడు.
ఇడుగు-తొలిసారి దున్నినదుక్కి,విచ్చుట.
ఇడుగుతొ(దొ-బ)డుగు-ఎచ్చుతక్కువలు.
ఇడుగో-ఇక్కడనే ఉన్నాఁడు.
ఇడుచు-ఉంచు, విడుచు, నాటఁజేయు.
ఇడుపు-వరిమడి,చీలిక,గోడ,ప్రక్క,పెక్కు
ఇడుపులు-దెబ్బలు, వ్రేటులు.
ఇటుబాటు-తీరిక-విశ్రాంతి.
ఇడుమ-అడ్డు, అలసట. ఇక్కట్టు.
ఇడుమ పడు-ఇబ్బంది పడు, కష్టపడు.
ఇడుమపాటు-అలయిక, అలపు.
ఇడుము-చేర్చు; లేమి, ఇక్కట్టు.
ఇడుముకొను-ఇచ్చుకొను, క్రమ్ముకొను, వగచెందు, చేర్చుకొను.
ఇడుముడి-ఇబ్బంది, ఇడుమ, ఇక్కట్టు.
ఇడుములఁబడు-కడగండ్ల పాలగు.
ఇడుమ్రాను-ఇచ్చుచెట్టు-కల్పవృక్షము.
ఇడుపు-ఈరిక, ఇండె, తునక.
ఇడ్డలి-అడ్డరికా = ఇడ్డెన, ఇడ్లీ.
ఇడ్డవాఁడు-ఇచ్చినవాఁడు, దాత.
ఇడ్డెన = ఇడ్డలి, ఇడ్లీ, వాసెనకుడుము.
ఇతఁడు-ఈయన-ఈతఁడు, వీఁడు.
ఇతకరి-హితకారి = హితముచేయు (నది) వాఁడు
ఇతగాఁడు-ఇతఁడు, ఈత(గా)ఁడు.
ఇతము-హితమ్ = ఇతవు, ఇష్టము,ప్రీతి.
ఇతవరి = ఇతకరి.
ఇతవు = ఇతము,
ఇత్తడి-శి = పిత్తళమ్ = పిత్తళి.
ఇత్తటి-ఈతటి, ఈవేళ, ఇప్పుడు,
ఇత్తిగ-పాచికలమీఁది మూఁడు బొట్లజత,
ఇరుతిగ-ఆఱు-రూ. ఇత్తిగ.
ఇత్తిగమోములబలియుఁడు - ఆఱు మొగములు గలవాఁడు-కుమారస్వామి.
ఇత్తు-విత్తు,వట్టు,ఆఁడుగుఱిలోని అంగము
ఇది-ఈయది, ఇయ్యది, ఇద్ది, ఈమె.
ఇదికదా-ఇదేకదా !
ఇదిగాక-మఱియు, ఇదికానిచో. [ఇప్పుడే.
ఇదిగొ-గో = ఇది తీసికో, ఇంద, ఇదియే,
ఇది(య-యె)ఇదె. ఇదే, ఇదియె.
ఇదియొ = ఇదిగో, ఇదే.
ఇదిరిచ్చు-విదిలించు, ఈసడించు, ఇచ్చు.
ఇదివఱకు-ఇంతవఱకు, ఈవఱకు.
ఇదె(దే)-ఇదియె, ఇప్పుడే. ఈ వస్తువే.
ఇద్దరి-ఈదరి, ఈవలిగట్టు, ఇవల.
ఇద్దఱు-ఇరుగు(వు)రు, ఇర్వురు.
ఇద్దఱు తల్లుల ముద్దు బిడ్డఁడు-గణపతి.

ఇద్ది-ఇది, ఈయది, ఇయ్యది, ఈమె.
ఇద్దుగ-పాచిక మీఁది రెండుబొట్ల జత.
ఇద్దుము-ఇరుదూము. రెండు తూములు.
ఇద్దురాట-మసలుట. జాగుచేయుట.
ఇద్దెస-ఈదెస, ఇక్కడ, ఈవైపు.
ఇద్దోట-కాపుడిగినతోఁట, (ఇడిపోయిన)
ఇనపపాళా = లోహశలాక.
ఇనాము-కానుక, దానభూమి- ఈనాము.
ఇనాముదారు-భూస్వామి-ఈనాందారు.
ఇని-ఈసమస్తము. రూ.ఇన్ని. [కొడుకు.
ఇనిమనమడు-మునిమనమని (మనమడు)
ఇను-రెండు-రెట్టి. రూ. ఇరు.
ఇనుక-ఊఁకవడ్లు, పొల్లుగల వడ్లు.
ఇనుకు-ఇగురు, ఇంకు, వట్టిపోవు.
ఇనుపకచ్ఛదము-ఇనుపగోచి.
ఇనుపగజ్జెలతల్లి-పెద్దమ్మ.
ఇనుపగోలె-ఇనుపపొయ్యి. హసంతిక.
ఇనుపగోలెము-కుంపటి, గంగాళము.
ఇనుపచిట్టెము-ఇనుము కాల్చగా వచ్చిన తుక్కు.
ఇనుపతేలు-నల్ల తేలు, ఎనుపతేలు.
ఇనుపతొడుగు-గట్టిమఖూచి.
ఇనుపదారి-పొగబండి పోవుదారి.
ఇనుపదుడ్డు-గద, గుదియ, దుడ్డు.
ఇనుపయెడ్లు-ఆఁడుమేఁక(గొఱ్ఱె)లు, ఈనునట్టి మేఁక (గొఱ్ఱె) లు.
ఇనుమడి-రెట్టింపు-రూ. ఇన్మడి, ఇమ్మడి.
ఇనుమడించు-రెట్టించు, ఇబ్బడించు.
ఇనుమద్ది-నల్ల మద్ది +, ఏపె +
ఇనుమనుమఁడు-మనుమని కొడుకు. మునిమనుమని కొడుకు.
ఇనుమనుమరాలు-మునిమనుమనికూఁతురు
ఇనుమాఱు-రెండుసార్లు. రూ. ఇన్మాఱు.
ఇనుమిక్కిలి-మిక్కిలి యెక్కువ, రెట్టి.
ఇనుము-కృష్ణలోహము, అయస్సు.ఇనుమ్మ.
ఇన్నాళ్లు-ఇన్నిరోజు(నాళ్ల)లు.
ఇన్ని-ఇంత (ఎక్కువ) సంఖ్యకలవి.
ఇన్నుగ-చిల్ల గింజ-ఇందు(దు)గ.
ఇన్నూఱు-రెండునూర్లు, రెండువందలు.
ఇన్పగుండు-తుపాకిగుండు.
ఇన్పయెడ్లు-ఇనుపయెడ్లు.
ఇన్మడి = ఇమ్మడి-ఇనుమడి.
ఇన్మడించు-రెట్టించు, ఇబ్బడించు.
ఇన్మాఱు-ఇనుమాఱు, రెండుసార్లు.
ఇన్మ్మ = ఇనుము-కాలాయసము
ఇపుడు-ద్దు = ఈప్రొద్దు, ఈతఱి,ఇప్పుడు.
ఇప్ప-మధూకము +
ఇప్పటికి-ఈపాటికి.
ఇప్పటిది-ఈ వేళది. ఈపాటిది.
ఇప్పతుప్ప-యష్టిమధుకము.
ఇప్పటివాఁడు-ఈ కాలపువాఁడు.
ఇప్పనూనె-ఇప్పపూల సారము.
ఇప్పపూదండ-ఇప్పపూల మాల.
ఇప్పపూరాజనాలు-ఒకదినుసు వడ్లు.
ఇప్పాట-ఈలాగు, ఇమ్మెయి.
ఇప్పించు-ఇచ్చునట్లు చేయు, ఈఁజేయు.
ఇప్పికోలు-ఇయ్యకోలు, ఈకోలు.
ఇప్పుడు-ఇపుడు, ఈప్రొద్దు.
ఇప్పెసారా = ఇప్పపూల సారాయి.
ఇబాచారి-అంకుటాలు, జారిణి.
ఇబ్బంద్రుడు-ఇద్దఱు (శాసన) [మొఱకు.
ఇబ్బంది-ఇక్కట్టు, మిక్కిలి కట్టుపాటు,

ఇబ్బందికాఁడు-అడవిపందికిని ఊరఁబంది కిని పుట్టిన పంది, బెబ్బులికిని చిఱుత పులికిని పుట్టిన పులి, ఎలుగుబంటి, మొఱకువాఁడు, సంకరుఁడు.
ఇబ్బందిగండు = సింహము.
ఇబ్బందిగుఱ్ఱము-సంకరజాతిగుఱ్ఱము.
ఇబ్బంది పడు-ఆపదలో చిక్కుకొను.
ఇబ్బంది పెట్టు-ఇఱకటము పెట్టు.
ఇబ్బడించు-ఇమ్మడించు, రెట్టించు.
ఇబ్బడి-ఇనుమడి, ఇమ్మడి, ఒత్తిడి.
ఇబ్బడిక-ఇనుమడి, రెట్టింపు.
ఇబ్బళిగె-ధాన్యము కొలుచు పాత్ర.
ఇబ్బరు-(శాశన) ఇద్దఱు
ఇబ్బె(డ)ద-ఒకానొక అడవిచెట్టు.
ఇమకబడు-వానచే నేల చితచితలాడు.
ఇమిడించు-ఇముడ్చు. [గ్రహము.
ఇమి(మ)డిక-పొందిక, పిండివంట, సం
ఇమిరిపోవు-నీరు ఆవిరియైపోవు
ఇముకలము-వ్రాసెడు కలము-పేనా.
ఇముకు-ఇంకు, ఇనుకు, ఇగురు.
ఇముకుట-ఇంకుట, ఇముకుడు.
ఇముడు-అడఁగు, నెఱవేఱు, చొచ్చు
ఇముడుకొను-దాఁగు, అడఁగు, ఇముడు.
ఇముడుచు-డ్చు = ఇముడునట్లు చేయు.
ఇమురు-ఇంకు, ఎండు, ఇగురు, చమురై పోవు.
ఇము(రుకొ-ర్కొ)ను-ఇంకు, ఇగురు.
ఇమ్మడించు-ఇన్మడించు = రెట్టించు.
ఇమ్మడి-ఇనుమడి, ఇన్మ(బ్బ)డి, ఇర్మడి.
ఇమ్ము-వీలు,సందు,చోటు,ప్రేమ, వెరవు, అండ, మోసము, సుఖము, ఒసఁగుము.
ఇమ్ముకొను-వసించు, కలుగు, ఉండు.
ఇమ్ముదప్పు-వీలుచెడు, ఇడుమ.
ఇమ్మెయి-ఈలాగున, ఈమేను.
ఇయ-అయ్య, పురుషనామాంతపదము.
ఇయ్య-సమ్మతి, ఇచ్చు, ఇంపు, ఈయ
ఇయ్యకొను-ఒప్పుకొను, ఈ(య)కొను.
ఇయ్యఁబడు-ఇచ్చివేయఁబడు.
ఇయ్యకొ(లుపు-ల్పు) = ఒప్పించే,ఈకొల్పు
ఇయ్యకోలు-ఒప్పుకోలు, ఈ(య)కోలు.
ఇయ్యది-ఈయది, ఇద్ది, ఇది
ఇయ్యన-ఈయన, ఈతఁడు.
ఇయ్యసేయు-ఇయ్యకొను, ఒప్పుకొను.
ఇయ్యెడ-ఇక్కడ, ఈయెడ, ఈడ.
ఇయ్యేఁడు-ఈయేఁడు, ఈయేఁడాది.
ఇరదాళ్లు-సన్నగా మొనతేలిన లావు మోకు లను ఒంటిచుట్టు త్రిప్పి శబ్దముగునట్లు కొట్టుకొనునది.
ఇరవందు-ఇరవొందు, ఒప్పారు.
ఇరవగు-తిరపడు, నెలకొను, ఉండు.
ఇరవారు-నెలకొను, ఒప్పారు.
ఇరవు-ఇరువు, నెలవు, ఇమ్ము, ఇల్లు.
ఇరవుకొను-కలుగు, నెలకొను, క్రమ్ముకొను, కాఁపురముండు
ఇరవుకొలుపు-ల్పు = నిలుపు, కల్గించు.
ఇరవుపట్టు-ఇల్లు, ఇక్క, ఇమ్ము. [రు.
ఇరవుపడు-నెలకొను, అలముకొను, ఒప్పా
ఇరవుపఱుచు-నెలకొల్పు, పుట్టించు.
ఇరవేదు-తావులేకపోవు.
ఇరవొందు - కలుగు, నెలకొను, ఒప్పు, అలముకొను, ఇరవందు.

ఇరస-రెండు తూములు, 5 కుంచాలు.
ఇరసము-అర్ధతూము, 28 శేర్లు.
ఇరసాలు-ఇరుసాలు, హి. భూమిపన్ను.
ఇరసాలునామా-పన్నువివరాల పట్టీ.
ఇరాటము-కమీషను. రుసుము.
ఇరాలు-ఈరాలు, పంద్రెండు.
ఇరి-ఇట్టి, హరిణము.
ఇరికించు-ఇఱికించు.
ఇరిమిరిమిచూచు-మిక్కిలి బెదిరిచూచు.
ఇరియించు-మట్టుకొను, బూదిచేయు.
ఇరియు-బిగియు, బిగువగు.
ఇరివిలి-చిల్లి, తొల, బోగర.
ఇరు-ఈరు, రెండు, జంట-దంట-ఇను.
ఇరుఁబుట్టువు-పక్షి, పల్లు, పాఱుఁడు.
ఇరుకాటము-ఇఱుకుచోటు, ఇంట్రము
ఇరుకు-పట్టి పట్టని చోటు-ఇఱుము.
ఇరుగడలు-రెండువైపులు.
ఇరుగన్ను-కన్నుగవ, రెండుకండ్లు.
ఇరుగాలిపస-రెండుకాళ్ల జంతువు-మొద్దు
ఇరుగిల్లు-ప్రక్కయిల్లు. ఇరుగు.
ఇరుగు-(ప్రక్క)యిల్లు. రూ. ఇరువు
ఇరుగుడు-ఇరువుడు. శింశుప +
ఇరుగురు-ఇద్దఱు, ఇరువురు.
ఇరుగెలఁకులు-రెండుప్రక్కలు.
ఇరుగేలు-ఇరుచేయి, కైజంట.
ఇరుగో-ఇక్కడనే ఉన్నారు.
ఇరుగ్రేవలు-రెండువైపులు.
ఇరుచెవి-రెండవ(చెవి)వాఁడు-ఇరుసెవి.
ఇరుచఁబడు-ఇరుకుపడు.
ఇరుచక్క(యలు)-రెండుప్రక్కలు.

ఇరుచాలుదుక్కి-రెండుసార్లు దున్నినమడి.
ఇరుచౌవంచ-రెండు ఆయిదులు. పది.
ఇరుతట్టు-అవస్థ. చిక్కులు.
ఇరుతిగ-ఆలు, ఇర్తిగ, ఇత్తిగ.
ఇరుదంతి-ఏనుఁగు, ద్విరదము.
ఇరుదల(గుడ్డుకాన్పు-గండభేరుండపక్షి.
ఇరుదలతేజి-పొట్టేలు, తగరు.
ఇరుదలదొర-అగ్ని, ద్విశీర్షుఁడు.
ఇరుదలదొరతేజి-పొట్టేలు, ఏడిక.
ఇరుదలపాము-నీటిపాము, పూడుఁబాము.
ఇరుదలపుల్గు-గండభేరుండపక్షి.
ఇరుదెసలు-ఇరుప్రక్కలు.
ఇరునాలుగు = ఎనిమిది-దచ్చి.
ఇరునూఱు-రెండునూర్లు-ఇన్నూఱు.
ఇరుపక్కియలు-రెండువైపులు.
ఇరుపర్వునేల-రెండుక్రోసులు, 4 మైళ్లు.
ఇరుపేద-మిక్కిలి పేద, నిరుపేద.
ఇరుప్రక్కలు-రెండువైపులు.
ఇరుమార్లు-రెండుసార్లు, ఇనుమాఱు.
ఇరుముకొను-మఱుగుపడు.
ఇరుమెయిలు-రెండుప్రక్క(మబ్బు)లు.
ఇరుమేను-రెండుమేనుల కూడిక.
ఇరుమేరలు-రెండువైపులు.
ఇరుల(కొంగ)దాయ } సూర్యుఁడు, చం
ఇరులసూడు } ద్రుఁడు, అగ్ని.
ఇరులు - (త - ఇరుళ్) చీఁకటి, మబ్బు, నలుపు, ఇర్లు.
ఇరులుకొను-చీఁకటిక్రమ్ము, నలుపెక్కు.
ఇరులుదాయ-సూర్యుడు, చంద్రుడు, అగ్ని.
ఇరుపంకలు-రెండుప్రక్కలు.

ఇరువండ్రు-ఇరువదిమంది.
ఇరువది(యి)-రెండుపదులు, ఇర్వది.
ఇరువాఁగు-రెండువైపుల సేనలు
ఇరుఁవాడికైదువు-రెండుప్రక్కల పదను
గల కత్తి. [చు రోగము.
ఇరువాయికట్టు-మలమూత్రములు బంధిం
ఇరువాయిపక్షి-గండభేరుండపక్షి.
ఇరువాలుదుక్కి-ఇరుచాలుదుక్కి. [చోటు.
ఇరువు = ప్రక్కయిల్లు, సౌకర్యము,
ఇరువుకొను-ఇరవుకొను.
ఇరువుడు-ఇరుగుడు, శింశుప +
ఇరువుపడు-ఉండు, శోభిలు.
ఇరువురు-ఇరుగురు, ఇద్దఱు, ఇర్వురు.
ఇరువుస-రెండు కుంచముల కొలఁది.
ఇరువై-ఇరువయి, ఇరువది, ఇర్వది.
ఇరుస-ఇరువస, ఇరస, అరతూము.
ఇరుసత-రెండేడులు-పదునాల్గు.
ఇరుసు-బండికన్ను, బండిదూలము.
ఇరుసుకొను-గంతులువేయు, ఒల్లకుండు.
ఇరుసుమరుసు-చిందరవందర, తార్మాఱు,
ఇరుసెవి-రెండవ(చెవి)వాఁడు
ఇర్గడ-ఇరుగడ, రెండుప్రక్కలు.
ఇర్తిగ(ఇరుతిగ) ఆఱు, ఇత్తిగ
ఇర్పలము-రెండుపలములు.
ఇర్లగొంగ- ఇరులగొంగ, సూర్యుఁడు,
చంద్రుఁడు, అగ్ని. [అగ్ని.
ఇర్లవేఁటకాఁడు-సూర్యుఁడు, చంద్రుఁడు,
ఇర్లు-ఇరులు, చీఁకట్లు. [కొను
ఇర్లుగొను-చీఁకటిక్రమ్ము, దట్టముగా అల్లు
ఇర్వంకలు-ఇరువంకలు.

ఇర్వది-ఇరువది, ఇరువై.
ఇర్వదేను-ఇరువదియైదు, పాతిక.
ఇర్వురు-ఇరు(గు)వురు, ఇద్దఱు.
ఇర్సాలు-ఇరసాలు.
ఇఱక(కా)టము-ఇఱుకు, ఇఱుకాటము.
ఇఱి-ఇఱ్ఱి, హరిణము, ఇఱుకైన, సన్నని.
ఇఱించు-ఇఱియించు, నొక్కిపట్టు.
ఇఱికి-బాలక్రీడావిశేషము.
ఇఱికించు-ఇముడఁజేయు, ఇఱుకఁజేయు.
ఇఱికికొను-ఇముడుకొను.
ఇఱియఁబట్టు-బిగించిపట్టు.
ఇఱియించు-బిగించు, నొక్కు, చెఱచు.
ఇఱియు-బిగియు, నలఁగు, సన్నమగు,
ఎక్కువగు, కదియించు, దగ్గఱు.
ఇఱియుఁగౌఁగిలి - దట్టమైన కౌఁగిలింత-
బిగికౌఁగిలి.
ఇఱివిరి-సంకోచవ్యాకోచములను జెందుట,
మినుకు మినుకు మనుట.
ఇఱుకఁజేయు-ఇఱికించు, ఇముడ్చు.
ఇఱుక(కా)టము-గొంది, మోసపుమాట.
ఇఱుకు-మాఱుమూల; మధ్యచిక్కుగొను.
ఇఱుకు(ట)డు-నలఁగుడు, త్రొక్కిడి.
ఇఱుకుమెడ-మిక్కిలి పొట్టిమెడ.
ఇఱుకుమ్రాను-సన్నపంగల గుంజ.
ఇఱుగుట-ఓటమి, విఱుగుడు, ఈఁగులు.
ఇఱుము-(త. ఇఱుంబు) మార్మాల,
మఱుగు, అడ్డు.
ఇఱుముకొను-దాఁగు, మఱుగుపడు.
ఇఱుమూఁడు-రెండుమూళ్లు-ఆఱు.
ఇఱ్ఱి-జింక, మెకము, రూ. ఇఱి.

ఇఱ్ఱింకలు-మిడుతు మిడుతు చూచుట.

ఇఱ్ఱింకుఁజూపు-ఓర(కడకంటి) చూపు.

ఇఱ్ఱింకులింకు-ఎండు, చెడు, బెదరు.

ఇఱ్ఱింకులు-మిక్కిలి ఇంకుటలు.

ఇఱ్ఱింకులుచేయు-అణఁచు, పోఁగొట్టు.

ఇఱ్ఱిగోఱజము-కస్తురి, జింకపొక్కిలి.

ఇఱ్ఱిదాల్పుబావ-చంద్రునిబావ-విష్ణువు.

ఇఱ్ఱిపోతు-మగజింక, హరిణము.

ఇఱ్ఱియ-ప్రక్క, ఇరుగు, ఇడపు.

ఇఱ్ఱు-ఇకారము.

ఇల-భూమి, నేల.

ఇలకఱచు-పండ్లు కొఱుకు, ఊఁపిరి బిగఁబట్టు.

ఇలకోడి-ఈలపురుగు, చిమ్మెట, చోటు.

ఇలటము-ఇల్లటము, ఇల్లఱికము

ఇలపీఁట-కత్తిపీఁట-ఈళిక.

ఇలవరము-ఇలారము, గుడిసె.

ఇలవరస-ఇంటివంతు, వంశక్రమము.

ఇలా(గు)=ఇల్లాగు, ఇటువైపు, ఈరీతి.

ఇలాకా-తగులము, చుట్టరికము.

ఇలాతికాయ-వేరుశెనగకాయ, బుడ్డ.

ఇలా(య)యి-కాగడా, ఇంగిలాయ

ఇలాయిజులాయి-బాధ్యతలేనితిరుగుపోతు.

ఇలారము, ఇలారు -వేఱుచోటునకు మార్చుకొనఁదగిన పూరిగుడిసె, మాటుపై వేయఁదగిన గొల్లెన, ఇంటిపైకప్పు.

ఇలాలు- చూ, ఇలాయి.

ఇలావరి-సరిచూచుట, వివరము.

ఇలాసము-భేదికి వేసికొనుట.

ఇలి-ఎంగిలిమెతుకు, ఎలుక.

ఇలింద-ఇలివెంద-ఇంద్రవల్లి +

ఇలిక(ము)-ఎలుక-ఇలి.

ఇలిపాషాణము-ఉల్లిపాషాణము, ఎలుకలబోను.

ఇలివి(వె)ంద-ఇంద్రవల్లి-ఇలి(ల్లి)ంద +

ఇలు-ఇల్లు, ఇక్క, ఇరవు, ఇమ్ము.

ఇలుకరించు-తెఱచు, విప్పు, ఇగిలించు.

ఇలుకు-బెణకు, నరముపట్టు-ఇల్క.

ఇలుకూచి-ఇల్లు విడువని యాఁడుది.

ఇలుగు-చచ్చు, తెగు, ఈలుగు, నీల్గు.

ఇలుదొర-ఇంటికాఁపు, గేస్తు.

ఇలునింపట(డ)ము, ఇలునింపుట వధూవరుల నూతన గృహప్రవేశము.

ఇలుపట్టు-ఇల్లు కట్టఁదగిన చోటు.

ఇలుపాడు-గృహక్షేత్రము.

ఇలుపుట్టు-ఇలువరుసను వచ్చినది

ఇలుఱేఁడు-ఇంటి యజమాని, గేస్తు (త. ఇల్లఱన్)

ఇలువడి-మంచి కులమునఁ బుట్టుట, మంచి నడవడి, అభిమానము, పాతివ్రత్యము, మగఁటిమి, ఇల్వడి.

ఇలువరము-చూ. ఇలారము.

ఇలువరుస-ఇంటి(వంతు) ఆచారము.

ఇలువారము=ఇలారము, పూరిగుడిసె.

ఇలువాసితిరుగు-సన్యాసి, జడదారి.

ఇలువిందు-అతిథి, ఆగంతుకుఁడు.

ఇలుపుట్టు-నీలుగు.

ఇలువేలుపు-(ల్పు)=కులదైవము- ఇల్వేల్పు.

ఇల్కఱచు=ఇలకఱచు.

ఇల్గు=ఇలుగు, చచ్చు, ఈల్గు, నీల్గు.

ఇల్బిడ్డ-గులాము, తొత్తు, బానిస.

ఇల్ల-లేదు (త. ఇల్లై, క. ఇల్ల)

ఇలంట్రము-ఇల్లటీకము, ఇల్లఁటము.
ఇల్లంద-ఇలింద, ఇల్లింద +
ఇల్లఁటము = ఇలఁటము, ఇల్లటీకము.
ఇల్లఁటకాఁడు-ఇల్లటీకముండెడి అల్లుఁడు
ఇల్లడ-తాకట్టు, కాఁపురము, అప్పగింత.
ఇల్లడ పడు-తాకట్టుపోవు.
ఇల్లడము-తెలుపి, అప్పగింత, ఇల్లటీకము
ఇల్లడపెట్టు } - దాఁచియుంచు, తాకట్టు
ఇల్లడ యిడు } పెట్టు.
ఇల్లడసేయు-కుదువపెట్టు.
ఇల్లడసొమ్ము-తాకట్టు వస్తువు.
ఇల్లము-2 పలములు. 6 తులములు.
ఇల్లరి-ఇంటి(పన్ను) బాడిగ, పనిపాటల వాళ్లు.
ఇల్ల(ర)రి(టీ)కము = ఇల(ల్ల)ఁటము.
ఇల్లవ-బేడిసచేఁప-ఇల్లె(ము)స.
ఇల్లాకు-పెరడు, దొడ్డి.
ఇల్లాగు-ఇలాగు, ఈలాగు, ఈరీతి.
ఇల్లాఁటము-ఇల్లంట్రము, ఇల్లఁటము.
ఇల్లాపె-ఇల్లాడు, గేస్తురాలు, పెండ్లాము.
ఇల్లామల్లి-కొండెగేఁడు, చాడీగొట్టు.
ఇల్లామల్లి సుద్దులు-చాడీలు, కొండెములు.
ఇల్లారము-చూ. ఇలారము.
ఇల్లాలు-పెండ్లము, పతివ్రత (త ఇల్లాళ్)
ఇల్లి-లంకణము, నిట్రు, నిప్పస్తు
ఇల్లింట(్ర)ము-అత్తవారింట నుండుట.
ఇల్లింద-పెద్దపాఁపర, ఇల్లంద +
ఇల్లింపులు-మనుగుడుపులు.
ఇల్లిగ్గులు-తగ్గుదల, లొల్లి-అల్లరి
ఇల్లిటమువచ్చు-ఇల్లరికమునకువచ్చు.

ఇల్లిముక్కు-పగిలి నెత్తురుకారెడుముక్కు.
ఇల్లిరికము-చూ. ఇలటము.
ఇల్లిస-ఇల్లెస. ఆకుజెల్ల. బేడిస.
ఇల్లు-ఇరవు. ఉనికి, గడి, కుటుంబము,
ఇల్లుగుల్లచేయు-సొమ్మెల్ల వెచ్చించు.
ఇల్లుటాలు-ఇల్లాలు, పెండ్లాము.
ఇల్లునిండు-ఇంటికి వెలుగు నిచ్చు.
ఇల్లువట్టు-ముండమోయు.
ఇల్లువాసి తిరుగు-సన్న్యాసి, జడదారి.
ఇల్లెడ-ఇల్లడ. తాకట్టు, కుదువ,
ఇల్లె(ము)స-బేడిసచేఁప; రూ. ఇల్లిస
ఇల్లోనారాయణమ్మ-పిల్లికి బిచ్చము పెట్టనిది చేతితో కాకినిగూడ కొట్టనిది.
ఇల్వడి-ఇలువడి.
ఇల్వరుస-ఇలు(వరుస)వంతు,కులమర్యాద
ఇల్వాసితిరుగు-జడదారి.
ఇవ-హిమమ్ = చలి, వల్లఁదనము.
ఇవక-మిహికా = చలువ. చెమ్మ
ఇవకువ-తేమ, చెమ్మనేల, రూ. ఈకువ.
ఇవతల-ఈత(వ)ల, ఇవ(వ్వ)ల
ఇవత(తా)ళించు-చల్లనగు, గడ్డకట్టు.
ఇవతాళింపు-చలువ, చెమ్మ, ఇవక.
ఇవపుగుబ్బలి-మంచుకొండ-చలిమల.
ఇవపుగుబ్బలిబిడ్డ-పార్వతి.
ఇవపుగుబ్బలిబిడ్డసవతి-గంగాదేవి.
ఇవపుగుబ్బలిబిడ్డసవతితమ్ముఁడు-భీష్ముఁడు
ఇవము-హిమ = మంచు. చలి, ఇగము.
ఇవముకొ(గొ)ను-చలికొను, నాను,
ఇవ(ము) మేపరి } సూర్యుఁడు-చలిదాయ.
ఇవ(ము)సూడు }

ఇవల-ఈవలి(చోటు)కాలము. ఈవల.
ఇవాయి-వికారపుచేష్టలు.
ఇవి-ఇయ్యవి, ఈయవి, ఇవ్వి.
ఇవిరించు-ఎఱ్ఱనగు, ఇగిరించు, చిగుర్చు.
ఇవురఁబాఱు-ఇంకు, ఇగురు, ఎండు.
ఇవురము-నేర్పు, ఉపాయము.
ఇవురముచూపు-నేర్పుచూపు.
ఇవురముచెప్పు-ఉపాయము చెప్పు.
ఇవురముచేయు-పొదుపుచేయు.
ఇవురాకు-ఇగురాకు, చిగురాకు.
ఇవురు-ఇగురు, చిగురు, ఎండు.
ఇవురుఁబో(ఁడి)ణి-చిగురువలె మెత్తని శరీరము కల యాఁడుది.
ఇవురుచు-ర్చు = చిగుర్చు, ఇవిరించు.
ఇవురొత్తు-చిగురొత్తు, పొడసూపు.
ఇవుర్వంటకము-అత్తెసరు.
ఇవుల = ఇవల, ఈవల, ఇవతల,
ఇవులుచు-(ల్చు) = తెఱచు, ఎండు.
ఇవ్వత-ఈస్త్రీ, ఈమె, ఈపె.
ఇవ్వల-ఈవైపు, ఈవల, ఈప్రక్క.
ఇవ్వలను-ఈవైపున.
ఇవ్వి-ఇవి, ఈయవి, ఇయ్యవి.
ఇషారాచేయు-సైఁగచేయు
ఇసడిలు-(ల్లు) = విసుగు.బడలు, ఈసడిలు.
ఇసింత-ఈ కొంచెము
ఇసిడింతలువారు-అదరు, కదలు.
ఇసిరో-(రో) = ఇస్సిరో, ఇస్సీ, ఇసీ.
ఇసిఱించు-అంచగిల్లు, కదలు
ఇసిఱింతలు-అదరు, బెదరు.
ఇసిఱింతలువాఱు-కదలు, అదరు.
ఇసీ-ఇసి, ఇసిరో, ఇస్సీ,
ఇసీయను-రోఁతచే ఇసిరోయను.
ఇసు(క)-ఇసు(ము)లు, ఇసువు, ఉసుక.
ఇసుకతిన్నియ - న్నె = సైకతము, ఇసుక దిబ్బ, పులినము.
ఇసుకదండు-గోధుమవర్ణపు చేఁప.
ఇసుకదాసరి-ఒకఆకుకూర-సైకతశాకము.
ఇసుకదొ(ందు)రడు-ఒక చేఁప.
ఇసుకనేల-సికత.
ఇసుకపాఁతఱ-అంతులేనిది, హద్దులేనిది.
ఇసుకపులకండము-కండచక్కెర.
ఇసుకపుఱ్ఱి(ఱ్ఱె)-ఒక మంచినీటి చేఁప.
ఇసుకబేలు-ఒకానొక తీఁగ.
ఇసుకమ్రాను-ఉలిమిరి+, మొగలింగ+
ఇసుకరాజనాలు-ఒక దినుసు వడ్లు.
ఇసుకొను-ఎదుర్కొను, డీకొను.
ఇసుకొలుపు-ల్పు = కుక్కను డీకొల్పు.
ఇసుఁగు-పసిబిడ్డ, నిసుఁగు, ఇసువు.
ఇసుమంత-ఇంచుకంత, కొద్దిగా
ఇసు(లు)ము = ఇసుక, పొడి, కొంచెము.
ఇసురు-ఎడము, విశాలము, పొడవు.
ఇసువు-ఇసుక, ఇసుము, ఇస్వు.
ఇసుళ్లు-ఱెక్కచెదలు, ఈసుళ్లు.
ఇసుక్కుడు-విసుగుట, నలుగుడు.
ఇస్కో-కుక్కను ఉసికొల్పు పదము
ఇస్తిరి - రీ = హి. నిప్పు పెట్టెతోబట్టలు సాపుచేయుట.
ఇస్తిహారు-హి. ప్రకటన
ఇస్తు(వ)వు = సొత్తు, ఆస్తి.
ఇస్త్రీ-ఇస్తి(రి)రీ.

ఇ(స్మ)స్లు-ఇసుక, ఇసు(ము)లు.

ఇస్సిరో } ఇసిరో, ఇసీ నిందను, రోఁ
ఇస్సిస్సి(రో) } తను దెల్పు పదము.

ఇస్సిస్సియగు-అసహ్య మగు.

ఇస్సీ-చూ. ఇస్సిరీ.

ఇ(హి)హీ-నింద, రోఁత, ఎగతాళి.

ఇహిహీయను-గేలిచేయు, వెక్కిరించు.

—

ఈ

ఈ-ఇయ్యది, ఇది, ఎదుట నున్న.

ఈంౘ్ర-కల్లుగీఁత వృత్తిగాఁగల జాతి.

ఈంౘ్రది-ఈడిగజాతి స్త్రీ.

ఈంౘ్రము-వంత, ఒత్తుడు, రాపిడి.

ఈంౘ్రముసేయు-నొప్పించు, పీడించు.

ఈంౘ్రపడు-వెన్నాడు, ఈడ్వఁబడు.

ఈంౘ్రవాఁడు-ఈడిగ(గె)వాఁడు.

ఈంౘ్రించు-పీడించు, నొప్పించు.

ఈఁక } -పక్షిఱెక్క, ఱేకు, ఈఁకె
ఈఁకియ } (త-ఇరగు)

ఈఁకు-ఇంకు, ఇనుకు, ఇనుక్కు.

ఈఁకువ-ఇంకువ.

ఈఁకె-పక్షిఱెక్క (లోని భాగము) రూ ఈఁక, ఈఁకియ.

ఈఁగ-ఈఁగె, ఈ(వ)వె = మక్షిక, తుపాకి చివరనుండు ఉక్కుపూస (త. ఈ)

ఈఁగపులి-ఈఁగలకు పులివంటిది-సాలీఁడు-విందుపురుగు, చెలఁది (త. ఈప్పులి)

ఈఁగయెంగిలికూర-పుదీనా +

ఈఁగలుగు-ఈయఁగలుగు [ఓడు, గెంటు.

ఈఁగు-(త. నీంగు) చొచ్చు, లాగు, తీర్చు.

ఈఁగె-ఈఁగ, ఈవె.

ఈఁచ-ఊఁచ-ఇక్షికము +

ఈఁచఁబోవు-కాలుసేతులు సన్నగిలు.

ఈఁజేటి-ఇంజేటి.

ఈఁజాలు-ఇచ్చుటకు చాలియుండు.

ఈఁ(టియ)టె-బల్లెము, గద, చివ్వ.

ఈఁటెకాఁడు-ఈఁటెతోఁ బోరువాఁడు.

ఈఁత-ఈఁదుట, ఈనుట, ఒకచెట్టు.

ఈఁతకల్లు-సైంధి.

ఈఁతకాఁడు ఈఁదెడువాఁడు-తర్త.

ఈఁతకాయ-సొరకాయ, ఈఁతచెట్టుకాయ.

ఈఁతకొట్టు-ఈఁదు, నీట తేలియాడు.

ఈఁద-(చలి)గాలి, ఈఁదగ, ఒక ఆయుధము.

ఈఁద(చూలి)పట్టి-భీముఁడు, హనుమంతుఁడు, గాలికొడుకు.

ఈఁదతూపు-వాయవ్యాస్త్రము.

ఈఁదర(గాలి)-చలిగాలి-ఈఁద.

ఈఁదాడన్నగోదాడను-మాఱుచెప్పు.

ఈఁదా(డి)డు-గిఱకతాడి, ఈఁదు +

ఈఁదు-ఈఁతకొట్టు, చల్లన, గాలి, ఈఁత, చిట్టీఁత +

ఈఁదుగాయ-ఈఁతకాయ, సొరకాయ.

ఈఁదుగొయ్య-ఈఁదుౘ్రమాను-తెప్ప.

ఈఁదుతెమ్మెర-చల్లగాలి, కరువలి.

ఈఁదులాట-ఈఁత, జలక్రీడ, నీరాట.

ఈఁదులాడు-ఈఁతకొట్టు, ౘ్రేలాడు.

ఈఁదులు-ఈఁతచెట్ల తోపులు.

ఈఁబడు-ఈయఁబడు.

ఈఁబూను-ఇప్పుటకు పూనుకొను.

ఈక-ఈయొక, ఇయ్యక.

ఈకడ-ఇక్కడ, ఈడ.

ఈకిరి-చిక్కిన దేహస్థితి, సన్నని.
ఈకువ-ఈమిరి, చెమ్మ, తడి, లేదు.
ఈకెలదారము-ఒక పందెపు కోడిపుంజు.
ఈకె-ఈపె, ఈమె, ఈయమ.
ఈకొను-ఒప్పుకొను, ఈయకొను.
ఈకోలు-సమ్మతి-ఇయ్యకోలు.
ఈగడ-జాడ,ఆచూకీ, పోకడ.
ఈగి-ఇడుట, పుడుకు, ఈవి (త. ఈగై)
ఈగికాడు-ఇచ్చువాడు, ఈవరి.
ఈగిచేయి-దానమిచ్చు కుడిచేయి.
ఈగిమ్రా(కు)ను-కల్పతరువు, ఇచ్చుచెట్టు
ఈగు-లాగు, తగ్గు, ఓడు, ఒఱగు, ఇగ్గు
ఒదుగు, దయ్యు, పోగొట్టు.
ఈగులకెంపు-చింతామణి-పుడుకుఁగల్లు.
ఈగులాట-ఇగ్గులాట.
ఈగులాడు-ఇగ్గులాడు.
ఈగులమొదవు-కోరికలిచ్చు గోవు - కామ
ధేనువు-పుడుకుఁదొడుకు.
ఈగులరతనము-చింతామణి.
ఈచ - (త. ఇంచు) ఎండిన, వంకరైన,
సన్నమైన, సొట్టపోయిన; వంకర, ఏస,
ఊచ, చేవలేమి.
ఈచప(వ)డు } ఎండిపోవు, సన్ననగు,
ఈచపో(వో)వు } వంకరగు, సొట్టపోవు.
ఈచు-అడుగంటు, వట్టిపోవు, ఎండు.
ఈచుకపోవు - చచ్చిన దూడను ఈను,
గర్భస్రావ మగు.
ఈజవడు-ఈచవోవు, వమ్మగు.
ఈటారుచు-ర్చు = తడియాఱఁబెట్టు
ఈటాఱు-తడియారు, ఇగురు.

ఈటు-పొల్లు, వమ్ము, ఉళక్కి, పనికిమాలు
ఈటుపో(వో)వు-ఎండు, వమ్మగు, వీటిఁ
బోవు.
ఈటెసాని-గెడసాని, దొమ్మరిది.
ఈడ-కిత్తవి, నారింజ, దబ్బ; ఇక్కడ.
ఈడఁబడు } జంకు, కొంకు, ప్రాతవడు;
ఈడఁబోవు } తొలఁగు.
ఈడగు-సాటివచ్చు, పోలు.
ఈడము-ఈళము = లంక, సింహళద్వీపము
ఈడవిడుచు-విడుచు,ఊరకుండు,తొలఁగు.
ఈడాడు-ఎదుర్చు, డీకొను, మార్కొను.
ఈడాము = ఈడము, సింహళద్వీపము.
ఈడిక-ఊచ, కంపతొడుగు, గడ్డిబండి.
ఈడిగ(వాఁడు) = ఈడిగె, ఈంద్ర -
గొండ్లవాఁడు.
ఈడిగి(లఁబడు)లు-చదికిలఁబడు.
ఈడిగె-వాఁడు = ఈడిగ, ఈంద్ర.
ఈడిపించు-ఈడ్చునట్లుచేయు.
ఈడు - పిదుకు, జాఱు, జంకు, సాఁగు;
తాకట్టు, ప్రాయము, సాటి.
ఈడుఁబోక-పోరఁదలఁచుట.
ఈడుఁబోవు-ఈడఁబోవు.
ఈడుకుదురు-వయస్సు తగు.
ఈడుచు-లాగు, ఈగుచు, ఈడ్చు.
ఈడుజోడాడు-సరితూగు, డీకొను.
ఈడుజోడు-సమవయస్కుల జంట-సాటి.
ఈడుట-జాఱుట, సడలుట, వీడుట.
ఈడుపడు-సాటివచ్చు, ఎన యగు.
ఈడుపఱచు-సాటితెచ్చు. [బొగడలదండ.
ఈడుపు-లాగుట, గోడదరి, జాగుసేఁత,

ఈడుపెట్టు-తాకట్టుపెట్టు.
ఈడుపోతలు-బాధలు, కడగండ్లు.
ఈడుపోవు-వయస్సుముదురు ముట్లుడుగు.
ఈడుబండాడు-కదలు, పరుగెత్తు
ఈడుమీఱు - పెంపొందు, రజస్వలయగు. రూ. ఈడేఱు
ఈడుముంత-పాలుపితుకు పాత్రము.
ఈడువచ్చు-సాటివచ్చు, రజస్వలయగు
ఈడువడు-సరివచ్చు, సాటివచ్చు.
ఈడువాఁడు-సాటివాఁడు, సముఁడు [మేర.
ఈడువు-ఆకుతోఁటలోని సంగోరుభాగము,
ఈడుసేయు-పోల్చు, సాటితెచ్చు.
ఈడె-ఎఱ్ఱకిత్తలి + ఈడు.
ఈడెపండు-ఒక దినుసు కమలాఫలము.
ఈడెలవడు-ఈడిగిలఁబడు.
ఈడేరు-ఎచ్చిఱు, పెరుఁగు, బలియు,
ఈడేర్చు (ఉచు) - నెఱవేర్చు, ప్రోచు, ధన్యునిజేయు,
ఈడేటించు-నెఱవేరఁజేయు
ఈడేఱు-నెఱవేఱు, ముగియు, సాటివచ్చు, రజస్వల యగు.
ఈడ్గిలఁబడు-చూ. ఈడిగిలఁబడు
ఈడ్గిలు-చూ. ఈడిగిలు.
ఈడ్చిచెప్పు-సాగఁదీయు, సమకూర్చు.
ఈడ్చు-ఈడుచు, దువ్వి ఈర్పులుతీయు.
ఈడ్వఁబడు-లాగఁబడు
ఈడ్వడు-సరివచ్చు, ఈడ్పడు, ఈడువడు.
ఈత(గా)ఁడు-ఈతను, ఈయన, ఇతఁడు
ఈతల-ఈప్రక్క, ఈవల, ఇటీవల.
ఈతలాతల-ముందువెనుకలు.
ఈతలాతలగు-తాఱుమాఱగు, జాగగు.
ఈతవేయు-పశువుల గర్భముపోవు.
ఈద-ఒకానొక ఆయుధము.
ఈదరగొట్టు-చల్లగాలి వీచు.
ఈదు-హి. ఒక తురకల పండుగ.
ఈనంగ-ఇటునుండి, ఇటువైపు.
ఈన-(పుడక) = చీపురుపుల్ల, పొరక.
ఈనము-హీనమ్ = తక్కువైనది.
ఈనరాసి-లెస్సగా పండని వడ్లరాసి.
ఈనాము-ఇనాము, దానభూమి కానుక.
ఈనాముదారు-భూస్వామి, ఇనాముదారు.
ఈనిక-ఈఁత, పశువు ఈనుట
ఈనికొను-పుట్టు, కను, ప్రసవించు
ఈనిగాజులు-ఒకతెగ బాలక్రీడ.
ఈనినపులి-ఆఁకలిచే మ్రింగఁజూచునది
ఈనియ-ఈనె, ఈన, ఈప, ఆకులనరము.
ఈను-పశ్వాదులు ప్రసవించు, చేనుపండు, వెలువరించు, ఈయను
ఈనుపెడ్లు-ఆఁడుగొఱ్ఱె (మేఁక) లు.
ఈనె-ఈన, ఈనియ, ఈరిక, నరము.
ఈనెకట్టు-ముదురు, ఈనె యేర్పడు
ఈనెగాజులు-ఒకతెగ బాలికాక్రీడ.
ఈనెగుఱ్ఱము-ఒక దినుసు క్రీడ.
ఈనెలుతీయు-తప్పులు వెదకు.
ఈనోవు-ఇవ్వఁజాలియుండు. [గొఱ్ఱెలు.
ఈన్పయెడ్లు = ఈనుపెడ్లు, ఆఁడు(మేఁక)
ఈప-ఆకునార, ఈన, ఈనె.
ఈపి-అంటుపేను - ఈరు, ఈఁగగ్రుడ్డు, ఈఁగ మలము.
ఈపికట్టు-ఈళ్లపుట్ట, గ్రుడ్లప్రోగు.

ఈపె-ఈమె, ఈకె, ఈయమ, ఈపి.
ఈబరి-(గొట్టు) = అప్రయోజకుఁడు.
ఈబలు-తరకలు, లీబలు. [(డ)డె.
ఈబిడ (డె-డ్డ)-ఈయమ, ఈమె, ఈవి
ఈమిరి-హిమమ్ = తేమ-రూ. ఈవిరి.
ఈము(రు)-హిమమ్ = మంచు - ఇవము; రూ. ఈయము.
ఈమె-ఈపె. ఈకె, ఈపూజ్యురాలు.
ఈయ-కోరిక, ఇచ్ఛ, ఇంపు, ఇయ్య.
ఈయక = ఇయ్యక, ఇవ్వక, ఈక.
ఈయకొను-ఇయ్యకొను, ఈకొను.
ఈయకోలు-ఇయ్య(ఈ)కోలు, సమ్మతి.
ఈయత-ఈస్త్రీ, ఈయమ.
ఈయది-ఇయ్యది, ఇద్ది, ఇది.
ఈయన-ఇత(గా)ఁడు, ఈపూజ్యుఁడు.
ఈయనేర్చు-దానము చేయనేర్చు [ఈస్త్రీ.
ఈయ(ప)మ-మ్మ-ఈమె, ఈపె, ఈకె,
ఈయేఁడు-ఇయ్యేఁడు, ఈయేఁడాది.
ఈరంగమాడు-చిందులు త్రొక్కు.
ఈరతారలు-సరికాని, ఎచ్చుతగ్గులు.
ఈరమి-తీఁగలగుంపు, పొదరిల్లు, దట్టము.
ఈరము-చీఁకటిపొద, దట్టము-ఈఱము.
ఈరము(లు)పట్టు-పొదచాటున దాఁగు.
ఈరవాని-ఈళ్ళు ఊడ్చు దువ్వెన-ఈర్పెన.
ఈరవార-తాలుమాలు, కలఁత, అల్లరి.
ఈరస-ఈర్ష్యా = అసూయ, ఈసు.
ఈరస పడు-పగపట్టు, ఈర్ష్యపడు.
ఈరస మాడు-చుల్కన చేయు.
ఈరస(ము)-ఈర్ష్య = ఈసు, ఎరుసు.
ఈరసమెత్తు-పగపట్టు, అసూయపడు.

ఈరసించు-ఈసడించు, చూ. పై.
ఈరాలు-ఇరాలు, పంద్రెండు.
ఈరాలుపెట్టు-రచ్చపెట్టు.
ఈరాలు-చీఁకటిపొద, జీబు, తఱచు.
ఈరి(కె)క-చిరిక, పేలిక, మొలక.
ఈరిక(లీను)లెత్తు-మొలకెత్తు, మొలచు.
ఈరిబాన-ఈర్పెన, ఈరిపెన, ఈరవాని.
ఈరు-ఈపి-పేనుగ్రుడ్డు; ఈర్పెన, రెండు-ఇరు, మీరు. తక్కువ, చిన్నది; క్రి. ఈయరు [పై చు-ఈర్చు.
ఈరుచు-ఈడ్చు, పేనుగ్రుడ్లను దువ్వి
ఈరుపన్నె-ఈళ్లూడ్చు దువ్వెన-ఈర్పెన.
ఈడుపె(పే)న - పేనుగ్రుడ్లను ఈర్చు. దువ్వెన.
ఈరుపేను-చిన్నపేను, ఈర్పేను, ఈపి.
ఈరుబానె-ఈరుపన్నె, ఈరిబాన, ఈర్పెన.
ఈరుబా(కా)లు-వేడుకగా తిరుగుట, స్వారి చేయుట, చెరలాట మాడుట.
ఈరులు-మాంసము, పొల.
ఈడువు-మాంసము, ఎఱచి, పొల(ను).
ఈరె-పంటెను జుట్టి తీసిన నూలు.
ఈరెండ-లేఁతయెండ, నీరెండ.
ఈరెలుఁగు-నీరసించిన కంఠస్వరము.
ఈరెలుఁగువడు-నీరసస్వరము పడు.
ఈరేడు-రెండేడులు-పదునాలుగు.
ఈరేను } - రెండైదులు-పది, దశ
ఈరైదు }
ఈరైదుకడలు-పదిదిక్కులు.
ఈర్చు-ఈళ్లు రాలునట్లు దువ్వు-ఈరు.
ఈర్పెన = ఈరుపెన, ఈర్వాళిణి.

ఈర్పేను = ఈరుపేను.
ఈర్వా(ణి)వి-ఈర్పెన, ఈరుపన్నె.
ఈఱతాఱ-ఊయలవలె ఊఁగుట, వంకర, ఏచ, కఠినము. [తుప్పు.
ఈఱ(మి)ము-దట్టము, గాటము. చిక్కన,
ఈల - కూఁత, కూయునట్టి పరరికరము, సిగ్గు, కత్తి. ఈలకూర +. నెపము.
ఈలకత్తి-ఈలపీఁట, కత్తిపీట.
ఈలకఱచు-ప్రాణము బిగఁబట్టు. ఈ(ఇ)ల్కఱచు.
ఈలకూఁతలు-ఏలపాటలు, ఒక బాలక్రీడ.
ఈలకూర-ఒకజాతి కూరాకు.
ఈలకొట్టు-ఈలవేయు, ఈలవిడుచు.
ఈలకోడి-ఈలపురుగు-చిమ్మట
ఈలగ్రద్ద-ఒక జాతి డేగ, పిసినారి
ఈలగఱము-నోరు బిగబట్టి యుండుస్థితి.
ఈలపీఁట-ఈలిపీఁట = కత్తిపీఁట.
ఈలపురుగు-ఈలకోడి, చిమ్మట, కీచురాయి.
ఈలవిడుచు-ఈల(కొట్టు)వేయు.
ఈలవేయు-ఈల(కొట్టు)విడుచు.
ఈలాగు(న)-ఇట్లు, ఈరీతిగా.
ఈలిక-చీలిక గుడ్డపేలిక ఈరిక.
ఈలుగు-చచ్చు. నీలుగు, ఇలుగు.
ఈలువు-మంచి నడవడి, దిట్టతనము, పాతివ్రత్యము
ఈలువుగొను-మానముచెఱచు, రమించు.
ఈలువుటాలు-ఇల్లాలు, పతివ్రత.
ఈలోని-దీనికొఱకు.
ఈల్కఱచు-ఈలకఱచు.
ఈల్గు-ఇలుగు-ఈలుగు, నీల్గు
ఈల్గువడు-నిస్సత్తువ పొందు.
ఈళ(ళా)ము-ఈడ(డా)ము, లంక.
ఈళి(క)-చూరకత్తి, కత్తిపీఁట.
ఈవ-ఈవె, ఈఁగ, ఈఁగె-మక్షిక.
ఈవరి-ఈవికాఁడు, తేగకాఁడు, దాత.
ఈవరితనము-దానశీలము, చాగము.
ఈవల-ఇవ్వల, ఇవలి, ఇవతల.
ఈవలవలసేయు-తాఱుమాఱుచేయు.
ఈవలావలగు-తలక్రిందగు.
ఈవలావలపడు-తొట్రుపడు, చిక్కుపడు.
ఈవి-ఈగి, కానుక, విడుపు, దానము.
ఈవికాఁడు-ఈగికాఁడు, ఈవరి, దాత.
ఈవిడ-ఈబిడ.
ఈవిమ్రాను-ఇచ్చుచెట్టు-కల్పవృక్షము.
ఈవిరి-ఈమిరి, చెమ్మ, తేమ, ఊలు.
ఈవు-నీవు, ఈయవు, ఇయ్యవు.
ఈవుతన్-ఇచ్చుత, ఒసఁగుఁగాత.
ఈవులకెంపు-చింతామణి.
ఈవులమొదవు-కామధేనువు
ఈవులమ్రాను-ఈవిమ్రాను, కల్పతరువు.
ఈవులరతనము-కోర్కెలుతీర్చు మణి.
ఈవె-ఈఁగె, ఈవ, ఈఁగ, మక్షిక
ఈవేళ-ఈ సమయమున, ఈరోజు.
ఈవైపు-ఇటువైపు, ఇచ్చట.
ఈస-చూ. ఈల.
ఈసడము-దూఱు, ఈసడింపు.
ఈసడించు - ఎగ్గాడు, ఏకు, నిరసించు, రోయు, పగగొను, దూఱు.
ఈసడింపు-ఏవ, రోఁత, ఓకరింత.
ఈసపిట్ట-ముండ్లచేఁప.

ఈసరపోవు-పనికిరాకపోవు.
ఈసరబాసర-నోరికి వచ్చినట్లు
ఈసలు-పుట్టయీఁగలు, ఈసుళ్లు, ఉసుళ్లు
ఈసు-ఈర్ష్య = ఈరస, అసూయ, ఎరుసు.
ఈసుకాఁడు-ఈర్ష్యాలువు = ఉడుకుపోతు.
ఈసు(రో)మను-నీరసము కలిగించు.
ఈసురు-మిక్కిలి నీరసించియుండు.
ఈసులు-బండి కాఁడికిఁగట్టు కఱ్ఱలు.
ఈసువడు-విందపడు, అసూయపడు.
ఈసువాఁడు-ఈసుకాఁడు, ఉడుకుపోతు.
ఈసుళ్లు-తెక్కపురుగులు, పుట్టయీఁగలు.
ఈసెక్కు-అసూయపడు, కినియు.
ఈహీ-ఇహీ, ఇసిరో, ఎగతాళి.

ఉ

ఉంకించు-ఊఁకించు, ఊఁచు, పూను
ఉంకింపు- ఊఁకువ, పూనిక, దాఁటుట.
ఉంకు-ఎగురు బెదరు; సమ్మతి. లోటు.
ఉంకుచెండు-నేలపై తూలెడు బంతి
ఉంకు(డు)వ-కన్యాశుల్కము - ఓలి, విలు కడ, ఉనికిపట్టు, బహుమతి.
ఉంకువపెట్టు-పందుము వేయు.
ఉంకువము-కానుక, కట్నము
ఉంకువసేయు-కానుకయిచ్చు.
ఉంకువు = చూ. రూ ఉంకువ.
ఉంకెక్కు-జంకు కొంకు, వెనుదీయు.
ఉంగ-ఉగ్గు,బిడ్డలయేడ్పు-ఉంగుంగ,ఉంగే.
ఉంగడి-నాము, గొడ్ల గొంతుజబ్బు,ఉంగడి
ఉంగరపు వ్రేలు-దబ్బ వ్రేలు, అనామిక
ఉంగ(ట)రము-చేతి వ్రేలినగ-బటువు.
ఉంగిడి-చూ, ఉంగడి
ఉంగుటము-అంగుష్ఠ-బొటనవ్రేలు
ఉం(గుంగ)గే-చూ. ఉంగ.
ఉంగ్రము-ఉంగరము, బటువు.
ఉంచు-నెలకొల్పు, తాల్చు. పెట్టు, ఉనుచు.
ఉంచుకొను-వశమున పెట్టుకొను.
ఉంట-ఉండ, గుండు, ఉండుట, గుండ్రము
ఉంటగాలము-సీసపుగుండు కట్టినగాలము, చేఁపలుపట్టు సాధనము.
ఉండ-గుళిక; చక్రము. గుండ్రనిది.
ఉండకట్టు-గుండ్రనగు.
ఉండక్రోవి-పట్టుకొనుచోట గుండ్రముగా నుండు చేతికఱ్ఱ-లాతము.
ఉండగట్టు-ఉండలుండలుగానగు. [ఉండేలు
ఉండవి(లు)ల్లు - ఉండలువేయు విల్లు-
ఉండసురియ-గుండ్రని చేపట్టుగల కత్తి.
ఉండించు-ఉండఁజేయు, గుళికచేయు.
ఉండిగ-ముడుపులపాత్ర-గుండిగ, హుండి
ఉండినన్-ఉండినను, ఉండినా, ఉన్నా.
ఉండియుండి-అప్పుడప్పుడు.
ఉండు(కొను)-నడచుకొను, నిలుచు, జీవించు, మిగులు, ఊరకుండు. తొలఁగు
ఉండువాఁడు-ఉండెడు శీలము కలవాఁడు
ఉండె-గజ్జ, తొడసందు, ఊరుమూల.
ఉండెము-చిన్న బురుజు.
ఉండేలు-ఉండలువేయువిల్లు-ఇంటిలి.
ఉండ్ర, ఉండ్ర(క)ము } ఉండేరక = ఉండ్రము, గుండ్రము. వెలిచంద్ర +
ఉండ్రస-వెలిచంద్ర-ఉండ్రెన+

ఉంఁడ్రా(డ్రు)ళ్లు-కుడుములు, మోదకములు.
ఉంఁడ్రూళ్లు-తెలికిచేవుల జాతిభేదము.
ఉంఁడ్రెన-దుర్గంధచంఁద్ర-ఉంఁద్ర+
ఉంపడము-ఒక స్త్రీని ఉంచుకొనుట.
ఉంపుడు(క త్తె)=ముండ, భోగస్త్రీ.
ఉంబ-అంభా=అంబే, పసుల అఱపు.
ఉంబళి(క) = మొఖాసా - పన్ను లేని (యీనాము) నేల.
ఉంబరము-ఉక్క, ఉమ్మదము.
ఉక-స్వార్థమునవచ్చు తద్ధిత ప్రత్యయము.
ఉక్క-ఉల్క=ఉబ్బ, ఉమ్మ, ఉడుకు.
ఉక్కఁబట్టు-ఊపిరాడకుండ మూయు.
ఉక్కట-ఉత్కటము=గర్వము,
ఉక్కడ(గిం)చు-గర్వమడఁచు, చంపు.
ఉక్కడఁగు-పొగరడఁగు, గీటడఁగు.
ఉక్కడఁచు-గర్వమడఁచు, చంపు [మంచి.
ఉక్కడము - ఉత్కట = పెద్ద, గొప్ప.
ఉక్కడీఁడు-బంటు, జెట్టి, ఉక్కరి.
ఉక్కణఁగు=ఉక్కడఁగు.
ఉక్కణఁచు-ఉక్కడఁచు.
ఉక్కణఁగించు=ఉక్కడఁగించు.
ఉక్కణము-ఉత్కట=సేనలకై యుంపఁబడిన కావలి. [ఉక్కపోయు.
ఉక్క(దీయు)పెట్టు - ఒడలు వేఁడెక్కు,
ఉక్కపోయు-ఉక్కపెట్టు, వేఁడెక్కు.
ఉక్కబట్టు-ఊపిరాడకుండ మూయు.
ఉక్కరి-దిట్టరి, పోటరి, ఉక్కడీఁడు.
ఉక్కఱు-బలముచెడు, జడియు. [వాఁడు.
ఉక్కలుఁడు-ఉత్కల = భయముగొల్పు
ఉక్కళము=ఉక్క(డ)ణము.
ఉక్కళించు-గిన్నెలోనుంచి వేచు.
ఉక్కళుఁడు=ఉక్కలుఁడు.
ఉక్కస(ము)-దగ్గు, వగర్పు, ఉబ్బసము.
ఉక్కసిలు-ల్లు = పగులు, చీలు.
ఉక్కాడు-పగగొను, బలముచూపు
ఉక్కించు-తొక్కు, అణఁచు.
ఉక్కిదము-ఎగతాళి, గేలి.
ఉక్కిపోవు-చెమటవలన బాధపడు.
ఉక్కిరి-కూరలోని ఊట-ఉరుపు.
ఉక్కిరిబిక్కిరియగు-ఊపిరాడకుండు.
ఉక్కిఱ-ఊపిరి వెలికిఁబుచ్చుట.
ఉక్కిఱు-ఊపిరి విడుచు.
ఉక్కిలి-శొంఠికొమ్ము పచ్చిబియ్యము కలిపి నీళ్ళతో నూరి బెల్లము నేయి చేర్చి వండిన పదార్థము-ఉక్కెడు, ఉక్కెఱ.
ఉక్కివము-గేలి, కిటుకు, కీలు, దాబు
ఉక్కివుఁడు-మొఱకు, తుంటరి, ఉక్కీఁడు.
ఉక్కిస-ఉక్కస, పొడిదగ్గు, ఉబ్బసము.
ఉక్కీఁడు=ఉక్కివుఁడు, ఉలిపిగొట్టు.
ఉక్కు-చచ్చు, నలఁగు, ఊపిరాడకుండు; నిక్కు, పొగరు, వడి, సత్తువ, బిగువు, గారవము, తీక్ష్ణలోహము
ఉక్కుచెడు- బలముతగ్గు, ఉక్కఱు.
ఉక్కుతీఁగ-ఉక్కుతంతి.
ఉక్కుతునియ
ఉక్కుతు(నుక)న్క } గట్టిదెందమువాఁడు-ఉక్కడీఁడు, జెట్టి.
ఉక్కుపిండము-చాల గట్టివాఁడు. [డగు.
ఉక్కుమడఁగు-చచ్చు, జడియు, పొగర
ఉక్కుమడఁచు=ఉక్కణఁచు.

ఉక్కు(మిగులు)మీఱు } చెలరేఁగు, ప్రబలు.
ఉక్కుమెఱయు } పెంపొందు. దిట్టత
నము చూపు.
ఉక్కురోసపడు-ఎక్కువ రోసపడు.
ఉక్కురోసము-ఉత్క్రోశ = పొలయలుక.
ఉక్కువడు-ఉక్కుచెడు, టక్కుటిల్లు.
ఉక్కెక్కు-గట్టిపడు. దిట్టపడు
ఉక్కె(డ)ఱ-చక్కెరతో పొరిటిన పిండి-
ఉక్కిలి. హల్వా. మెత్తన
ఉక్కొలుకొను-క్రమ్ముకొను. కప్పు.
ఉగము-ఆయువు, ఊపిరి, ఏఁడాది.
ఉగాది-యుగాది = సంవత్సరాది, ఏఁడాది
ఉగాయించు ఊహించు.
ఉగి-ఉక్కు.ఉబ్బు. ఉమ్మ.
ఉగియు-ఉదియు, కాఱు, స్రవించు.
ఉగీబిగీ-మంచి చెడ్డా.
ఉగ్గఁగట్టు-బిగించు, గట్టిగా కట్టు.
ఉగ్గఁబట్టు-ఉక్కఁబట్టు
ఉగ్గడ-ఉగ్గుడు, కట్టడ, మేర, హద్దు.
ఉగ్గడ-ఉద్ఘాటన = చాటింపు.
ఉగ్గడి-ఉగ్గుడు, ఉగ్గడ = హద్దు, మేర.
ఉగ్గడించు - ఉద్ఘాట్ = చెప్పు. పొగడు,
మ్రోఁగు, వెల్లడించు.
ఉగ్గడింపు-పల్కుట, మెప్పు. పొగడ్త.
ఉగ్గడుపు-ఉత్కట = గొప్పది. ఎక్కువది.
ఉగ్గడువు-వడి. వెస, ఉద్దఁడి.
ఉగ్గము - ఉద్గ్రహ = తఱిమెన చక్రము.
ఉరి, బంధము. [స్నిగ్ధమైయుండు.
ఉగ్గఱు-వదులుగా నుండు, ముడుతలు లేక
ఉగ్గలి(ళి)ంచు-గొప్పచేయు, కౌఁగిలించు.

ఉగ్గలి(ళి)ంపు = ఉగ్గడింపు, మెప్పు.
ఉగ్గాడు-చంపు. పీఁచమడఁచు.
ఉగ్గించు-పడుగుపేకల పోగులను జేర్చు.
ఉగ్గు-ఉంగ, నొక్కు, వంపు, బట్టముడుత.
ఉగ్గుడు = ఉగ్గడి, ఉగ్గడ. [రించి పెట్టు.
ఉగ్గుపెట్టు-ఆముదముతో చమురాఱ రంగ
ఉగ్గులు = ముడుతలు, నొక్కులు.
ఉగ్గులు(పడు)వాఱు. నూలుపోఁగు మెలిక
పడు, అల్లిబిల్లిగొను.
ఉగ్గువడు-అణఁగు, నలుగుడుపడు,
ఉగ్మలి-ఆఁడుది, చెలికత్తె, పిఱికిది.
ఉగ్రాణగాఁడు-కొట్టు పెత్తనదారు [ము.
ఉగ్రాణము-పంటసాల, కొట్టు. బొక్కస
ఉచిఁత-ఉస్తె = ఉచ్చిఁత +, ఉచ్చెఁత +
ఉచ్చి-ఉచ్చైః = నడితల, మాడపట్టు. చోడు
ఉచ్చి(ం)త-ఉచిఁత + -ఉస్తెచెట్టు,
ఉచ్చి(పోవు)పాఱు } భేదించుకొని పోవు.
ఉచ్చివెడలు } దూసికొనిపోవు.
ఉచ్చెఁత = ఉచ్చిఁత, ఉస్తెచెట్టు.
ఉచుకరించు-అనాదరముచే ఉచుక్కుమను.
ఉచుకరింపు-ఉచుకరించుట.
ఉచుక్కుమను = ఉచుకరించు.
ఉచ్చ-ఉత్స = కాలువమడి, నీరుడి(క ఉచ్చె).
ఉచ్చగిత్త-గోవుల ఉచ్చను వాసన చూచుచు
వెన్నాడు గిత్త
ఉచ్చపోయు-మూత్రము విడుచు.
ఉచ్చబుడ్డ-మూత్రాశయము. మావి,
ఉచ్చమల్లె-దెసమొలడి, ఎబ్బెరాసి,
ఉచ్చవదేవళ్లు-ఉత్సవ విగ్రహములు
ఉచ్చాలు-గుత్తులు, దఫదఫాలుగా,

ఉచ్చి-మెదడు పై భాగము-మాడు.
ఉచ్చు-ఉరి(త్రాడు),ఒడిత్రాడు.నాటివెదలు, మొలకెత్తు, చీలు, దూరు.
ఉచ్చుచ్చిరే-కుక్కను పిలుచు మాట,
ఉచ్చుమల్లి-నగ్నస్త్రీ-బరిబత్తల.
ఉచ్చులు పన్ను-వేఁటయందు వలలుపన్ను.
ఉచ్చులువేయు-వలలుపన్ను, పడఁద్రోయఁ జూచు, ముడివేయు.
ఉజాడువాఁడు-సిగ్గువిడిచినవాఁడు.
ఉజ్జ-ఊహ, తలఁపు, లక్ష్యము, సరి, సాటి.
ఉజ్జగము-ఉజ్ఝన=విడుపు, చాగము.
ఉజ్జగించు-విడుచు, ముగించు, నిరసించు,
ఉజ్జగింపించు-విడువఁజేయు, ఆపివేయు,
ఉజ్జగింపు-విడుపు, ముగింపు
ఉజ్జగిలు-ల్లు=తొలఁగు, ముగియు, చెడు.
ఉజ్జగొను-ఉజ్జాయించు, తలఁచు.
ఉజ్జన-ఉజ్ఝన=విడుపు, చాగము.
ఉజ్జనకల్లు-అగ్నిపర్వతశిల.
ఉజ్జనచేయు-విడుచు, ముగించు.
ఉజ్జనము=ఉజ్జన, విడుపు, ఈవి.
ఉజ్జనసేయు-దానమిచ్చు, విడుచు.
ఉజ్జని-ఉజ్జయని, అవంతి, ఉజ్జైని.
ఉజ్జాడించు-పలుగువేసి కదల్చు
ఉజ్జాయించు-అంచించు, ఊహించు
ఉజ్జాయింపు-నిదానింపు, అంచింపు.
ఉజ్జి-(జ్జీ)=జత, జట్టు, సాటి, పోటి, కుక్కనుసికొల్పుట, ఒక బాలక్రీడ.
ఉజ్జువకల్లు-అగ్నిపర్వతశిల,
ఉటంకము-టూకీ, ఎత్తిపొడుపు, సారము.
ఉటంకి-గట్టివాఁడు, చొరవరి, తుంటరి.
ఉటంకించు-టూకీగా చెప్పు, ఎత్తిపొడుచు.
ఉటంకు _ ఉటఁకి.
ఉటా(ను)-ఎత్తు. ఉరాణి.
ఉట్టాడు-నడయాడు, తొలఁగు, వడఁకు,
ఉట్టి-చిక్కము-శిక్యము.
ఉట్టికెక్కు-భద్రముగానుండు
ఉట్టిచీల-ఇరువైపుల తలగల చీల.
ఉట్టిపడు-పిగివచ్చు, ఊడిపడు, కాలు.
ఉట్టు-కలుఁగు, కాలు, ఊరు, ఉప్పువాము.
ఉట్ర(ట్రు)వడియము - చిట్టి, వడియము పిండి.
ఉట్లబొద్ది-ఒకదినుసుచెట్టు.
ఉరాఉరీ-వేగము, ఒక్కపెట్టున.
ఉరాణి-పొడుగు, ఎత్తు, గొప్ప.
ఉడకఁబెట్టు-ఉడికించు
ఉడకా(డి)యించు-ఉడుకుకొనునట్లుచేయు
ఉడానుకొట్టు-బుకాయించు.
ఉడాయించు-పాఱిపోవు, హరించు.
ఉడాయింపు-పరుగు ఒక జెట్టి పెనకువ.
ఉడి-పనికిమాలు, మఱుగుమాట వమ్ము.
ఉడికించు-ఉడుకఁబెట్టు, ఎత్తిపొడుచు.
ఉడికిలు-ల్లు=క్రాఁగు, నొచ్చుకొను.
ఉడిగపుగత్తె-దాపి, పనికత్తె.
ఉడిగము-చాకిరి, అడఁకువ-ఊడిగము.
ఉడిగించు-మాన్పించు, ఆపు, రూపుమాపు.
ఉడిగిపోవు-ఆగు, తొలఁగు, వమ్మగు.
ఉడిగిమడుగు-అణఁగు, గోడుపడు.
ఉడిపుచ్చుకొను-పోఁగొట్టుకొను.
ఉడిపోవు-తొలఁగు, అఁగు, వమ్మగు.
ఉడివించు-ఉడిగించు.

ఉడివుచ్చు-మాన్పించు. చెఱచు, పోఁగొట్టు.

ఉడివోని పల్కులు-వేదములు.

ఉడివోవు-గొడ్డువోవు, వమ్మగు. తొలఁగు

ఉడుఁగోఁత-కాపు ఉడుగునప్పటికోఁత.

ఉడుఁదేనెలు-తేనెఉడిగినపూలు.

ఉడుఁబోతు-ఉడుకుఁబోతు [వేఁడిమి

ఉడుక - హుడుక్క, ఉడుక్క, ఉక్క,

ఉడుకఁబెట్టు-ఉడికించు. వేఁడిచేయు.

ఉడుకాటము ఉడుకుట, వెత.

ఉడుకాడు-ఉడుకు. కాఁగు, కినియు,

ఉడుకు-కాఁగు, నొచ్చుకొను, వేఁడిమి-ఉబ్బ

ఉడుకుఁబోతు - గేలిచేయుటచే కోపతాప ములు పొందువాఁడు

ఉడుకుజొత్తు-వెచ్చని ద్రవమును త్రాగు,

ఉడుకులెత్తు-ఉడుకెత్తు

ఉడుకువ-ఊబట, తెఱపి, నిలుకడ.

ఉడుకెత్తు-వేఁడెక్కు, కాఁగు.

ఉడుక్క = ఉడుక, డుబుడుక్క, డుక్క.

ఉడుగక-ఎల్లప్పుడు, విడువక. నిచ్చలు.

ఉడుగర-కానుక, పన్ను, ఎడమైన గుడ్డ.

ఉడుగు-విడుచు, ఆఁగు, బడలు, ఇంకు

ఉడుగువాఁడు-ఉడుకుఁబోతు, ఏవకాఁడు.

ఉడుచు-ఆఁపు, దాఁచు, మరలించు, చెఱచు. ఇంకఁజేయు, ముగించు

ఉడుత-వీఁపున మూఁడు చారలు గల జంతువు-రూ. ఉఱుత

ఉడుపుకుక్క-ఉడుములను వేఁటాడు కుక్క.

ఉడుపనేయి-ఉడుపక్రొవ్వులోని చమురు.

ఉడుపు-అణఁచు, విడుచు, ఆఁపు, కట్టు, పోఁగొట్టు, దుస్తు-ఉడ్పు.

ఉడుబోతుపిందె-కాపు ఉడుగునపుడు వేసిన బలహీనమైన పిందె.

ఉడుము-బల్లియాకారముకల పెద్ద మైతాల్పు-తేళ్ల మేఁతరి. రూ. ఉఱుము.

ఉడువు-విడుచు, మాను. రూ. ఉడుగు

ఉడుసర-కాఁచి, కామంచి, బుడుసర+

ఉడ్కు = ఉడుకు. [ఉడ్డా, అడ్డ.

ఉడ్గ-కుప్ప. నాల్గు. నాల్గు ప్రోగులగల రాశి.

ఉడ్డకేలుగలాఁడు } - నాల్గు చేతులు కల
ఉడ్డకేలువేలుపు } దేవుఁడు-విష్ణువు.

ఓద(దా)ర్చు-ర్చు-బుజ్జగించు-ఊరడించు
ఓదా(రుపు)-ర్పు — బుజ్జగింపు-ఊరార్పు
ఓదెమాన-ఒద్దిచెట్టు.
ఓ(దియ)దె-కోసిన చిన్న వరిపన.
ఓదులయ్య-అయ్యవారు-ఒజ్జలు.
ఓదెకొంగ, ఓదెకొఱుకు -కోసిన పనలయందలి గింజలను వానిప్రక్క చేరెడు నత్తలను కొఱికి తినెడు కొంగ.
ఓదెకోఁత-కోసిన పనలనుండి కంకులను వేఱుచేయుట [పదలెడి చాలు.
ఓదెపట్టి-ఇద్దరి నడుమ పైరు కోయుటకు
ఓదెపడు-పనలవలె పడు. కుప్పకూలు
ఓదెపాటు-కుప్పకూలుట.
ఓదెముమము-చూ ఓదె పట్టి
ఓదెలతడుపులు పూర్వాషాఢ, ఉత్తరాషాఢ కార్తెలు, కోసియుంచిన పంటపనలు.
ఓదెవడు-కుప్పగూలు, పనవలె పడు
ఓదెవేయు-వరికోసి మళ్లుమళ్లుగా వేయు
ఓఁడ్రుఁడు-ఒడ్డెవాఁడు. ఓఢ్రదేశీయుఁడు
ఓన(నా)మాలు-ఓం, న, మః, శి, వా, య లనెడు పవిత్రాక్షరములు
ఓనగాయలు-లేఁత చింతకాయలు.
ఓనికట్టు-కొండదారి, లోయ. ఎడారి.
ఓవి-దొంక, ఓణి, పైఁటకొంగువా
ఓపేయు-దూ(తూ)అనట్లు వేయు.
ఓపమి ఓపికలేమి నింద. బద్ధకము.
ఓపరికము-ఓర్పు, శ్రద్ధ, తాలిమి.
ఓపలేనిది-ఓర్వఁజాలనిది. మాలావు,
ఓపాటము-అలవాటు, నేర్పు
ఓపిక-ఓప్పు, ఊసిక, సత్తువ,
ఓపు-ఓర్చు. ఓపిక, ఓర్పు, ఓరిమి.
ఓపువాఁడు ఓర్చువాఁడు. దిట్ట. నేర్పరి.
ఓపె ఓసి ఓమె, ఏమె.
ఓబినాటికాలము-చాల పాతకాలము
ఓమగరికెలు-మెట్ట నేలలో పండిన వడ్లు.
ఓమటి-ఒడలిని ఓమునది-అన్నము, కూడు ఓరెము, దోమటి.
ఓమనగాయ-లేఁతకాయ, వామనగాయ.
ఓమనగాయలు-చింతగింజలు, గచ్చకాయలు మొ॥. రూ. వామనములు
ఓమనగుంటలు-వామనగుంటలాట.
ఓమనపీఁట-ఓమనగుంటలాడు పీఁట.
ఓమము-వాము, యవాని-దీపకము.
ఓమి(ము)కొను-కాపాడుకొను
ఓము-కాపాడు, తాల్చు, దాఁచు, పురుషు పోసికొను, బాగుచేయు, పొందు.
ఓమె = ఓపె, ఎమె, ఒసి, స్త్రీసంబోధనము
ఓయన = ఒయ్యన, మెల్లన, నిజముగా.
ఓయను-సిద్ధమగు. తప్పక అట్లే యను,
ఓయలపాట-స్త్రీల ఏలపాట
ఓయారము-హొయలు, రీతి, రూ ఒ(య్యా)యారము [సిరి
ఓయారి-ఒయా(య్యా)రి, అందకత్తె, పిలా

ఓయి-హో = పిలుపు. ఓరి, ఓ, ఒయి.
ఓయిరము-ఆహార = కూడు,ఓగి(వి)రము
ఓయీ = ఒయీ, ఓయి. ఓరి. ఓరీ.
ఓయు = చూ. రూ పోయు.
ఓర-అంచు. మేర. హద్దు. ప్రక్క,ఇరుగు, క్రిందిచూపు. గట్టు; (హోరా = అహోరాత్రము). ఎల్లప్పుడు, అడ్డుగా నున్నది. పెడ యైనది, తొలఁగినది, కొంచెము మూయఁబడినది. అడ్డుగా.
ఓరంతప్రొద్దు-రేయుంబగళ్ళు,చాలకాలము
ఓరక(గ)న్ను-కడకంటిచూపు. కడకన్ను.
ఓరకుండు-కడకేగు. ముట్టగు.
ఓరకొప్పు-ఓరసిగ. వంకకొప్పు
ఓరగచ్చ-ప్రక్కకుత్రోసి బిగించిన గోచి.
ఓరగట్టు-ఎదిరి, పోటివాఁడు
ఓరగించు-ఒకవైపునకు వంచు, త్రిప్పు, నిరసించు, విడుచు-ఓఱగించు.
ఓరగి(లు)ల్లు = తొలఁగు, వ్రాలు. ఓరసిల్లు
ఓరచూపు-ఓరకన్ను. ప్రక్కచూపు
ఓరచ్చులు / ఓరట్టచెప్పులు } గుదికాలుఉండుచోట అట్టలు వేసికుట్టిన చెప్పులు-ఒంటియట్ట చెప్పులు.
ఓరడి-పగ, పట్టుదల, తేడా, వార
ఓరణము-ఒకజాతిడేగ-ఓశడము
ఓరతలపాగ-ఒఱఁగుపాఁగ, వంకపాఁగ.
ఒరపడు-ప్రక్కకొరగు, వంగు
ఓరపాక-గోడపైనుండి ఓరగా వేసినపాక-దోరిపాక, మోరపాక.
ఓరిపా(బా)టు-ఒరిగుట. తేడా. [పాట్లు.
ఓరివారి(లు)ము-హెచ్చుతగ్గులు. లోటు

ఓరపుచ్చు-ప్రక్కకుఁద్రిప్పు.
ఓరమోము-పెడమొగము, విముఖత.
ఓరలవచ్చు-అంచుల నంటివచ్చు.
ఓరల్దిద్దు-వంకలు (తప్పులు) పట్టు.
ఓరవలి-కరకంచుచీర, వన్నెలచీర.
ఓరవాకిలి-సగము తెఱచిన గుమ్మము.
ఓరపుచ్చు-ప్రక్కకుఁద్రిప్పు
ఓరవోవు-ఒఱగు, తొలఁగు, వంగు
ఓరసించు-(అవసర)తొలఁగు, తప్పుకొను
ఓరసింపు-ఓరపాటు, పెడత్రిప్పు
ఓరసి(లు)ల్లు-ఒరగు, తొలఁగు,ముగించు.
ఓరసేయు-ప్రక్కకువంచు, అంచుకట్టు.
ఓరి(రీ)-హోరే = ఒరే(య్). ఓయి.
ఓరిమి-ఓర్చుట ఓర్పు, ఓర్మి, తాల్మి.
ఓరు-ఉరుః = గాలివప్పుడు. ఇంటిగోడలకు అడుగులకు తీర్చిదిద్దెడు జేగురుమట్టి పట్టె, పెద్దచప్పుడు, పెద్దది
ఓరుఁగల్లు-వరంగల్లు. ఒంటిమెట్ట
ఓరుగాలి-తుపాను(హోరు)గాలి,పోరుగాలి
ఓరుచు-ఓపు. ఓడించు. పూను. తాళు.
ఓరుచుట-ఓర్చుట, సైఁచట, తాళుట.
ఓరుతీయు-జేగురుమట్టి పట్టెలుగాతీర్చు
ఓరుపరి-ఓర్చువాఁడు. ఓర్పరి
ఓరుపు-ఓర్చుట. ఓర్పు. ఓరిమి, తాళిక.
ఓరువమి-ఒల్లమి, అసూయ, రూ, ఓర్వమి
ఓరెద్దెము-ఎగతాళి. ఎకసెక్కెము. [రము
ఓరెము-ఆహారః = కూడు. ఓగి (యి-వి)
ఓర్క-నీళ్లపాఱుటవలన నేర్పడిన గండి. రూ ఓ... ఓకిక ఓకికె.
ఓర్తు-రి / ఓర్తు-క(త్తె) } ఏ-క = ఒకతె, వేఱొక యాఁడుది, ఒకరియాఁడుది.

ఓర్పరి-ఓరుపరి, ఓరిమికాఁడు.
ఓర్పు = ఓరుపు, గెలుపు ఓర్మి. సైరణ.
ఓర్మి = ఓరిమి, తాలిమి, తాళిక.
ఓర్షమి = చూ ఓరువమి.
ఓర్వనివాఁడు-అసహనుఁడు-ఈర్ష్యాళువు.
ఓఱగిలు-ల్లు-ఒఱగు, వంగు. వ్రాలు.
ఓఱు-చప్పుడు, అలికిడి-రూ. హోరు
ఓల (ఓలమ్)జలక్రీడయందు ఉత్సాహము నకై (ఓల ఓల యని) పలుకు పదము-సీరాట, ఓటమి. నెపము
ఓలంబుగొను-మరుగు చేసికొను.
ఓలగందము-పూఁత (చాయ) పసుపు
ఓలగమగు-ఓలగముండు, కొల్వుతీర్చు
ఓలగము-కొల్వు కూటము, కొలువు.
ఓలగము చేయు-కొలుచు, సేవించు.
ఓలగముండు-కొలువు తీర్చియుండు.
ఓలగించు-కొలుచు, గుట్టును జేరు.
ఓలచెంగనాలు = ఓల, ఓటమి
ఓలపాటి సన్నములు-జీలకఱసన్నములు.
ఓలపెట్టు-కేకవేయు, కేరింపు
ఓలమానగొను-దాఁగు, జంకు, పాఱు
ఓల(మి)ము-పేను, చాటు. తేడా కొంకు, దాఁపటికము, వద్దత్తు, మొదటిసొమ్ము. లోఁతైన, చాటైన జంకిన, అసలు
ఓలముకొను-జంకు, కొంకు. చాటగు.
ఓలము చొచ్చు-దాఁగు. వెనుదీయు.
ఓలలనాడు-ఈఁదు, ఓల ఓల యనుచు. జలక్రీడలాడు, రూ, ఓలాడు. ఓలలాడు.
ఓలలాట-జలక్రీడ, ఈఁత, ఓలాట.
ఓలలాడు = ఈఁదు, జలక్రీడలాడు.
ఓలలా(రుచు)ర్చు-జలక్రీడ లాడించు.
ఓలాకు-బడలిక, చికాకు.
ఓలాకుపడు-కలఁగు. కదలు. అలయు.
ఓలాట-ఓలలాట. ఈఁత, జలక్రీడ.
ఓలాడు = ఓలలాడు, జలక్రీడలాడు.
ఓలి-ఉంకువ కన్యాశుల్కము (ఆళిః)వరుస
ఓలించు-పాలించు ఓము, కాపాడు.
ఓలిపుట్టలు-పుట్టల వరుస
ఓలిపాట తుప్ప నూర్చుడియందు పాడెడు ఏలపాట, వౌలిపాట
ఓలిమి-చాటు, ఎడఁబాటు, అడ్డపాటు.
ఓలిగొను-కన్నెకు వెల తీసికొను.
ఓళిగ-హోలికా = ఒబ్బట్లు. బొబ్బట్లు.
ఓవము-చూ, ఓదము
ఓవ-పడకటిల్లు-శయనాగారము, అఱ.
ఓవరి-(అపవరికః) లోపలిగది. అంతిపురి,
ఓవసాంబ-ఒకతెగ సన్నవడ్లు [బుష్పి.
ఓవిరము = (ఆహారః) ఓ (గి) యిరము
ఓవు-తగు. సరిపడు. రూ. ఒప్పు కోసిన వరిపన-ఓదె
ఓసట-ఓసరింత, ఓసరింపు
ఓసడిలు-ల్లు = తగ్గు తొలఁగు, తూలు, చేరు.
ఓసరించు-జరగు, వంగు, తొలఁగు.
ఓసరిం(త)పు-అపసర = తొలగుట,
ఓసరి(లు)ల్లు | (అపసృ) తొలఁగు, తగ్గు,
ఓసరు | వంగు, చేరు, ఒఱగు.
ఓసి(సీ)-ఒసి-సీ, ఒసే(య్)
ఓసినోటివాఁడు-వట్టిమాట లాడువాఁడు.
ఓహటము-జంకు, కొంకు, ఓటమి.
ఓహటించు | ఓడు, జంకు, కొంకు. బడలు,
ఓహటిలు-ల్లు | కలసిపోవు.

ఓహరి-నేనుగొప్ప నేనుముందననుఆవేశము.
ఓహరిసాహరి-ఉయ్యాల చేరువలె ముందు వెనుకలుగా పెనఁగుట, గుంపులుగుంపులుగా, అహంకారముతో-అహమహమిక.
ఓహరిసాహరియగు-ఎడములేక యుండు
ఓహో (హో)-అహో ! సంబోధనము.
ఓహోరె(రే)-అహోరే = బళి !, సెబాసు.
ఓహో(హో)హో-అహో ! బళి !
ఓళిగలు-పోళీలు, ఒబ్బట్లు, బొబ్బట్లు.

ఔ

ఔ-ఒక అక్షరము. అగు, అవు. అట్లే.
ఔఁగదే-ఔరా! అహహ, అవుఁగదే!అహా!
ఔఁగా-అవుఁగా, సమ్మతి
ఔఁగా(క)త-అట్లే కానిమ్ము. అగుఁగాక.
ఔఁగాదను-అవును కాదని విమర్శించు
ఔఁగాములు-అగుటయు కాకుండుటయు.
ఔఁగు-ఒకానొక భక్ష్యము-రూ అవుఁగు.
ఔఁబొమ్మ-సమ్మతి. నిశ్చయము, సరే
ఔకాఁపు అద్దెకాఁపురము-రూ అవుకాఁపు
ఔకు-అవుకు. జంకు లోటు. గట్టితనము లేనిది, స్థిరముకానిది
ఔఘళము-పెంపు-అవఘళము
ఔఘళించు-ఓడించు. చలించు
ఔజె-కాలువ,బురద,దిగుడుబావి,పనివాఁడు
ఔటము-ఏనుగులు పుట్టుతావు.
ఔట-అగుట, అవుట
ఔటు-ఒక ప్రేలుడు దినుసు
ఔటుగుంటు-చిన్నఫిరంగి గుండు
ఔడు-ఓష్ఠ - పెదవి, పంతము. రూ.అవుడు
ఔడుకొను-పంటకు పాలుగైకొను.
ఔడు(కొట్టు)గఱచు-పెదవికొఱుకు.
ఔడుమాయు-పెదవిదాటు, నీరుజారు.
ఔతారము-లేనిపోని చేష్టలు.
ఔదఖానా-స్నానపు(గది)తొట్టి
ఔఁదరి-కాలువ, ఔఁదు, ఔఁజు
ఔఁదల-నడితల, ముందల, అవుఁదల.
ఔఁదలఁదన్ను-తలఁదన్ను, మించు
ఔఁదలఁదాల్చు-తలఁదాల్చు
ఔఁదు-దిగుడుబావి, కాలువ, రూ ఔఁజు
ఔదెంచు-అగుదెంచు. అగు
ఔనటే-అవునటే. ఏమే, అగునా ?
ఔనను-మెచ్చుకొను, సమ్మతించు [పవట.
ఔనప్ప-అన్నిటికి ఔనని ఊకొట్టువాఁడు.
ఔను-అవును, సమ్మతి ఒప్పుకోలు.
ఔ(నె)నే-ఏమే, ఔనటే, ఔనా ? అవునే
ఔనౌఁగదే-అగునుగదా ! ఔఁగదే
ఔ(నౌ)నే-అవునే ! భార్యా సంబోధనము.
ఔనౌను-అవులే, ఔలెమ్మ.
ఔబలము-ఒకానొక మల్లక్రియ
ఔర(రా)-అవుర-రా, అగుర-రా, ఆహా !
ఔరు-అవురుగడ్డి-వీరణము +, అగురు
ఔరుసవు(సౌ)రు-నలిగినది. డస్సినది.
ఔరుసొ(సపు)రుపడు-తగ్గు, కృశించు.
ఔరౌర-రా = ఆహా అవురా !
ఔల-అక్కడ. పిదప రూ.అవ(వ)ల.
ఔఁదొఁగు-తొంగించు. విస్మయించు.
ఔలు-ఉండు, రాలు. రూ అవులు, అగులు.
ఔలెమ్మ-అవులెమ్మ, ఔనౌను.

ఔలే-అవునులే, అవులెమ్ము. ఔనులే.

ఔసలి-అగసాలి-కంసాలి. రూ. అవుసలి.

ఔసు-(వయస్)=ఒయారము సోయగము రూ. అవుసు, హవుసు, హౌసు.

ఔసుకత్తియ-త్తె=సొగసుకత్తె-ఒయారి.

ఔసుకాఁడు-వయస్వి=అందగాఁడు, నీటుకాఁడు. రూ. హౌసుకాఁడు, అవుసుకాఁడు.

క

కంక - గడ్డిదుబ్బులు నఱకెడు పనిముట్టు. వెసరు.

కంకటి-ఖట్వా=మంచము, కత్తి, కంగటి.

కంకటిలు-ల్లు=ఎక్కిళ్లు వచ్చునట్లేడ్చు జెవరు.

కంక(ణము)డాయి-ఒకనీటిపిట్ట, రాబందు.

కంకణముగట్టు-దీక్షవహించు

కంకర-కర్కర=మొఱపడాయి. కఱకు, డాసున్నము. రూ కంకరి

కంకరగాడిద-గుఱ్ఱమునకు గాడిదకుఁ గల్గిన సంతతి-కంచరగాడిద, అశ్వతరము

కంకరతల మొద్దుబుఱ్ఱ, అజ్ఞాని.

కంకరనేల-మొఱపడాతి నేల.

కంకరము-నీళ్లుకలిసిన మజ్జిగ. కుచ్చితము.

కంకరి-సున్నము, డాసున్నము

కంకి-వరివెన్ను. జొన్నవెన్ను-కంకెర

కంకిరాడ-జొన్నదంటు-నీయంచ

కంకిగుండు-గింజలురాల్చు రాతిగుండు

కంకిజల్ల-కంకులువోసెడు పొంతక.

కంకిదరతె-కంకులు నెరపెడు పనిముట్టు.

కంకినోరు-వికారమగు మొగము.

కంకిపడుకు-కంకులు నెరపిన కళ్లము

కంకిపుత్తడి-ఒక దినుసు ఓషధి.

కంకిపురుగు-జొన్నవేఁకు పట్టెడు పురు.

కంకిపొ(ఐ)నక-మూ. కంకిజల్ల.

కంకిబొడ్డె-చిన్నకంకి, చిన్నవెన్ను.

కంకిమండె-కంకుల కుప్ప.

కంకు-కసరు, గద్దించు, తిట్టు.

కంకుడు-గద్దింపు, ఎగురవేఁత, తిట్టు.

కంకుడుకాయ-పిల్లల ఆటవస్తువు.

కంకులుపెట్టు-గద్దించు, చివాట్లుపెట్టు.

కంకెన(ర)జొన్న-(వరి)కంకి. సజ్జవెన్ను.

కంకెడు-కమికెడు

కంకెవేయు-పైరు పంటకారుకు వచ్చు.

కంకేళ్లు-కంకులు, గగ్గులు.

కంకోట్టము-కొఱుకరాని కొయ్య

కంఖాణము-ఆఫ్గన్ స్థానపు గుఱ్ఱము.

కంగటి-ఖట్వా మంచము, రూ కంకటి.

కంగటికాళ్లు దొడ్డికాళ్లు పంగటికాళ్లు

కంగడు-ఒక తెగ నిచ్చెన, నిశ్శ్రేణి

కంగలు-వేపిన శనగలు.

కంగవ-వోటు. నెలవు. కందువు, ఇక్క.

కంగాణము-కళ్లమందలి కావలి.

కంగాబంగా-సరిగా నలుఁగనట్లు.

కంగారి(రు)-ఒకజంతువు, కలఁత, పోరు.

కంగారుపడు-గాబరాపడు, కలఁగు.

కంగాలు-చెడినది, నీచము

కంగాళము-పెద్దవాన, పెద్దనీళ్లకొప్పెర.

కంగాళి-తడఁబాటు, కల్తి, అల్లరి.

కంగాళివేయు-కంగారుపెట్టు, లోతుపాతులు తెలిసికొను.

కంగించు-గుట్టు బైటికి లాగయత్నించు.
కంగిస-కయ్యము, కలను, కలహము.
కంగు-కగ్గు,కాల్పుచే మెఱుగెక్కు,జరీకన్ను, ఉగ్గు, ఒక మ్రోఁతకు అనుకరణము.
కంగుకంగు-కంచు మొ॥వాని మ్రోఁత.
కంగులు-కొఱ్ఱలు, పీత తండులములు.
కంగొనబాఱు-అలముకొను, విస్తరిల్లు
కంగోరు-నిడుపుకాసె, లంగోటీ.
కంగోరుపావడ-పెద్దకుచ్చులగాగర, పరికిణీ
కంచి-కాంచీ = మోక్షపురి పెద్దకంచె
కంచిగరుడసేవ-మిక్కిలి కష్టమైన సేవ.
కంచిమేఁక-పెద్ద పొదుగుగల పొట్టిమేఁక.
కంచియ - చె = పొలముచుట్టు ఏర్పఱచిన ముండ్లకంప, వెదుఁగు, బీటినేల.
కంచెకోట-కోటచుట్టు ఏర్పఱచిన ఆవరణము-కాట్రగడ. కోఁడి
కంచెగడ్డి-చేనునందలి కలుపుమొక్క.
కంచెగోడ-కంపగోడ, కంచెకోట, కో. డి.
కంచెల-కంచలీ = తైక, బీటినేల
కంచము - కంసమ్ = కంచుగిన్నె, కంచు పళ్లెరము, భోజన పాత్రము.
కంచర-కంచుపనిచే జీవించుజాతి
కంచరగాడిద-చూ. కంకరగాడిద
కంచరము-చంకురః = ఒక తక్కువజాతి బండి, కంచరగాడిద, కంచరిపని.
కంచరవాఁడు / కంచరి - కాంస్యకారః = కంచుపనిచే జీవించువాఁడు-కారంధమి
కంచల-కంచుకి = అపిక, కంచెల,
కంచు-కంసమ్ = ఒకానొక లోహము.
కంచు అద్దెన-కంచుతో చేసిన అద్దెన.
కంచుఁబుత్తడిదివియ-ఆఁడుబొమ్మ రూపు గల దీపస్తంభము.
కంచుకంటు-బూరెల మూఁకుడు, పెనము.
కంచుకంబము-కంచుతో చేసినదీపస్తంభము
కంచుకాగడా-కంచుకోలగల దివ్వె
కంచుకొమ్ము-కొమ్మువాద్యము,బాకా. [కోడి.
కంచుడమారము - ఉడుపకుక్క, పంచెపు
కంచుడి-కంచుకంచము.
కంచుడు-మట్టిగిన్నె, మూఁకుడు.
కంచుతల్య-కాంస్యస్థాళీ = కంచుకంచము
కంచుదివ్యదండు - కంచుతోఁ చేసిన దీప దండము.
కంచుపదను-మిక్కిలి వాఁడిగల పదను.
కంచుమించగు-చెల్లాచెదరగు,మాయమగు
కంచుమించు-వడిగా, ఈల్కగద్ద, అఱుజు.
కంచుతాయి-కంచువలెమ్రోగెడునల్లతాయి.
కంజాయించు-ఏర్పాటుచేయు.
కంజాయింపు-పనుల పురమాయింపు.
కంజీల-బండికంటిచీల, సాయిమేకు.
కంపె-కపింజలః = కౌఁజుపిట్ట, కంచెగోడ.
కంట-చూచుట, కనుట, నాట్యభేదము.
కంటఁబడు-కనఁబడు, అగపడు
కంటకమగు-సరిపడకుండు, బాధపడు.
కంటకమాడు-పరుషములాడు.
కంటకసెల-ఘంటకాల, మాటీ.
కంటగించు-కోపించు,నొప్పించు, రోయు.
కంటగింపు-పగ, రోఁత, నొప్పి.
కంటగిలు-ల్లు = నొచ్చు, పగబట్టు.
కంటడము-చెఱుపు, ఆటంకము.
కంటతడిపెట్టు-జాలిపడు, వగచు.

కంటదుమ్ముకొట్టు-మోసపుచ్చు.
కంటలము - తొమ్మిది మణుగుల బరువు. దూదిమూట, ఎడ్లపై వేయు సంచులజత.
కంటవడు-పగగొను. విరోధించు.
కంటవత్తిడుకొను-శ్రద్ధగా చూచు.
కంటసపడు-వెతనొందు. చిరాకుపడు.
కంటసము-అపార్థపుమాట, కంటకము
కంటసరము } కంఠసరః = మెడలోఁదాల్చు
కంటసరి } గొలుసు. కంటె
కంటాణి-పుస్తకములు కుట్టు పెద్దసూది
కంటాల(ళ)ము-చూ. కంటలము.
కంటికలక-పుసులుకట్టు కంటిరోగము
కంటికిఱెప్ప-వెన్నంటి కాపాడునది
కంటికెక్కు-నచ్చు. కంటికివచ్చు
కంటిపాప-కంటిలోని నల్లగ్రుడ్డు-కనీనిక
కంటిపులి-గొడ్ల కంటిమచ్చ-కనుపులి
కంటిపువ్వు-కంటఁబుట్టినకాయ-శుక్లము.
కంటిపుసి-దూషిక
కంటిపొర-కనుగ్రుడ్డుపైఁ గప్పుసపొర.
కంటియ-చూ. చూ. కంటె
కంటిరోవి నలుసు-మిక్కిలి బాధించునది.
కంటివాలు-బండిచక్రమువలె గుండ్రనైన ఆయుధము-చక్రాయుధము
కంటివినికి-ని } కంటితో వినుశక్తి కలది-
కంటివిన్కరి } పాము, చక్షుశ్శ్రవము.
కంటీలు-చెవిపోఁగులు, చెవ్వాకు, ఒంట్లు.
కంటు-కంటః = పగ. ఈర్ష్య. ఏతపుమ్రాని అతుకు. పగవాఁడు.
కంటువడు-పగగొను. మచ్చరించు.
కంటువెట్టు-పంతముపట్టు.

కంటె - కంఠికా = కంఠమునవేయు చోటు. మంగళసూత్రము, పంచమీ విభక్తి ప్ర॥
కంటెదూలము-బావిమీఁది అడ్డపట్టె, అడ్డుగమ్మ. కంటెబారు. [పైరు, కండసజ్జ
కంటెపుసజ్జ-పొడుగు కంకెలువేయు సజ్జ
కంటెబారు-కంటె (దూలము) మ్రాను.
కంటెబొట్టు-తాళిబొట్టు. పుస్తె.
కంటెబొట్టువేయు-తాళికట్టు.
కంటెమ్రాను-కంటెదూలము
కంట్ల(ట్లా)ము = కంటలము. 64 వీశెలు.
కంట్లముకట్టు-మూతికి ఉగ్గమువలె కట్టు.
కంట్లముపడు-ఉరిపడు. బాధకల్గు
కండ-ఖండః = మాంసము,గుండు. కండచక్కెర, సత్తువ, శిశువు.
కండకన్నులు-దుర్మాంసము పెరిగినకన్నులు
కండకావరము } ఖండగర్వః = పొగరు,
కండక్రొవ్వు } మదము.
కండచీము-గండుచీమ-ఉలంకలము.
కండచక్కెర-ఖండశర్కరా. పటికబెల్లము
కండచక్కెరతిండి-చిలుక,
కండచుక్క-కాలఖండః = నల్లగుండె.
కండతుండ(డె)ములు-ముక్క ముక్కలు.
కండప(పె)ట్టు-బలియు. క్రొవ్వెక్కు.
కండమక్క-కాలేయము, కారిజము.
కండపడము-కాండపటః = తెరచీరె.
కండసక్కెరి-కలకండ. ఖండశర్కర.
కండిక-ఖండికా వేదభాగము. చిన్నభాగము, లంకపొలము, మాన్యపుపొలము-చూ కండ్రిక.
కండియ-నూలుమట్టినఊచ, పేనిన దారపు చుట్టు, కొన్న(ఁని)వెన్ను, మాంసఖండము

కండు-అలజడి, ఇడుమ, కస్తి.
కండు(వ)వా-పైబట్ట, వల్లె, అడ్డదూలము.
కండువాదూలము - ఇంటిచిప్ప పెణకను వేయు అడ్డదూలము (బ్రౌ)
కండె-బంగరుజరీ మా. కండియ
కండెగోల-వాల్గుహస్తముల కోలబద్ద.
కండెచుట్టు-పుల్లకు దారము చుట్టు.
కండెము-ఖండః=కండవలె గట్టి పడిన భుజాదుల మాంసఖండము.
కండెపట్టు-కొప్పికలుగు, లాగు,
కండెసజ్జ-కంకెపుసజ్జ.
కండ్ర-కసరు, కరుడు
కండ్రావి-రోఁతపుట్టించు దృశ్యము.
కండ్రిక=కండిక, ఖండిక
కండ్లరావి-అశ్వసన్నిభ +, పిప్పలీక +
కండ్లుకుట్టు-కండ్లకలక.
కండ్లునెత్తికెక్కు-పొగరెక్కు. నిక్కు.
కండ్లుమండు-అసూయపడు
కంత-గర్తః=చిల్లి, త్రోవ, రచ్చ, కస్తి, వరబంధువులు వధువునకుఁ గొనిపోవు ప్రధానద్రవ్యము, సందు, కణత.
కంతలుగట్టు-మఱుగు పఱచు.
కంతి-గ్రంథిః=గడ్డ, కుఱుపు, కణఁతి
కంతిరి-సంకరుఁడు, మిశ్రజాతివాఁడు
కంతిరీఁగ-తేనెటీఁగ, కండిరీఁగ.
కంతు-గడువు, హద్దు, వాయిదా.
కంత్రీ-సంకరము,కంతిరి,నకలు, మోసము
కంద-ఒక కూరదుంప, చిలగడదుంప
కందఁబాఱు-నల్లఁబడు, కందు వన్నెచెడు
కందకము-అగడ్త, నేలలో కట్టిన ధాన్యపు కొట్టు-రూ. కందనము.
కందగడ్డ-కందదుంప-అర్శోఘ్నము.
కందనకా(గా)య-గుండెకాయ-ఎద
కందణ(న)ము-మల్లుర ముప్పది రెండు విన్నాణములలో నొకటి. గుండెకాయ. సొరంగపుకొట్టు [పద్దెము.
కందము-స్కంధః = మూఁపు. కంద
కందరిక(ము)-గంతక్రింది బొంత. ఆస్తరిణముగా వేసికొను బొంత-కందళము.
కందళము-ఎద్దు వెన్నుపై నమర్చు గంత.
కందళించు-మొలకెత్తు, సంతసించు.
కందా రాజులకు రాజసేవకులకు వేఱుగా నేర్పఱచిన బల్ల, తేరతిండి.
కందాచారము-సేనకుసంబంధించినలెక్కలు వ్రాయుట. రక్షకదళము
కందాడిక-గొంగళి, కంబడి. కమ్మడి.
కందాయము-జ్యేష్ఠము మొదలు నాలుగేసి నెలల కాలము-కప్పము, కిస్తు.
కందారము-తామరతీఁగ ఊడ
కందాలరాజు-తేరతిండి మరగి తిరిగెడు పెద్దయింటి సోమరి.
కంది-ఒకానొక పప్పు దినుసు-తువరి +
కందించు-ఎఱ్ఱఁబఱచు, కందఁజేయు.
కందికేర-ఒకజాతి కలుపుమొక్క
కందిచెక్క-ఒక పప్పుదినుసు మొక్కలు గల మడి.
కందిపొట్టు-కింబ
కందిము-పందిటిగుంజ, బాజా
కందియన - బండికంటికిఁబెట్టు చమురు, బండి యిరుసునకుఁ బూయుమసి,కందెన.
కంది(లి)లు-లాంతరు.

కందిరీఁగ-తేనెటీఁగ, కందురీఁగ.
కందు-కలఁగు, కినియు. చిక్కు, చెడు, జరిగను, నొచ్చు. మాయు, వగచు. వాడి పోవు, లోటు, మురికి, నలుపు, ఏడ్పు, వాఁగు బిడ్డ. [మచ్చ, మఁడు
కందుఁడు-స్కంధః = కుమారస్వామి,
కందుగల దుండగీఁడు-చంద్రుఁడు.
కందచెప్పు-గుబురుచెప్పు.
కందురుమ్మెద-ఒక జాతి చిప్పపురుగు.
కందుగీఁగ | గండోరి = పెద్దతుమ్మెద,
కందుబి | కొమ్ముకొట్టుపురుగు-కంద్రీఁగ
కందెఱ-ఆకలి, తుపిరి
కందువ(ము)-చోటు, జాడ, ఉనికి, మాయ, గుంపు, కీలు, నేర్పు, ఋతువు. ప్రతిన.
కందువాఱు-మాసు. నల్లఁబడు
కఁదువు-బిడ్డ. ...
కందువెట్టు-మురికియగు నల్లఁబడు.
కందువెలుఁగు-గుప్తెలుఁగు
కందూరి-పిల్లకుమారునివేదనము చేయుట.
కంచెన-చూ కందియన.
కంచెనకడుగు-అపకీర్తి మాపుకొను.
కంచెల-కంటిరెప్ప, పక్ష్మలము
కంచోయి-కన్నులజంట. కన్గవ.
కంద్రీఁగ-చూ రూ కందురీఁగ.
కంచెనబెట్టు-నష్టపఱచు. మోసగించు
కంప-ముండ్లకంచె. నుడుము.
కంపకోట-కంచెకోట, కొత్తగవ
కంపగట్టు-కంచెవేయు
కంపగోడ-కంచెగోడ-వెలుగు
కంపచెట్టు-ఏత్రింత, కూఁకటిమూఁగ.

కంపతొడుగు(వు) - చీఁపురువలెఁ గట్టిన కంప, కంపమోఁపు [పిట్ట
కంపపులుఁగు కుక్కుభః – గ్రద్ద, బోరువ
కంపరము-కంప్రమ్ – గగుర్పాటు, పాడె. శాప. వణఁకు, రూ. కంప్రము.
కంపరమెత్తు-గగుర్పొడుచు. వణఁకుపుట్టు.
కంపలఁబడ్డకాకి-జా. ఎటు కదలినను కష్టము కల్గునట్టి విషమస్థితి
కంపలుపట్టు-అడవులలో తిరుగుచుండు
కంపవెట్టు-పాడుచేయు, బాధించు.
కంపిరుగుడు-ధన్వగర్వ +, కుటింకువ +
కంపిలు(ల్లు) కదలు. వణఁకు
కంపు-గబ్బువాసన. మంచివాసన
కంపుఁదుమ్మ-తెల్లతుమ్మ. దుర్గంధచంద్ర +
కంపుకొట్టు-చెడు(మంచి)వాసనకొట్టు.
కంపుటిరుగుడు-కంపిరుగుడు +
కంపుతెలుక-చుంచు, గంధమూషికి
కంపె-తాంబూలపు పళ్లెము, తబుకు, జాలి పల్లిక-కుంపె
కంపెక్కు-కంపుకొట్టు [మూషిక.
కంపెలుక-మంచు, కంపుతెలుక - గంధ
కంబకట్టు-వేదిక స్తంభము చుట్టు కట్టినది
కంబడి-కంబళః = గొంగడి(లి) కంబళి
కంబమయ్య-కంబమున వెలసిన నరసింహ మూర్తి [మట్టు.
కంబము-స్కంధః = రాటు. మల్లి ...
కంబమురాయఁడు-కంబమయ్య.
కంబపుతాడు-కొబ్బరిపీచుత్రాడు [టేక +
కంబళి-గొంగడి. పట్టుపురుగుచెటు. హా
కంబళపిక్కుడు-గోలకింరి + ఖట్వా.

కంబళి-రూ. కంబలి, కంబడి.
కంబళిపురుగు-గొంగడిపురుగు
కంబారి-పనివాఁడు, కమతగాఁడు.
కంబాలకూర-తోఁటకూర, మారిషము.
కంబాలాట-ఒక దినుసు బాలిక క్రీడ.
కంబి-కమ్మి, తెడ్డు, తక్కువ.
కంబులు-సజ్జలు, గంటెలు.
కంబెచ్చు-చూ. కమ్మచ్చు.
కంబొచ-కాంభోజదేశము.
కంబోరు కమ్మవారు.
కంసాల-కమసాలజాతి.
కంసాలవాఁడు, కంసాలి-బంగారు పనివాఁడు - అగసాలె, సొన్నారి.
కకపాల - కక్షపాల = బైరాగుల బిచ్చపు సంచి, మంగలిపొది, రూ. కక్కపాల.
కకపికలు-పటాపంచలు, కకవికలు
కకపిక(ప)వడు-చెదరు, మిట్టిపడు
కకవిక-గజిబిజి; రూ కకావిక.
కకవికచేయు-కలఁచు, గాబరాపెట్టు.
కకవికపడు-మిక్కిలి చెదరు. కలఁగు,
కకాపి(వి)కలు-వక(కా)వకలు.
కక్క - పినతండ్రి, తండ్రి. పాయసము, పాదె, సంకటి.
కక్కపాల-చూ. కకపాల. [జాతి కొంగ
కక్కర-కర్కరేటువు = కక్కెరపక్షి, పెద్ద
కక్కరము-కట్టుచేయి, కఱకైనది.
కక్కరాలు-గోధుమపిండి వంట.
కక్కరించు-మొఱఁగు, అఱచు
కక్కసపడు-బాధపడు, మోటుగా ప్రవర్తించు
కక్కసపె(వె)ట్టు-నొప్పించు, పీడించు,
కక్కసము-కర్కశ = కఱకుఁదనము. కడగండ్లు; తప్పనిసరి, వాఁడి, ఇఱుకైన. మోటైన.
కక్కసాలాడు-వాదప్రతివాదములు చేయు.
కక్కసించు-నొప్పించు, తొందరచేయు.
కక్కసిలు-ల్లు = విందు, క్రిక్కిఱియు
కక్కసు-పాయిఖానా, పాకీదొడ్డి, కక్కొజీ.
కక్కాయి-పినతండ్రి-కక్క.
కక్కి-పినతల్లి, మల్లవిజ్ఞాన విశేషము.
కక్కించు-డోఁకించు, వెడలించు.
కక్కిత-మల్లవిజ్ఞాన విశేషము.
కక్కిర పొడకోడి, మచ్చలకోడి
కక్కిరిబిక్కిరి-తాఱుమాఱు, వ్యత్యస్తము.
కక్కు-డోఁకు. వెలిపుచ్చు; వాంతి, అంపపు పల్లు, జాతిగంట్లు
కక్కుఁదెవులు-వాంతిరోగము.
కక్కుకొట్టు-గంట్లువేయు. ముల్లాడించు.
కక్కు(ట)డు-డోఁకుట. వెడలించుట.
కక్కుపాల-వెట్టిపాల +. కురింజ +
కక్కుపెట్టు-అంపముమొ॥వానికిపదనుపెట్టు.
కక్కుర్తి-పిసినితనము, కక్కుఱితి.
కక్కుర్తికాఁడు-పేరాస కలవాఁడు.
కక్కుర్తిపడు-పేరాసపడు
కక్కుడాయి-కఱకుడాయి.
కక్కుఱితి-పేరాస, పాలుమాలిక,
కక్కులకళ్లెము-గుట్టపు కళ్లెము.
కక్కువెట్టు-అంపమునకు పదునుపెట్టు.
కక్కువా ... దగ్గు
కక్కూత-కక్కుఱితి.
కక్కూర్తికాఁడు-లోభి, పిసినిగొట్టు

కక్కుఱితి-ర్తి = లోభము, పిసినితనము.
కక్కుఱితికాఁడు-పిసినారి, పిసిని.
కక్కుఱితిపడు-ఆశపడు, అశ్రద్ధచాల్చు.
కక్కుఱితిపఱచు-ఆసగొల్పు, లోభపెట్టు.
కక్కెర-క్రకరః = పెద్దజాతికొంగ-గువ్వ
కక్కోజీ-మఱుగుదొడ్డి, పాయఖానా.
కత్తి-జెట్ల(32 తెగలలో)ఒకానొకపెనకువ.
కగ్గ(ము)-ఖడ్గః = కటారి, కత్తి.
కగ్గించు-కందఁజేయు, జంకించు
కగ్గు-కందు.రంగు తగ్గు,మాయు, మాసిన:
నల్లఁబడిన, కందిన.
కగ్గులు-అగ్నికణాలు, మిణుఁగుఱులు
కగ్గువాఱు-రంగుమాయు,కందు,నల్లఁబడు.
కచరించు-కచ్చపోసి బిట్టకట్టు.
కచర-పేడపిడక కాల్చిన బూడిబిళ్ల
కచిక్కు-పొడుపునందగు్రమోఁత-ఒచిక్కు
కచేరి(రీ)-కొల్వుకూటము, గానసభ.
కచ్చా-పచ్చిది, తక్కువది, నీచము
కచ్చాపచ్చా-తెగతెంపులు.
కచ్చి - నేఁతగాఁడు పుల్లలను పడఁగునఁ
జొప్పించునందు.కొచ్చినుదేశపుగుజ్జము.
కచ్చించు-పాఠెలను గళ్లలో నడపు, ఇంటి
గోడ మున్నగువాని కొలఁత లేర్పఱచు,
కచ్చబిగించుకొను, నిక్కు, తయారగు,
కినియు.
కచ్చించుకొను-గర్వించు
కచ్చింపు-నిక్కుచ్చి, బొటాబొటి.
కచ్చితము - ఖచితమ్ = హెచ్చుతగ్గులు
లేకుండునట్లు చేయఁబడినది - నిక్కుచ్చి,
బొటాబొటి.

కచ్చిపోతు-కుళ్లుబోతు, వైరి. [మడత
కచ్చియ - కచ్ఛః = కయ్యము, రక్ష, బట్ట
కచ్చిలములు-వస్త్రవిశేషము [బిగించు.
కచ్చిపెట్టు-పగవట్టు, సరిపెట్టు, సీల్గు, కచ్చ
కచ్చె-కక్ష = పగ, కచియ
కచ్చెపోతు-జగడగొండి, కయ్యాలమ్రచ్చు
కచ్చెపోవు-ఆశ్చర్యపడిపోవు
కచ్చే తమలపాకుఁకట్ట, ఏడి.
కచ్చేరి(రి) కచేరి(రీ).
కచ-కచ్చు, గోఁచి, దట్టి, ఆఁడుగుటి.
కచరించు-గోఁచిపోసి బిట్టకట్టు.
కచ్చ-కచ్ఛ = వెనుక దోపుకొనెడు దోవతి
కొఁగు, గోఁచి,కాసెకోక,పగ, మొరటు,
ఆఁడుగుటి
కచ్చకాఁడు-సన్యాసి, గోణముదారి.
కచ్చగట్టు-కాసెబిగించు, పగపటు.
కచ్చడము-కచ్ఛటికా = గోఁచి,కచ్చ, సొగ
టాలు నడపుట, మూడిబండి.
కచ్చడి-ఒక దినుసు నారింజ+
కచ్చపోతు-కుళ్లుబోతు, ఈర్ష్యాళువు.
కచ్చపోయు-గోచిఁపెట్టు.
కచ్చబిగించు-పోరుకై పంచ ఎగఁగట్టు.
కచ్చరము-చూ యా. కచ్చడము.
కచ్చు - గవ్వలాట, జూదము, పూగుత్తి
కుచ్చె, తురాయి, సిగబంతి, పెద్దవాసము,
పేలిక, దళము, టెక్కు, పొగరు, కోరిక,
కచ్చించు.
కచ్చుఁదనము-పొగరు, కావరము.
కచ్చుకట్టు-నియమముగా నుండు.
కచ్చుకొను-ఎంచు, పటుపట్టు.

కచ్చురము-కచోరమ్ = గంధకచోరము.
కచ్చువదలు - నీమము (ఆస) వదలుకొను, గర్వమువీడు, కోపతగ్గు.
కచ్చువిచ్చగు-పనిచెడు, ఆటుమూడగు.
కచ్చువెట్టు-ఎదిరించు, డీకొను.
కచ్చూరము-గంట్లకచోరము.
కజాయము - ఖాద్యమ్ = కజ్జెకాయ, కజ్జాయము. [యము.
కజూరము-కజ్జూరము.
కజ్జ-ఖాద్యమ్ = కజ్జెకాయ. [కజ్జెకాయ
కజ్జము-కార్యమ్ = పని, కజ్జము: ఖాద్యమ్ =
కజ్జా-పోరు, పేచీ, పోట్లాట.
కజ్జాకోరు-పేచీకోరు, జగడగొండి.
కజ్జాయాలు-నిప్పట్లు, అరిసెలు
కజ్జియము-ఖాద్యమ్ = కజ్జికాయ
కజ్జె(ము)కాయ-కజ్జికాయ అను పిండివంట
కజ్జూ(జ్జూ)రము-ఖర్జూరః = పెద్దయీత + రూ. గజ్జూరము
కట-కష్టమ్ - సంతాపార్థకము, కటా.
కటకట - కష్టము, తహతహ, కోపము, పండ్లు కొఱుకుట మున్నగువాని మ్రోత.
కటకట(పడు)లాడు-కలవరపడు, కోపించు, బాధపడు
కటకటపెట్టు-బాధపెట్టు
కటకటా-ఎంత కష్టము! అకటా!
కటకటాకిమ్మలు-మదగజములు.
కటకటాలు-ఇనుపయూచలతో నిర్మించిన పసారాగదిని అనుకొనునవి.
కటకము-గద్దియ, పాదె
కటకిపము-గంధర్వః-కణతిమెకము.
కటకపరులు-ఒక దినుసు పట్లు.
కటకారుడు-మేదరి, వెదురుపనివాడు.
కటపుట-చెలరేగుట, వికాసము,
కటపెట-వర్షబిందువులుపడుట, దంతములు కొఱుకుటయందగు మ్రోతయు అనుకరణము
కటమర-చెక్కిలిమీది చోటు-హనువు.
కటా = కట, కష్టా, అకటా, కటకటా.
కటాకటి కచ్చితముగా, అతికష్టముగా.
కటామణి-నూర్పిడి, కుప్పనూర్చుట
కటాయించు = అప్పుతెగవేయు, నిక్కచ్చి చేయు.
కటా(రి)రము-కరారః = బాకు, కత్తి.
కటారికత్తియ(త్తె) - అందకత్తె, కటారి చేపట్టిన స్త్రీ
కటారికాడు-కత్తికలాడు-ఖడ్గి.
కటారు-వాకు, కత్తి, కటారి.
కటారుకత్తియ(త్తె) చూ. కటారికత్తె.
కటారువాడు = కటారికాడు.
కటిక-ఖట్టికః = కసాయి, వెత్తము పట్టిన వాడు, కఱకైన, దిటవైన, వెట్టియొక్క ఒక పనిముట్టు-కట్టిక
కటికతనము-కట్టిడి తనము.
కటికది-వేత్రహస్తురాలు.
కటికన-వెట్ల ఒకానొక పనిముట్టు
కటికమెకము-మొగమున కత్తివంటికొమ్ము కల జంతువు-ఖడ్గమృగము
కటికవాడు - ఖట్టికః = వేత్రహస్తుడు. కట్టుక, కసాయి. [టమైన
కటికి-[illegible] పైన, దిట్టమైన, మిక్కు
కటికచీకటి-చిమ్మచీకటి, గాఢాంధకారము
కటికినవ్వు-విషపు నవ్వు.

కటిక్కన-గట్టిగా, నిర్మొగమాటముగా.
కటుకరోహిణి-కటుంభరా-కటుక.
కటుకు-కఠినము. చూ. కటికి
కటు(కు)క్కు-కొఱుకుడు చప్పుడు, కఠినః = కఱకువాఁడు
కటుక్కున-కటుక్కుమనువట్లు.
కటుగు-చూ. కటువు
కటుగొడగి-పన్నులేని యీనాము.
కటుమరలు(ర్లు)-పిండ్లకు దిగువను చెక్కిళ్లకు ఎగువను ఉండుచోట్లు
కటువు-ఖాటికా = పాడె, శవయానము.
కటేకారుఁడు-హాస్యగాఁడు
కట్ట-మోపు, గుంపు, గట్టు, అడుగు, అకటా
కట్టకము = కట్టడము.
కట్టకడ-చిట్టచివర, తుట్టతుద.
కట్టకొమ్మ-ఆనకట్ట, కట్టుకొమ్మ.
కట్టగట్టు-అందఱు ఏకమగు, మూగు
కట్టవేఁప-ఒక సముద్రపు చేఁప [ఆన,
కట్టడ-కట్టుపాటు, తీరు, మేర, అందము.
కట్టడచేయు-ఏర్పఱచు ఇచ్చు.
కట్టడము-ఇల్లు, కూర్పు కట్టడి, కోక,
కట్టడి = కట్టడ, కట్టుపాటు, విశ్వాసయు సేవకులకు నియమముగా ప్రసాదమిచ్చట
కట్టనము-బల్లకట్టు, కూర్పు, కట్నము, కానుక.
కటపుట్టచెండ్లు-అండలములు. ఒక క్రీడ.
కట్టఁబెట్టు-తాల్చఁజేయు, అంటఁగట్టు
కట్టనుఁగు-మిక్కిలి యిష్టుఁడు
కట్టపోయు-అడ్డుకట్టు, గట్టువేయు.
కట్టమర-చూ. ంటమర.
కట్టమేరలు-గ్రామసేవకుల చెల్లింపులు

కట్టరము-నాట్యబంధభేదము-కంట.
కట్టరాయి-మందకణిక. కుప్పికట్టు. [తప్పు
కట్టలువెగు-గండిపడు, పొర్లి పొచ్చు, వశము
కట్టవ-మొద్దులతో ఏర్పాటుచేసిన ఆవరణ.
కట్టవేయు-అడ్డుకట్టు, గట్టుకట్టు.
కట్టా-చూ, అకటా, కటకటా, అక్కటా.
కట్టాణి మిక్కిలి గుండ్రనిదగు మేలుజాతి ముత్యము. ఆణిముత్యము.
కట్టాణిగుండ్లు-ముత్యాలహారము మొ॥
కట్టాయము - బలాత్కారము-కడ్డాయము. దేవుని ప్రసాదము [చేయు.
కట్టాయము సేయు-నిర్బంధించు, సిద్ధము
కట్టాయితపడు-సిద్ధపడు, పూను.
కట్టాయితము-సిద్ధము, సన్నాహము, సేన.
కట్టారము = కట్టరము.
కట్టావి-మిక్కిలి వేఁడిమి
కట్టావులు తేరు-పొగలు క్రమ్ము.
కట్టించు-కట్టఁజేయు.
కట్టిఁడి-దయలేనిది, కఠినమైనది, ఉపయోగము లేనిది, క్రూరుఁడు, గడుసరి
కట్టి పొట్టు. ఊక.
కట్టిక = కటికవాఁడు.
కట్టికవాఁడు-కటికవాఁడు. కిరాయిబెత్తము పట్టుకొని రాజసభలో బరాబరులు చేయువాఁడు [జేయు.
కట్టికుడుపు-బలాత్కారముగా అనుభవింపఁ
కట్టిడి-కిట్టడి, ఏర్పాటు. భాగ్యము.
కట్టిపెట్టు-భావించు, అంటఁగట్టు, ఇల్లుకట్టు.
కట్టియ-కొమ్మ, కఱ్ఱ, బాణము
కట్టి(ఎ)ల్లు-సమాధానము, రాతిల్లు.

కట్టివేయు-ఆపుచేయు, నిర్మించు, బంధించు.
కట్టు-అంటఁగట్టు, బట్టతాల్చు, కూర్చు. కలిగించు, చెల్లించు, అడ్డగించు, నిర్మించు, మూయు, త్రవ్వించు, ఏర్పఱచు, మూట కట్టు, తాల్చు. కట్టుట, కట్టుత్రాడు తొట్టి కట్టు, బట్టకట్టు, మితి, కట్లసాము మీఁది గీఁత, అర, అదను, కట్టుపాటు, పోటు, ఉడికిన పప్పుమీఁది నీరు.
కట్టుంబొదలు-పొదలతోఁ గూడిన కంచె.
కట్టుఁగంబము-కట్టుఁగొట్టు-కట్రాడు.
కట్టుఁగొంగు-కోకచెఱఁగు-చెంగు.
కట్టుఁగొమ్మ-ఆనకట్ట, అడ్డకట్ట
కట్టుఁగొ(య్య)ట్టు-కట్టుఁగంబము-కట్రాడు
కట్టుఁగోక-అంతరీయము-దోవతి.
కట్టుఁబోతు-పొగరుబోతు, దయ్యాలు పట్టించువాడు. [కట్టుకొని.
కట్టుక-జంతువుల గర్భస్రావము-కట్టుగ.
కట్టుకట్టు - సమ్మెచేయు, మంత్రముచే బంధించు. [కాల్వ, వరవకాలువ.
కట్టుకాల్వ-చెఱువునకు ఏటి నీరు మళ్ళించు
కట్టుకతి-కల్పితగాధ కట్టుకథ
కట్టుకరపాని-చిడుము-కిరపాణి. [కొంగు
కట్టుకొంగు = నడుమునకుఁ గట్టిన చీర
కట్టుకొను-తాల్చు, పెండ్లామును తెచ్చుకొను
కట్టుకొమ్మ-అగ్రస్తపెఁ గట్టిన ఆనకట్ట-రూ, కట్టకొమ్మ.
కట్టుగ-కట్టుక, పశుగర్భస్రావము.
కట్టుగడ-కూడఁబెట్టినది-సంచితము
కట్టుగడచేయు-కూడఁబెట్టు, నిల్వవేయు.
కట్టుగుంజ = కట్టుకంబము, శివకము,
కట్టుగుండు-తూనికరాయి.
కట్టుగుఱ్ఱము-దొడ్డిఁబెట్టిన గుఱ్ఱము.
కట్టుగొఱ్ఱె-బలికై రాటఁగట్టిన గొఱ్ఱె.
కట్టుగ్రము-మిక్కిలి బెడిదము
కట్టుచేయు-అనతిచ్చి ఆఁపు.
కట్టుట-పశువులు గర్భము తాల్చుట,
కట్టుతప్పు-హద్దుమీఱు, నీతితప్పు
కట్టుతాడి-డావరడంగి + -దేవతాడి +,
కట్టుతాల్చు-త్రాడుపేను
కట్టుదిట్టము-కట్టుపాటు, ఏర్పాటు
కట్టుదొన-కోనేఱు, కొలను
కట్టుపకా(సి)సు-పోటుకాఁడు, బంటుకాఁడు
కట్టుపట్టు-ఆటపట్టు, ఉనికిపట్టు [యగు.
కట్టుపడు-కట్టివేయఁబడు, ఆగు, తక్కువ
కట్టుపఱచు-అరికట్టు, కట్టుపడఁజేయు.
కట్టుపాటు-ఏర్పాటు, కూర్పు, వ్యవస్థ.
కట్టుపాటుచేయు-ఏర్పఱచు, నియమించు.
కట్టుపోతు-కట్టుమోతు, కట్టుఁబోతు.
కట్టుబండి-సర్వపరికరములుగల బండి.
కట్టుబట్ట-దోవతి, పంచ
కట్టుబడి-వృత్తిమాన్యము, ఏర్పాటు, మత్తా ధాన్యము, కట్టుట, తలారి
కట్టుబడివాఁడు-తలారి, సుంకరి.
కట్టుమట్టు-కట్టుబాటు, ఒడంబడిక, పసుల సాల, చోటు, నిక్కము, ఉనికి.
కట్టుమామిడి-బుట్టలుకట్టిన అంటుమామిడి.
కట్టుమీఱు-హద్దుమీఱు, కట్టడతప్పు,
కట్టుముడి-నిబంధన.
కట్టుమోతు = కట్టుపోతు, మంత్రాలమారి.
కట్టుమ్రాను-తెప్ప, నావ.

కట్టువ-కంచె, ఉచ్చు, చిన్నగుట్ట, గట్టు.
కట్టువడు = కట్టుపడు. [క్రొత్తబట్టలు
కట్టువర్గము-కట్టుకొనుటకు కాన్కగానిచ్చు
కట్టువలుచు-అరికట్టు, కట్టుపడఁజేయు.
కట్టువిడుపు-మైలగుడ్డ, మాపు.
కట్టె-కట్టియ, కఱ్ఱ, వంటచెఱకు
కట్టెగుఱ్ఱము-కఱ్ఱతోఁజేసిన గుఱ్ఱపుబొమ్మ అందలములు-ఒక దినుసు బాలక్రీడ.
కట్టుచీమ-గండ్రచీమ, పెద్దచీమ.
కట్టెడ-ఎడనెడకట్లుగల సర్పవిశేషము - కట్ల(పాము) పురుగు. [పండు
కట్టెపండు-కట్టె(బెరడు)తోఁగూడినచింత
కట్టెపాఁపర-ఒకదినుసు చెట్టు
కట్టెపిట్ట-బక్కచిక్కిన మనిషి.
కట్టెపొంగలి - బియ్యము పెసరపప్పుతో వండిన పులగము
కట్టెర-పుఱ్ఱె, పునక, కప్పెర
కట్టెవిఱుపుమాట-పుల్లవిఱుపుమాట.
కట్నంగానికలు-రాజునకు దేవునకు సమర్పించుకొను వస్తువులు
కట్నము-కానుక, కూర్పు, మెట్టు
కట్రాడు-కట్టుకొయ్య, గుంజ
కట్ల-ఖట్వ = కట్లమంచము, మంచపుడోలి
కట్లంక-వరుసడ్డలపై నుంచెడు బట్ట.
కట్లగుడియ-ఇనుపకట్లలాటికఱ్ఱ-ముసుండి
కట్లజెట్టి-పెద్దచారల(కట్లుగల) జెట్టి-ఆధారిక
కట్లదండ-నల్లపూసలుగ్రుచ్చి బంగారుకట్లు కట్టిన దండ, కట్లసరి.
కట్ల(పాము)పురుగు-చూ కట్టెడ.
కట్లబల్ల-కత్తెరకాళ్ల మడుపుబల్ల.
కట్లమంచము-మంచపుడోలి, పాలకి.కట్లె.
కట్లమారి కట్లుపొందు స్వభావము కలది.
కట్లరి-కత్తులు గరిటెలు మొ॥వంటసామగ్రి.
కట్లసరి-కట్లదంట, నల్లపూసలపేరు.
కట్లా వివాదము, పేచీ
కట్లి(య)ట్లె-ఖట్వా - కట్లమంచము, కట్ల తీఁగ, బంగారు చూనికగుండు
కట్లు-బండిచక్రపు పట్టాలు.
కట్లెల } బంగారము తూచుకొనెడు
కట్లెసంచి } తూకపువాళ్ల సంచి
క(రిల్లు)రీలు-తుపాకి ప్రేలుడు.
కడ-కాష్ఠా - దిక్కు దూరము, చివర, చావు, చోటు ప్రక్క, దాఁపు, ప్రాపు, మేర, ఒడ్డు, వేళ, కడమ.
కడంక } కడఁగుట-పూనిక, పెంపు తెగువ,
కడఁక } స్థిరత, పొగరు, దిట్టతనము, పోలిక, సంతసము, చుఱుకుఁదనము, కణఁక
కడంతరకాలము-జీవితాంతము
కడఁకు-నిప్పు, అగ్గి చూ కణఁకు
కడఁగు-కైకొను, పూను, పెంపొందు
కడఁగించు-ప్రేరించు, పురికొల్పు.
కడఁజము-గంజః = గాచె పొఱక, పాఁతఱ, గాఁబు చూ గంగాళము, కణఁజము.
కడఁజు-ఒక జాతి చుప్పి-గోకర్ణమృగము-చూ, కడంజు, కణఁజు, కణుఁజు
కడఁత-కనుచెవుల నడిమిపట్టు, కణఁత.
కడఁతి-గంధర్వమృగము, గ్రంధిః = బొప్పి
కడఁబడు-తగ్గు, దవ్వగు, చివరిదగు, కుంటుపడు, కుఱుచపడు, పోవు
కడకంతలు దూరపుచోటు.

కడక-కడంత, కంటిప్రక్కచోటు. [విధి.
కడకట్టు-ఏర్పఱుచు,నిశ్చయించు; ఏర్పాటు.
కడకడ-కడపటిదిక్కు. ఈశాన్యము.
కడకడలి-పడమటి సముద్రము
కడకన్ను-క్రేగన్ను, కడకంటిచూపు
కడకాలు-పాదము, పాదము చివర. ప్రనాది గోయి.
కడకాళ్లఁద్రోచు-తన్ను. గెంటు.
కడకుఁబోవు } ముట్టగు. దూరమేగు.
కడకేగు }
కడకువేయు-కూడఁబెట్టు, మిగుల్చు.
కడకొంగు-కొంగుచివర
కడకొత్తు-త్రోయు, కడకుగెంటు
కడకొఱఁకు-కాలగా మిగిలిన కట్టె
కడగ-ముట్టగుట, అవతల
కడగండ్లమారి-కష్టశీలుఁడు.
కడగండ్లు-ఇడుములు, ఇక్కట్లు.
 దగట్టు-ఏర్పఱుచు, నిశ్చయించు లోకా
 లోకపర్వతము, చక్రవాళపర్వతము.
కడగను-కడముట్టు, కడతేఱు
కడగన్ను-క్రేగన్ను. కడకంటి చూపు.
 డగిట్టు-చేరు, దగ్గఱు
కడగొట్టు-చచ్చు, చెడు. విడచి
 డగొట్టువాఁడు-తమ్ముఁడు, కనిష్ఠుఁడు
కడగోరు-కొనగోరు, గోటిచివర.
కడచను-కడచు, చచ్చు, ముగియు, మించు,
 కొనసాగు,ఎక్కువగు,దాటు,మాటతప్పు.
కడచిల్ల-కడచీల, కడంచిల్ల.
కడచు - దాఁటు, తప్పించుకొను, మించు,
 నడిచు,తొలఁగు, మీఱు, హెచ్చు,జరుగు,
 కడతేఱు, కోల్పోవు.

కడచుక్క-రేవతి +, మీనురూపుచుక్క.
కడచెడు-దిక్కుమాలు, గతిలేకుండు.
కడచేయు-దూరముచేయు, వదలు.
కడచేరుచు(ర్చు) = దరిచేర్చు,ఒడ్డుచేర్చు.
కడతల-తుదిచోటు, వల్లకాడు.
కడతాఁకు-తుదిముట్టు, అంతమగు.
కడతెంచు-దాఁటు, మించు, కడచు.
కడతెగు-కడవెళ్లు, కడముట్టు.
కడతేఱు-చచ్చు, ముగియు, నెఱవేఱు.
కడతేఱుచు-ర్చు = కడతేఱఁజేయు.
కడదనరుచుక్క-రేవతి +. కడచుక్క.
కడదాఁటు-తుదిముట్టు. కడతేఱు.
కడదెస-తుదిదెస-ఈశాన్యమూల.
కడదెసగాఁపరి-తుదిదిక్కును పాలించువాఁడు
కడద్రొక్కు-తుదిచూచు.
కడనుంచు-దూరమునునుంచు. గెంటు.
కడనుండు-వెలిగానుండు ముట్టగు [ఇల్లు.
కడప-(కదంబ)కడచి పోఁబడునది-గడప-
కడపట-అంతము, చివర, చివరది.
కడపటి(కొండ)మల-లోకాలోకగిరి.
కడపట్టు-చనిపోవు. సొమ్మసిలు.
కడపదండాలు-వాకిలిముందు మ్రొక్కుట.
కడపని-అంత్యక్రియ, ఉత్తరక్రియ,మృతు
 నకుఁజేయు దేహసంస్కారాది.
కడపల-తుద, చివరది, కడపటిది.
కడపలచేరు-ముగియు, తుదముట్టు.
కడపబండలు-నాపరాళ్లు. [పుచ్చు.
కడపిపుచ్చు-కాలము వెళ్ళఁబుచ్చు, కప్పి
కడపు-ఎడపు, జరుపు తఱుము, తొలఁ
 గించు, ఈయకపొమ్మను, పోఁగొట్టు.

కడపుఁజేయి-నావచుక్కాను, కర్ణము.
కడబంతి-పంక్తియొక్క చివర
కడబట్టు-సొమ్మసిలు. చచ్చు.
కడమ-కొఱఁత. మిగత. చివర. కడ.
కడమపడు-లోటగు. మిగులు. కీడ్పడు.
కడమపఱచు } మిగుల్చు. లోటుచేయు. కప్పి
కడమపెట్టు } పుచ్చు
కడమవడు-మిగులు, లోటగు.
కడమాకు-తొలఁగఁద్రోయు.
కడమీఱు-నియమము దాఁటు.
కడముంత-కడవముంత. నోరు వెడల్పు గల చిన్న మట్టిపాత్ర-డాక,
కడముట్టఁబడు-ముగియు, దరిచేరు
కడముట్టు-దరిచేరు. ముగియు. చేకూఱు,
కడములకోట-కడిమిచెట్ల(కంచె)కోట.
కడయింటిపొడువ-సంసారము నతిక్రమించిన మానిసి
కడయిల్లు-స్వర్గము, వినువ్రోలు.
కడయేనుఁగు-దిగ్గజము, ఐరావతము.
కడయేలిక-దిక్పాలకుఁడు.
కడరాలు-చండాలస్త్రీ. అంత్యజ.
కడరాసి-మీనరాశి
కడతెప్ప-కంటితెప్పకొన.
కడలకడల-దూరదూరముగ.
కడలి-కడ(అల)లు కలది-సంద్రము
కడలికడ-నేల.
కడలికానుపు-కల్పవృక్షము, ఇచ్చుచెట్టు.
కడలికాలువ-సముద్రపుపాయ.
కడలికూఁతురు-లక్ష్మి, మున్నీటిమాలి
కడలిబత్త (డి) లికదునేదారి - సంద్రము అమ్ములపొదిగాఁగలవిలుకాఁడు-శివుఁడు.

కడలిమీఁగడముద్ద-చంద్రుఁడు.
కడలిమొలనూలుచేడియ-భూదేవి.
కడలిమొలనూలుచేడియకన్నవడఁతి-సీత.
కడలియల్లుఁడు-వెన్నుఁడు, పెరుమాళ్లు
కడలియెకిమీఁడు } వరుణదేవుఁడు. పాల
కడలి(రాయ)ఱేఁడు } సంద్రము-క్షీరాబ్ధి.
కడలివెన్న - పాలకడలియందుఁ బుట్టిన వెన్నవంటివాఁడు-చంద్రుఁడు.
కడలివెలఁ(ది)దుక-సముద్రుని భార్య.
కడలు-అల, కరడు. పశుదంతములు.
కడలుకొను-అలముకొను,పొంగు, కలఁగు, పెంపెక్కు, తొణఁకు, పాఱు.
కడలుకొలుపు-ల్పు = కడలుకొనఁజేయు.
కడలుద్రొక్కు-చీఁకటితప్పు చేయు.
కడలుపడు-గుంపుకట్టు
కడలె(లొ)త్తు } పొంగు, అలలు కలదగు.
కడలొ్క్కమ } చుట్టుకొను. క్రమ్ము.
కడలొ్క్కలుపు-కడలుకొనఁజేయు.
కడవ-ఘటః = కుండ, బిందె, బాన
కడవఁడు-మగగుఱ్ఱము, కత్తళఁడు,అశ్వము.
కడవఁద్రోలు-విర్వర్తించు, జరిగించు.
కడవఁబడు-మిగులు, దాఁటిపోవు. కడచు.
కడవఁబెట్టు-తొలఁగించు, దాఁటించు
కడవడము-కలఁత. కళవళము.
కడవడించు-కలఁగు తడఁబడు,కడవళించు.
కడవతీటు-తుడుమను వాద్యము, తుటుము, గుమ్మెట. మద్దువు. [ట్లాడు
కడవనాడు - మీఱిపలుకు. హద్దుతప్పి మా
కడవనూకు-తొలఁగఁద్రోయు. గెంటు.
కడవన్నె-పసనాఱవవన్నె బంగారము.

కడ్డివత్తి-ఖటికావర్తి = అగరువత్తి.
క(డ్డి)డ్డీ-ఖటిక = వాసము, కణిక, పలక
పుల్ల, ఊఁదువత్తి.
కడ్డీబాఱు-గట్టిపడు.
కడ్డు-మొరటు, పట్టుదల, [చోటు.
కడ్లాము-ఖలః = కళ్లాము, ధాన్యమునూర్చు
కఢాకు-కత్తిసామునందలి నేర్పు.
కఱఁక = కడఁక.
కఱఁకు = కడఁకు.
కఱఁగు = కడఁగు
కఱఁజ-ము = కడఁజము.
కఱఁజూ = కడఁజూ.
కఱఁత-కడఁత.
కఱఁతి = కడఁతి.
కఱకఱ-నిప్పుయొక్క కాంతి,
కఱకఱలాడు-ఎఱ్ఱఁబడు, మెఱయు.
కఱగు-చచ్చు, పోవు, ముగియు, మీఱు.
కఱప-మొక్కపుచెట్టు-ముష్కకము.
కఱయి-నూనె కాచుకొనుపాత్ర, కళాయి.
కఱయము-గాలి యుండుమేర.
కఱస(సె)రము-ఒకజాతి డేగ,-ఈలగ్రద్ధ
కఱాతిగోడ-దళసరి బట్టతో ఏర్పరచినగోడ
కఱి-బండి, నిలువెత్తుగల బండరాయి
కఱిఁతి-కడఁతి, బొప్పి, బుడిపి.
కఱిక-కరినిక = బలపము, సుద్దకడ్డీ
కఱి(ఱీ)చి-బండి, గాడీ, శకటము.
కఱిజము-ధాన్యపుకొట్టు, గాదె.
కఱిసించు-గమనించు, గుర్తించు [పురుగు.
కఱుఁజూ-కడుఁజూ, డేగ, కుక్కలకు పట్టు
కఱుఁదు(రు)రీఁగ - గండోలి = కంద్రీఁగ,
ఎఱ్ఱతుమ్మెద, కంద(రు)రీఁగ, కడుఁదురు.

కఱుగురు-ఒక దినుసు చెట్టు.
కఱుపు-వెదురు లేక చెఱకు కనుపు.
కఱుము-రవికగుడ్డ-కనుగు +
కఱెయించు-కదలక కూర్చుండు.
కఱేర-బలవంతముగా ఆపుట
కఱ్చగార్లు-(శా|శ|కో) = కంచరులు.
కఱ్ఠియ-శా|శ|కో. కంఠికా-మెడనగ.
కత-కథా = చరితము, సంగతి, జోలి,
పామెత, చెడుపని, సమాచారము.
కతకారి-కతలు చెప్పువాడు, నేర్పరి. గడు
సరి-కతలకారి. [కు = కతుకు
కతకారి తనము-కతలు చెప్పునేర్పు; కత
కతన-కారణము, కతము.
కతమిచ్చు-జాడగా సూచించు.
కతము-కారణము, హేతువు, గుర్తు.
కతలకా(ణా)చి-కతలు చెప్పుటలో నేర్పు
కలది-కథానిధి. [లకారి = కతకారి.
కతల కామరాజు-కతలు చెప్పువాఁడు, కత
కతలవడు-వన్నెలుమావు.
కతలుగట్టు-ఉన్నవి లేనివి కల్పించు.
కతీరాగోదు-బాదంచెట్టు జిగురు.
కదుకు-తిను, నాలుకతో నాకి పీల్చు, ఎంగిలి
తిను, గాయపుగుర్తు.
కతుక్కు-కటుక్కు, ఒక ధ్వన్యనుకరణము.
కత్తరము-కత్తళమ్ = కవచము.
కత్తరి-కంత్రి, ఒక నీటిపురుగు.
కత్తరించు-[illegible], తొలఁగించు, కదలించు
కత్తరిగలయు-కలియు, సంకరమగు.
కత్తరిలు-ల్లు = కదలు, క్రాలు.

కత్తలము | కర్తలాణః = కవచము
కత్తలాణ-ము | తొడిగిన గుఱ్ఱము, ఖట్లాన
కత్తలాన-ము | దేశపుగుఱ్ఱము, తెల్లగొరిజ
కత్తలాని | తోఁక వెంట్రుకలు గల
నల్లగుఱ్ఱము-కత్తళ(ఁడు)ము.

కత్తవ-మట్ట పెల్లగించు పనిముట్టు, ఎక్క-ము, కొయ్యగసిక,చేనిగట్టు, చెఱువుగట్టు, కొండచోటు.

కత్తవము-చిన్న ముఱికికాలువ.

కత్తళఁడు-కత్తలాని.

కత్తళము | కవచము, ఒక ఆయుధము.
కత్తళా | కవచము తొడిగిన గుఱ్ఱము.

కత్తళీఁడు-కవచధారి, వర్మితుఁడు.

కత్తాయి-కరబంద, కలబంద.

కత్తి-కర్త్రీ = చాకు, కత్తియ, పరిమితమైన పొలము, ఒక జెట్టిపెనకువ, నలుబది యెకరముల (వదునాల్గు కుంటల) నేల.

కత్తికట్టు-కయ్యమునకు కాలుదువ్వు.

కత్తికాసు-వడ్రంగి గీఁతలు గీయుట కుప యోగించు పనిముట్టు-గీఁతకట్టె.

కత్తిగంటము-ఒకవైపున (తాటాకు చీల్చుటకు) కత్తిగాను వేఱొకవైపున (వ్రాసికొనుటకు) కలముగాను ఉపయోగించు పనిముట్టు-గంటము.

కత్తిగొంటు-కత్తివలె చుఱుకైనస్వభావము కలది-క్రూరురాలు [కొడవలి.

కత్తిదోటి - పొడుగాటి గడకొనకు కట్టిన

కత్తినూఱు-కయ్యమునకు కాలుదువ్వు.

కత్తిపిట్ట-విరహుల పాలిట కత్తికోఁతవలె కూసెడుపిట్ట-కోయిల

కత్తిపిడి-త్సరువు, నెమ్మిలిపరుజు +

కత్తిపిడిక-కల్లుగీఁతగాని కత్తులపొది

కత్తిపీఁట-కర్త్రీపీఠః-కత్తియమర్చిన పీఁట.

కత్తిపేరిమెకము-ఖడ్గమృగము-ఖడ్గి.

కత్తిమందు - కుఱుపుమందు, పిడిలోకత్తి నమర్చుటకై ఉపయోగించు జిగురు, కత్తి యొరకు పూయు రంగు, స్నుహీక్షీరము.

కత్తిమీఁదిసాము - అపాయకర మగుటచే మిక్కిలి జాగ్రతతోఁ జేయఁదగినపని, మిక్కిలి కష్టమైన నియమముగల పని-అసిధారావ్రతము.

కత్తియ(త్తె)-ఒకస్త్రీ ప్రత్యయము-కత్తె.

కత్తియ(త్తె)ము-అంకెల అడ్డదంతి,వరుస-

కత్తిరించు-కత్తరించు, కత్రించు.

కత్తిరిగాపు-కట్టుబాటు.

కత్తిరిలు-ల్లు = తెగు, చినుఁగు, ఎడఁబాయు

కత్తిరివావిలి-ఆకులు కత్తిరించినట్లుండు ఒక వావిలి +

కత్తివాటు-కత్తిదెబ్బ. [బాణము.

కత్తివాతితూపు-కత్తివంటి మొగము గల

కత్తివాతియమ్ము-చూ, పై. [చేయు.

కత్తిసాముచేయు.- అపాయకరమైన పని

కత్తు-ఉత్తరము,తీరు,ప్రాయము. కత్తిగీత.

కత్తుఁబోను-కత్తు లమర్చిన బోను-అతిక్లేశ కరమైన చోటు

కత్తులునూఱు-పగగొను, పంతగించు.

కత్తువ-మన్ను పెల్లగించు గసిక, చేనిగట్టు.

కత్తె = కత్తియ, ఒకస్త్రీ ప్రత్యయము

కత్తెర-కర్తరీ = కత్తరించెడుఒకపనిముట్టు -కత్తిరి, కృత్తికా నక్షత్రము, భరణి

మూఁడు నాల్గు పాదములందును-కృత్తిక యందును రోహిణిమొదటిపాదమందును సూర్యుఁడుండు కాలము, కృత్తికకార్తె, ఒకానొక జెట్టిపెనకువ.
కత్తెరకాఁడు-కత్తెరదొంగ, మోసకాఁడు, కత్తెర చౌర్యసాధనముగాఁ గలవాఁడు.
కత్తెరకాలు-పోటిగాఅమర్చెడుమార్పుకాలు
కత్తెరకోల-కత్తెర, కర్తరి.
కత్తెరగడ్డము-చివరలు మాత్రము కత్తెర వేసిన గడ్డము.
కత్తెరగాయము-కత్తెరరూపు కిటికీ.
కత్తెరచుక్క-కార్తె, షట్తారక, కృత్తిక*
కత్తెరదొంగ - కత్తెరతో జేబు కత్తిరించు
* దొంగ-కత్తెరకాఁడు, కొల్లగాఁడు.
కత్తెరనెల-కృత్తికా నక్షత్రముతోఁగూడిన పున్నమగలనెల-కార్తికము.
కత్తెరబావిలీలు-స్త్రీలు చెవులకు తాల్చెడు కుంచెన కుచ్చులు, కర్తారిక.
కత్తెరరిక్క-కృత్తికా నక్షత్రము.
కత్తెరరిక్కనెల = కత్తెరనెల.
కత్తెరవంగ-కర్తారికా = పెద్దవంగ.
కత్తెరవానము-కత్తెరవలె కూర్చినవానము.
కత్త్రి-జక్కిణి అనునొక నాట్యాంగము.
కత్త్రించు-వస్త్రాదులను ఛేదించు-కత్తిరించు, కత్తరించు. క కత్తరిసు
కద-ప్రశ్నము ప్రసిద్ధి నిశ్చయ సంతాప ప్రశంసాదులను దెల్పుపదము-కదా,కదే, కాదే మొ॥ - కథా = కత, చరితము
కదంబ(క)ము-కదంబః = మిశ్రము,యక్ష కర్దమము, దప్పళము,
కదంబకావులు-మిశ్రమైన కావిరంగుబట్టలు
కదంబించు - తగుల్కొను, కూడుకొను, అంటించు, కలియు, కలుపు
కదడుకొను-పూను, నెలవు చేసికొను,
కదను = చూ. కదము
కదన్న-ప్రశ్నము-ప్రసిద్ధి- ప్రార్థనము-నిశ్చయము-సంతాపము మున్నగుభావములను సూచించు మహత్సంబోధనము.
కదపా-ఈనాందారునకురైతు వ్రాసియిచ్చెడు ఒడంబడిక. [రూ. కదను,
కదము-స్కంధః = సమమైన గుఱ్ఱపుపరుగు
కదమ్మ-ప్రశ్నప్రసిద్ధిప్రార్థన నిశ్చయసంతాపములనుసూచించుమహతీసంబోధనము.
కద(య్య)య్యా = కదన్న.
కదరన్న-కదన్న.
కదరమ్మ-కదమ్మ.
కద(రయ్య)రె-(రే) - కదయ్య, కదన్న.
కదలఁబారు-చలించు, కదలఁజొచ్చు.
కదలడము-కదలిక, కదలుడు.
కదలాడు-కదలు, నడయాడు.
కదలారతి - వధూవరులు మున్నగువారు కదలివచ్చినపుడుగాని కదలిపోవునపుడు గాని ఇచ్చెడు మంగళారతి.
కదలారతి పళ్లెరము-శుభవేళలందు హారతిచ్చు పళ్లెము.
కదలించు-కదలునట్లుచేయు కదలుచు.
కదలిక-పూనిక, పయనము, పరుగు, కదలుట, కదలుడు, కదలడము.
కదలిపోక-పయనము, కదలిక.

కదలు-వడచు, పూను, పయనమగు, దండెత్తు, బోవు, చెడు, పరుగెత్తు, కదలిక, పూనిక, పయనము.

కదలుచు-కదలించు, కదల్చు.

కదలు(ట)డు-కదలిక, పయనము.

కదలుతులుము / కదలుపరువడి / కదలుమొన - ఒకానొక జెట్టిపెనకువ, ముప్పదిరెండు మల్లవిన్నాణములలో నొకటి.

కదల్చు-కదలించు, కదలుచు, కదపు.

కదవమ్మ-మ్మా / కదవయ్య-య్యా / కదవె-వే / కదా - ప్రశ్న, ప్రసిద్ధి, ప్రశంస, ప్రార్థనము అను నర్థములు సూచింపఁబడును

కదించు-కదియఁజేయు, గట్టిచేయు, దగ్గఱగాఁజేయు, బిగియఁజేయు, తాల్చు, కట్టు, లాగు, పొదుగు, అతుకు, చేరు, కదియించు.

కదియఁబడు-కలియఁబడు, కలఁగు, పెనఁగు.

కదియించు-చూ. కదించు.

కదియిక-కదియుట.

కదియు-చేరు, పొందు, ఎదిరించు, అంటు, కలుగు, సమానమగు.

కదిరించు-చేయు. కదురాడు.

కదిరిణి-జడ-వేణి, అల్లినజుట్టు

కదుకొను-కడుకొను, మించు, ఉప్పొంగు.

కదుపు-కదంబమ్ - గొఱ్ఱెలమంద, గోగణము, గుంపు, దండు, మంద కొల్చులము-పదుపు, కదలించు.

కదుపుకట్టు-గుమికూడు

కదుపులుగొను-మందఁబెట్టు [గదుము.

కదుము-పైఁబడు, కష్టపెట్టు; బొప్పె, వాఁపు.

కదుముకట్టు-బొప్పికట్టు, వాఁచు.

కదురాడు-రాటము తిరుగు, నూలుతీయు.

కదురు-కలుగు, హెచ్చు, క్రమ్ము, మఱడు; నూలువడకు వనిముట్టు, ఒక దినుసుగడ్డి.

కదురుకొను-మించు, ఎదుర్కొను.

కదురులాడు-మాటలాడు.

కదులు-కదురు.

కదె-దే = కదా, కాదా, కాదె, కాదే.

కద్ది-వలపువంత-విరహబాధ.

కద్దు-ఉన్నది, కలదు, సదిసు, సరి.

కద్దుమ-దట్టము, తఱచు

కన(క)-కనుక, కాఁబట్టి, కాన, కావున.

కనకతప్పెట-భేరి, ఢక్కా, తప్పెట.

కనకదండెలు-ఒక దినుసుబట్ట.

కనకన-కోపించుట మండుట ప్రకాశించుట రాలుట మున్నగువానియందగు అను కరణము. [తెల్లని చామరము.

కనకదండవెంజామర - బంగరు కామగల

కనకనవ్వు-హేళనచేయు, [ప్రకాశించు.

కనకన(మను)లాడు-మిక్కిలిగా మండు,

కనకపిళ్లె-కరణము, పట్వారి.

కనపపులు-ఔల్లు, శరము.

కనమ-గాయము మానినమచ్చ [పమి

కనమి-కానమి, చూడకపోవుట, ప్రసవింకనరిపీసాలు-ఒకతెగ నాణెములు.

కనరు-కోపించు, వెగటు చూపు, కనలు, కనారిలు, ఒగరు, వెగటు, కినుక, దురద, కందగడ్డ, వెగటైనది.

కనరువోవు / కనరెక్కు - కాటువోవు, వెగటుతోఁచు.

కనలించు-కోపింపఁజేయు, అలుగఁజేయు.
కనలిక-కోపించుట-అలుక, చూ. కనరు.
కనస-ఒక దినుసుచేఁప.
కనాతి(గోడ)బట్ట-దళసరిబట్టతో నిర్మించిన గోడ-సరాతి.
కనారిలు-కనరు. కనలు, (త. కనఱల్.)
కనాలు-వెలిగాడి పుల్లలు.
కనికట్టు=కనుమాయ, గారడి-కనుకట్టు.
కనికనిచీకఁటి-మసక(కను)చీఁకటి.
కనిక(కా)రము-జాలి, దయ, వగపు,
కనికరించు-జాలిచూపు, వగచు.
కనికెడు-కమికెడు, కంకెడు.
కనికొను | చూచు, కనుఁగొను, కనిపెట్టు,
కనిపట్టు | క్రొత్తగా తెలిసికొను.
కనిపించు-కనఁబడు, కనఁజేయు, కలిగించు
కనిపెట్టు-ఎదురుచూచు, వేఁచు, గ్రహించు, వెదకిపట్టు. రూ. కనిపట్టు.
కనిపెట్టుకొను-ఎదురుచూచు. [గనియ,
కనియ-ఖండః=ముక్క, గండ్రిక. రూ.
కనియు-మాగు, మగ్గు, ముగ్గు, కమియు, మెత్తఁబడు, చూచు.
కనివాడు-భట్రాజు, బట్టువాఁడు.
కనిపెరము-డేగ, కణస(సె)రము.
కనీసము-కనీయస్=అధమము, హీనము.
కను-చూచు, ప్రసవించు,పొందు, ఎఱుఁగు, ఆసరాకోరు, కలుగు, చూపు, గనుపు, క్రిందిగుంట, కన్ను, చిన్నది.
కనుంబొమ-కనుబొ(మ్మ)మ-భ్రూవు, కంటి పైనుండు వెండ్రుకల చాలు.
కనుఁగడ-కంటికొన, అపాంగము.
కనుఁగవ-కన్నులజంట, కందోయి రూ. కనుంగవ, కన్నుగవ, కన్గవ.
కనుఁగాపు-బంటు, నౌకరు, కనుసైఁగ గ్రహించి పనిచేయుటకై ఎదురుచూచు సేవకుఁడు.
కనుఁగొట్టు-కనుగీఁటు, కనుసైఁగచేయు.
కనుఁగొను-కాంచు, కనిపెట్టు, కనికొను. రూ. కనుంగొను, కన్గొను.
కనుఁగొలుపు-కనుఁగొనఁజేయు.
కనుఁగోలు-కనుఁగొనుట, కనిపెట్టుట.
కనుఁజాటు-కీలు, కిటుకు, దాఁచినది.
కనుఁజాటువేయు - కనుమఱుగుగా (తప్పుకొని) తిరుగు.
కనుఁదురు-కణు(డు)ఁదురు, కందురీఁగ.
కనుఁబాటు - కన్నుపడుట - చూపు, దృష్టి దోషము-దిష్టి.
కనుఁబెంటి-కాఁబోవు ప్రయోజనములను సూచించెడు నొకపిట్ట-జీలుగుపిట్ట-శకున పక్షి-సకినాలపిట్ట-కన్బెంటి, కన్పెంటి.
కనుఁబ్రాము-కనుపులుము, కనుమూయు, కనుమొఱఁగు, కికురించు, కన్నుఁబ్రాము, కన్ప్రాము.
కనుక-కాఁబట్టి, కావున, కానఁ, కన్క,అయినను, సుమా, ఒక ఊఁతపదము.
కనుకట్టు-గంత, గారడి, కనికట్టు.
కనుకని-వెఱపు, కలఁత, పట్టుదల, జాగరూకత-కన్కని. [నేత్రము.
కనుకను-జాగ్రత్త కలుగు-కన్గను, ప్రతి
కనుకలి-చూపు, దృష్టి-కన్కలి, చూచుట వలని మోహము.

కనుకుట్టు - బాధించువాఁడు, పగవాఁడు, అసూయపడువాఁడు, [అసూయ.

కనుకుట్టుఁదనము-చూపోపమి, కిట్టనితనము

కనుకూ(రుకు)-ర్కు = కనుమూయు, నిద్రించు-కన్నుకురుకు [కూలి.

కనుకూలి - దినబత్తెము, ధాన్యరూపమైన

కనుకొరుకు-నిద్రకై కనుమూయు.

కనుకొలికి-నేత్రాంతము-కడకన్ను.

కనుగట్టు-మోసగించు, మాయచేయు.

కనుగడ-కడకన్ను, కనుకొలికి, దగ్గఱ.

కనుగప్పరగాడు-గబ్బిలము.

కనుగప్పు-కనుఁబ్రాము, కికురించు. [గిట్టు.

కనుగలుగు - జాగరూకత వహించు, కను

కనుగిట్టు-కనుసైఁగచేయు. కనుగీఁటు.

కనుగిఱుచు-కనుసైఁగచేయు.

కనుగిఱు(లు)పు-కన్నుగీఁటు, కనుసైఁగ.

కనుగీఁటు-కనుగిట్టు, కనుసన్న.

కనుఁగు-ఒక దినుసుచేఁప

కనుఁగు-రవికెగుడ్డ-కణము.

కనుఁగొను - కన్నుకలవాఁడగు, చూచు, ఎఱుఁగు, పొందు.

కనుగూరుకు-ర్కు = కన్మూయు, నిద్రించు

కనుగొలుపు కనుగిలుపు, కనుగొట్టు.

కనుగ్రుడ్డు-కంటిగ్రుడ్డు, నేత్రగోళము.

కనుచాటు-మఱుఁగు, కనుమాటు, మర్మము, రహస్యము.

కనుచీఁకటి-లేఁజీఁకటి, చీఁజీఁకటి, మసక చీఁకటి-సంధ్యాకాలపు చీఁకటి.

కనుచూపు-కంటికి కనఁబడునంతదూరము, కనుపట్టు, కనఁబడు.

కనుచెదరు - చెల్లాచెదరగు, కకావికలగు.

కనుచోటు-ఆఁడుగుఱి, మఱుఁగుచోటు.

కనుఁదురు-కణుఁదురీఁగ, కంద్రీఁగ.

కనుదోయి-కన్నులజంట-కన్దోయి

కనునీరు-కంటినీరు, కన్నునీరు. కన్నీరు.

కనుపండువ(వు)-చూచువేడుక, కనువిందు

కనుపట్టు | చూపట్టు, కనఁబడు | కానవచ్చు,
కనుపడు | కన్ప(ట్టు)డు.

కనుపపులు-తెల్లుగడ్డి, కాశము.

కనుపఱచు-చూపించు, కన్పఱచు,

కనుపాప-కంటిలో గనఁబడు (నల్లగ్రుడ్డు) ప్రతిబింబము - కంటిపాప, కనుపాప - రూ. కన్పాప.

కనుపాలవిత్తులు-కుళుత్థాంజనము.

కనుపిరికి-మాడఁగనే బెదరుట.

కనుపు - చెఱకు వెదురు మున్నగువాని గనుపు, గంటు, కన్ను-గర్వము రూ. కన్పు. కణుపు

కనుపుకొ(గొ)ట్టు-చంపు, ముక్కలుచేయు, కలఁచు, పోఁగొట్టు, పడవైచు, చెల్లాచెదరు చేయు-కన్పుకొ(గొ)ట్టు

కనుపులగుండ్లు - మణికంకణము, మురుగులు-గాజులు, తోడాలు.

కనుపులవిలుకా(ల్కా)ఁడు - చెఱకుగడ విల్లుగాఁ గలవాఁడు - చెఱకువిల్తుఁడు.

కనుపులవిలుతు(ల్తు)ఁడు-మన్మథుఁడు

కనుపులి-పశువులకు కంటిమీఁద నుండెడి తెల్లమచ్చ-కంటిపులి, కన్పులి. (యజమానికి కీడు తెచ్చును)

కనుపులుము-కనుమూయు, కికురించు.

కనుపెట్టు-ఆలోచించు, కాపాడు, ఎదురు చూచు,కనుగొను. రూ కనిపెట్టు,కన్పెట్టు.
కనుపొట్ట-కంటిఱెప్ప-పక్ష్మలము,
కనుబంటి-జీలుగుపట్ట-సకునాలపిట్ట
కనుబడి-రాఁబడి, పుట్టుక, అంచనా.
దనుబేటము-చూపులవలనఁ గలుగు ప్రేమ-కంటివలపు
కనుబొమ-మ్మ = కనుంబొమ.
కనుమ - కొండలోయ, సందు, కన్నము, గండి. పండుగ మఱునాఁడు, కన్మ.
కనుమబ్బు-కొంచెము చీఁకటి-చీఁజీఁకటి, సంధ్యాకాలపుఁ జీఁకటి.
కనుమరి - కర్మారః = ఇనుపపనివాఁడు - రూ. కమ్మరి, కరుమలి-కన్మరి.
కనుమఱి-చాటు, మఱుగు, మర్మము.
కనుమఱుఁగు(వు)-కంటికడ్డముగాఁ గట్టెడు గంత, చాటు, కప్పు, అడ్డు
కనుమఱుపడు-కంటికి చాటగు
కనుమసక-కొంచెము మసక చీకటి.
కనుమఱువుసేయు-మఱుగుచేయు
కనుమాటు - కంటి కగపడకుండఁ జేయు, కనుకప్పు, కనుమూయు, కనుమొఱఁగు, మోసగించు రూ. కన్మాటు.
కనుమాపు-మాయముచేయు, చాటు, కొంచెము మాయుట.
కనుమాపు చేయు - కంటి కగపడకుండఁ జేయు, కొంచెము మాయునట్లు చేయు.
కనుమాయ-కనుకట్టు, పసరుకట్టు, గారడీ-ఇంద్రజాలము.
కనుమాయు-కొంచెముమాయు.
కనుమారి-కనుమపైనుండు సమతల ప్రదేశము, కొండచఱియ-సానవు.
కనుము-సంక్రాంతి పండుగకు మఱుసటి దినము, ఱెల్లు, కన్నము, రవికెగుడ్డ
కనుమారఁబడు - కొండపైనుండిపడు.
కనుమూయు-కికురించు, నిద్రించు, చచ్చు
కనుమూసిగంత - జంతువుల కంటికిఁ గట్టెడు తోలుబిళ్ళ, దాఁగిలిమూఁతలు,
కనుమొగుచు-కనుమూయు, మోసగించు.
కనుమొ(ర)ఱఁగు-దాఁగియుండు, మోసగించు, కనుకప్పు-రూ. కన్మొఱఁగు.
కనుమోడుచు-(డ్చు) = కన్నుమూయు, నిద్రించు, కన్నుమోడ్చు. కన్మోడ్చు
కనుమోసము-చూపుతప్పు, చూచుచుండఁగనే జరిగిన మోసము
కనుఱెప్ప-కంటిఱెప్ప-కనుపొట్ట
కనువిందు-కన్నుల పండువు,
కనువిచ్చు-కన్నుతెఱచి చూచు.
కనువినికి, కనువినుకలి } కన్నువీనుగాఁగలది-పాము-కంటివిన్కరి-చక్షుశ్శ్రవము.
కనువినుకలినెలవు - పాములకు నెలవయినది-పాముపుట్ట. పాతాళము, నాగలోకము
కనువినుకలినెలవుపుట్టు-పుట్టయందుబుట్టినవాఁడు - వాల్మీకి - బొఱియ చూలి-
కనువిప్పు-మెలఁకువగా నుండుట.
కనువిప్పు కలుగు-తెలిసివచ్చు.
కనువెచ్చ-కంటివేఁడిమి, నులివెచ్చ-తనువెచ్చ-కదుష్ణము.
కనువెలుఁగు-కంటికి వెలుఁగు వంటి(ది) వాఁడు, దారి చూపువాఁడు.

కనువేఁదుఱు-చూచినంతనే కలిగెడు ప్రేమ -వెఱ్ఱివలపు, కంటిపిచ్చి. కనుబేటము.
కనువేగు-తెలతెలవాఱు, కన్వేగు
కను(వేయు)వైచు-ఆశించు. కోరు. చూచు
కనుసన్న-కంటిసంజ్ఞ, కనుగీటు. [కొను
కనుసన్నమెలఁగు-ఆజ్ఞకు లోఁబడి నడచు
కనుసైఁగ = కనుసన్న, కనుగిట్టు.
కనుసోగ-కంటివైశాల్యము, కంటిపొడవు.
కనోజా-కన్యాకుబ్జదేశపు భాష
కన్కసరు-కోపపుచూపు. అసూయ.
కన్గంట-కంటి కెదురుగా.
కన్గడ-కడకంటిచూపు-కనుగడ.
కన్గలుగు-మెలకువగా నుండు. అప్రమత్తుఁడగు-రూ కనుగలుగు
కన్గవ-కన్నులజంట-కనుఁగవ, కందోయి.
కన్దెలు-కంటికి తెలుపైనటిది-కంటిరెప్ప.
కన్దెఱచు-కనువిప్పు. కన్నుతెఱచు
కన్దోయి-కన్నులజంట, కనుదోయి
కన్న-కంఠెన్, చూచిన
కన్నకొడుకు-ఔరసపుత్త్రుఁడు.
కన్నగాఁడు-కన్నపుదొంగ, గడిదొంగ.
కన్నఁడు-కృష్ణః = కృష్ణుఁడు, కన్నవాఁడు
కన్నడ-అనాదరము, ఉపేక్ష, ఈసడింపు, కన్నడవ, ఒక స్త్రీరాగము.
కన్నడఁడు-కన్నగాఁడు, కన్నపుదొంగ.
కన్నడిగించు-ఉపేక్షించు. త్రోసిపుచ్చు
కన్నడగౌళ-ఒకానొక రాగము [బాస.
కన్నడము-కర్ణాటః = కర్ణాటదేశము, కన్నడ
కన్నడవు-ఉపేక్ష, అశ్రద్ధ. తిరస్కారము-కనడ్సు, కన్నడవు.కన్నడువు, కన్నడుగు.

కన్నడసేయు-ఉపేక్షించు, త్రోసిపుచ్చు.
కన్నడి-కర్ణాటదేశపువాఁడు, తిరస్కరించువాఁడు, విల్వుటద్దము.
కన్నడించు-ఉపేక్షించు, కర్ణాట భాషలోనికి తర్జుమాచేయు.
కన్నడీఁడు - తిరస్కరించువాఁడు. కర్ణాటదేశీయుఁడు-కన్నడి, కన్నపుదొంగ.
కన్నడుగు-చూ కన్నడవు [తల్లి.కన్నెపి.
కన్నది - చూచినది, ప్రసవించినది, కన్న
కన్నదేగాతి-చూచినదే తిండి.
కన్నన = క్రన్నన, శీఘ్రముగా
కన్ననాకొడుకు-దొంగ, ముచ్చు.
కన్నపుఁగత్తి-కన్నముచేయు కత్తి
కన్నపుదొంగ-కన్నగాఁడు తెక్కలికాఁడు
కన్నపెట్టు - కన్నముపెట్టు, కన్నవెట్టు. కన్నమువేసి దొంగిలించు.
కన్నము-ఖననమ్ = దొంగలుచేయు రంధ్రము-బొక్క, బొరికె, బొరియ.
కన్నముపెట్టు-కన్నముచేసిలోనఁజొరఁబడు దొంగిలించు, కన్నపె(వె)ట్టు
కన్నమువేయు-దొంగతనము వేయు.
కన్నయ్య-కృష్ణః = కిచ్చయ్య.కన్నతండ్రి.
కన్నర-లు = దుఃఖము, వెత.
కన్నరి-జి = దుఃఖితుఁడు
కన్నళవు = కన్నడవు [విటుఁడు.
కన్నవాఁడు = కన్నతండ్రి, చూచినవాఁడు.
కన్నవిటి-గ్రుడ్డివాఁడు-చీకు
కన్నవెట్టు = కన్న(ము)పెట్టు.
కన్నళువు = కన్నడవు.
కన్నా-ఎక్కువ, మిక్కిలి.

కన్నాఁగు-కన్నుమూఁతపడు, మోసగించు.
కన్నాఁడు-చూచినవాఁడు, కన్నయ్య.
కన్నాకగు - సేనాపతియగు, శ్రేష్ఠమగు, ఇంపగు
కన్నాకు-మోడలో కంటికింపైన ముందటి తమలపాకు, కోటాకు, ముందటాకు, శ్రేష్ఠుఁడు, కాపాడువాఁడు.
కన్నాత-32 తెగలలో ఒకానొక జెట్టి పెనకువ, ఒకానొక రతిబంధము
కన్నారఁజూచు-తృప్తిగాఁ జూచు.
కన్నాస-కంటికి ఆశగొల్పునది. కన్నిచ్చ.
కన్నానయగు-కంటివాపిరి యగు.
కన్నింగలము-కంటినిప్పు, అసూయ.
కన్నికలు-చెఱువు కట్టపై నిర్మించిన ఏడు మట్టిగుజ్జములు-సప్తకన్యలు. వీనికి పొం● గళ్లు పెట్టగనే వర్షమువచ్చి చెఱువునిండునని పూర్వుల విశ్వాసము.
కన్నిచ్చ-కన్నాస, కనుపండువు.
కన్నిడియుంట-జాగ్రత్తగాఁ జూచుట.
కన్నిడు-కన్నువేయు. కోరు, వలచు
కన్నియ-కన్యా = పెండ్లికాని పడుచు. కూఁతురు, ఆఁడుబి, కర్ణీ = పలుపుత్రాడు, చిన్నది, లేఁతది, మొదటిది, కన్నె.
కన్నియలేడి-కారండవ = కన్నెలేడి.
కన్నిరి(రీ)కము-కన్నె(ర)రికము - రజస్వలానంతరము వెలయాలికి విటునితోడి ప్రథమ సంపర్కము.
కన్నీరు-కన్నునీరు-అశ్రువు.
కన్ను-(కనునది) నేత్రము, చూపు, జాడ, తన్నము, నెమలిపురికన్ను, బండిచక్రము, గనుపు, వంతెనదారి, చిల్లు, మద్దెలమీఁది నీలమండలము, మోసము.
కన్నుంచు-కనిపెట్టు, మనసుంచు
కన్నుఁగవ-కన్నులజంట-కనుగ(గ్గ)వ
కన్నుఁబ్రాము-మోసగించు. కనుపులును.
కన్నుకట్టు - దాఁగుడు మూఁత, గారడి మోసము-కనుకట్టు [పోవు.
కన్నుకుట్టు - అసూయపడు, చూపోపలేక
కన్నుకురుకు-నిద్రకై కనుమూయు.
కన్నుకొట్టు = కన్నుగీటు.కనుసైగచేయు.
కన్నుగప్పు-మోసగించు-కన్నుమూయు.
కన్నుగానకపోవు } -పొగరెక్కు. క్రిందు
కన్నుగానకుండు } మీఁదు గానకుండు.
కన్నుగీటు-కనుసైఁగచేయు కన్నుకొట్టు.
కన్నుచెడు-సొగసుచూచి వలచు.
కన్నుతిరుగు-పైత్యభ్రమ కలుగు. [కొను
కన్నుదెఱచు - తెలివినొందు తప్పు తెలిసి
కన్నుదూఱు-నచ్చు, అందమని తోఁచు.
కన్నుదోయి-కన్నులజంట, కందోయి.
కన్నునీరు-కంటినీరు. కన్నీరు. అశ్రువు.
కన్నునీలాలు-నీలమణులు.
కన్నుపడు-కన్నిడు, కన్నువేయు. కోరు.
కన్నుపొడుచు-మోసగించు. పీడించు
కన్నుబొమ(మ్మ) = కంటిపై బొమ్మవలెనుండు వెంట్రుకల చాలు-కనుబొమ.
కన్నుమప్పు-కన్నుగప్పు, మోసగించు.
కన్నుమిక్కిలివేలుపు-ఒకకన్ను మిక్కిలి గాఁగల వేలుపు-శివుఁడు-ముక్కంటి.
కన్నుమిన్ను గానకుండు-పొగరెక్కు.
కన్నుమునగ-సమృద్ధిగ.

కన్నుమూయు - నిదురించు, మోసగించు, చనిపోవు. రూ కన్మూయు,కనుమూయు.

కన్నుమూసిగంత-దాఁగుడుమూఁత, కన్ను లు కప్పుటకై కట్టెడి తోలుబిళ్ళ.

కన్నుమొగుచు-నిద్రించు, ముకుళించు.

కన్నుమొఱఁగు-మోసగించు, కనుగప్పు.

కన్నుమోడ్చు-నిద్రించు, కన్మొగుచు.

కన్నుమోడ్పు-నిద్ర-కనుమో(న్మో)డ్పు.

కన్నులఁగట్టినట్లు-ప్రత్యక్షముగా.

కన్నులఁగట్టు-మోసగించు, కన్బ్రిమ్ము

కన్నులఁగప్పుకొను - ఆదరించు, కన్నుల కద్దుకొను, దయచూపు.

కన్నులఁబడు-కంటఁబడు, కానవచ్చు.

కన్నులకచ్చి-కనుకట్టు, దాగుడుమూఁత.

కన్నుల కద్దుకొను-పూజించు, గౌరవించు.

కన్నులకఱవు-చూచునదృష్టములేకపోవుట

కన్నులక(లికి)లికి = అందమైన కన్నులు గల యాఁడుది. [వడు

కన్నులనిప్పులురాలు-కోపమున కన్నులెఱ్ఱ

కన్నులపండువు - చూడవేడుక-నేత్రోత్సవము. [పిట్ట, నెమలి

కన్నులపక్కి-కన్నులతోఁగూడిన పురికల

కన్నులప్పగించు-నిస్సహాయుఁడగు

కన్నులమండ(ప్రాను)-చెఱకు + -తియ్య ప్రాను.

కన్నులప్రాన్విలు (కా-డు)ఁడు } చెఱకు
కన్నులవింటి (జోదు) వాఁడు } విల్లుగల వాఁడు - మన్మథుఁడు [పాము.

కన్నులవినుక(న్కి)లి-కన్నులచేవినునది-

కన్నులవిలుకా(ల్కా)ఁడు } - కన్నులుగల
కన్నులవిలుతు(ల్తు)ఁడు } చెఱకువిల్లు కల వాఁడు-మన్మథుఁడు.

కన్నులార్పు-కన్నెఱ్ఱఁగచేయు, తెప్పవేయు.

కన్నులు చల్లనగు-తృప్తిపడు, హర్షించు.

కన్నులు తలకెక్కు - గర్వమున కంటితో క్రిందు చూడకుండు. [వచ్చు.

న్నులు తిరుగు-పొగరెక్కు, వికారము

కన్నులువాచు-కనుపొట్ట లుబ్బునట్లు రాక కెదురుచూచు.

కన్నువడు-ఆశించు, కోరు, నిద్రపట్టు.

కన్నువినక(న్కి)లి-కన్నులచే వినునది - పాము. [ఆసపడు, కోరు.

కన్ను(వేయు)వైచు-కన్నిడు. చూపాన్చు.

కన్నువొందు-కన్నుమూయు, నిద్రించు.

కన్నె-చూ. కన్నియ.

కన్నెక-కన్యకా = కన్నె, ఆఁడుది.

కన్నెకయ్యము - పోరుమొదలు, కన్నెల కయ్యము.

కన్నెకలుపు-తొలి(రతి)కలయిక.

కన్నెకూరిమి-ర్మి = తొలివలపు.

కన్నెకొమర-రి } ఒకానొక మందుమొక్క.
కన్నెకోమలి }

కన్నెగోరుకోఁత-కన్నెకు ఈడు వచ్చెనను సూచనగా గోళ్లు తీయునట్టి కొన్ని కుల ములవారి సంస్కారము.

కన్నెచెఱ వదల్చు-పెండ్లిచేయు.

కన్నెతనము-కన్నెఱికము.

కన్నెది-కన్నె(పిల్ల), కన్నియ.

కన్నెదుగు-జాడతీయు.

కన్నెపిట్ట-కారండవము, కన్నెలేడి [యి.
కన్నెబావి-నీరులేనిబావి. చిన్నబావి, పిల్లనూ
కన్నెము-కోడిగుండెకాయ
కన్నెరకము
కన్నెఱిక(ర్కా)ము } వెలయాలి తొలిరతి,
కన్నెఱుఁగు-చూచు, గ్రహించు.
కన్నె(అ)ఱ్ఱ - కన్ను ఎఱ్ఱనగునట్టిది-కినుక, చూచువారికి కంటకగింపుగా నుండుట
కన్నెఱ్ఱయగు-అసూయపడు, చూపోపలేక పోవు.
కన్నెఱ్ఱఁజేయు-కోపవికారము చూపు.
కన్నెలే(డి)డు-కన్నియలేడి. కల్నెటుపక్షి, కారండవము-మహాపక్షము
కన్నెసరులు-ఒక దినుసువడ్లు
కన్నేయు-కన్నువేయు, కోరు, ఆశించు.
కన్నో(జ-జా-జి) = కన్యాకుబ్జదేశభాష
కన్నోట-టు - జంకు, కొంకు, దిగులు
కన్నోదు-చూడవెఱచు. వలచిచూచు
కన్పట్టు-కనుపట్టు. కనఁబడు
కన్పాప-కంటిపా(పా)ప.కనుపాప. [ము.
కన్పు-చెఱకు మున్నగువాని గ్రంధి-పర్వ
కన్పుగొట్టు-కనుపుగొట్టు.
కన్పులగుండ్లు-కనుపుల గుండ్లు.
కన్పులవిలుకా(ల్కా)ఁడు
కన్పులవిలుతు(ల్తు)ఁదు } మన్మధుఁడు.
కన్పులి-జంతువుల కంటిమీఁది పుట్టుమచ్చ.
కన్పెంటి-జీలుగుపిట్ట-శకునపక్షి.
కన్పెట్టు - కాచు, కనుగొను, ఆలోచించు, తెలిసికొను. రూ కనుపెట్టు.
కన్పొట్ట-కనుతెప్ప. కనుపొట్ట.

కన్బ్రాము-మోసగించు, కికురించు.
కన్బొమ్మ = కన్నుబొమ్మ.
కన్మరి-ఇనుప పనివాఁడు-కమ్మరి.
కన్మాయు-కన్నుమూయు.
కన్మాసిగంత-కన్నుమూసిగంత.
కన్మొగుచు = కన్నుమొగుచు.
కన్మొఱఁగు = కన్నుమొఱఁగు
కన్మోడ్చు = కన్నుమోడ్చు
కన్మోడ్పు = కన్నుమోడ్పు
కన్య-కన్యా = పెండ్లికాని పడుచు-కన్నె, లేఁతది, చిన్నది. మొదటిది.
కన్రెప్ప-కను(కంటి)తెప్ప, కంటితెర.
కన్వెలుఁగు-కంటికి వెలుఁగు వంటివాఁడు-మార్గదర్శి. రూ. కనువెలుగు
కన్వేగు-తెలతెలవాఱు-కనువేగు.
కన్సోగ-కంటిపొడవు, సోగకన్ను.
కపచెట్టు-ఒక దినుసు చెట్టు.
కపా(డి)డి-గొడ్లపై వేయుబరువు, [వాఁడు
కపా(డి)డివాఁడు-కపాది అమ్మి జీవించు
కపాలు-ఒకానొక జెట్టి పెనకువ-కన్నాత
కపితాను-ఆం. కెప్టెను = నావి(య)కుఁడు.
కపిలబావి-కపిలెనూయి,మోటగల నూయి
కపి(లి)లె-నీరుతోడుమోట. రూ. కపిల, తూకపుఱాయి.
కపురపుటనఁటి - ఏడాకులనఁటి +
కపురము-కర్పూరః = కప్పు(ప్పూ) రము.
కపురసిల-కప్పురమువంటి శిల
కపురు-సొగసు, సొబగు, సోబ..
కపోదా-గొప్ప(పెద్ద)విల్లు, శిథిలమగువిల్లు.

కప్ప-నీటి(మట్టి)చేఁ గప్పఁబడియుండునది -భేకము. తాళపుకప్ప [పొరల కుఱుపు.
కప్ప(కుఱుపు)గుల్ల-అఱకాలియందు లేచిన
కప్పగంతులు-కప్పగంతులు వేయునట్లెగు రుచు కాలెడు ఒక విధమైన బాణసంచు
కప్పచిప్ప-కప్పయొక్క చిప్ప, ఆలిచిప్ప
కప్పటము-కప్పు(డు), మూఁత.
కప్పడము-కర్పటః = సన్యాసులకాటె, చినిఁ గినబట్ట, అంపె, చింపి, వాణి, వల్లె.
కప్పడికంబళి-గొంగడి. కంబడి
కప్పడీఁడు-కప్పడము తాల్చువాఁడు-దాసరి
కప్పతాళము-కప్పయొప్పుగల తాళము-ముద్ద బీగము-తాళపుకప్ప.
కప్పతిలఁబడు-వెలికిలఁబడు.
కప్పతీఁగ-తీఁగముషిణి + -లతా విషముష్టి
కప్పతేలు-మంత్రగబ్బ-లావుపాటితేలు.
కప్పదాట్లు-అచ్చటచ్చట గెంతుచు ప్రక్క లకు దూకెడు కప్పవలె ముందుకుపోవుట
కప్పనాగు(వు)రు-చిఱుకప్పకాటుచేగొడ్లకుఁ గల్గు పారుడుజబ్బు. [జబ్బు
కప్పనాగులు - మరణకారణమగు గొంతు
కప్పపొక్కు = కప్పకుఱుపు
కప్పము-పన్ను, శిస్తు కానుక
కప్పయెలుఁగుపాము-నోటనున్నకప్పయఱు చుటచే భ్రమ కలుగఁజేయు పాము-కప్ప గొంతుతో అఱచునట్టి పాము.
కప్పరచీఁకటి-వేఁగుచీఁకటి.
కప్పరపడు-తడఁబడు, తొట్రుపడు.
కప్పరపఱచు-కలవరపెట్టు
కప్పరపాటు-కలఁత, తడఁబాటు.
కప్పరము-కంప్రమ్ = తొట్రుపాటు, చిత్ర వర్ణము.
కప్పలి-కర్పరః = నావ.
కప్పా-చొక్కా, రవికె.
కప్పాడు-నలుపెక్కు, నలుపు
కప్పాసు-కార్పాసః = ప్రత్తి, దూది.
కప్పి(ప్పీ)-బరువులెత్తు యంత్రము,గిలక
కప్పికోల-ఒకజాతి బాణము
కప్పిడు-దాఁచు, కప్పిపుచ్చు.
కప్పిపుచ్చు-దాఁచియుంచు.
కప్పిరి-నలుపు, మసక చీఁకటి.
కప్పు - దాఁచు, మూయు, క్రమ్ము, కట్టు, మట్టుకొను, నలుపు, చీఁకటి, ఇంటికప్పు, మూఁత, మఱుఁగు, పండ్లకు పూయు మందుపొడి,కప్పునది,నల్లనది.
కప్పుఁగుత్తుకపుల్గు-నెమలి, నీలకంఠము.
కప్పుఁగుత్తుకవాఁడు-నల్లనిమెడ కలవాఁడు-శివుఁడు-నీలకంఠుఁడు.
కప్పుఁదెరువరి, కప్పుఁదెరువుజా(డ)ఱ, కప్పుఁదెరువు దారి, కప్పుఁద్రోవ(రి)దొర } పొగరూపుననల్లని దారి కలవాఁడు - అగ్ని - కృష్ణ వర్త్మ.
కప్పుకొను-దాఁచుకొను, మూఁతపెట్టు.
కప్పుటిల్లాలు-నల్లనైదువ, కాళి
కప్పుతెరవుదారి-అగ్ని-కృష్ణవర్త్మ.
కప్పుటేటిగొంగ-యమునానదిని అదుపులో బెట్టినవాఁడు-బలరాముఁడు.
కప్పుటేఱు-కృష్ణానది, యమునానది.
కప్పుటైదువ-కాళి, గౌరి, నల్లనైదువ.
కప్పుటైదువపెం(నిమి)న్మిటి-శివుఁడు.

కప్పుడు-మూఁత, కప్పు, కప్పటము.
కప్పుతెలువ-గౌరి, కప్పుమైదువ
కప్పుతెలువమేటికొడుకు-కొమరుసామి.
కప్పుదెంచు-క్రమ్ము, ఆవరించు
కప్పుదేవర-కృష్ణుఁడు, విష్ణువు-రాముఁడు, కఱివేల్పు-నల్లనయ్య
కప్పుదేవరయన్న-బలరాముఁడు
కప్పుపడు-కప్పఁబడు.
కప్పుబల్ల-ద్వారముమీఁది గొడుగుబల్ల
కప్పుమల-కాటుకకొండ, అంజనాద్రి.
కప్పుముత్తైదువ - నల్లనిరూపుగల సుమంగలి-కాళి, కప్పుమైదువ.
కప్పుమెడవలంతి-నల్లని కుత్తుకగలవాఁడు-శివుఁడు-నీలకంఠుఁడు.
కప్పుమేని(గాము)దంట-నల్లని మేనుగల గ్రహము-శని, శనైశ్చరుఁడు
కప్పురగందము-కప్పురము కలిపిన చందనము, కప్పురపువాసన [కల యాఁడుది.
కప్పురగంది-కప్పురపు వాసనకొట్టు మేను
కప్పురపుటనఁటి-క్రపుటనఁటి +
కప్పురపుబెండ-గంధమూల, లతాకస్తూరిక-మెష్కిదానా.
కప్పురపువంగ-కూటవార్తాకి +
కప్పురబోగులు-ఒక దినుసువడ్లు.
కప్పురమద్ది-ఒక దినుసుమద్ది + [రము.
కప్పురము-కర్పూరః = కపురము, కప్పూ
కప్పురవిడియ(దె)ము / కప్పురవీడియ(దె)ము } పచ్చ కప్పురముతో కూడిన తాంబూలము
కప్పురా-ఱా / కప్పురా(ఱా)యి } -నల్లనిమణి - పుల్లంటుఱాయి-పుల్లాల్బుఱాయి.

కప్పువడు-మూయఁబడు, మఱుగువడు.
కప్పువేల్పు - నల్లని దేవుఁడు - కృష్ణుఁడు. విష్ణువు, రాముఁడు-నల్లనయ్య
కప్పూరము-కప్పురము. రూ. క్రపము.
కప్పూరాలు-మేకవట్టలు.
కప్పెకుక్క-నలుపెక్కు. నల్లనగు.
కప్పెట-ఒకజాతిపిట్ట
కప్పెర-కర్పరః = తలపుఱ్ఱె. జారీచెంబు. బిచ్చపుగిండి, మట్టిపిడత, కుంపటి, జాలపాలజుట్టు
క్రప(పుట)(ప)నఁటి-కర్పూరపుటనఁటి +
క్రపము-కర్పూరః = కపు(ప్పు)రము.
క్రపములక-కప్పురపువంగ +
కబాటపుపెద్దు-బరువుమోయు ఎద్దు.
కబాడము-గొడ్లపై వేయు గడ్డిమోపులజత.
కబాడి-కపాడి, కపాడి.
కబాయి - యీ = చొక్కా(య), అంగీ, కమీజు, కుడతా రూ. కబ్బాయి(యీ)
కబాళము-చూ కబాడము.
కబురు - హిం. ఖబర్ = వార్త, మాట, బడాయి, చరిత్ర, సంగతి.
కబురుపెట్టు-వార్త పంపు.
కబేలా-దస్తావేజు, ఇంటిపత్రము.
కబోది-గ్రుడ్డివాఁడు, చీకు,
కబ్బపుఁగూర్పరి / కబ్బపుఁజేఁతరి } -కావ్యకర్త కైసరుఁడు.
కబ్బము-కావ్యమ్ = పొత్తము, కృతి.
కబ్బముప్రోయాలు-కావ్యమునకుఅధిదేవత యగు శ్రీమూర్తి, సరస్వతి.
కబ్బా-మ్రాన్పాటు, అచ్చెరువు.

కబ్బాయి(యీ) = చూ కబాయి(యీ)
కబ్బి-కికురింత, మోసము రూ. గబ్బి.
కబ్బిలి-కల్లుమ్మువాఁడు, గమళ్ళవాఁడు.
కబ్బెల్లి(గాడు)-దయ్యము, బూచి
కమండలము-సన్న్యాసుల జలపాత్ర
కపటము-అగసాలెవాని కుంపటి,
కమటీఁడు-అగసాలె, సౌన్నారి.
కమతకా(గా)ఁడు-రైతు, సేద్యకాఁడు
కమతము-కర్మరః – సాగుబడి, సేద్యము, కృషి, సమష్టి వ్యవసాయము.
కమతీ(తు)ఁడు-సేద్యగాఁడు, కాఁపు
కమరసాల-ఒడ్డాణము, మొలత్రాడు.
కమరి-నడుమునకుఁ దాల్చఁబడునది-ఒడ్డాణము. [జేయు
కమరించు-ఉడికించు, ఎండించు, కందఁ
కమరు - ఎండు, ఉడుకు కందు, కాలు ఒడులు, కవచము, మొలనూలు, ఒడ్డాణము, కాలుపు, కాటువాసన
కమరుచు-ర్చు = కమరించు.
కమరులువోవు-ఎండు, ఉడుకు, కాలు.
కమలాపండు-కురుంబ +, ఒక దినుసు నారింజ +.
కమలాలు-తమ్మెట్లు, ఒంటిరాయి దుద్దులు.
కమలించు-కందించు, కాల్చు.
కమలు = చూ. కమరు.
కమలుచు-ల్చు = చూ. కమరించు.
కమసాలవాఁడు } -బంగరు పనివాఁడు-కంసాలి-అగసాలె
కమసా(లి)లె
కమాటీ-సేద్యపుకూలి,
కమాను-విల్లు, పడవతెడ్డు, పయనము.

కమా(మి)మీ(యీ)షు - వ్యవహారములు-రూ. కమాయిషు.
కమార-కర్మారః = కమ్మరవాఁడు.
కమాలు-ఎగతాళి, వేళాకోళము, గేలి.
కమి-తృప్తి, మ్రింగుట, పుకిపిలి.
కమికిలి-పుడిసిలి, పట్టిలి
కమికెడు-పట్టెడు పుడిసెడు, కసికెడు.
కమిచీ-చబుకు, కొరడా, కమ్చీ
కమిజీమంచము- పేము అల్లిన మంచము. రూ. కంజీమంచము. [రించు.
కమియాలు-జోలి నిండునట్లు పెట్టు, అవ
కమియు-మాగు, పైఁబడు, నిండు, దట్టమగు, క్రమ్ము, తిను, త్రాగు, కవియు, కొలుకు.
కమీజు-చొక్కా, కుడితిని, కూపము.
కముఁజు = కపింజలః = కౌఁజుపిట్ట
కముచు-పట్టుకొను కొలుకు, త్రాగు, వొక్కు తన్ను, త్రెంపు, చేర్చు, మ్రింగు, లాగు, పెల్లగించు. [వాసన.
కమురు = చూ, గబ్బుకంపు, గుడ్డ కాలిన
కమురుచు-ర్చు = మ్రింగు, లాగుకొను.
కమెరాకు-నల్లతములపాకు-కమ్మెరాకు.
కమ్మాటి-పల్లెటూరివాఁడు-కామాటి
కమ్మ-మట్ట, కామ, కాడ, పుట, లేఖ, తాటి తేకు, వాసన, చెవిసగ, ఒక కులము, తియ్యనైనది, ఇష్టమైనది
కమ్మకట్టు-ఓడినరాజు గెల్చినవానికి సంధి షరతుల ననుసరించి చేయు సాయము, కూలి తీసికొని యుద్ధము చేయుట, వ్రాత మూలకముగా సంచేయుట కొప్పుకొనుట
కమ్మకత్తి-పువ్వుబాకు, పూపుటమ్ము

కమ్మకప్పురము-హారతి కర్పూరము.

కమ్మకసి(వె)ంద - వాసనకొట్టునట్టి తీఁట కసివింద-కాసమర్దము +

కమ్మకోమటి-కమ్మనాటి కోమటి

కమ్మగట్టు-వెటకారముచేయు, గేలిచేయు, వెక్కిరించు, ఎకసెక్కెముచేయు.

కమ్మగాడుపు - డ్పు = పరిమళించు గాలి. పిల్లగాలి మలయమారుతము.

కమ్మచ్చు-లోహపుతీఁగె(కమ్మె)లను దీయుటకు వీలుగా పెక్కు రంధ్రము లేర్పఱచిన అచ్చు రూ. కమ్మెచ్చు, కంబెచ్చు.

కమ్మెచ్చునఁదీయు-బలాత్కారముగా లొంగఁదీయు, లోహాదులను పోగరులో తీఁగగా సాగఁదీయు.

కమ్మటము-చూ రూ కమటము

కమ్మటాకు-ఒక జాతి నగ

కమ్మటీఁడు-కమటీఁడు, కంసాలి

కమ్మడి-కంబలమ్-కంబడి, గొంగడి

కమ్మతకా(గా)ఁడు-పొలము దున్నువాఁడు-హాలికుఁడు-కమతగాఁడు.

కమ్మతనము - కమ్మన. తియ్యన. మంచి వాసన, కమ్మ.

కమ్మతము-సాగుబడి, సేద్యము. కమతము.

కమ్మతీఁడు చూ కమటీఁడు.

కమ్మది-కమ్మజాతి స్త్రీ-కమ్మత

కమ్మన-కమ్మతనము మంచి వాసనకల.

కమ్మని-ఉప్పుకారముఎక్కువకాని, తియ్యని.

కమ్మనిమ్మ-నిమ్మపండు రంగుగల కిత్తలి-తియ్యనిమ్మ-శర్కరాంకము.

కమ్మనీరు-పన్నీరు, తియ్యనీరు, తేనె,

కమ్మనూనియ-నె = అత్తరు, వాసననూనె.

కమ్మపంజు - మణులు పొదిగిన కమ్మ.

కమ్మపోఁజు-రత్నతాటంకము.

కమ్మపిల్లి-కమ్మని వాసనకొట్టు పిల్లి పునుగు (కస్తూరి) పిల్లి, బూతపిల్లి.

కమ్మపూఁత-మైపూఁత, అంగరాగము

కమ్మ(పూవు)పోఁజు - కమ్మపంజు

కమ్మర - కర్మారః = ఇనుపపని చేసి బ్రతికెడు జాతి-కరుమల.

కమ్మరత-ది - కమ్మరజాతి స్త్రీ.

కమ్మరము-కమ్మరివాని వృత్తి.

కమ్మరవాఁడు, కమ్మరి | కర్మారః = ఇనుపపనివాఁడు రూ కనుమరి, కరుమరి.

కమ్మరించు-కమరుచు, కప్పు.

కమ్మరీఁడు-కమ్మరి, కమ్మసారి

కమ్మరు-చూ కమరు

కమ్మరుఁడు-కమ్మనాటివాఁడు.

కమ్మరుబొందు-రెండు గాఁడికమ్ముల నడుమనున్న బిగిబద్ద

కమ్మరేఁ(గు)ను - కర్మరంగః = తియ్యని పండ్లుగల రేఁగు-నక్కెఱు

కమ్మలకత్తి-చూ కత్తిదోఁటి.

కమ్మలు-తమ్మంట్లు. అంటుజోళ్లు.

కమ్మవడ-ఒక దినుసు తినుబండము.

కమ్మవలచు-మంచివ సనకొట్టు

కమ్మవారు-ఒక తెగ శూద్రులు.

కమ్మవిలుకా(ల్కా)ఁడు, కమ్మవిలుతు(లు)ఁడు | తియ్యని విల్లుకలవాఁడు-మన్మథుఁడు-తియ్యవిల్కా(లు)ఁడు

కమ్మవిలుకానిమామ-చంద్రుఁడు.

కమ్మవిల్పానుమేటి-మన్మథుఁడు.

కమ్మాను-తియ్యన. మధురిమ-కమ్మన.
కమ్మానుకొను-తియ్యనగు
కమ్మాసారి-కమ్మరి. లోహకారుఁడు.
కమ్మి-కంభి = బట్టబండి లోనగువాని కడ్డీ.
పట్టా. పేముబొద్దు. తక్కువ.
కమ్మించు-కమ్మచ్చునఁబెట్టి తీఁగను సాగఁ
దీయు. ఉపికొల్పు. కమ్మినూకు.
కమ్మిచీర-సన్నంచుచీర.
కమ్మితీయు-సన్నగిలు. సాఁటిపోవు.
కమ్మినూకు-తీఁగఁదీయు-కమ్మించు.
కమ్మినేటి-దొంగ. ఒక తిట్టు. కమ్మాటి
కమ్మిబండి - ఇనుపకమ్మి వేసిన మ్రాని
చక్రాలబండి. రైలుబండి-పొగబండి.
కమ్మియిచ్చు-కప్పమిచ్చు. కమ్మెచ్చు. కంబెచ్చు
కమ్మిరాకు-కారముగల నల్లతములపాకు.
కమ్మిరించు-మూయు. దాఁచు.
కమ్మీ-మఱుఁగు. మాటు.
కమ్మీచేయు-కప్పు. మఱుఁగుపఱచు
కమ్మీవడు-దాఁచఁబడు. మూఁతవడు.
కమ్మీపఱచు-దాఁచు. మూయు. కప్పు.
కమ్ము - కప్పు. ఆవరించు. చుట్టుకొను.
ఆగుము. కప్పురము. బండిపట్టా
కమ్ముకొను-చుట్టుకొను. రూ. క్రమ్ముకొను.
కమ్ము(డు)దల-మఱుఁగుపాటు. దాఁగుడు.
కమ్మునీళ్లు-చల్వబట్టలపైఁ జల్లెడు నీలిమందు
నీళ్లు. చౌడుసున్నము కల్పిన నీళ్లు.
కమ్ములు(పిండు)వార్చు - చాకలి బట్టలను
తెలుపుచేయు.
కమ్మెచ్చు-కంబెచ్చు. కమ్మచ్చు. లోయ.
కమ్మెదీయు-చెప్పకయే వెళ్లిపోవు.

కమ్మె(మ్మే)రాకు-కమ్మిరాకు.
కమ్మెరి(ట్టీ)-పదవీవ్యామోహము.
కమ్మెలు-ప్రథమశాఖ నియోగులు.
కయాన-కల్యాణం = మంచిపని.
కయాలు-అస్థిరచిత్తము
కయాహము-గేదెదూడ [కవి: కై.
కయి-చేయి. తొండము కొలుకు; కవిః =
కయిక-కైకేయీ = కైక. కేకయపుత్రి.
కయికట్టు-చేతికట్టు. సందర్భము. కైకట్టు.
కయికలవాఁడు-చేనేతవృత్తి కలవాఁడు.
సాలెవాఁడు చేయి కలవాఁడు
కయికానుక-కట్నము. లంచము. కైకానుక.
కయికాసము-రాపిఁడి. ఒకపిడి వంత.
కయికిలి-దినబత్తెము కైకూలి.
కయికిలిపోవు-కూలిపోవు.
కయికూడు-కల్గు. పుట్టు. కైకూడు
కయికూలి-రోజువారి బత్తెము-కైకూలి
కయికొను-రూ. రూ కైకొను. గ్రహించు.
లక్ష్యపెట్టు. [డించు
కయికొలుపు-కైకొలుపు ఒప్పించు. పొం
కయికోల-కైకోల. చేతికఱ్ఱ. సాలెజాతి
కయికోలవాఁడు-సాలెవాఁడు. సాలీఁడు
కయికోలు-ఒట్టు. ఒప్పుదల రూ కైకోలు
కయిచిప్ప-అల్చిప్ప-కైచిప్ప
కయిచూఱ-కొల్ల సమృద్ధి. కైచూఱ.
కయిచెఱ-లోఁబడినది-రూ. కైచెఱ
కయిచాపులు-మొక్కులు-కైచాపులు
కయిజీతము-రోజువారి జీతము.
కయిజీతగాఁడు-వెనుకకు తిరుగనని ఒట్టు
పెట్టుకొని పోరెడుబంటు-సంశప్తకుఁడు

కయిజో-వాగెను వెనుక కీడ్చి కట్టుట.
కయిజాచేయు-కళ్లెపు పగ్గమును బిగించు.
కయిజామోర-కైజామోర-కైజా.
కయిజాలు-మొలకత్తి-కైజాలు
కయిజీతము-బత్తెము, రోజువారి కూలి
కయిజు-కైజు, కొంజుపిట్ట-రూ. కయిదు.
కయితట్ట-బంగారుగిన్నె-బంగారము.
కయిత(ము)-కవితా=కైత-ము,కవిత్వము
కయితగాడు-కవిః కయి, కైతగాడు.
కయితచాలు - మడికి నీరుపెట్టి దున్నుట.
రూ కైతచాలు,
కయితప్పు-కైతప్పు, పొరపాటు.
కయితాళము-వాయించెడు కంచుతాళము
కయిదండ-చేపట్టు-సాయము, కైదండ
కయిది-కైది నేరస్థుడు, ఖైదీ.
కయిదు-కొంజుపిట్ట-కైదు, కయిజు
కయిదు(వ)వు-కైదు(వ)వు, కొంజు,కత్తి
కయిపడు-క్రింపికొఱగు-కైపడు.
కయిపదము-కైపదము, సమస్య.
కయిపాల-జోలె, కకపాల. రూ. కైపాల,
కయిపు-చూ రూ. కైపు.
కయిపుమిగులు } మత్తిలు, చెదరు, వదు
కయిపెక్కు } లగు.
కయిఫీయతు-హి వాబ్కాలము. [కట్టు.
కయిబజారుకట్టు-అంగడియందు సుంకము
కయిబార-చేతిబార, రూ, కైబార
కయిముట్టు-చుట్టుముట్టు, లోబర్చుకొను.
కయిముడి-కైముడి, వాద్యవిశేషము.
కయిమెలపు-హస్తలాఘవము, గారడి.
కయిమేకు-చూ, కైలచీల.

కయిమోడుచు-డ్చు=కైమోడ్చు, మ్రొక్కు
కయిమోడుపు-డ్పు = మ్రొక్కు, గిడిగిళ్లు
కయిరండు = కైరండు, గుజ్జపు పేరు.
కయిరవడి = కైరవడి, కవిరియుండ.
కయిరి = చూ. కయిరండు.
కయిలగడ్డి-గింజలు మిగిలిన వరిగడ్డి.
కయిలచీల-చూ కైలచీల.
కయిలాగు-కైలాగు,చేయూత, కైదండ
కయిలాట = కైలాట, మోసము.
కయిలాటకత్తియ-త్తె - మోసకత్తె.
కయిలాటకము-కీడు, మోసము.
కయిలాటకాడు-మోసకాడు, మాయావి.
కయిలాటము-మ్రొక్కు, కీడు, మోసము.
కయిలాసకి-నాట్యవిశేషము
కయిలు = పండిన ధాన్యపు కొలత కైలు
కయిలుగడ్డి-గింజలు మిగిలిన గడ్డి [చేయు.
కయిలుచేయు-వడ్లరాశిని కొలుచు, సినలు.
కయిలుదారుడు - పంటధాన్యమును కొలి
పించు అధికారి
కయిలుపాటు-పండిన ధాన్యపు పరిమాణము
కయివడి-చేతి(వడి)మలుకు, రీతి, పోలిక.
కయివడిముస్తె-తుంగముస్తె +
కయివడు = కైవడు
కయివళి-చూ. కయివడి
కయివళ్లు-వ్యా. కవిరియుండలు.
కయివసము = అధీనము. రూ కైవసము.
కయివారపుజెయ్యి-కైమోడ్పు.
కయివారము -కైవారము, పొగడ్త, చుట్టు.
గని: ౧౦౨,
కయివారముచేయు-పొగడు, పూజించు.

కయివారి-కైవారి, స్తోత్రపాఠకుఁడు
కయివాలు-కైవాలు, ఒఱగు, పడు, కాఱు.
కయివాలుచు-ల్చు = కైవాల్చు.
కయివీఁగు-కైవీఁగు, అలయు, చేయివాల్చు.
కయివు-పిచ్చి, కైపు. రూ కైవు.
కయివెక్కు-మత్తిలు. రూ. కైపెక్కు.
కయివ్రాలు = ఒఱగు. పక్షులు వ్రాలు, కాఱు
కయివ్రాలుచు - ల్చు = కైవాల్చు. ఒఱగఁ జేయు, కార్చు, తొలఁగజేయు.
కయిసడలు = కైసడలు. వంగు. చేయిజాఱు.
కయిసన్న = కైసన్న. చేతిసైఁగ. పిలుపు
కయిసరుఁడు = కైసరుఁడు, కయి.
కయిసాటిచుక్క = కైసాటిచుక్క. హస్త.
కయిసేఁత-కైసేఁత. అలంకరణము.
కయిసేయు-అలంకరించు. పూజించు.
కయీసరుఁడు-కవీశ్వరః = కయి కవి.
కయ్య - కుల్యా = ఊరి కాలువ, గండి, మంచె. వరిమడి ఉప్పుమడి. రూ. క్రయ్య.
కయ్యపుఁగచ్చ - కలహశీలము కల (వి) వాఁడు-పేచీకోరు-కయ్యాలక్రచ్చ.
కయ్యపుఁదిండి - నారదుఁడు - కయ్యములు పెట్టుటయే తిండిగాఁ గలవాఁడు-పోరో్ల రపుఁదిండి-కలహాశనుఁడు
కయ్యమిచ్చు-పోరాడు కొట్లాడు, పోరు
కయ్యము-కలహః = పోరు, కల(ను)న
కయ్యము పొడుచు-పోట్లాడు, ఎదుర్చు.
కయ్యర-తక్కువజాతి ముత్తెము.
కయ్యాటము-పోరాటము, పోట్లాట.
కయ్యారము - కయ్యలోని గట్లను నఱికి పారతో సరిచేయుట

కయ్యాలక్రచ్చ-పేచీకోరు, జగడగొండి.
కయ్యాలమేకము - కయ్యములు పెట్టెడు జంతువు-నక్క-ఆలమేకము.
కయ్యాలాడు-జగడమాడు, పోరాడు
కర-ఒడ్డు, గట్టు, కంచె, బీడు, అంచు, అల, వంతెన, పదనుచేఁత.
కర-ఖరః = చుఱుకైనది, వాఁడియైనది.
కరండము-అల, తరంగము-కరఁడు.
కరఁగించు-ఒప్పించు, ద్రవింపఁజేయు.
కరఁగు-సీరగు, పల్చనగు, మైమఱచు,
కరఁగుపడు-సన్నగిలు, కారు, కరఁగు.
కరఁచు-కరఁగించు, బాధించు. చెఱచు, లోఁబర్చుకొను బూడిచేయు.
కరఁడు-కరండము-అల, తరంగము.
కరక-హరీతకి + త. కడుక్కాయ.
కరకంచు-కరక్కాయ నీటితో వ్రాసిన అంచు -కఱకంచుబట్ట.
కరకకాయ-కరక్కాయ, హరీతకి +
కరకటి-ఒడ్డు-గట్టు, దరి, తీరము.
కరకణి-ఒక వేఁట పనిముట్టు
కరకర - నమలుట-కొఱుకుట- కోయుట-వ్రాయుట మున్నగువాని మ్రోఁత; మిక్కిలిగా. తీవ్రముగా రూ. కఱకఱ.
కరకరప(లా)డు-మండిపడు, పగగొను, పట్టుపట్టు, అసూయపడు.
కరకరము-మిక్కిలి, అత్యంతము.
కరకరి-పగ, పూనిక, అసూయ, వెత, కినుక.
కరకరించు-కరకరపడు.
కరకిరిపడు = కరకరపడు, మండిపడు.
కరకస-సా = కర్కశమ్ = అసూయ, పగ. కఱకు(తనము)

కరకొమ్మ-ఈర్ష్య అసూయ, మచ్చరము.
కరకొమ్ము-ఊదువాద్యము.
కరక్కాయ-కటుకకాయ, [కత్తువ.
కరగ-అనకట్ట. చెఱువుగట్టు-కట్టవ, కత్తువ,
కరగట్టు-కంటెళ్లకుదారముతోఅంచులుకుట్టు
కరగసము-క్రకచః = అంపము.
కరగోడ-పొడిమట్టితో ఏర్పఱచిన గోడ-కంపగోడ, కోరడి.
కరట(ప)ము-కరండః = బరణి, పగులు చూపిన బరణి-రూ, కరపటము, కరాటము,
కరడ-కరండః = బరణి, బుట్ట
కరడకాఁడు-జేగంట మ్రోగించువాఁడు
కరడము-అల. కరుడు, కడలు
కరడాబత్తులు-సాలెవాండ్రు
కరడి-ఎలుఁగుబంటి-రూ, కరిడి,
కరడాలు-చేవ్రాఁత, దస్తూరీ, ఒజ్జబంతి
కరడికుచ్చులు-అలంకారమునకై ఎద్దుకొమ్ములకుఁ గట్టెడి కుచ్చులు
కరడి(గ)య = కరండికా = పూలసజ్జ.
కరడు-అల, ఒక జాతి పిట్ట, పూలసజ్జ.
కరడుకొట్టు-పేరుకొను, మందకట్టు
కరడె-ఒకతోలు వాద్యము-ఉరుమ [ణులు
కరణకమ్మలు-ఋగ్వేద (నియోగి) బ్రాహ్మ
కరణము - ఊరిలెక్కలు వ్రాయువాఁడు-గణకుఁడు-కరణికుఁడు,
కరణాయము-పొలముపన్ను,
కరణి-రీతి, తెలుఁగు, వలె.
కరణిక-కనీనికా = కంటిపాప.
కరణికము-ఊరి లెక్కలు వ్రాయు వృత్తి.
కరణికుఁడు-వ్రాఁతకాఁడు-గణకుఁడు.
కరణీకము-గణకకర్మ. కరణికము
కరతిత్తి-కరదృతిః - తోలు(చేతి)సంచి.
కరదివియ-వె | కరదీపికా = దివటీ,ఇంగి
కరదివ్వియ-వ్వె | లాయ. కాగడా.
కరను-కరుడు కడలు, అల, తరఁగ
కరధూపము-అంగారధూపము. బూజు
కరనము-కార్యనిర్వహణము.
కరపక్క-పద్మరాగము. వన్నెతగ్గిన కెంపు.
కరపాని-చిడుము = రూ, కర్పాణి.
కరపు(బు)చ్చ = సోమకర్కటి + -కరబూ(ర్బూ)జా, మేలుజాతిదోస
కరబుజము-ఇంద్రాల +
కరబూ(జూ)జా-ఖర్బూజా-కర్బూజా.
కరము-మిక్కిలి, అత్యంతము.
కరమెుప్పు-మిక్కిలి ప్రకాశించు.
కరవ-గొల్ల శరీరముమీఁది తెలుపు నలుపుల మచ్చ.
కరవగు-లోటగు, కాటకము కల్గు.
కరవట్నాలు-సముద్రతీరమందలినగరము.
కరవటము | -కరండః = భరణి, పగులు
కరవట్టు | చూపిన భరణి, అంగడి,
కరవడము | బుట్ట-కరటము.
కరవాఁక-సముద్రపుగట్టు, రేవు, చెమ్మనేల.
కరవాడ-ఎండఁబెట్టిన ఉప్పుచేఁప.
కరవాఁడి-మిక్కిలి వాఁడికలది.
కరవాయి-కంసాలివాని పనిముట్టు.
కరవాలు-కరవాలః-కత్తి, కైదువు.
కరసాన-ఖరశాణః = సానరాయి.
కరసించు-లాగు, ఆకర్షించు
కరసు-కఱకు, బిరుసు, పరుషము

కరా-ఖరః = వాఁడియైనది-కర.
కరాక-చూ, కరవాక [కరవాలు.
కరాచు(చూ)రి - కరచ్ఛురికా = చేకత్తి,
కరాటము = చూ. కర(వ)టము,
కరాతు-ఒకానొక జెట్టి పెనకువ,
కరాపాకు-కరివేపాకు, కరేపాకు,
కరాపువు-కారముగల పూవు, లవంగము
కరాబువేయు-పాడుచేయు
కరారు-(హి)సమ్మతి,ఒడంబడిక,నిష్కర్ష, నిర్ణయము, ఖరారు,
కరారువేయు-నిర్ణయించు, ఒడంబడు
కరారునామా-సమ్మతి పత్రము.
కరాళించు-అఱచు, కూయు, గద్దించు, మొఱుగు, సకిలించు, సాటియగు
కరాళితనము-దుండగము,
కరి-మేర, ఋజువు, దారము, దారపు పురి, పశుయోని, వాఁడిబాణము.
కరికపిలి-కపిలెగోవు-పుల్లావు.
కరికిరి-కలఁత, తడఁబాటు.
కరికొ(గొ)ను-సాఁకిగాఁగొను
కరికోఁత-మిక్కిలివెత, బాధ.
కరికోఁతపెట్టు-మిక్కిలి పీడించు
కరిగ-పశుయోని, కాసె, మడి.
కరిగట్టు-పల్లపునేల, మాగాణి.
కరిగట్టునాఁగలి-దంపనాఁగలి
కరిచిలుకు-ఒక పోటుముట్టు.
కరిజ-పొన్నపంట, సజ్జకంకులపొట్టు,దండెకట్టు, కజ్జికాయ.
కరిజకాయ } కజ్జికాయ అను ఒక పిండి
కరిజు } వంట
కరిడి-ఎలుగుగొడ్డు రూ. కరడి.
కరిడిపురుగు-గొంగళి (కంబళి) పురుగు.
కరిణలు } సాలెవాండ్రు, దేవాంగులు.
కరిణిబత్తులు }
కరిణియ-ణె = మద్దెలకుడివైపుచర్మముపై వేయు కన్ను-నల్లనిపూఁత
కరిణి-తబలాయొక్క నలుపువలయము
కరిణీకము-గణికకర్మము. రూ.కరణికము.
కరిణెవాఁడు-దేవాంగి, జేండ్ర.
కరిది-ఒక తోలు వాద్యము -కరివె, వీణెకాయ ముఖమున నుండునది.
కరి(దువ్వ)దూపము -కరదూపము, బూజు.
కరిని-చెవియొద్ద పుట్టెడు కంతె.
కరిపించు-అతికించు, పురికొల్పు.
కరిమండలము-మిర్చిపంట తెగులు
కరిమి-ఆఁడు పశువులయోని
కరియ(వే)పాకు-కర్వేపాకు, కరేపాకు.
కరియముదు-పచ్చికూర, వండినకూర.
కరివాయి-గొడ్లపై పెదవిమీఁది కీడుతెల్పెడు నల్లమచ్చ, రూ. కరుబా(వా)యి.
కరివియ(వె)-వీణకాయమీఁది తదంగము.
కరివెద-నేలదున్ని విత్తులు చల్లుట.
కరివేము-కృష్ణ(సురభి)నింబ +
కరివేల్పు-విష్ణువు, కృష్ణుఁడు, రాముఁడు.
కరివేల్పుడాకన్ను-చంద్రుఁడు. [తము.
కరిసనము-కర్షణ - సేద్యము, కృషి, కమ
కరిసించు-రాపిడి(ఒత్తిడి)చేయు.
కరిసింపు-ఘర్ష = రాపిడి, ఒత్తిడి
కరిసె-కర్షః = పాపఫలము, సేద్యము.
కరిసె(న)ము-ఒత్తడి, కృషి,

కరుకు-వడ్లరాసిచుట్టు మసితో గీసిన గీఁత, పొలిగీఁత, పొత్తి,మందాకుల బొగ్గుపొడి.
కరుగు - కరఁగెడు మూస, పోఁతపోయు అచ్చు, అచ్చున పోసిన బొమ్మ-కరువు.
-కర్వు: వరిపొట్టకట్టు, చూలు, వెన్ను మొదటవేయు నన.
కరుగుడు-తగరము, సీసము.
కరుగోల-మొక్కలు పెకలించు పనిముట్టు.
కరుడు-అన్నపుముద్ద, చినసరిలెక్క, అల
కరుడుగట్టు-పేరుకొను, ముద్దకట్టు
కరుడుమొద్దు-కొయ్యమొద్దు, కుంచతుండు.
కరుణు-కసరు, వెగటు, కిరుణ
కరుదు-పలుకు, నుడి, మాట
కరుదు(వు)వ్వ-కరచూపము, పొగబూజు.
కరుబూజ-పుచ్చకాయ రూ. కర్బూజ
కరుబూజాదోస-వృత్తకర్కటి +
కరుమపుసాకిరి-కర్మసాక్షీ = సూర్యుఁడు.
కరుమము-కర్మ = చెయ్వు,చెయిది, చేఁత.
కరుమల-కర్మారః = ఇనుపపనివేయుజాతి-
కరుమలి-కర్మారః = కమ్మరి కమ్మరీఁడు.
కరుమొంగ-కర్మరంగః _ కారుక.
కరువ-గ్రావా = కొండ, గుబ్బలి, గట్టు.
కరువటిల్లు-వడఁకు, తడఁబడు.
కరువలి-గాలి, కర్వలి ఈఁదు.
కరువలికుడుపరి-గాలి ఆహారముగాఁ గలది-పాము-గాలితిండి
కరువలికొడుకు-అంజనేయుఁడు,భీముఁడు, అగ్ని-గాడ్పు మాలి.
కరువలిచుట్టము-అగ్ని, గాలి నెచ్చెలి
కరువలిపట్టి-చూ, కరువలికొడుకు.

కరువలి బలుతొలుజేజే - గాలిరూపుతాల్చిన రక్కసుఁడు-తృణావర్తుఁడు
కరువలిమేఁత(ప)రి } పాము, గాలితిండి.
కరువలియెర }
కరువలిరిక్క-స్వాతి*, మారుతి*.
కరువలివిందు-అగ్ని, గాలినెచ్చెలి.
కరువాడు-ఎండుచేఁప, నల్లచేఁప
కరువు _ కరుగు, మూస, గర్భము.
కరువుగట్టు } -అమ్చునఁబోయు.
కరువునఁబోయు }
కరుసు-ఘర్షః = పరుషవాక్కు, కట్టె విరుపుమాట, కటుకు, పచ్చితోలు.
కరెము-పసుల కేర్పడిన ఎక్కువవెల.
కరేపాకు-కరివేపాకు, కరింపాకు.
కరోడా-పై విచారణ చేయువాఁడు, రాణో వారుపై అధికారి
కర్చు-హిం. ఖర్చు = వెచ్చము, కటుము.
కర్జకాయ-కరంజః = క(రజ)జ్జికాయ.
కర్జము-కార్యమ్ = పని, కజ్జెకాయ, చేయఁదగినది.
కర్జూరము-ఖర్జూరః = పేరీఁదు +
కర్ణాతు- మల్లయుద్ధపు విసరు. [కర్తార్.
కర్తారు-ఁడు = అల్లా, సూర్యుఁడు, హిం.
కర్నకాయ = దబ్బకాయ-ఈడ
కర్నకోల-కొంకికట్టు-దోఁటి
కర్నికాయ-గజనిమ్మ-పెద్దనిమ్మ +.
కర్నెపొడి-గొడ్ల కడుపుబ్బు జబ్బు
కర్బూజా-కరుబూజా, కృష్ణబీజము.
కర్మికరణాలు-గుడిసేవకులు, స్థానపతులు.
కర్మువు-కర్మ - చెయ్వు, చేఁత, చెయిది.

కర్వలి = కరువలి.
కర్వె = కరివె, కరివియ.
కర్షనము-కర్షణమ్ సేద్యము.
కఱ(కి)-కాలః = మచ్చ,నలుపు. అపకీర్తి, మఱక, నల్లనిది, రూ. కఱిట్టి.
కఱకంచు = చూ. కరకంచు.
కఱకం(టు)ఠుఁడు-మి. శివుఁడు.
కఱకంఠుతలమానికము-చంద్రుఁడు.
కఱకంఠుతలయేఱు-ఆకాశగంగ,
కఱకంఠురాణి-గౌరి, పార్వతి.
కఱకరి.కర్కశః - పగపు, వంత,నేర్పరి, దిట్ట, గట్టివాఁడు.
కఱకఱ-కరకర, ఒక ధ్వన్యనుకరణము.
కఱకఱి - కరకరి, బాధ, బలాత్కారము.
కఱకఱించు-పొగరెక్కు, పగగొను
కఱకఱిఁబెట్టు-పీడించు, బాధపెట్టు
కఱకు-కర్కశః = బిరుసు,దట్టము,పదును, బెడిదము-కఱుకు.
కఱకుఁదనము-మోటుతనము
కఱకుఁదేఱు-గడిదేఱు. గడుసగు.
కఱకుగిలు-ల్లు = బిరుసెక్కు, కఱగిలు,
కఱకుటమ్ము-వాఁడిబాణము.
కఱకుట్లు - ఇనుపవాడకు గ్రుచ్చి కాల్చిన మాంసపుముక్క-రూ.కఱుకుట్లు, కఱ్ఱ(ఱ్ఱు)కుట్లు-శూల్యము,
కఱకుదుమ్ము-ఇసుక, సికత.
కఱకులు-క్రూరచేష్టలు, అంపపు ఱెక్కలు
కఱకువరహా-వరాహముద్రగల నాణెము.
కఱకుసాన-సానదాయి, ఒఱగల్లు
కఱకెక్కు-బిరుసెక్కు-వాఁడియగు.

కఱక్కు-ఒకానొక ధ్వన్యనుకరణము.
కఱగట్టు-మచ్చయేర్పడు.
కఱగిల్లు-కఱకుగిల్లు.
కఱగు-నీఱగు, మెత్తనగు.
కఱగొను-నెలకొను, గట్టిపడు.
కఱగొఱ-లోటు, దొసఁగు, అపకీర్తి
కఱచు-కాటువేయు, నాటు, అలవఱ్చుకొను, తగులు, తిను, నేర్చు. తలఁచు.
కఱచేడలు-ఒక దినుసు తినుబండము.
కఱటి-మోస(గాఁడు)కత్తె, తుంటరి.
కఱత-కృతమ్ చెడ్డపని, దుండగము. ఒడ్డు-తీరము
కఱతలాఁడు-నేర్పరి, దుండగీఁడు.
కఱద(తనము)-నేర్పు. వింత, పూట, చేఁత, దుండగము.
కఱదలాఁడు-నేర్పరి, పోకిళ్లమారి
కఱమ-మోసము, చెడ్డపని, వంచనము
కఱధూపము-కాలధూపః = పొగచూఱిన దూఁగఱ-గృహధూమము.
కఱనూనె-మ్రానితైలము, కఱ్ఱనూనె.
కఱపడు-కఱవుపడు లోటగు.
కఱపించు-నేర్పించు, తెలుపు
కఱపు - నేర్పు, తెల్పు, దుర్బోధచేయు: తెల్పు, బోధ, దుర్బోధ, కఱపుట
కఱపుట-నేర్పుట, తెల్పుట, చదివించుట.
కఱయి-కృష్ణవర్ణము. [(శా శ.కో)
కఱయివారు-పచ్చికూరలు తెచ్చిపెట్టువారు.
కఱవ-ఒకానొక యోషధి.
కఱఁగు-కరిఁగు.
కఱ(పెడ)వాడు-సిగబంతి, వరుగువేఁప.

కఱవు-లేమి, కాటకము, లోటు, పూరిండ్లు కప్పునవు దేర్పుఱచుకొను మితము.
కఱవువచ్చు-కొఱఁతకలుగు.
కఱవుసేయు-లోటుచేయు
కఱి - కాలః = నలుపు, పశుయోని, ఆఁడు గుఱి, నల్లనిది. రూ. కఱ్ఱి-య, కఱ్ఱె
కఱిగొను-నల్లనగు, అంటుకొను.
కఱిచిలుకు-బాణవిశేషము.
కఱిచీడ్లు-ఒక దినుసు తినుబండము.
కఱిచేడియ-కాళి, కొండరాచూలి.
కఱిజేజే-విష్ణువు, కృష్ణుఁడు, రాముఁడు.
కఱిజేజేయన్న-ఇంద్రుఁడు, బలరాముఁడు
కఱితి-గట్టు, సీమానిర్ణయము.
కఱినేల-32 కుంటల పొలము.
కఱిపక్కము-కృష్ణపక్షము.
కఱిపాము-నల్లత్రాఁచు, కృష్ణసర్పము
కఱిమడుగు-నల్ల(లోఁతు)మడుఁగు.
కఱిమానికము-ఇంద్రనీలము = నీలాఱు
కఱిమెడదొర-శివుఁడు, నీలకంఠుఁడు.
కఱిమేనిదొర-విష్ణువు-నల్లనయ్య.
కఱిమొన-కఱ్ఱుయొక్క మొన
కఱిమొల-అడ్డకు తగుల్చు నాగవాసము.
కఱియ-కఱి, (కాలః) నలుపు, కఱ్ఱె.
కఱియావు-నల్లావు, కపిలగోవు.
కఱిరతనము-కాలరత్నః = నీలాలు.
కఱివలువప్రోడ-బలరాముఁడు.
కఱివేపాకు } కలియామాకు, కర్వేపచెట్టు -
కఱివేము } కృష్ణనింబము + .[రాముఁడు.
కఱివేలుపు (ల్పు) - విష్ణువు, కృష్ణుఁడు,
కఱివేల్పుకొడుకు-మన్మథుఁడు.
కఱివేల్పుడాకన్ను-వెన్నునెడమకన్ను-చం
కఱివేల్పు నిల్లాలు-లక్ష్మి, లచ్చి.[ద్రుఁడు.
కఱివేల్పురిక్క-శ్రవణము*-తూఁపురిక్క.
కఱివేల్పుతాయి-కప్పుతాయి-నీలమణి
కఱివేల్పుహజ్జ-ఆకసము-విష్ణుపదము.
కఱిసామిసైదోడు-బలరాముఁడు
కఱు-వాఁడిమి, వేఁడిమి, ఒరయు.
కఱుకు-క్షారము = మందాకుపొడి, బీరము, బంటుతనము, వాఁడిమి, వేఁడిమి, నఱుకుడు చప్పుడు, రాచు.
కఱకుటమ్ము-వాఁడిబాణము.
కఱుకుట్లు-కఱకుట్లు, కఱ్ఱుకుట్లు
కఱుకె(క్కు)త్తు - వాఁడియగు, గఱుకగు, పులకరించు. గఱుకెక్కు, గండుమిగులు.
కఱుక్కు-నఱకుడు చప్పుడు-కఱుకు.
కఱుగోల-పశువులకు వాతవేసెడు ఇనుప కడ్డీ-చూఁడుఁగొడుపు.
కఱుచు-కాటువేయు.
కఱుదు-నేర్పు-ప్రోడతనము
కఱుదులాఁడు-కృతి = నేర్పరి, వెరవరి.
కఱె-కాల = నల్లన-రూ. కఱ్ఱె-కఱియ.
కఱ్ఱు - కట్టె, కాము, కొయ్య, వరిదుబ్బు. బాఱ, మఱక, మచ్చ, నలుపు
కఱ్ఱుకుట్లు-కఱకుట్లు, కఱుకుట్లు.
కఱ్ఱుజవ్వాది - కఱ్ఱుకు అంటుకొనియుండు జవ్వాది-మేలైన సంకుమదము.
కఱ్ఱునూనె-కఱ్ఱునుండి తీసిన నూనె.
కఱ్ఱుపుట్ట - చిలికిన కొయ్యలో లేచు పుట్ట గొడుగు. [కారము.
కఱ్ఱుపెత్తనము - కఱ్ఱు చేఁబూని చేయు అధి

కట్టుమడ-త్రవ్వుగోల-గుద్దలి.
కట్టి-కాల = అర్జునుఁడు, నల్లన-కటి-కట్టె
కట్టిజాల-నలుపుమీఁది తెలుపు-కటిజాల.
కట్టినెచ్చెలి - అర్జునుని చెలికాఁడు - కట్టి సంగాతి-శ్రీకృష్ణుఁడు
కట్టినేల-32 కుంటల పొలము.
కట్టినేస్తి-కట్టినెచ్చెలి, కట్టిసంగాతి
కట్టిబట్ట-నలుపుమీఁదనున్న తెలుపుమచ్చ.
కట్టిబొల్లి-శరీరము నలుపై నను మొగము మాత్రము తెల్లఁబడిన రోగవిశేషము.
కట్టిమొన-కట్టుయొక్క (నాఁగటి) మొన
కట్టిమొలలు-అడ్డకు తగిలించెడు నాగవాస ములు-రూ కటిమొలలు.
కట్టియ-కట్టి, కట్టె-నలుపు
కట్టిసంగాతి-శ్రీకృష్ణుఁడు-కట్టినేస్తి.
కట్టు-నాఁగిటిదుంపయం దమర్చెడి ఇనుప బద్ది, మెడ, డాగు, దగ్గుట; కాకియఱపు, తలుపు తీయుట మున్నగువాని ధ్వనికి అనుకరణము.
కట్టుకుట్లు-చూ. కఱుకుట్లు, కఱకుట్లు.
కట్టుగుద్దలి-చిన్నత్రవ్వుగోల-తొల్లిక.
కట్టుజోడు-అరకగట్టెడు పగ్గము-ఏరగట్టు
కట్టుతంగోల-అలుగుపొడుగైనత్రవ్వుగోల
కట్టుపట్టు-కళంకితమగు
కట్టె-కట్టియ-కట్టి, నలుపు.
కట్టెజాల-నలుపుమీఁది తెలుపు.
కల-స్వప్నము, నిద్ర; ఉన్న, కల్గిన.
కలంక - కళంకము = మచ్చ, ముఱికి, గుఱుతు, కలఁత, పాపము, కామవికారము,జంకు, రూ.కలంకు,కళఁకు,కలఁచ.
కలంకారి-అద్దకము. వ్రాఁత.
కలంకు-చూ, రూ. కలంక.
కలంత-గళంతిక = చిన్నకుండ-గరిగ.
కలందాను-వ్రాఁతకలములుంచుకొనుపెట్టె.
కలఁక-పుపికట్టెడు కంటిజబ్బు. నీళ్ల కలఁగుట,కలంక,కలఁకువ, కలఁత,కలఁగుడు.
కలఁకఁబాఱు-కలఁగు, ముఱికియగు, వెల వెలబోవు, కలవరపడు.
కలఁకదేఱు-ప్రసన్నతనొందు.
కలఁకపడు-కలఁతనొందు-క్షోభిల్లు.
కలఁకపఱుచు-కలఁతపెట్టు.
కలఁకపాటు-కలఁత-క్షోభము. [చెడు.
కలఁకపాఱు-పాలిపోవు, వాడిపోవు, రూపు
కలఁకు-కళంక = ముఱికి, పోరు, కళ్లము.
కలఁకువ-కలఁత, కలఁక.
కలఁగఁద్రొక్కుకొను-తొట్రుపడు.
కలఁగఁబడు-చెదరు తాఱుమాఱగు, విడి వడు, కలఁతఁబడు [చిక్కిపోవు, చెడు.
కలఁగఁబాఱు-కలఁగు,ముఱికియగు,తరుగు
కలఁగించు-కలఁచు, కదల్చు. చెఱచు.
కలఁగు-కలఁతపడు, ముఱికియగు.
కలఁగుడు-కలఁక, కలఁత, కలఁగుట.
కలఁగొను-కలఁగు, ముఱికియగు.
కలఁచియాడు-కలఁచు, పీడించు, కాఱించు.
కలఁచు-కలఁగఁజేయు, కలవరించు.
కలఁత-నీళ్లకలఁక, కలవరము, పాపము, కామవికారము, జంకు.
కలఁతపడు-కలఁగు, కలగుండుపడు.
కలఁబడు-కలయఁబడు-డీకొను.
కలఁబోయు-కలిపివైచు.

కలకండ(ము)-కండచక్కెర, పటికబెల్లము, పంచదార-రూ. కల్కండ (ము).
కలకచేరు-కలెక్టరు-కల్కచేరు.
కలకల-పలుకుట, నవ్వుట, పక్షులు కూయుట మున్నగువాని మ్రోఁత-కిలకిల.
*కలకలము - గుంపునఁ బుట్టెడు మ్రోఁత, వీణాదుల ధ్వని, ధూపగుగ్గిలము.
కలకలలాడు-వికాసము కలదగు.
కలకవేయు-నీటిపై కెగిరిపడు.
కలకు-కళ్లెము-లగాము, వాగె
కలకొను-కలగొను, కలఁగు.
కలకోటిగింజలు-ఉలవలు-కుళత్థము
కలగంప-కలగూరగంప.
కలగర-నారుమడికిఁ బెట్టు మొదటి తడుపు, గుంటకలగర +
కలగలపు-కలుపుగోలు, చెలిమి, కలితి.
కలగలి-మా. కలగర +
కలగలుపుచేయు-కలియఁబెట్టు, కూర్చు.
కలగాపులగము-కలగలుపు.
కలగుండగు-కలఁగు, కలవరపడు.
కలగుండిదు-కలఁచు, కలవరపెట్టు.
కలగుండు-కలఁత, బందఱాయి.
కలగుండుకొను-కలఁతనొందు.
కలగుండుచేయు-కలవఱపెట్టు, కలఁచు.
కలగుండుప(వ)డు-కలవఱపడు, కలఁగు.
కలగుండుపఱుచు-కలఁచు
కలగుండువెట్టు-కలఁచు-కలఁతపెట్టు.
కలగుఁడు-కలవరము-కలగుండు
కలగూరటము-అన్నిటి నొక్కటిగా కలిపి చేయుట.

కలగూర-పప్పు కూరగాయలు కలిపివండిన కూర-కలుపుకూర
కలగూరగంప - పెక్కురకముల కూరలు నింపిన గంప, పెక్కు విషయములు కూర్చిన (చౌచౌ) గ్రంథము.
కలగొనఁబాఱు | కలవరపడు, కలగుండు
కలగొను | వడు, కలఁగు.
కలజడముడి-శివుని జటాజూటము
కలజడముడికాఁడు-జడల సికదేవర - జడముడిజంగము-శివుఁడు.
కలజువ్వి-కొండజువ్వి + -కూటపర్కటి +
కలతెఱఁగు-ఉన్నరీతి, విక్రమము.
కలదు-ఉన్కి-కలది-ఉన్నది. రూ కల్దు.
కలన-కలహః పోరు, కయ్యము, కలను.
కలనఁజావరుల తెన్ను-సూర్యుఁడు.
కలనతపసి-నారదుఁడు-పోరోగిరపు తపసి.
కలనతపసితల్లి-సరస్వతి-వాణి.
కలనితబిసి-నారదుఁడు-కలనతపసి.
కలనితబిసితండ్రి-బ్రహ్మదేవుఁడు [నక్క.
కలనినక్క- పోరున వీరుల చావుకోరెడు
కలనిపని-పోరు-కయ్యము-కలన.
కలను-ఖలమ్ = కళ్లము, కలి కయ్యము, కలఁకు, కలన. [తిండికాఁడు-కలనితవిసి.
కలనుదింపితపసి-నారదుఁడు-పోరోగిరము
కలనువాడుము-కయ్యముపొడుచు, కలియు.
కలనుసెప్పు - యుద్ధమునకు సిద్ధముగా నుండుమని హెచ్చరించు.
కలనెఱు-కఱి (బెట్టు), గుది బచ్చు.
కలప - నాఁగలి, పంటచెఱుకు, కొయ్యసామాను, అడితి.

కలపకట్టియ-కలముపుల్ల-లేఖిని.
కలపడము-కలుపుట, కలుపు.
కలపతాల్పు } కాఁపు, రైతు, బలరాముఁడు.
కలపదారి }
కలపన - కల్పన = యుక్తి, ఏర్పాటు, కలుపుట, లేనిది ఉన్నట్లు చెప్పుట, కలఁత.
కలపనఁబిండి-కలఁత, చిందఱవందఱ.
కలపనగంప - పుట్టగింత మాటలకు గంప వంటివాఁడు [పెట్టు
కలపనసేయు-కలుపు, కల్పించు, కలవరి
కలపము - కలపుట, పెక్కు పరిమళద్రవ్యముల కలయిక, కలుపు.
కలపముసేయు-కలుపు.
కలపు-కలయఁజేయు, చేర్చు. వి కలుపు.
కలబ(మ)ంద-గృహకన్యా-కలుబంది +.
కలమరి-నావికుఁడు-ఓడంగి, సరంగు
కలమరించు-కడుపులో త్రిప్పినట్లగు.
కలమాగు-పండు బాగుగా మగ్గు.
కలము-ఓడ, నావ, 12 తూముల పరిమాణము, కలుషగంధము, లేఖిని.
కలముపుల్ల-వ్రాఁతపనిముట్టు-కలపకట్టె.
కలముపెట్టు-రెండు కొమ్ములను కలిపికట్టు.
కలయ-అంతటను.బాగుగా,చాల,మిక్కిలి, నిండుగా, ఇచ్చవచ్చినట్లు.
కలయంత-కలంత, ఉన్నంత,
కలయఁజూచు-పాఱఁజూచు.
కలయంపి-పేడనీళ్లు, పన్నీరు-కలాఁపి.
కలయఁబడు-కలియు, తాఁకించు, పొందు, రాపుకొను, కలఁబడు.
కలయఁబర్వు-అంతట వ్యాపించు.
కలయిక-కూడిక-పొందిక-కలియుట.
కలయికము-రతిబంధము.
కలయు-కూడు,పొందు,పెనఁగు, పైకొను.
కలయు మెలకువ-మల్లవిద్యావిశేషము.
కలరా-వాంతి, భేది, మరిడీవ్యాధి.
కలరు-కలిమి కలవారు-ధనికులు,
కలరూపు-ఉన్నరీతి, నిక్కము.
కలలోమాట-కల్ల, అపరూపము.
కలవ - కూడిక, కలిపిన ఇసుకసున్నము; కలువ-కలుష = మురికినీరు.
కలవంటకము-కలగలిపి చేసిన వంటకము పులియోగిరము-దధ్యోదనము
కలవడము-పేడనీళ్ళు-కలయంపి, కలాఁపి.
కలవడు-కూడు, చేరు, పొందు.
కలవరపడు-కలగుండుపడు.
కలవరపఱచు-కలఁతపెట్టు.
కలవరపాటు-కలఁత, కదలిక
కలవరపోవు-కలఁగు, కలఁతపడు.
కలవరము-చింత, కలఁత. [కలవరపడు.
కలవరించు-నిద్రయందు మైమఱచి పలుకు-
కలవరింత } పలవరింత - కలలో మాట్లా
కలవరింపు } డుట-కళవళము.
కలవాఁడు-ధనికుఁడు, కుబేరుఁడు.
కలవరింతలగు-కలవరించు
కలవా(రి)రు - కొడవలి-లిక్కి - కల్వారి, కల్వారు, కలిమి కలిగినవారు.
కలసరేగడి - ఇసుక కలిసిన రేగడినేల - మసరరేగడి. [యుండు.
కలసి మెలసి యుండు - అనఁగి పెనఁగి
కలసికొట్టు-లాభము కలుగు, అచ్చివచ్చు.

కలహారము-కహ్లార = సౌగంధికము.
కలాఁడు-కలవాఁడు-అచ్చుకుప్ప
కలాఁపి-చూ రూ కలయంపి.
కలాయి-తగరపుపూఁత-కళాయి
కలసము-కుమ్మరివాని ఒక పనిముట్టు
కలాలి-అబుకారి.
కలాలుఖానా-సారాకొట్టు-కలాల్ఖానా.
కలాసి-ఓడమీఁది పనివాఁడు-రూ. కిళాసి
కలి-పులికడుగు, గంజి, మర్యాద [జము
కలింగరాస్నము - గంధమూలము- కులం
కలింగలు-చెఱువుతూములు, ప్రవాహము,
కలికము-కంటిమందు, కాటుక, తక్షువది.
కలికలియగు-నీరగు, ద్రవించు
కలికి - కొంగ తల యీఁక, అందకత్తె,
ఒయ్యారికత్తె-రూ. కల్కి-
కలికితనము-నేర్పు, అందము, దిట్టతనము
కలికితలిరుబోఁడి-చిగురువలె మెత్తనిమేను
కలది [తలనగ
కలికితురాయి - కొంగ యీఁకలతో చేసిన
కలికిపిట్ట-ఒకానొకపక్షి.
కలిగ-కళింగదేశము.
కలిగించు-పుట్టించు, నిల్పు.
కలిగియుండు-పొందు.
కలిగొట్టు-పాటల + -కాలవృంత +
కలిజెము-వడ్ల(కొట్టు)గాదె.
కలిజేడాకు-నల్లతమలపాకు, కమ్మిరాకు.
కలిటి-కలివె-ఓఁక +, కరవంది +.
కలితనము-నేర్పు-మగఁటిమి, చేవ,
కలితి-సంకరము-కలగలుపు. రూ. కల్తి.
లిపికొను-చేర్చుకొను.

కలిపికోలు-లోఁగొనుట, చేర్చుకొనుట.
కలిపికోలుతనము-ఐకమత్యము.
కలిపొత్తి-గాయము-కాఁచు గుడ్డపేలిక.
కలుమము - కండ-కవుచు, కవుసు, మాంసము, ఎఱచి
కలిమి-కల్గుట, అగుట, సిరి, ఉనికి-కల్మి.
కలిమికలికి-లచ్చి-కల్మిచెలి, లక్ష్మీదేవి
కలిమికొండ-సిరిగట్టు, శ్రీశైలము,
కలిమిచెలి = లక్ష్మి-లబ్బిపడఁతి.
కలిమిడిపడు-కలయికపొందు.
కలిమితొయ్యలి - సంపదలకు అధిష్ఠాన దేవత-లక్ష్మి-కలిమికలికి
కలిమితొయ్యలిగేస్తు-లచ్చిమగఁడు-విష్ణువు
కలిమిదండుగ-ఆస్తిపన్ను-కప్పము.
కలిమిపైదలి, కలిమిపూఁబోఁడి, కలిమివెలఁది | కలుముల గరిత - లక్ష్మి-కలిమిచెలి
కలిమివెలఁదికోడలు-సరస్వతి.
కలియఁగట్టు-కలిపి(కట్టగా)కట్టు,
కలియఁగలుపు-కలగలుపు
కలియఁగూడు-కలిపి మొత్తము చేయు.
కలియఁదీయు-కలుపు, తన పక్షమునకుఁ ద్రిప్పుకొను.
కలియఁబడు-కలఁబడు, కలయఁబడు.
కలియఁబెట్టు-కలియునట్లు చేయు.
కలియఁబోయు-కలఁబోయు.
కలియామాకు-కఱివేపాకు, కర్వేప +.
కలియిక = కలయిక, కలియుట.
కలియికలాగులు రతిబంధములు.
కలియు-కూడు, చేరు, ఒక్కటగు.

కలిపడగ-కలిమిని సూచించుపడగ,జెండా, వీరధ్వజము-రూ. కల్వడగ.

కలివి | కరివింద=ఓంక + పొత్తిదుంప,
కలివె | తెలివి.

కలివిడి-ఆనందము, సందడి.

కలిసికొను-కలియు, దర్శించు.

కలిసికోలు-కలిసికొనుట.

కలు-కల్య=కల్లు తాయి, బండిచక్రము.

కలుగఁజేసికొను-జోక్యము చేసికొను.

కలుఁగానుగు-త్రాయంతి + -అవని +

కలుఁగు-కన్నులు కలుఁగు, ఉండు, కన్నము, గుహ.

కలుఁగులాయవుతేజి-గణపతి- కొక్కురౌతు.

కలుఁజు - నూతిగోడ, చెఱువుతూము, ఆలుగు, కంసాలి

కలుకు(క్కు)-మనస్సు నొప్పుటకనుకరణము

కలుకోట-తాతితో నిర్మింపఁబడిన దేవాలయ ప్రాకారము. [కోడి.

కలుకోడి-ఒకజాతికోడి, కోడిబొమ్మ, తాతి

కలుక్రాంత-కలుఁగానుగు-త్రాయంతి +

కలుక్రానుగు-కాఱునువ్వు-సుభద్రాణి +

కలుగఁజేయు-కలిగించు, కారణమగు.

కలుగచ్చ-బావంజి-కలుగచ్చ +

కలుగాడి-పశువులు నీరుత్రాగుటకై తాతితో నిర్మింపఁబడిన తొట్టి.

కలుగానుఁగ(గు)-తాతిగానుగ.

కలుగు-ఉండు, కడచు, పుట్టు, పొంగు, కలియు, కలదగు, తగ్గు, దొరకు, నిలుచు.

కలుగుడి - తాతితో నిర్మింపఁబడిన దేవాలయము.

కలుచ-కలుష,కలంత,పగ,పాపము,నేరమి.

కలుచపడు-కలవరపడు, తబ్బిబ్బుపడు.

కలుచు-కలుష=పాపము, కోరు.

కలుజువ్వి=కలజువ్వి+

కలుతిరుముట్టము-తాతికట్టడముకల గుడి.

కలుపు-చేర్చు, రతి, వలపు, గడ్డిమొక్క-

కలుపుఁగోలు(తనము) - అందఱితో కలసిమెలసి యుండుట-చెలిమి.

కలుపుగుద్దలి | కలుపు తీయు పనిముట్టు -
కలుషచీల | ఉల్లారి

కలుపుతీయు-చేనిలో పెరిగిన చెత్తమొక్కలను తీసివేయు.

కలుబంద | కలబంద + - ఘృతకుమారి+-
కలుమంద | గృహకన్య +

కలుము-కల్మష=మురికి-మకిలి.

కలుముచ్చు-చెడుగు, చేటపెయ్య.అంబేద.

కలుములగరిత-లక్ష్మి-లిబ్బిపడఁతి.

కలుములగరితబిడ్డ-మన్మథుఁడు.

కలుములచెలి |
కలుములజవరాలు | సంపదలకు అధిష్ఠాన దేవత-లక్ష్మి.
కలుముల పైదలి |

కలుములపైదలికోడలు-సరస్వతి.

కలువ-కైరవము=కలవ, కల్వ.

కలువకంటి-కలువలవంటి కన్నులు కలది-తొగకంటి-ఉత్పలాక్షి.

కలువకాడ-ఉత్పలకాండము.

కలువగొంగ-సూర్యుఁడు-తొగసూడు.

కలువచెలి-చందురుఁడు-తొగనెచ్చెలి.

కలువడము-కలువపూలదండ, మేలుకట్టు-చందువా. రూ. కల్వడము.

కలువనేస్తి-చందురుడు-తొగచెలి.
కలువము-ఖల్ల = మందులు నూఱుట కుప యోగించు ఱాయి-రూ. కల్వము.
కలువరించు-నిద్రలో మాట్లాడు
కలువరింత / కలువరింపు } నిద్రలో మాట్లాడుట - పలవరిం(త)పు.
కలుపరాయఁడు / కలుపఱేఁడు } చందురుఁడు - తొగలఱేఁడు.
కలువటాకట్టు-చుట్టు మెట్లుగల కొలను.
కలువఱేకులు-పిఱుఁదులమీఁదిగోటినొక్కులు
కలువలగొంగ-సూర్యుఁడు.
కలువల చెలికాఁడు-చంద్రుఁడు.
కలువల చెలికానిపట్టి-బుధుఁడు
కలువలదాయ-సూర్యుఁడు-కల్వలదాయ.
కలువలదొర-చంద్రుఁడు-తొగఱేఁడు.
కలువలదొరదారి-పార్వతి, శివుఁడు.
కలువలరాయఁడు / కలువలఱేఁడు } చంద్రుఁడు - కువలయేశుఁడు.
కలువలఱేనితోడు-లక్ష్మి.
కలువలవిందు-చంద్రుఁడు-కలువలదొర.
కలువలపగఁడు-సూర్యుఁడు-కలువగొంగ.
కలువవిలుకా(ల్కా)ఁడు / కలువవిలుతు(ల్తు)ఁడు } మన్మధుఁడు - కువలయాస్త్రుఁడు
కలువు-కలుఁగు, కన్నము.
కలుసు-కలుపుతీయుట.
కలుసుగూర-కలగలుపు కూర.
కలుహారము-కహ్లారము = కలువ.
కలెంగిడికాయ-పుచ్చకాయ, కళంగిడి.
కలేబడు-కలియఁబడు, పట్లుపట్టు.
కల్కఁడము - పటికబెల్లము.

కల్తీచేయు-సంకరముచేయు.
కల్దారు-ప్రాఁతరూపాయ.
కల్దువ్వనేల-ఎద్దుతువ్వనేల.
కల్దేగొడ్డు-ఎలుగుబంటి-కద్ధి.
కల్నెటు-కన్నెలేడి. [మొలక.
కల్పు - కలుపు చేర్పు, పెరుగు. పలపు.
కల్పుఁగోలు-కలుపుఁగోలు
కల్పుఁగోలుతనము - కలుపుఁగోలుతనము.
కల్ముచ్చు-కలుముచ్చు: దుండగీఁడు.
కల్యాట్లు-అగచాట్లు, ప్రయాసలు.
కల్యామాకు-కర్వేపాకు-కలియామాకు.
కల్లంపని-కుప్పనురిపిడి పని.
కల్ల - కీడు, తప్పు, తోఁట చుట్టునువేయు కంచె, తెట్టు, బొంకు.
కల్లగుల్ల-కల్లలాడువాఁడు-కల్లరి.
కల్లగుట్టు-తెచ్చిపెట్టుకున్న దిటవు.
కల్లచాలు-ముండ్లకంచె,
కల్లచేఁప-పొడుగుతోఁక చేఁప.
కల్లచ్చు-మూస, ఒరగల్లు.
కల్లజగడము-మిథ్యాభియోగము.
కల్లడి-పొంగునది.
కల్లము-ఒక మల్ల(రతి)బంధము
కల్లముచేయు-అల్లరిచేయు, వెదజల్లు. భూమిని సరిచేయు.
కల్లరి / కల్లరీఁడు } దబ్బులకాఁడు-తుంటరి-కఱటి.
కల్లరుజు-ఒక దినుసు చేఁప.
కల్లవడు-కలఁతనొందు, కలఁగు.
కల్లవాఁపు-నొప్పిలేనివాఁపు.
కల్లవాటు-ఒక పక్షిగతి, కలఁత.

కల్లవెల్లియగు-చెల్లాచెదరగు

కల్లసేయు-మోసగించు, కికురించు.

కల్లాపు-పేడనీరు, కలయంపి, కళ్లెప.

కల్లి-కంచెకోట-ప్రాచీరము, వెలుగు-కల్లి

కల్లు - కల్యమ్ = వెఱ్ఱినీళ్లు-సారాయి బండిచక్రము, ఱాయి, కన్ను, గ్రామనా మాంత్యపదము.

కల్లుగడవ-కొబ్బరికాయ, టెంకాయ.

కల్లుగాగ్గు-కల్లుగామఁగు.

కల్లుగుడి-ఱాతిగుడి

కల్లుపాక } కల్లమ్ముచోటు - మద్యవిక్రయ
కల్లుపెంట } శాల.

కల్లుప్పు - ఱాతియుప్పు, పెద్ద కణముల [యుప్పు.

కల్లురేగు-గొడ్డు మిక్కిలి కలఁతనొందు.

కల్లుపడు చేష్టలుడుగు, ఱాపడు

కల్లువఱుచు-శిలగాఁజేయు.

కల్లువెల్లి-సురాసముద్రము.

కల్లెడ-నురుఁగు, తరఁగ, అల

కల్లెడు-కల్లేడు-ఒకానొక పులుఁగు.

కల్లెపోవు-మొక్కపోవు, అవమానపడు.

కల్లె(లుక)ల్క-చేలలో నివసించు ఎలుక.

కల్లేఱు-ఒకానొక నది

కల్వ-కైరవము = కలువ-తొగ. [ముట్టు.

కల్వము - కలువము, మందునూఱు పని

కల్వలదొరదారి-శివుఁడు, పార్వతి.

కల్వలఱేఁడు = చందురుఁడు

కల్వలతేనితోడు-లక్ష్మి.

కపకట్టె-పంగలకట్టె-రాగోలకట్టె.

కవకిపనవ్వు-హేళనచేయు.

కవ-జంట, జోడు, దంట, దోయి

కవకవ } నవ్వుయొక్క మ్రోఁత.
కవకివ }

కవగూడు-జంటగాఁగూడు, డీకొను.

కవగూర్చు } జతకూర్చు, కలియు, జత
కవగొను } కూడు, డీకొను.

కవట-లేఁగొమ్మ, పెద్దకొమ్మ, లేఁతతముల పాకు, ఇటుకామలో ఇటుకలు లెప్పగా కాలకుండుట.

కవ్వుకూర-కలగల్పుకూర, కలగూర.

కవడి-ఱొమ్ము-అక్కు-వక్షస్థలము.

కవడె-ఒక దినుసు వాద్యము.

కవణ-క్షపణః = కుత్సితుఁడు, పేదవాఁడు

కవణకాఁడు-మల్లవిద్యావేత్త-జెట్టి.

కవణము-కబళమ్ = అన్నపుముద్ద, గుఱ్ఱపు దాణా, చికిత్సకై కన్నులకుఁ గట్టినకట్టు-రూ కవళము

కవతము-పచ్చిక, ఎండుగడ్డి.

కవదివియకోలలు-జంట దివిటీలు.

కవను-గడ్డి, కసవు-పచ్చిక.

కవపిట్ట } జక్కవ-బండిపేరిపులుఁగు -
కవపులుఁగు } కవపుల్గు.

కవపుల్గువాయ-చంద్రుఁడు-జక్కవలిగొంగ

కవయు-కూడు-రతిసలుపు.

కవయుట-రతి, సంగమము, కూడిక

కవర-బలిజ కులము, బట్టరంగు తగ్గుట,

కవరు-ఎతపుకొమిరెకుచెక్కినపంగలకొనలు

కవలు-పాచికలు = అడ్డసాళ్లు.

కవలి-కవ,జంట,జత,జమలి. [శిశువులు.

కవ(ల)లు-జంటగాఁ బుట్టినవారు-యమళ

కవలుకొను-వేదాదిపరనమున ఒకటి వినఁబడి వేఱొకటి వచ్చి కలియు.

కవల్యా-తములపాకులమోద.
కవవాయు-జతవిడుచు-ఎడఁబాయు.
కవవేల్పులు-అశ్వినీదేవతలు.
కవళము-అన్నపుముద్ద-కబళము.
కవాడము-ఎదుమోయుబరువు.గడ్డి,చొప్ప.
కవాతు-కసరతు, సాము. [మము చేయు.
కవాతు(తిరుగు) సేయు-సైనికులు వ్యాయా
కవాలగడ్డి-ఎఱ్ఱనేలయందు మొలుచుగడ్డి.
కవించు-ఏయు, పడవైచు, పైకొలుపు.
కవిగొను - కలుగు, పైకొను, చేరు, చెల రేఁగు, డీకొను-కవియు.
కవిచేయు - అలముకొను, సహగమనము చేయు, కవియు, క్రమ్ము.
కవిడి-చర్మవాద్యవిశేషము. [చెలరేఁగుట.
కవిదల-కవియుట, తాఁకుట, డీకొనుట,
కవియించు-కవించు,కవ్వించు, రెచ్చఁగొట్టు
కవియు(ఁదెంచు)-ఎదుర్కొను, చెలరేఁగు, పైకొను, విస్తరించు, కలుగు, చేరు, వెన్నంటు-కవిగొను, క్రమ్ము.
కవిరి - ఖాదిరమ్ = పోఁకచెక్కలసారము-
కవిరియుండలు-ఖాదిరగుటికలు.
కవిల-కపిలవర్ణము కలది, మోట.
కవిలమొదవు-కపిలగోవు-పుల్లావు.
కవిలసంచి-తూకపుజాళ్లసంచి.
కవిసె-చొక్కా, కప్పు, కమీజు.
కవిలియ | అయిదు అరఁటాకుల బొత్తి,
కవిలె | ఆదాయ వ్యయములు తెల్పెడు పద్దు పుస్తకము.
కవిలెపట్టు-పట్టుపుస్తకము-కడితము.
కవు-శరీరము, మేను, రూ. కవును-కొ.
కవుఁగిలి-కౌఁగిలింత-కౌఁగిలి-కాఁగిలి.
కవుఁగిలించు-ఆలింగనము చేసికొను.
కవుఁగిలింత(పు)-ఆలింగనము-ఆశ్లేషము.
కవుఁగిలు-కౌఁగిలించు-కౌఁగిలు.
కవుఁచు-మాంసము, చేఁపమీఁది పొలసు.
చెడుకంపు, కౌఁచు, కవుసు. [కౌఁజు.
కవుఁజు - కపింజల = కముఁజు - కంజు -
కవుకులు-అగచాట్లు, పసిబిడ్డలు.
కవుచిప్ప-ఆల్చిప్ప, ముత్యపుచిప్పల జంట.
కవుచు-కవుఁచు, మాంసము.
కవుచుముచ్చు-రక్కసుఁడు-పొలదిండి.
కవుచుమేఁత(ప)రి-రక్కసుఁడు.
కవుజు-కవుఁజు-కముజు, కౌఁజుపిట్ట.
కవు(ట)టు-కాలు బిగబట్టెడు గొడ్లజబ్బు, కుళ్లనీళ్లు. కౌ(ట)టు
కవుటుగుల్ల-పశువుల గిట్టలోని పుండు.
కవుడీలు-జోహార్లు-గిడిగిళ్లు, మ్రొక్కులు.
కవుడు-అపస్వరము; కపట = మోసము.
కవుడువు-రీతి-కైవడి-తెరఁగు.
కవుడువెట్టు-మోసగించు, కికురించు.
కవును-(వింటి)నడుము,ఆకుచెప్పులు-కొను
కవురు - ముదురురంగు, తలకొమ్మగిల్లిన పిదప పుట్టెడు చిగురు, బలిజకులము.
కవులపసరము-కపిలగోవు, పుల్లావు.
కవులు-కౌలు, ఒడంబడిక.
కవులుదారు-రైతు, ఆరకాఁడు.
కవులిగ-50 తములపాకుల కట్ట, పిడి.
కవుల్లాయము-కౌళ్లపైవచ్చు రాఁబడి.
కవుసు-కవుచు, మాంసము, కుళ్లనీరు.

కవ్వడి-ఇరుగేలను బాణము తొడుగుటలో వడి కలవాఁడు-సవ్యసాచి-అర్జునుఁడు.
కవ్వడిచెలి-అర్జునసఖుఁడు-శ్రీకృష్ణుఁడు.
కవ్వడికొడుకు-అభిమన్యుఁడు.
కవ్వపుఁగట్టు-తరిగోల-తక్రాటము.
కవ్వపుఁగొండ } మందరపర్వతము -
కవ్వపు(గట్టు)మల } తరిగట్టు- తరిగొండ,
కవ్వపుమలత్రాడు-వాసుకి, సర్పరాజు
కవ్వపుమలదాల్పు-విష్ణువు-తరిదాల్పు.
కవ్వము-తరిగోల-తక్రాటము.
కవ్వలు-పొల్లుగింజలు, తరకలు.
కవ్వించు-రెచ్చకొట్టు,ఉసికొల్పు,కవించు
కవ్వింపు-రెట్టించుట-రెచ్చఁగొట్టుట.
కవ్వు-కబళించు దొంగిలించు, మ్రింగు
కవ్వుకొను-ఆడుకొను, పైకొను
కస-కశ = కొరడా కషాయమ్ - మటికి
కసక్కవ-గట్టిగా, ఉన్నట్లుండి
కసక్కు-ఒకానొక ధ్వన్యనుకరణము.
కసటు-కష్టమ్ = దుఃఖము, మురికి, తప్పు, పాపము, ప్రత్యవాయము.
కసపిస-నములుటయొక్క ధ్వని.
కసబెస-నూఱుటయందగు ధ్వని.
కసమస-తడఁబాటు, తొందర తినునప్పటి ధ్వనికి అనుకరణము-కసిమసి.
కసము-కశ = కొరడా-చబుకు, అనరు
కసరతు(త్తు)-సాము-వ్యాయామము.
కసరికొట్టు-గద్దించు, నిందించు.
కసరు-గద్దించు,కోపించు,కదలు,చెలరేఁగు, కల్లలాడు, పొగరు, తిట్టు,గాలివాన, రత్న దోషము,లేఁతపిందె,పెచ్చు,పసరుమలము
కసరుఁగాయ-లేఁతకాయ-పిందె.
కసరుఁదనము-తప్పు, గర్వము, దోసము, విసుగుదల, కదలిక.
కసరుకాలువ-ఏటినుండి తోఁటకు నీళ్లుపెట్టు కాలువ-కీటుకాల్వ-కసురుకాల్వ.
కసరుకొను-గద్దించు, విసుగుకొను.
కసవు-ఘాస = గడ్డి,దుమ్ము,చెత్త, పెంట,
కసవు-గ్రట = చెత్త చెదారము
కసవుగట్టు-గడ్డి(పరక)పోఁచ. [గడ్డివామి.
కసవుఁగుప్ప - పెంటప్రోగు, గడ్డిమేటి,
కసవుకోడి - ఉల్లంకిపిట్ట, ముక్కుపురుడు పిట్ట, ఒక జాతి కోడి.
కసవుగఱచు - వశమగు, చెడిపోవు, గడ్డి గఱచు, తక్కువగు, చనిపోవు.
కసవుగువ్వ-ఒక జాతిగువ్వ.
కసవుపోఁచ-కసవుఁగట్టు
కసవువాఁడు-పెంట యూడ్చువాఁడు.
కసాయి-పశువులను జంపి మాంసమమ్ము వాఁడు-కటికవాఁడు-మాంసికుఁడు.
కసాల-కష్టము, దుఃఖము, చిక్కులు
కసాలు-ఇబ్బంది-ఇక్కట్టు.
కసి-పగ, దురద, చెడుకోరిక, లేతది.
కసింకాలువ-మురికినీటికాలువ.
కసింత. కాసింత, రవంత, ఆవంత.
కసింద-కాసమర్దము = కసివెంద +
కసిఁగాటు-అనిష్టభక్షణము.
కసిఁడి-కొలఁది, కసిని, కింకిరి, కీసర.
కసిఁడి(ని)కోఁత-కొంచెము కొంచెముగా కల్గించు బాధ-నాలిపోరు.
కసికా(గా)టు- పంటినొక్కు-దంతక్షతము

కసికోఁత-కసిఁడికోఁత.
కసిక్కు-ముండ్లు గ్రుచ్చుకొనుట లోనగు వాని యనుకరణము.
కసిగందు-కొంచెము వాడిపోవు.
కసిని-చూ. కసిఁడి.
కసిబిసి - నమలుట నలుగుట లోనగువాని ధ్వనికి అనుకరణము, కోపము, నలిగి నది, పటుత్వము లేనిది.
కసిమస-వడిగా నమలుటకు అనుకరణము.
కసిమసఁగు - ముక్కలుచేయు, నఱకు, త్రోయు,విస్తరించు,చెలరేఁగు,అతిశేఖు, మిక్కిలియగు, కెరలు, శేరు.
కసిమసి-కలఁత-తొట్రుపాటు
కసిమిరి-తీఁట-వసిమిరి-కసి.
కసియము - కహాయ = మందునీళ్లు, ఊట గుంట, చెమ్మనేల-కసెము-కస్వెము
కసిలాడు-కదలాడు, చలించు.
కసివారు-నవారీమార్గము.
కసివి(వె)ంద-కసింద + కాసమర్దము
కసివోవు-తగ్గు, కాంతిలు
కసీ(దా)దు-జరీకుట్టు(బుటా)పని, బట్టపై పూలు బుట్టలు కుట్టుట
కసీసము-కాసీస = అన్నభేది, నలుపు కలి సిన తెల్లబట్ట, నల్లనిది.
కసు-లేఁదది, చిన్నది-కసురు.
కసుక్కు-కసిక్కు.
కసుఁగందు-చిన్నబిడ్డ, కొద్దినలుపు.
కసుగందు-మిక్కిలి వాఁడు,ఎక్కువబాధనొందు
కసుగాయ-లేఁతకాయ, పిందె-కసురు.
కసుగు-గొణఁగు,సణుగు,నలఁచు,పులుము.
కసు(బా)బే-తాలూకాయొక్క ప్రధాన గ్రామము-నగరము, పట్టణము, పెద్దగ్రామము.
కసుమాలము - కశ్మల = ముఱికి, మకిల, పాపము, రోఁత, కసటు, చెట్ట.
కసురు-చూ రూ. కసరు.
కసురుకొను-చీదరించు, మందలించు
కసువు-చెత్త, పెంట, రూ. కసవు.
క(సియ)సె-కవురు.
కసెచేరులు-కుళ్లాయి బొందులు
కసెము.కసియము, కస్వెము.
కస్తి-కష్టము = బడలిక, చేటు, కడగండ్లు, కసటు-కిసమస-కీడు. గొడవ.
కస్తిపడు-వెతపొందు, చింతించు.
కస్తిపఱుచు-కీడుచేయు, బాధపెట్టు.
కస్తురి - కస్తూరి = ఒక జంతువు, మృగ మదము, కుక్కపేరు.
కస్తు(స్తూ)రినిగతాలు-ఒక దినుసువడ్లు.
కస్తురిప(ట్టీయ)ట్టెలు-ఒక జాతి వడ్లు, ఒక జాతి పూలు, ద్వారబంధమునకు ప్రక్క అమర్చిన గుజ్జుపుతుండ్లు.
కస్తురి పసుపు-గంధహరిద్ర + -సురభి.
కస్తురిపిల్లి-గంధమార్జాలము.
కస్తురిమల్లెచీర-ఒక దినుసు చీర.
కస్తురిమెకము-కస్తురిపిల్లి-గంధమృగము.
కస్తురిపీఁజియ } కస్తూరిఉండెడు జింకబొడ్డు-
కస్తురిపీఁజె } మృగనాభి.
కస్తూరి-కుక్క-పేరు కస్తురి
కస్మీరు-కాశ్మీరదేశము.
కస్వము-త్రవ్విన కాలువ.
కస్సుమను-కోపగించు.

కస్పెము-వీరుగలతావు-చెమ్మనేల, ఒగరు
కహకహ - నవ్వుట. గర్జించుట మున్నగు వాని ధ్వనికి అనుకరణము.
కహకహనవ్వు-కోపముతో నవ్వు.
కహళకాఁడు-కాహళియూఁదువాఁడు.
కళ-భ్రమ, సొమ్మ, రెమ్మ, కొన.
కళంకు-మచ్చ, గుర్తు, చిన్నె, చుక్క.
కళంగి(రి)డి-పుచ్చకాయ-కలెంగిడి.
కళంజా-ఒకటిన్నర వరహాయెత్తు.
కళపట్టు-సొమ్మసిలు-మైమఱచు.
కళపెళ-ఆర్చుట, ఉడుకుటయొక్క మ్రోఁత.
కళబుట్టుట-మూర్ఛ-సొమ్మ. అసావు.
కళవరపాటు-కలఁతపాటు.
కళవరము-ఒకానొక మల్లబంధము
కళవళపడు-తొట్రుపడు, కలవరపడు, కళవళించు, ఉబలాటపడు.
[తహతహ.
కళవళపాటు - తొట్రుపాటు - కలఁతపాటు,
కళవళమగు-కలఁగు, కలఁకఁబారు
కళవళము-కలవరింత-కలఁత-కలఁకు- కలవరము-తహతహ.
కళవళించు-కలఁతపడు, కలవరించు.
కళవళిక-పోలిక, కలఁత.
కళవసము-తోలు-చర్మము-రూ. కళాసము
కళవారు-ఆశపడు, కోరు
కళాంజి / కళాచి / కళాచిక (కలాచి)=తాంబూలము ఉమియు పాత్ర-తమ్మపడిగ, నాట్యభంగిమ, కాళ(ళా)ంజి.
కళాయి-కటాహము=పాత్రలకు పూయు తగరపు పూఁత-లోహపుతొట్టి, కలాయి.
కళాసగందవొడి-లేపనవిశేషము. [సము.
కళాసము-తోలు-చర్మము-కళవసము, కడా
కళాపి / కళాసు ఓడనడపువాడు-కలాపి; బంట్రౌతు. నాట్యభేదము.
కళాసించు-అలయు, బడలు, సొమ్మసిలు.
కళాసిక-తమ్మపడిగ-కళాచిక.
కళింగళము-ఆనకట్ట, అడ్డకట్టు.
కళిపెళ-చూ. కళపెళ.
కళుకు / కళుక్కు ఒక పక్షి, వెలుగు, పొడి, కరణము-తళుకు.
కళ్ది-ఎలుగుబంటి-కల్దెగొడ్డు.
కళ్యము-కళ్లెము, కళ్ళియము. [యగుట.
కళ్లంవెళ్లుట - కుప్ప నురిపిడిపని పూర్తి
కళ్లలో పెట్టుకొను-జాగ్రత్తగా కాపాడు.
కళ్ల-గట్టిపడిన యుమ్మి-కళ్లి-కళ్లె.
కళ్లజోడు-ముక్కద్దములు.
కళ్లము-ఖల=ధాన్యమునూర్చు చోటు.
కళ్లాకు - లేఁత తములపాకు - కవటాకు కన్నాకు. ముందాకు.
కళ్లాపి-కలయంపి, కలాపి, కళ్యాపి.
కళ్లాము-కళ్లము, కలఁకు.
కళ్లాలు-ఇల్లాలు-స్త్రీ.
కళ్లి-(య)=కళ్ల, కళ్లె. రాపి ప్రోగు.
కళ్లియము-కళ్లెము, కళ్యము.
కళ్లు-పేడకడులు, కబళములు
కళ్లుకుట్టు-అసూయపడు. [చనిపోవు.
కళ్లుమూసికొను-ఓపికపట్టు, గుర్తింపకపోవు
కళ్లువిచ్చు-కాయపక్వమగు.
కళ్లె-ఉమి, తెమడ, గళ్ల, కళ్లియ.
కళ్లెము - ఖలీన=గుఱ్ఱముయొక్క నోట తగిలించు సాధనము-వాగె.
కళ్లెమువేయు-నియమించు, నిర్బంధించు.
కళ్లేప-పేడనీళ్లు-కలయంపి, కళ్యాపి.

కా

కా-కదా, కాన్, అని.
కాంగా-కాగా, కావున, అగునట్టి.
కాంచనము-ఎఱ్ఱ(దేవ) కాంచనము =
కాంచు - చూచు, తలఁచు, బిడ్డనుగను,
 భాగ్యముపొందు-రూ, కాను ప-కాన్చు.
కాంచువడియము-కవిరియుండ.
కాంౘ్ర-ఆసురుసురు, ఒక జాతిగడ్డి.
కాంౘ్రించు-కాంౘ్రుమని ఉమియు.
కాంౘ్రింత-కాంౘ్రించి ఉమియుట.
కాంౘ్రు-బెబ్బులి యఱపు, ఉమియునప్పటి
 మ్రోఁత-రూ. గాంౘ్రు.
కాంౘ్రిలు-నేల పగులుచూపు. [పూఁద
కాంౘ్రేగు-కానరేగు +, కామరేను-కడు
కాంతాలపడు-అసూయచెందు.
కాంతాళపడు-బాధపడు, అధైర్యపడు.
కాంతాళము-అసూయ, కినుక.
కాంతాళించు-కోపించు,అసూయపడు.
కాందారి(ప్రొద్దు) } నడురేయి-అద్దమరేయి-
కాందారిమాందారి } ముచ్చుప్రొద్దు. [ము.
కాందారిమాందారిప్రొద్దు-అర్ధరాత్ర సమయ
కాంబోది-ఒక దినుసు సస్యము
కాఁక-వేఁడిమి, తపము, జ్వరము. కినుక,
 వెత, కాఁగుడు-రూ. క్రాఁక
కాఁకచేయు - కాఁపువెట్టు, నేర్పుగడించు,
 వేఁడిచేయు. [పఁబడు.
కాఁకదేలు-గడిదేలు, గడుసుమీలు, తపిం
కాఁకనీరుడితెవులు-అతిసారము, గ్రహణి.
కాఁకర-కారవేల్లము = కారవి +
కాఁకరపాదు-కాండవల్లి +

కాఁకరపువ్వత్తి } కాలునప్పుడుకాఁకరపూవు
కాఁకరవత్తి } వంటి రవ్వలు వెదజల్లెడు
 ఒక దినుసు బాణసంచు-కాకరకాయవలె
 గలుకుగా నుండును.
కాఁకరా-సూర్యుఁడు-వెలుఁగుఱేఁడు
కాఁకలుతీరు-కడగండ్లుపడు, ఆరితేరు.
కాఁకవడు-కాలు,కుందు,కోపించు,తపించు.
కాఁకవెలుఁగు- సూర్యుఁడు-ఎండదొర,
కాఁగన్-కనుక, కావున. కాఁబట్టి.
కాఁగఁబోలు-ఔనెమో-కాఁబోలు.
కాఁగడా-చేదివటి-కాఁగునట్టిగడ-దివ్వెకోల
కాఁగాని-కూడని, కాకాని, తగని.
కాఁగు-వెచ్చచేయఁబడు, వెతనొందు, కో
 పించు, దేకిసా, కుండ, బాన.
కాఁగుడు-కాఁగుట,కాఁక, రూ. క్రాఁగుడు.
కాఁచి-కాకమాచి = కాసర +-కామంచి,
కాఁచర-కాకహార = కాసర +
కాఁచు-కాఁగఁజేయు, కాల్చు, కవిరి, మాం
 సము-రూ. క్రాఁచు.
కాఁచువడియములు-కవిరియుండలు.
కాఁచుమేఁపరి-రక్కసుఁడు-మాంసాశి.
కాఁజ-ఒక జాతి కలుపుమొక్క.
కాఁజిర-కాఁచర, కాసర.
కాఁజేయు-కావించు,దొంగిలించు,వెచ్చించు
 చంపు, ముగించు, పోఁగొట్టుకొను.
కాఁటు-కటు = గంటు-గాయము.
కాఁడ-కాండము = తొడిమ, కూరాకులోని
 ఈనె, తామరతూడు, నాళము, కమ్మ.
 ఒకసేద్యపు పనిముట్టు.

కాఁడి-బండివాఁగలి మున్నగువాని అడ్డకఱ్ఱ-యుగము. కాఁడికఱ్ఱవంటి ఆయుధము, కడుగువీరు, కాఁవృడుగంజి.

కాఁడిగట్టు - రెండు పొలములకు నడుమ హద్దుగా నేర్పఱచిన చిన్నగట్టు.

కాఁడిపొత్తు - రైతులు తమలో తాము సాయము చేసికొను సేద్యము.

కాఁడిమాను | కాఁడికొయ్య - కూబరము - కాఁడిమ్రాకు | నొగ.

కాఁడిసుడి-ఎద్దునకు అఱ్ఱుపై నుండు సుడి. (తోడి ఎద్దునకు కీడు)

కాఁడు-నాటు,దట్టమగు,పగులు,చిక్కనగు, గ్రుచ్చుకొను, తిరపడు, క్రమ్ము.

కాఁదారి(ప్రొద్దు)-వినిరేయి, అద్దమరేయి - కాఁదారిమాఁదారి-కాందారిమాందారి.

కాఁపడము - కాఁచుట-కాఁపుడు.

కాఁపత | శూద్రస్త్రీ. కాఁపుకులమునఁ బుట్టి
కాఁపది | నది, రూ. కాఁపుది.

కాఁపించు-కాఁగు(కాఁచు)నట్లు చేయు.

కాఁపుండు-నివసించు, కాపాడు.

కాఁపు-రైతు, శూద్రుఁడు, కావలివాఁడు, సంసారి, కాఁపురము, కాఁపడము

కాఁపుడు-కాఁపడము, కాఁచుట.

కాఁపుది-కాఁపది. కాఁపత, కాఁపుపడుచు.

కాఁపురము-ఉనికిపట్టు, సంసారము.

కాఁపురించు-నివసించు,ఉండు,ఇమ్ముకొను.

కాఁపువచ్చు-నివాసమునకై వచ్చు.

కాఁపువాఁడు-శూద్రుఁడు, అడుగు పుట్టువు.

కాఁపువెట్టు-రక్షణపెట్టు-పొప్పులపై వేఁడి వస్తువుల అద్దు. [పోవు.

కాఁపుపోవు-కాఁపురమునకై పోవు, వలస

కాఁబట్టి-కనుక. కావున, కాన, కాఁగా,

కాఁబట్టు-కావలసియుండు. అక్కఱపడు.

కాఁబడు-అగు, ఒప్పిదమగు.

కాఁబోలు-కావచ్చు, కాఁనేమో,కాఁగఁబోలు.

కాక-లేక,తక్క,కాని,కా(వు)త.చిన్నాయన

కాకపోవు-అవకుండు, చెడిపోవు.

కాకమల్లి-అడవిమల్లె + కారుమల్లె +

కాకరి-ఒంటరి, ఏకాకి, వ్యర్థుఁడు.

గ్రాకా-కార్యసాధనమునకై చేయు సేవ.

కాకాదు-ఎంతమాత్రమును కాదు.

కాకాలి-కలిగొట్టు + -కారుకొల్లి +. అడవి ఉలవలు, కాకోలి

కాకాలుగుణించు-కాగుణింతము వ్రాయు.

కాకి-కాక = కాకా యనునది-గుమికాఁడు-వాయసము, కొలఁది,చిన్నది, తక్కువది.

కాకికలువ-కాకకైరవ = అల్లిపూవు.

కాకిగూడు-పీడము, చిన్నకుప్ప.

కాకిగోల-పదార్థము లభించినంతనే కాకు లన్నియు చేరి చేసెడు గోల.

కాకిగోలచేయు-అర్థములేని సందడిచేయు.

కాకిచంపు-తెలుపు నలుపు ఎఱుపురంగుల కాయలు కాచెడి చెట్టు.

కాకిచిప్ప-కప్పచిప్ప-నీటిగుల్ల.

కాకిచూపుచూచు-మెల్లకంటిచూపు పెట్టు.

కాకిచెమ్మలు-మూర్ఛలోఁ గలిగెడు పెక్కు-వికారములు-కాకిసొమ్ము.

కాకిచెలుకు-కుందుటెల్లు-కనుపుగడ్డి

కాకిచావు-దిక్కులేని చావు.

కాకితము-కాగిదమ్ = వ్రాయఁదగిన పత్రము-చీటీ-రూ. కాగితము.

కాకితమ్మ-కాకతీయుల కులదేవత.
కాకితీఁపు-కాకిచెమ్మలు-కాకిసొమ్మ
కాకితుమి(మ్మి)కి } నల్లతుమికి + - కాక
కాకితూఁకి } నాస +
కాకిదము-కాకితము, కాగితము.
కాకిదొండ - కాకతుండి = అడవిదొంత +
కాకిదోర-ఎఱుపు కలిసిన నలుపు
కాకినేరడ-నల్లమబ్బు-నీలిమేఘము.
కాకినేరేడు - నేలనేరేడు-కాకజంబువు. +
కాకిపిట్ట-కాకి-గుమికాఁడు.
కాకిపెంపుడు కోయిల-కాకపుష్టము.
కాకిపెసర-సిల్లపెసర-కాకముద్గ +
కాకిబంగారు-అభ్రకపు బేకు మైకా
కాకిబరపట-కాకిగడ్డి-కలుపుమొక్క
కాకిబాతు-అడవిబాతు, వనపిప్పలము.
కాకిబుడ్డాకు-ఒక జాతి కలుపుమొక్క.
కాకిబేగడ-కాకిబంగారు-అభ్రకపు తేకు
కాకిబొంతరాయి-చిట్టెముకట్టినఇటుకరాయి
కాకిబొచ్చ-నల్లని బొచ్చచేఁప
కాకిముక్కులు-ఒక దినుసు నల్లవడ్లు.
కాకిమేడి-బమ్మమేడి + కాకోదుంబరి
కాకితెక్కలు-ఒక దినుసు వడ్లు, జులపాలు
కాకితెక్కాకు-ఒక జాతి కలుపుమొక్క.
కాకిపెల్లు-వ్రాఁతసాధనమగు తెల్లుగడ్డి
కాకివన్నె(జెట్టీ)-పంచెపు కోడిపుంజు
కాకివెదురు-ఒక జాతిగడ్డి-ముంజేక్షువు
కాకిసొమ్మలు } కాకితీఁపు-కాకిచెమ్మలు,
కాకిసో(పా)మాలు } వెట్టిచేష్టలు
కాకు - గాసి, నింద, ఈసడింపు, అవమానము, నలఁగుడు, వట్టిది, వమ్మైనది, చెల్లాచెదరైనది, కళలేనిది, కలఁగినది
కాకుఁదనము-చెడుపని.
కాకుచేయు - అణఁగఁగొట్టు, లోఁగొను. క్రిందుపఱచు, దండుగచేయు, ఓడించు.
కాకున్నె-కదా, కాదా, కాకపోవునే.
కాకుపడు-కలఁగు,కలవరపడు
కాకుపఱచు } లొంగఁదీసికొను, కలవర
కాకుసేయు } పెట్టు.
కాకేమి-అగుననుట, అదే, కాకయేమి.
కాకోటి-కావటి = కావడిబద్ద
కాగడా-దివ్వటి, వాసనలేని మల్లెపువ్వు.
కా(గ)గితము } కాగిదము-జాబు-చీటి, కాకి
కాగిదము } తము హి. కాగజ్.
కాఁగిలించుకొను-కౌఁగిలించుకొను.
కాగిస-ఒక దినుసు చేఁప.
కాటుకఱాయి-సువీరదేశమునఁ ప్రవహించెడు యమునానదియందుఁ బుట్టినది - సౌవీరాంజనము-ఉల్లిపాషాణము
కాటుకతేకులు-ఒక దినుసు వడ్లు
కాటుకతేకులపాము - కాటుకవలె నల్లనగు పొడలుగల పాము-పురిపెంజెర.
కాటుకకట్టు - చచ్చినవాని కండ్లకు కాటుక పెట్టుట, ఒక కట్టు. [తెగు లేర్పడు
కాటుచేయు - మోసగించు, వరిపంటకు
కాటుకొలుపు-ల్బు-ఉసికొలుపు
కాటుపడు-గాయమగు-క్షతమగు
కాటుపెట్టు-కఱచు, గంటుపెట్టు
కాటుబంటు-కఱచునది-కుక్క.
కాటుబొగులు-పండీపండని స్థితి
కాటులాడు-జగడమాడు-కొట్లాడు. [తప్పు.
కాటువడు - గాయపడు-అడవిలో త్రోవ

కాటువోవు-కాటువాసనకొట్టు.

కాటెజ్జి | ఒకానొక(క్షుద్ర)వనదేవత *స్త్రీలు
కటేఱి | రక్తస్రావమువల్ల గుడ్డలు ఈడ్చు
వ్యాధి.

కాట్రగడ-కంచెకోట-కంపకోట,

కాట్రేఁడు-చూ కాటిఱేఁడు.

కాట్లమారి-కయ్యాలమారి.

కాట్లాడు-పోట్లాడు-కొట్లాడు

కాడ-ఖటిక = కడ్డీ. బలపము, దగ్గఱ

కాడగొను-నాటుకొనిపోవు.

కాడచె(జె)ముడు-కాండస్నుహి-సుమంత
డగ్ధ+, గండీరి+.

కాడారంబము-మెట్టసేద్యము.

కాడు-కటము = వల్లకాఁడు. కీడు, చికాకు,
మఱపు, కాన, కాఱు, వేఁడెక్కు,

కాడుచేయు-చెఱచు, చంపు. మీఱు. కలచు,
పిడుచు. క్రిందుచేయు.

కాటుపడు - కలఁతపడు, కనఁబడకుండు,
దారితప్పు, చెడు, నీతితప్పు.

కాడుపఱుచు(ర్చు)-కాడుచేయు

కాడుపాటు-కాడుపడుట.

కాడువెట్టు-చిక్కులఁబెట్టు, నాశనము చేయు,
శ్రమపెట్టు. చంపు.

కాడొనరించు-కాడుచేయు.

కాడ్పాటు-కలఁతపాటు, చేడ్పాటు, మఱుఁగు
పాటు, దారితప్పుట.

కాడ్లుకడుగు-కాళ్లుకడుగు. (శా-కోశ)

కాణము-ఖాదనమ్ = దాణా, వంశపరంపరా
గతమైన భూమియొక్క అనుభవము.

కాణయాచి | ఆటపట్టు, అలవాటు. చాల
కాణాచి | కాలమునుండి అనుభవములో
నున్నది. [వాఁడు-చిరకాలవాసి.

కాణాచికాఁడు - చిరకాలానుభవము కల

కాణాచియగు-నివాసము చేసికొను

కాణి-కాకణి = కాని. బిండికాఁడి.

కాణిక-కానుక, కట్నము. (శాసన)

కాణియాచి-చూ, కాణయాచి. కాణాచి.

కాత-అవుఁగాక-కావుత, కాక.

కాతరచేయు-లక్ష్యపెట్టు, ఆదరము చూపు.

కాతరపడు-వెతనొందు, తత్తఱపడు.

కాతరిల్లు-వేడుకపడు. ఉత్సహించు. సిద్ధ
పడు, భయపడు.

కాతరుచేయు-లెక్కచేయు. ఆదరముచూపు

కాతా-వ్యాపారపు లెక్క-ఖాతా.

కాతాళము-కోపము, అసూయ, పిఱికితనము,
పోలిక-రూ. కాంతాళము.

కాతాళించు-కోపించు.

కాతీరుచేయు-కాతరుచేయు, లెక్కచేయు.

కాదను-వ్యతిరేకించు, మెచ్చకుండు

కాదా-కద, కదా, అగునకా.

కాదు-సరిపడదు, కాదే, విరోధము.

కాదె-కద-కదా-కావా. [కావున,

కాన-కాననమ్ = అడవి, కాడు కోన, కనుక.

కానంబట్టు-కనఁబడు-కనుపట్టు.

కానఁబడయు-చూచు, కను.

కానఁబడు-కనుపించు, కాననగు, కన్పడు.

కానక-చూడక, ప్రసవింపక.

కానకతను-లేకలేక పడయు.

కానగ-కానుగ, గానుగచెట్టు.

కానగు-కానైన, కానున్న.
కాననగు-కనఁబడు, కన్పించు.
కాననిది-గ్రుడ్డిది-అంధురాలు.
కానని వాఁడు-గ్రుడ్డి-కానరానివాఁడు.
కానపుంజు-అడవికోడి, పొదకోడి,
కానమి-చూడకపోవుట-ప్రసవింపమి, కనమి
కానరానడుగులమేటి | అగపడనికాళ్లుకలది-
కానరానికాళ్ల యది | పాము-గూఢపాత్తు.
కానరానిచుక్క-అభిజిత్తు-బొమ్మరిక్క-
కానరేఁగు-ములువెలమ +. కాంద్రేఁగు-
కాన్రేఁగు-బ్రహ్మపాదపము +.
కానవచ్చు-కానఁబడు, కాననగు.
కాని-ఎకరములో సగము, చెడ్డది. తగనిది,
లెప్ప, ఊఁతపదము, తక్క, అణాలో
నాల్గవవంతు నాణెము-రూ. కాణి-కాకణి,
కానిక-కట్నము, కప్పము, దేవునికానుక,
కనుట [నాణెములు.
కానికమాడలు-కానుకగా నిచ్చిన బంగరు
కానికి-కానుపు, దృష్టి-కాన్కి.
కానికిఁగొను-తక్కువ యిచ్చు-లెక్కచేయు.
దృష్టికితెచ్చు.
కానికులము-చండాలజాతి.
కానికూడు-అన్యాయపుసొత్తు
కానికె-కానిక, కానుక, కాన్క, కట్నము,
కానిచ్చు-జరుగనిచ్చు- నెఱవేర్చు
కానిది-కూడనిది, చెడ్డది.
కానిపని-చెడ్డపని-దుండగము, చెడుగు.
కానిపించు-కనఁబడు-కనఁబఱచు.
కానిపేరిది-పనికిరానిది, ఇష్టములేనిది,
కానిపోని-కానిదియు పోనిదియు, లేనిపోని
కానిమాట-అనరానిమాట-అశ్లీలము.
కానిమి-కాకపోవుట. [ఎంబెన్న.
కానివాఁడు - తగనివాఁడు, కిట్టనివాఁడు-
కానీ-కాని, అల్లే. వల్లె. కానిమ్ము.
కానీ(య)మి-కానీయకపోవుట.
కానీరా-వెలపించుమాట
కాను-చిక్కని మజ్జిగ.ఉప్పుగడ్డి, రీతి, వేళ.
అగుచుండగా. హేతువు, స్థలనిర్దేశము.
కానుత-చూ. కానిక(కె)- కాన్క.
కానుక(లందు)లెత్తు-బహుమతులొందు.
కానుకలిచ్చు-బహుమతులిచ్చు.
కానుక(వెట్టు)సేయు-కానుకలిచ్చు.
కానుగు(గ్గు)-గానుగు + క్రానుగు +
కానుగోయి-ముల్కీ ఉద్యోగి, మండలాధికారి
కానుచు(న్చు)-చూచు-కాంచు.
కానుపించు(కొను)- కానిపించు.కాన్పించు,
కానుపు (న్పు)-బిడ్డనుకనుట-చూపు-కాన్పు.
కానోపు-ఔనేమో ? కాఁబోలు,
కాన్క — రూ. కానుక, కానిక.
కాన్కి - కానికి, కానిక, కానుక, దేవునకు
సమర్పించు ద్రవ్యము-కట్నము.
కాన్పుకెక్కు-ప్రకాశించు, కనఁబడు
కాన్రేఁగు-అడవిరేఁగు + -కాంద్రేఁగు +
కాపంతము-కుక్క మెడకుఁగట్టు కొయ్య.
కుక్కను గట్టెడురాడు.
కాఁప(త)ది-కాఁపుజాతి ఆఁడుది-కాఁపుది.
కాఁపరి-కాపాడువాఁడు-రక్షకుఁడు.
కాపలా-కావలి, కాపుదల, కాపుదారి.
కాపాడు-కాచు, ప్రోచు, సాఁకు.
కాపాయము-పొదుపు, మితవ్యయము.

కాఁపించు-కాపాడఁజేయు, కోరు.
కాఁపిడు-కాపుంచు-కావలియుంచు.
కాపుంచు-కాపలాయుంచు. [రైతు.
కాఁపు-కాయకాయుట, కాపాడుట, కావలివాడు
కాఁపుకాఁడు-కాపాడువాఁడు-కాపరి, రైతు.
కాఁపుచేయు-విరోధించు.
కాపు-రక్షణము-కావలి, కాపలా.
కాపుగడ } -కాపాడుట. కాపు, కావలి,
కాపుదల } ఏడుగడ.
కాపుకూలి-పసులకాపరి కిచ్చు భృతి.
కాపుదారి-కాపల, కావలి, రక్షణ.
కాపుదిగు-కాయలుకాచు.
కాపురముకూల్చు-ఆలుమగలనువిడఁదీయు
కాపెట్టు-కాపుండు, కాచుకొను, కనిపెట్టు.
కాపేయము-పొదుపు. రూ. కాపాయము.
కాఫిగింజలు-మ్లేచ్ఛఫల + -అటంత్రి +
కాబేజి-పుష్పగోభి-మధ్యపుష్ప +
కామ-మగగుఱి, చనుమొన, కలువకాడ, కూరకాడ, గొడుగుకఱ్ఱ, జెండాకఱ్ఱ మొ॥
కామంతూతు-కామదహన నాటకము.
కామం(జి)చి(పూరి)-నిమ్మగడ్డి, కాసర +,
కామక-తప్పకుండా.
కామణ్ణ-కాముఁడు, మన్మథుఁడు (శా-కోశ)
కామదార్లు-ఒక దినుసు వడ్లు.
కామప్ప-వర్షమునకై కాపులు ఊరేగించి ఊరినడుమ తగులఁ బెట్టెడు కామదేవుని ప్రతిమ.
కామలు-అంచులు చనుమొనలు, చామలు.
కామసజ్జ-శివయోగియొక్క పరికరము.
కామాక్షి-యోగులు తాల్చెడు ఒక నగ, ఒకా ఒకానొక వాద్యము.
కామాటకముచేయు-పటాటోపము చేయు.
కామాటము-పెద్దయెత్తున చేయుపని, కూలి పని, కుటుంబ సామగ్రి.
కామాటి-(టీ)-కార్మికుఁడు-మట్టి పనివాఁడు
కామాటీలు - నెల్లూరువాసులగు అగ్నికుల క్షత్రియులు, బొంబాయిలోనున్న తెనుఁగు వారు. పోకిరీలు.
కామాల-కామల = కన్నులు పచ్చఁబడు రోగము, కాఁబోలు, హావాల. రూ. కామెల.
కామాలి-కామెరరోగి.
కాము-కానుఁగు + -కరంజము +
కాముక = నిక్కచ్చిగా, నిష్కర్షగా, తప్పక
కామునిపున్నమ-ఫాల్గుణ పౌర్ణమి, హోలీ.
కామెర(ల)-కామల = కామాల, కామెల.
కామోను-కాఁబోలు, కామాల.
కాయ-వీణెసొరకాయ, చెట్టుపిందె, ఒక చిన్న పురుగు, పొక్కు, కంటిదుర్మాంసము, సీసా, ఓటమి, చెడిన ధాన్యము, కల్లులొట్టి, కాఁపు.
కాయకంటి - పాపవశమున కాయకాచిన కన్ను కలవాఁడు-కుబేరుఁడు.
కాయకన్ను-కాయకాచిన కన్ను.
కాయకన్నేటి-కాయకంటి-కుబేరుఁడు.
కాయకము-బ్రతుకుఁదెరువు-వృత్తి, మోస
కాయకసరులు-పచ్చికాయలు. పిందెలు.
కాయకా(యు)ఁచు-కడుపుఫలించు, ఫలించు
కాయకాఁడు-వేఁటకాఁడు-మృగయుఁడు.
కాయకాలు-బూటకము, కల్పన.
కాయ(తరక)రాలు-కొద్దిపలుకుగల గింజ.
కాయపటుచు-నిర్ణయించు, నిరుకుచేయు

కాయపెండలము-తీఁగె పెండెలము.

కాయపొట్టు-కాయధాన్యముల పొట్టు.

కాయము-బాలెంతలమందు, గుజ్జుమందు

కాయలరాసి-తప్పవడ్ల ప్రోగు.

కాయిద-ఏటేట వేలము వేయు భూమి మొ॥

కాయిదా-చట్టము, కట్టుదిట్టము.

కాయిలా-రోగము-దీర్ఘవ్యాధి.

కాయు-కాస్=కలుగు, ఎండప్రసరించు, కాపాడు, కాయలుపుట్టు.

కాయువు(య్యి)-చెలిమి, వలఁపు, ఎఱుపు.

కారంచుట్లు-చక్కిలాలు, జంతికలు

కార(కపివెంద)-కపింద-కాసమర్దము.

కారగ్గి-కార్చిచ్చు-ఎరగలి-దావాగ్ని.

కారచేఁప-ఒక దినుసు చేఁప.

కారటుదుంప-గాఁజరగడ్డ-ఎఱ్ఱముల్లంగి.

కారడుగు-రెండవకాపు-చిఱువడ్లు.

కారనక-కారణికః=రాజపుత్రుల గురువు.

కారపాకులు-కారముగల తమలపాకులు.

కారపుఁజెక్క-దాల్చినచెక్క-గుడత్వక్కు

కారపుఁబడుగు-గంజిపట్టిన నులిపడుగు

కారపుఁబూంది } కారముగనుండెడు పూస
కారపుఁబూస } ఆకృతిగల పిండివంట.

కారపుమన్ను-క్షారమృత్తు=చవిటిమన్ను.

కారము-క్షారము=ఒట్టి-గాటు, కటువు. చౌడు, బిడ్డలమందు, కప్పము.

కారముచల్లు-మోసగించు-కికురించు.

కారమెత్తు-తాటిదోనెతో నీళ్లుతోడు, మిర్చి కారము తగులు.

కారయిల్లు-చెఱసాల-బందిఖాన-కార.

కారవెట్టు-చెఱఁబెట్టు, బందిగొను, పట్టుకొను

కారాకు-పండుటాకు, చొక్కాకు, సొరుగాకు

కారాకూరము-కలఁత, బలిమి, కలఁచునది, కదలిక కలది. [రించు.

కారాకూరముచేయు-తత్తఱపెట్టు-బలాత్క-

కారాట-క్రమ్ముకొనుట, విస్తరించుట.

కారాడించు-తిరుగఁజేయు-త్రిప్పు.

కారాడు-నడపు, తోలు.

కారామణులు-నల్లబొబ్బర్లు.

కారామ(ము)ళ్లు-తెల్లఅలచందలు.

కారాలుమిరియాలునూరు - కసరు, తిట్టు, కేకలువేయు, రుసరుసలాడు.

కారాలు-మురుకులను భక్ష్యవిశేషము.

కారావు-అడవియావు-వనధేనువు.

కారింగువ - గాఢైన వాసనగల ఇంగువ - జంతుక. [చిన్నపుచ్చ.

కారించు - బాధించు - కాలించు, చంపు,

కారికము - చలువచేయని క్రొత్తబట్ట-అనాహతము.

కారిజము - కాలేయము = కడుపులో నీటి తిత్తికి దిగువ నుండెడు మాంసఖండము-

కారియ-నలుపురంగు, హింస-రూ. కాలియ.

కారియము-కార్య=పని, కర్మము

కారిసము-కార్శ్యము=పీరసము, బాధ

కారు - నలుపు, అడవి, ముదిమి, చౌడు, నేల, ఉప్పన, తాంబూలపుగార, జ్యేష్ఠము మొదలు నాల్గేసి నెలల కాలము, రెండవ కారు పైరు.

కారుకంద-అడవికంద+-వనకుండలి+

కారుకుక్క-తోఁడేలు-అడవికుక్క.

కారుకూఁతలు-ఎదకోడిపుంజు కూయుకూఁత, పొగరుకూఁత, వదరుటలు, దబ్బరలు.

కారుకూనలు-గుమాస్తా, సుంకరి.
కారుకొను - క్రమ్ముకొను, నలుపెక్కు, కూడఁబడు, వేరునాటుకొను, మించు, ఒగరెక్కు, రూ. కార్కొను.
కారుకొమ్ము మెకము-దుప్పి-రామము.
కారుకొట్టి } అడవియులవ - కలిగొట్టు -
కారుకొల్లి } కార్కొట్టి-కార్కొల్లి.
కారుకోడి-అడవికోడి-కానపుంజు.
కారుక్రమ్ము-నల్లనగు, దట్టమగు
కారుఖానా-కర్మాగారము-కార్ఖానా.
కారుగచ్చ-అడవిగచ్చ-బావంచాలు.
కారుగెనసు-అడవిగెనసు.
కారుగురివెంద-స్థాలిపర్ణి +
కారుగొట్టె-అడవిగొట్టె-వానరాక్షసము.
కారుగోఁగు-కొండగోఁగు-అడవిగోఁగు.
కారుచిక్కుడు-కోలశింబి, కంబళిచిక్కుడు
కారుచిచ్చు-కారగ్గి-దావాగ్ని-కార్చిచ్చు.
కారుచెఱకు-అడవిచెఱకు, వెఱ్ఱిచెఱకు
కారుచు-నాటఁజేయు-కారించు.
కారుజనుము-గిలక-శణపుష్పి +
కారుజల్లు-రెండవమాఱు పైరుజల్లు.
కారుజొన్న-ఎండకాలమున చల్లెడుజొన్న.
కారుతుంగ-అడవితుంగ +
కారుతొగరి-తొగరితీఁగ-తువరిక. [లవు
కారుతొలపి-అడవితొలపి-విషఘ్ని, నిద్రా
కారుదున్న-అడవిదున్న-కాసరము
కారునిమ్మ-అడవినిమ్మ-వనజంబీరము.
కారునీరు-ఉప్పునీరు.
కారునువ్వు } అడవినూవు - జర్తిలము +
కారునూవు }

కారునెల్లి-అడవినెల్లి-వనాగ్నిమంథము.
కారుపంది-అడవిపంది-వనకరి
కారుపట్టు-మత్తెక్కు, పొగరెక్కు.
కారుపసుపు-అడవిపసుపు.
కారుపిప్పలి-అడవిపిప్పలి.
కారుపిల్లి-అడవిపిల్లి-బావురుపిల్లి
కారుపుంజు-కానపుంజు-పొడకోడి.
కారుపున్నమ-జ్యేష్ఠపూర్ణిమ.
కారుపెసర-అడవిపెసర-కాకముద్గ +
కారుపోఁక-అడవిపోఁక-పల(శైల)పూగము
కారుపోతు-అడవిదున్న-ఎనుపోతు.
కారుప్రత్తి-అడవిప్రత్తి-వనకార్పాసి.
కారుబచ్చలి-అడవిబచ్చలి-వనకలంబి.
కారుబారి-కార్యకర్త, కిర్బరి.
కారుబారు-వ్యవహారము. [ఈర్ష్యచూపు.
కారుబారు(లు)చేయు - ద్రోహముచేయు,
కారుబీర-అడవిబీర, పెద్దబీర.
కారుబుడమ-అడవిబుడమ-తీవ్రగంధము.
కారుబ్బు-జంపుతుల కడుపుబ్బు వ్యాధి
కారుమ(ల్లియ)ల్లె-అడవిమల్లె- వనచంద్రిక
కారుమామిడి-పెద్దమామిడి-ప్రియాలము.
కారుమినుము-అడవిమినుము-ఆర్ద్రిమాష.
కారుమునగ - అడవిమునగ - మురంగి -
కారుముల్లంగి-అడవిముల్లంగి +
కారుమెఱుఁగు-వర్షాకాలపు మెఱపుతీఁగ.
కారుమేఁక-అడవిమేఁక-ఇడిక్కము.
కారుమొగులు-వర్షాకాలపు మబ్బు.
కారువరి-ఎండకాలమునఁ జల్లెడు వరి.
కారుమొసలి-నక్రవిశేషము-కుంభీరము.
కారుఱ-తిల్లి-పక్షివాక్కులు.

కారుల్లి-ఒక జాతి ఉల్లి.
కారువావిలి-మరుత్పత్రి +
కారుసంపెఁగలు-ఒక దినుసువడ్లు.
కారూరు-అడవిపల్లె-శబరాలయము.
కారె-క్షార = ఉప్పుగడ్డి-కాసు.
కారెకంది-నల్లకంది.
కారెనుపోతు / కారెనుము } అడవిదున్న-కారుపోతు
కారెబొతులు-ఒక దినుసువడ్లు.
కారెము-నీరెత్తెడు తాటిదోనె-చేఁద.
కారెమెత్తు-కారెముతో నీళ్లుతోడు.
కారేఁగు-కానరేఁగు-కాన్రేఁగు-కాంద్రేఁగు.
కారేలకి-అడవియేలకి-బృహదేల +
కారొద్దెము-అధిక్షేపము, హేళన.
కార్చిచ్చు-కారుచిచ్చు-ఒకజాతి పందెపుకోడి
కార్చు-కారుచు, కారించు.
కార్తి - క్రాంతి = కృత్తిక - మంగలకత్తి రూపురిక్క-సూర్యుఁడుండు నక్షత్రము.
కార్తికములు-ఒక దినుసువడ్లు.
కార్తె-కృత్తిక = మంకలకత్తి రూపురిక్క
కార్తెమూల - కృత్తికా నక్షత్రపుదిక్కు - ఈశాన్యము.
కార్పసరము-అడవి (జంతువు) గేదె.
కాఱడవి-అట్టమైన అడవి.
కాఱడి-దూఱు, తిట్టు, అట్టు, ఆఱడి.
కాఱించు-బాధపెట్టు-కారించు,
కాఱియ-కారిక = కడగండ్లు, కస్తి, వెత, కక్కసము. [ఎడు.
కాఱియప(వ)డు-యాతనపడు, ఇడుములు
కాఱియపె(వె)ట్టు - పీడించు, కష్టపెట్టు.
కాఱు-క్షర్ = రాలు, కుమ్మరిలు, ఒలుకు; దే-పట్టుకాఱు, కామవికారము, తెలివిలేమి, వర్షర్తువు, దట్టమైనది-తఱచు.
కాఱుకంద-కారుకంద.
కాఱుకొను-కారుకొను [శృంగమృగము.
కాఱుకొమ్ములమెకము - దుప్పి - సాంద్ర
కాఱుకోడి-పొంచి వేటాడు ఒక పక్షి.
కాఱుచిచ్చు-కార్చిచ్చు
కాఱుచు-కార్చు, కాఱఁజేయు.
కాఱుదున్న-అడవిదున్న.
కాఱుదూఱుపడు-మిక్కిలి నిందపడు.
కాఱునిమ్మ-అడవినిమ్మ.
కాఱునూవు-అడవినువ్వు.
కాఱునెల్లి-అడవినెల్లి
కాఱుపంది-అడవిపంది.
కాఱుపసుపు-అడవిపసుపు.
కాఱుపిప్పలి-అడవిపిప్పలి.
కాఱుపుంజు-అడవిపుంజు.
కాఱుపోఁక-అడవిపోఁక.
కాఱుపోతు-అడవిపోతు.
కాఱుప్రత్తి-అడవిప్రత్తి
కాఱుబచ్చలి - కాఱుబీఱ, కాఱుబుడమ, కాఱుమల్లె, కాఱుమామిడి, కాఱుమినుము, కాఱుమునగ, కాఱుముల్లంగి, కాఱుమేఁక, కాఱుమొగులు, కాఱుమొసలి, కాఱుసంపెఁగలు మున్నగువానికి లఘురేఫరూపములు చూచుకొననగును.
కాతొట్టెకాఁడు - పరుషముగా మాట్లాడు వాఁడు - గర్వితుఁడు. [మాట.
కాతొద్దెము - పెళుసుమాట - కట్టెవిఱుపు

కాలఁదన్ను(దాచు) } -తోసిపుచ్చు.
కాలదున్ను }

కాలరి - కాలిబంటు. దూత, ప్రయాణపు పన్ను-రూ. కాలారి.

కాలరివాఁడు-దారి నడుచువాఁడు-బాటసారి.

కాలవ = కాలువ.

కాలవేయు-కాల్చు, మండఁజేయు

కాలసంచ-ఒక పశువ్యాధి-కాలివప్పె.

కాలాఁగు-నిలద్రొక్కుకొను - కాఁబూఁదు, కొంతకాలమాఁగు.

కాలాడు-నడచు, నడయాడు

కాలారి-చూ. కాలరి.

కాలారివాఁడు-కాలరివాఁడు.

కాలికంచములు- ఇసుకయందుకాలితోకంచమువలెచేసిఆడెడుబాలక్రీడ-అందలములు

కాలికడ-కాళ్లంచి పరుండువైపు-కాళ్కడ

కాలికడియము-అందె-నూపురము

కాలికట్టు-పావకోడు-అడిగట్టు, పావాలు.

కాలికొద్ది-కాటకొలఁది. [జబ్బుగాలి.

కాలిగాలి-పశువులకాళ్ళకు పుట్టుపడునట్టి

కాలిగూ(డు-గూ)డువలెపేర్చిన జొన్నకుప్ప

కాలిడు-అడుగుపెట్టు, చొచ్చు

కాలితెరువు } -కాలిబాట-ఎకపది. ఒకఁ
కాలిత్రోవ(దారి) } డు మాత్రమే నడువఁ
కాలిదోవ } దగినదారి.

కాలినడ(క)-పాదచారము.

కాలిపారువ-ఒక మల్లబంధము-కన్నాత.

కాలిపుట్టువు-శూద్రుఁడు-చౌదరి-పాదజుఁడు

కాలిబంటు-కాల్బంటు-కాలరి, కాలారి.

కాలిబందము-చెట్టెక్కు సాధనము.

కాలిబోను-కాలియురి-కాలురి.

కాలిమూక = కాల్బలము-పదాతిసేన.

కాలివప్పె = కాలసంచ. [బూతము.

కాలియ-కాళి = కొరవితాల్పు. దయ్యము,

కాలిసంకెల-పనుల కడ్డము వచ్చుట.

కాలు-మండు, పాదము, పద్యపాదము, నాల్గవవంతు, మంచపుకోడు

కాలుకంబము-ద్వారబంధపు కమ్మి.

కాలుకదల్చు-ముందడుగు వేయు.

కాలుకొ(గొ)ను - మండు, ప్రసరించు. కాలుంచు, నడచు, విలుచు.

కాలుకొలుపు-కాల్చు, మండించు, నడిపించు, చెలరేఁగఁజేయు. [వాఁడు.

కాలుగాలినపిల్లి-బాధచే అటునిటు పరుగెత్తు

కాలుగిద్ద-గిద్దలో నాల్గవవంతు.

కాలుచు-మండించు, కాల్చు, కాల్పించు.

కాలుచ్చు-వేఁట పనిముట్టు-కాలిబోను.

కాలుజాచు-యత్నించు, సిద్ధమగు, వ్యతిరేకించు, అసమర్ధతను దెల్పు.

కాలుజారు-పనిలో పొరపడు. [వంతు.

కాలుతళిగె-కంచెడు పదార్థములో నాల్గవ

కాలుత్రొక్కుకొను-తొట్రుపడు.

కాలుదన్ను-కాలూను, కదలకనిల్చు.

కాలుదివిటి } ప్రభువులు నడచునపుడుకాళ్ళ
కాలుదివియ } కుఁ బట్టెడి దివ్వె-కాగడా.

కాలుదువ్వు-సిద్ధపడు.

కాలుదూయు-పాఱిపోవు. లేచిపోవు.

కాలుదెరువు-కాలి(దోవ)బాట.

కాలుద్రవ్వు-కయ్యమునకు సిద్ధపడు.

కాలుద్రొక్కు-పెండ్లాడు, వెన్నాడు, నిలుచు, చేరు, తిరపడు, కదియు. [చంపు

కాలునకందిచ్చు-యముని వశము చేయు.

కాలుపట్టు-ఆశ్రయించు, చేర్లుకొట్టు.

కాలుపడు-చిక్కుకొను, లోఁబడు.

కాలుపించు-కాల్పించు-కాలుచు.

కాలుపు-దహనము-కాల్చుట-కాల్పు.

కాలుపొడుచు-కాలుంచు, కాల్మోపు.

కాలుబట్టు-పశువులకు వట్టలు గొట్టు.

కాలుబలము-పదాతిసేన-కాల్బలము.

కాలుమ(ము)డుచు-మూత్రము విడుచు.

కాలుమడి-ఉచ్చ-ఒంటేలు, పశువులమూత్ర బంధరోగము

కాలుమావిపి-కాలిబంటు = కాలరి.

కాలుముడుచు-మూత్రము విడుచు, ఆకార ణముగా సిద్ధపడు.

కాలుమ్రొక్కు-నమస్కారము చేయు.

కాలరి-కాలిబోను-కాలుచ్చు.

కాలువ-కుల్య = నీటిదారి, కోడు, పరంపర, పల్లె, పివాదు, కాలవ-కాల్వ

కాలువపనిముఖాలు-కాలువ మరమ్మతులు.

కాలువురు-కాలిబంట్లు-కాల్వురు.

కాలువల-కాలిబోను [గొట్టు, కాలూను

కాలుసాచు-పయనమగు, పూను, బాకీ ఎగఁ

కాలూఁదు } కాళ్లపై నిలుచు చొచ్చు, అండ
కాలూను } దొరకు, తిరపడు, పోరుకు సిద్ధపడు.

కాలెత్తు-చెడిపోవు, రతికి సిద్ధమగు

కాల్చు-కాలుచు, వాతపెట్టు

కాల్చుకొనితిను-వేధించు, పీడించు.

కాల్దన్ను-కాలుదన్ను, నిలుచు.

కాల్దెరువు-కాలితెరువు, కాలిబాట.

కాల్పట్టు-నమస్కారముచేయు, కాలుమ్రొక్కు.

కాల్పడు-కాలుపడు, చిక్కుకొను.

కాల్పించు-కాలఁజేయు-కాల్చు, కాలుచు.

కాల్పుట్లు-పుట్టిలో నాల్గవభాగము

కాల్పువడు-కాల్పునుపొందు, కాలు.

కాల్బలము-కాలుబలము, పదాతిసేన.

కాల్బాలు-ఒక దినుసువడ్లు.

కాల్వ-కుల్య = కాలువ-కాలవ.

కావంచి-కామంచిక = నాచు-కాకమాచి +

కావగు-ఎఱ్ఱనగు, కావియగు.

కావచ్చు-పూర్తికాఁబోవు, కాఁదగియుండు.

కావడి - కావటి = ఇరువంకల ఉట్లమర్చిన వెదురుబద్ద [కావడిగా కట్టు.

కావడించు - కావడితో మోయ వీలగు,

కావడిచేఋలు-ఉట్లత్రాళ్లు.

కావడిబద్ద-విహంగిక

కావడియుట్లు-శిక్యములు.

కావడివడుగు-నీళ్లకావడితెచ్చు విప్రుఁడు

కావను-కావుమను, రక్షింపవేడు. [క్రొవ్వు

కావరము-గర్వః = మత్తు, మంపు, కైపు.

కావరి-పొగరుబోతు-కావరుఁడు.

కావరించు-మత్తెక్కు, పొగరెక్కు

కావరితనము-కావరము-క్రొవ్వు

కావరుఁడు-ధూర్తుఁడు-కావరి.

కావలచు-కావలయు, కానగు.

కావలము-చూ. కావరము.

కావలయు-కోరు, అవసరమగు, చుట్టమగు, శిక్షయగు; కాఁబోలు.

కావలి-కాపుదల-పహరా, కాచుట.
కావలికాఁడు-కాపుండువాఁడు-కొత్వాలు.
కావలికాచు-కాపాడు, పారాయుండు.
కావలిపెట్టు-కాపుంచు, రక్షణచేయు.
కావలిబొట్టు-నల్లని దిష్టిబొట్టు
కావలియగు-రక్షకుఁడగు
కావలియుండు-కాపలా కాచు.
కావలియొసగు-రక్షణ నిచ్చు
కావలివాఁడు-కావలికాఁడు-కొత్వాలు.
కావలుఁడు-దిమ్మరి-దిమ్మరీఁడు-డిమ్మరి.
కావలె-కావలయు.
కావళులుపెట్టు-రక్షకులుగా నుంచు.
కావ=కావాకదము
కావాకదము గుండ్రముగాతిరుగుచు గుజ్జ ము వేయు చిందులు. [తిరుగు
కావాతిరుగు-గుజ్జము మండలాకారముగా
కావారి-ఆకుగొడుగు
కావా(ల-లి)లె=అవసరము.
కావి-ఎఱ్ఱబట్ట-ఎఱుపు-ఎఱ్ఱనిది.
కావించు-అగునట్లుచేయు,కల్పించు,వండు.
కావిగొను-ఎఱుపెక్కు, ఎఱ్ఱనగు.
కావిగోఁచిదారి, కావితాలుపు } సన్యాసి-గోఁచుదారి-కావిబట్ట కట్టినవాఁడు.
కావిపుట్టగోచులసామి, కాలిబట్టలసామి } సన్యాసి - కాషాయ వస్త్రధారి.
కావిరి-నలుపెక్కిన ముదురెఱుపు
కావిరికప్పు-నల్లనగు, కావిరిపర్వు.
కావిరిబొట్టు-దిష్టిబొట్టు-కావు.
కావిరివిరియు-నల్లఁదనము వ్యాపించు.
కావిఱాయి-జేగురుఱాయి, కెంపు.

కావిలించుకొను-కౌఁగిలించుకొను.
కావిళ్లు-కాపలా కాచుట
కావు-బొట్టు, దిష్టిబొట్టు, పచ్చికాయలను పండించుట, దొంగల పనిముట్టు వశ్యౌషధము, చంటిబిడ్డల యేడ్పుయొక్క మ్రోఁతకు అనుకరణము.
కావుకావు-కాకుల యఱపు.
కావుట-డు- అగుట, అగుడు.
కావుడించు-పండ్లు కావునుండి తీయు.
కావుత-అగుత, అగుఁగాక, కాత.
కావుదిగు-పొట్ట యుబ్బు.
కావున-కనుక, కాన, కాఁబట్టి, అగుటచే.
కావుననేడ్చు-ఎలుఁగెత్తి యేడ్చు.
కావునించు-బొట్టుపెట్టు.
కావుపాఁతఱ-ధాన్యము నిల్వచేయుగోయి.
కావుపట్టు-మిక్కిలి బాధించు.
కావుపెట్టు-పండించు.
కావురు-కాంతి, మేఘములందు సూర్య కిరణములచే నేర్పడు ఎఱ్ఱరంగు.
కావులుగలాఁడు-కావితాలుపు, సన్యాసి.
కావువచ్చు-పండురంగువచ్చు. [కాఁగు
కా(వు)వేయు-పచ్చికాయలను పండించు,
కావేరిగుజ్జములు-కాలికొలఁది పరుగెత్తెడు గుజ్జములు.
కావేషము-పగ, కంటు, వేరము.
కాస-కచ్చ=కాసెకోక-రూ. కాసె.
కాసండీ=కాచండీ, పానపాత్ర.
కాసంత-ఇంచుకంత, రవ్వంత, కాసింత.
కాసదము-కాస, కాసె, కాసెకోక.
కాసర-కాశహార=కాచర.

కాసరకూసరచేయు-చిందరవందర చేయు.
కాసరలు-ఒకజాతివడ్లు.
కాసరికుండలు-అయిరేని కడవలు
కాసలనాఁడు-ఒక దేశము, ఒక విప్రజాతి.
కాసా-వాఁడు = దాసీపుత్త్రుఁడు, పంశపరంపరగా దాస్యము చేయువాఁడు.
కాసి-ఒక ఆకుకూర, దట్టి, వారణాసి.
కాసించు-కాసెవలె బిగించికట్టు.
కాసింత-కొంచెము-కాసంత, కసింత.
కాసిని(న్ని)-కొన్ని, కొంతసంఖ్యగల.
కాసియ-కచ్ఛ = కాసెకోక-కాస, కాసె
కాసియబూరఁడు-జాతి పనివాఁడు.
కాసీఁడు-జాతిపనివాఁడు-కాసెవాఁడు.
కాసు-కాచః = పవరసు, పైకము, దుగ్గనిలో నాల్గవభాగము.
కాసుచేయని-పనికిరాని, వెలలేని.
కాసువీసము-రోలీ-కాసుకప్పర, [ఉలి.
కాసె = కాసీఁడు, జాతిపనివాఁడు, టంకము,
కాసె = కాసియ, కాసెకోక, కాస
కాసెకట్టు-గోచీసవరించుకొను [గజ్జిగట్టు
కాసెకోక - లాఁగుపై బిగించెడు దట్టి,
కాసెనిలుకడ-మల్లుర ముప్పదిరెండు విసరులలో నొకటి-కాసెనిల్కడ.

కాసెబిగించు-నడుముకట్టు, సిద్ధమగు.
కాసెయులి-టంకము, ఉలి.
కాసెల్లడుల్లు-దబ్బంతయు వెచ్చమగు
కాసెవాఁడు-జాతిపనివాఁడు-కాసీఁడు.
కాసెవోయు-చెంగును వెన్కకు బిగించు.
కాస్త-కాసంత, కాసింత కొంచెము.
కాస్తకూస్త-మిక్కిలి కొంచెము.
కాస్యవాఁడు-జాతిపనివాఁడు-గ్రామకాపుఁడు-కాసియబూరఁడు
కాళ-కాహళి = బాకా, కాళె,
కాళంగి-ఒక కులము పేరు [వాఁడు
కాళకాఁడు-కాహళి (బూరగొమ్ము) ఊదు
కా(ళ-ళా)ంజి = తమ్మఉమియు పాత్ర.
కాళియ = కాళ, కాళె, బాకా
కాళ్లజెట్టి-చెవిజోరుపాము-కర్ణజలూక,
కాళ్లకుపోవు-మలవిసర్జన కేగు.
కాళ్లనుగ్రుమ్ము-తన్ను, కాళ్లగ్రుచ్చు.
కాళ్లబాతు-కాలుపొడుగు మనిషి.
కాళ్లవేళ్లఁబడు-మిక్కిలిదీనముగాప్రార్థించు.
కాళ్లాడకుండు-ఏమియు తోఁచకపోవు.
కాళ్ల(గుంజు)తీయు-కాళ్లనొప్పులు పుట్టు.

కి

కి-షష్ఠీవిభక్తిప్రత్యయము.
కింక - అలుక. కిన్క, ఒక పశురోగము, పీడ, విడువని(పట్టు)ఏడ్పు, కినుక.
కింకటచేయు-బాధపెట్టు,పీడించు, కాటించు.
కింకపట్టు-కసిపట్టు, పగగొను.
కింకపెట్టు-మారామచేయు, అలుగు.
కింకిరి-రోఁత, అలుక, నింద, కొద్ది, తప్పు దాటలాడువాఁడు.

కింకిరిచేయు-ఏరుగు, మలము విడుచు.
కింకిరిపడు-రోయు, కోపించు.
కింకిరిపాటు-ఏవగింపు, కినుక
కింకిరిపోవు-మకిలిపోవు, ముఱికియగు.
కింగళించు-మల్లురకుస్తీపట్టు పట్టు
కింగళింపు-ఒకానొక జెట్టిపెనకువ.
కింగాణము-తాళముమాటు, వేణుపాటు.

కింగాణము సేయు-గేలిచేయు.
కింగాణి-కొఱగానిపని.
కింగిరి-తేలికది. తక్కువది. నీచుఁడు.
కించ-లోటు. మనోవ్యథ
కించపడు-చింతించు.
కించపఱచు-చుల్కనచేయు.
కించు-కించిత్ = కొద్ది(ది)వాఁడు. క్రించు.
కించఁదనము-బడలిక. మాంద్యము.
కిండలు-ఎకసక్కెము. ఎగతాళి.
కింద-దిగువ. క్రింద
కిందగు-ఓడు. తగ్గు. క్రిందగు.
కిందు-క్రిందు.
కిందుప(వ)డు-క్రిందుపడు.
కిందుసేయు-క్రిందుసేయు.
కింబత్తులు-ఒక దినుసుపడ్లు.
కిక(కా)కిక-నవ్వుయొక్క మ్రోఁత.
కికింకిరి-చీఁదఱ. ఏవగింపు. రోఁత.
కికురించు - మోసగించు. చిక్కులుపెట్టు. ఓడించు. దొంగిలించు
కికురింత-ఓడింపు. దాఁగుట. మోసగింత
కికురింతలాట-దాఁగుడు మూఁతలు.
కికురింపు-కికురింత. దగా. మోసము.
కికురు-మోసము. దగా. కిక్కురు.
కికురుపొ(వొ)డుచు, కికురుపెట్టు-మోసగించు.ఓడించు. దొంగిలించు.
కిక్కస-నలమను సుగంధద్రవ్యము.
కిక్కసాలు-గర్భిణి చన్నులమీఁది రేఖలు.
కిక్కిఱిబిక్కిఱి-సందిగ్ధబుద్ధిలేని.
కిక్కిఱియు-క్రిక్కిఱియు. కిటకిటలాడు.
కిక్కిసగడ్డి-కీచకము-నలము +

కిక్కు(రు)రింత-కికురింత. కికురు.
కిక్కురుమను-కొద్దిగ పలుకు.
కిక్కురుపెట్టు, కిక్కురువొడుచు-చూ. కికురుపెట్టు.
కిక్కెస-బలాత్కారము,మిక్కిలి కసియిక, గట్టిగా. బిగియునట్లుగా.
కిగ్గఁడి - కీకటః = కొఱగాని (ది) వాఁడు. అంబేద. కొద్దిది. క్రిందిది. మాఱుఁబడినది.
కిగ్గఁడికాఁడు, కిగ్గాణి-సోమరి. మందుఁడు కిగ్గఁడి. ఎంబెన్న.
కిగ్గు-జంకు. సందేహించు.
కిచాటు-కయ్యము. లోటు. లేమి.
కిచిడి-పులగము. కమలాఫలము.
కిచిడీలు, కిచిలి-పిచికచెంబ అను సన్నజాతి బియ్యము.
కిచ్చాటుగానుండు - కొంచెము ఒత్తిడిగా (ఇబ్బందిగా) నుండు.
కిచ్చిరిపండు-ఒక దినుసు నారింజ +
కిచ్చిలి-ఒకతెగపడ్లు,నారింజ +,పెద్దనిమ్మ.
కిచకిచ = చక్కిలిగింత, గిలిగింత, కోఁతుల రొద మొ॥వాని మ్రోఁత
కిచకిచకొట్టు-చక్కిలిగింత కలిగించు, కిచకిచమని కూయు.
కిచకొట్టు-పక్షులు కోఁతులు రొదచేయు.
కిచుకు-పాము తినునప్పటి చప్పుడు,
కిచ్చడి-కిచిడీ, కిచిలి.
కిచ్చపెట్టు-గిల్లిపెట్టు.
కిటకిట-ఒక అనుకరణము
కిటకిట(మను)లాడు-క్రిక్కిఱియు.
కిటనత-కృతజ్ఞత = మేలుమఱువకుండుట.

కిటికి(టీ) | హి ఖిడ్కీ = సొరదగండ్లు,
కిటికీ | గవాక్షము.

కిటి-కీర్తి. యశస్సు.

కిటికీచువ్వలు-కిటికీకమ్మ(గజా)లు.

కిటుకగు-పగయగు మోసమగు,మఱుగగు.

కిటుకు-కీలకము, చిక్కు, ఎత్తుగడ.

కిట్టనారమట్ట-తృణకేతకి +

కిట్టమి-పగ. కిట్టనితనము. రూ. గిట్టమి

కిట్టింపు-అనుకువ. గిట్టింపు.

కిట్టికోల-ఇఱికించు పనిముట్టు.

కిట్టు-తాఁకు.చేరు,కినియు,చంపు. ఒకముడి.

కిట్టుకొను-చేరు. సమీపించు.

కిడఱ-వ్యాపారపుపన్ను-క్రీడారము. కీడెఱ.

కిత-వరికుప్ప, కళ్లమున దేవతార్పణముగ పోయు మూఁడు దోసిళ్లవడ్లు.

కితకిత-చక్కిలిగింత, కిచకిచ.

కితాబు-హి. బిరుదు, పొత్తము.

కిత్త-నిప్పు-కిత్తి, కిత్తు.

కిత్తఁడు-కృష్ణః = కిచ్చయ్య. కన్నయ్య

కిత్తనార-చాఁగనార. మోటుగుడ్డ.

కిత్తలి(ళి)-కిచ్చిలి. నారింజ +.

కిత్తాను-కిత్తనారగుడ్డ.

కిత్తి-కృత్తిక*. నిప్పు. కిత్తు.

కిత్తికంటివలఁతి-శివుఁడు.

కిత్తు-కిత్త, కిత్తి = నిప్పు.

కిదుకు-మూల్గు. నీలు, మత్తెక్కు.

కిదుప-తక్కువరకము. తక్కువది.

కినగివపడు-మిక్కిలి కోపించు.

కినియు-కోపించు, చేరు.

కినుక-అలుక, కిన్క, కింక, ఉనికి.

కినుకకాఁడు-కోపశీలుఁడు.

కినుకము-కినుక, ఉనికి.

కినుపు-కినుక, కోపము, అక్కసు్సు.

కినువడు-కినియు. కనలు, కిన్వడు.

కిన్క-కినుక, కింక, కోపము,

కిన్నెర-కిన్నర-ఒక జాతి వీణె.

కిన్నెసరులు-ఒక దినుసు వడ్లు.

కిన్వడు-కినువడు.

కిఫాయతు-లాభము, చవుక.

కిముఖాబు-హి. జరీపూల పట్టుబట్ట.

కిముదు-అలిపిరి, కీసర, చిన్న.

కిమ్మ-రహస్యము, గుట్టు, కీలు.

కిమ్మతు(త్తు)-ఖీమత్ = వెల, ధర.

కిమ్మ-ప్రీతి, ఇమ్ము.

కియావడి | హల్లుక్రింది యవర్ణము - యా
కియ్యము | వడి, క్యావడి.

కియ్యావడి-కియావడి, క్యావడి.

కిరకిర-కిఱ్ఱుమనుట,గరగరమనుట,ఆకలివే ఒడలు కొంకరవోవుట.

కిరకిర(మను)లాడు-కిరకిరయను శబ్దము చేయు, కిఱ్ఱుమను.

కిరడు-పల్లకి బోయీల నడక.

కిరస్తాను-క్రైస్తవుఁడు

కిర(ణా)నా-ఆహారసామగ్రి-ఖిరానా.

కిరాయి-అద్దె, బాడుగ, కూలి.

కిరింజి.చినాలిరంగు.

కిరికిరి-అడ్డు, గొడవ, అల్లరి.

కిరికిరి(చేయు)పెట్టు- గొడవపెంచు,ఇబ్బంది పెట్టు, అడ్డుతగులు.

కిరియు-తేలికయగు.

కిరీటిపచ్చ-గరుడపచ్చ, మరకతమణి.
కిరుదెస-గృధ్రసి = నడుమువాతము.
కిరునాలుక-చిఱునాలుక, కొండనాలుక
కిరుసు-ఇరువైపుల వాఁడిగల కత్తి.
కిర్దు-చూ. కిఱుదు
కిర్లి-ఒక జెట్టి పెనకువ-కెర్లి. కన్నాత.
కిర్లుకొను-కెవ్వున కేకవేయు.
కిఱకిఱ - రథము బండిసట్టాలు చెప్పులు మున్నగువాని మ్రోఁత
కిఱపు-కన్నుగీటు-కన్సైఁగచేయు.
కిఱవుంచు-తాకట్టుపెట్టు. కుదువపెట్టు
కిఱుఁజెప్పు-కి(ఱుకు)ఱ్ఱుఁజెప్పు.
కిఱుకు-చెప్పుల చప్పుడు మోసము కిఱ్ఱు. రూ. క్రిక్కు. క్రీ [కిఱ్ఱుమెట్టు.
కిఱుకుఁజెప్పు - కిఱ్ఱుమని మ్రోయు చెప్పు -
కిఱుకూఁత-సన్నికూఁత.
కిఱుకుపొడుచు-తిరుగు, కదలాడు.
కిఱుగు-లొంగినది, వ్రాఁతది, మితిమీఱినది, రాసిబాకి.
కిఱుచు-తొలఁగఁద్రోయు, గెంటు
కిఱు(డు)దు-తక్కుపైన, నాసిరకము.
కిఱుమకట్టు-బిచ్చెనపని. నగిషీపని.
కిఱుపు-కనుసైఁగ, కన్నుగీటు
కిఱుపులు-మానవులుపెట్టు కష్టనష్టాలు
కిఱు(ఱ్ఱు)మెట్లు-కిఱ్ఱుచెప్పులు-కిఱ్ఱుఁబాగాలు.
కి(ఱు)ఱ్ఱు-కిఱకిఱమను చప్పుడు.
కిఱ్ఱుఁబాగాలు-కిఱ్ఱుమను పావకోళ్లు
కిఱ్ఱుగానుగు-ఒక వినుపు బాలక్రీడ
కిఱ్ఱుసాగు-శుభకార్యము జరుగు.
కిఱ్ఱెక్కించు-కిఱ్ఱుపెట్టు.

కిలకిల-హాసధ్వనికి అనుకరణము.
కిలకిలలాడు | కిలకొట్టు } కిలకిలమని మ్రోగు, వెలుఁగు,
కిలము-కిలుము, చిలుము. లోహమలము.
కిల(లా)రము-పసులమంద, రూ. కీలరము.
కిలాడి-నేర్పరి, పేచీకోరు. అంకులాఁడి.
కిలాదారు-కోట యధికారి.
కిలారి-పసులకాపరి, కాటిపాపఁడు.
కిలారించు-కిలకిలనవ్వు.
కిలారుచు(ర్చు)-బొబ్బరించు, గోటరించు.
కిలాసము-బలుపు, సిబ్బము
కిలించు-కూర్చు, పట్టుకొను. రూ. కీలించు.
కిలుము-కిలము, చిలుము, లోహమలము.
కిల్ల-దెబ్బ, అడపు, లేశము.
కిల్లాకు-చీటి, ఉల్లాకు-కిళాకు
కిల్లాడి-మోసగాఁడు, కల్లరి, నేర్పరి.
కిల్లాయి-చాడి, కొండెము, పైశున్యము.
కిల్లాయిలమారి-వాడీగొట్టు తంటాకోరు
కిల్లారి-పసులకాపరి రూ. కిలారి, కీలారి.
కిల్లి-కిళ్లి-మల్లబంధవిశేషము-కన్నాత.
కిల్లేగిత్తిరిగాఁడు-జుట్టుపోలిగాఁడు.
కివకివ-పక్షుల కలకలధ్వని.
కివ్వ-చచ్చు, మడియు. నీల్గు.
కిన-నెమలికూఁత-కేకిన, కేన
కిసమస-కస్తి, వెత, నొగులు, బాద.
కిసరగు, బిడ్డలకు జలుబుచేయు
కిసరు-దిష్టి. ఈసు, కినుక, కస్తి.
కిసరువడు-దిష్టితగులు, పగగొను.
కిసాయి-జేబు, కీస. కిసిరి.
కిహాలు-సంతసము, హర్షము

కిసాలున-ఒక అనుకరణము
కిసించు-కృషిచేయు, పొలముదున్ను.
కిసికింత-కొసికింత, కాసింత కసింత
కిసిమిసి-కిసుమిసు-కాకలీద్రాక్ష.
కిసుక-కృషి = దున్నకము, సేద్యము.
కిసుమి(మీ)సు-కిస్మిసు-చిన్నద్రాక్ష.
కి(స్తీ)స్తు-పన్ను చెల్లించు వాయిదా.
కిస్మి(స్మీ)సు-గింజలులేని చిన్నద్రాక్ష.
కిళాకు-కిల్లాకు, ఉల్లాకు, చీఁటి

కీ

కీంద్ర-ఎక్కువగా నీరు పీల్చునేల.
కీఁక-ఘీకా = ఏన్గు(నెమలి)కూఁత-గీఁక
కీచంటపడు-వసబాలులేక బిడ్డ చిక్కు
కీఁచట్లాడు-కీఁచులాడు, పోట్లాడు.
కీఁచరబాఁచర-అర్థముకాని భాష. గాబరా.
కీఁచా(యి)-జేబు, అంగరకాసంచి.
కీఁచు-పక్షికూఁతయొక్క మ్రోఁత.
కీఁచు(బిళ్ల)బుఱ్ఱ - అదిమినపుడు కీఁచుమని చప్పుడగు తలగడ
కీఁచుమను-కీఁచుమని ధ్వనించు
కీఁచుతాయి-చిమ్మట, కుమ్మర పురుగు
కీఁజీఁకటి-క్రింది చీఁకటి, క్రీనీడ.
కీగాఁడి-కొఱగాని(ది)వాఁడు-రూ కిగ్గాడి.
కీటడఁగించు-గర్వమడఁచు, చంపు.
కీటడఁగు-చచ్చు, మడియు.
కీటు - ఒక తడవపెట్టిన మూరెడెత్తు మట్టి గోడ, చీలిక. [ఎక్కువ తిండితిను.
కీటువేయు - కీట్లతో మట్టిగోడ పెంచు,
కీడాడు-మాఱు,తిట్టు,ఎగ్గాడు [కాయతరక.
కీడి(శ)స-సగము పాలుపోసిన వడ్లగింజ-
కీడు-తప్పు, చేటు, పాపము
కీడుతీయు-చెడు ముహూర్తమున రజస్వల అయిన పిల్లకు కన్నెరికము జరుపు.
కీడుప(వ)డు-లొంగు, దాఁగు చచ్చు ఓడు
కీడుప(ర్ప)ఱచు-కీడుపడఁజేయు.
కీడుపాటు-చేటు,హాని,కస్తి,ఓటమి,సిలుగు.
కీడువెట్టు-కీడు కలుగఁజేయు
కీడెఱ-వ్యాపారపు పన్ను.
కీత-కొఱఁత, కొంచెము, అధమము.
కీతు-కొబ్బరాకుల(చాప)మట్ట.
కీనీడ-దీపముక్రింది నీడ-రూ. క్రీనీడ
కీనీరునేల-క్రింద నీరుగల నేల
కీయు-చివ్వు, చీరు, చెక్కు.
కీరకాయ-పందిరి దోసకాయ.
కీరించు-కట్టు, కూర్చు, ఉంచు-కీలించు.
కీరితి-కీర్తి = యశము, ఖ్యాతి.
కీలకము-కిటుకు, కీలు, కొఱసంది
కీలనచేయు-తాల్చు. కీలించు.
కీలరము-కిలరము, పసులమంద.
కీలరముసేయు-మందకట్టు.
కీలరి-కిటుకు తెలిసినవాఁడు
కీలరు-కిలారము, పసులమంద.
కీలరువాఁడు-పసులకాపరి-కీలారి.
కీలారము-కిలారము, పసులమంద.
కీలారి-కిలారి, గొల్లఁడు, కోనారి,
కీలారితనము-పసులకాపరితనము,

కీలించు-కూర్చు-కీరించు

కీలు-కీల - సీల, మఱ, అతుకు, కిటుకు, రీతి, తారు, గుట్టు, ఉపాయము, కపటము.

కీలుఁగొప్పు-జాఱుముడికొప్పు, దూముడి.

కీలుకత్తి-మరకత్తి, మఱకత్తి

కీలుకాఁడు-మఱత్రిప్పువాఁడు, సూత్రధారి.

కీలుకొను - చిక్కుకొను, అంటుకొను, నాఁటుకొను. రూ కీల్కొను

కీలుకొలుపు-ల్పు - చేర్చు, కూర్చు, కట్టు, కలిగించు, చెక్కు, తాల్చు, అమర్చు, నిలుపు.

కీలుగంటు-జాఱుముడి, దూముడి, పిడిగంటి

కీలుగుద్ద-కీలుపోసిన గుద్ద

కీలుగుఱ్ఱము-మఱగుఱ్ఱము.

కీలుచాప-కీలుపోసిన చాప.

కీలుచు-కూర్చు, ఉంచు, కట్టు, తాల్చు

కీలుచూపు-మర్మము నుద్దేశించు.

కీలుజడ-స్త్రీలు వేసికొను వాల్జడ.

కీల్పడు-తగుల్కొను, అతుకుకొను.

కీలుప(ల్ప)ఱచు-అనుకూలపఱచు.

కీలుబొమ్మ-జంత్రపుబొమ్మ, అధీనుఁడు.

కీలుబొమ్మరము-మఱబొంగరము.

కీలుమండి-కీళ్లసంధులు, అవయవసంధులు, మోకాలు అనువానియందుఁ బుట్టువ్రణము.

కీలుమ(ల్మ)ఱఁగు-వెనుదిరుగు-మఱలు.

కీలుము(ల్ము)డి-జాఱుముడి-నూనెముడి.

కీవెలుఁగు-గుట్టు తెలిసికొన.

కీవాడ-ఊరిచుట్టునుండు పాటిపొలము.

కీస-తక్కువ, కొంచెము, జేబు

కీసంత-రివ్వంత, కాసంత, కొసంత.

కీసరి-తిత్తిలోనగువాని పొర, జేబు, తక్కువది-కీసా, కింగిరి

కీసరబాసర-అర్థముకాని భాష

కీసవెలితి-త్రి=కొంచెము తక్కువ.

కీసా(యి)జేబు-అంగరకాసంచి, కీసా.

కీశేరు-చెఱువుకట్టక్రింది మాగాణి.

కు

కు-ఆప-షష్ఠివిభక్తి ప్రత్యయము.

కుంక-ముండమోపి, మాసకమ్మ, కుక్క-అసెద, కుంకి.

కుంకటి-కూటక=పిల్లజుట్టు, జుట్టు

కుంకటిమూఁగ-కూఁకటిమూఁగ.

కుంకటివేరు-తల్లివేరు-కూఁకటివేరు.

కుంకట్లు-కూటక=ముంగురులు.

కుంకముండ, కుంకి } కుంక - చిన్నతనముననే మగఁడు పోయినది.

కుంకీ-ఒక దినుసు పావురము

కుంకుడు-కూగుడుకాయ-ఫేనిలము- అరిష్ట[ము

కుంకు(ము)మ-కుంకుమము.

కుంకుమపూవు-ఒక విధమైన లేపనద్రవ్యము, తాంబూలపరికరము.

కుంకుమపూలు-ఎఱ్ఱసివడ్లు.

కుంకుమరేక-ఒక దినుసు నగ

కుంకుమగుండంగి-కూఁకురుగుండంగి.

కుంగు-క్రుంగు, వంగు, తగ్గు.

కుంచి-య, కుంచె } గుచ్ఛ - కుచ్చు, నెమలిపురికట్టు, సురటి. రూ కుచ్చె

కుంచించుకొను-ముడుచుకొను.

కుంచెకాళంజి-తుమ్మపడిగము, తమ్మతొట్టి,

కుంచెకోల-తలుపుగడియ, ఒకాకొక బాణ సంగు.

కుంచెలు-కట్టియిండ్లు, కనుముపండుగ.

కుంచె(విసరు)వీచు | ఉల్లాసపడు, తోఁక
కుంచెసారించు | జాడించు.

కుంచతుండు-కరుడుమొద్దు.

కుంచ(చా)ము-నాల్గుసేర్లకొలఁది-ప్రస్థము, బండి చక్రపు కుండ.

కుంచు - వంచు, ముణుఁచు, క్రుంగించు, గేలిచేయు, కొంచెపఱుచు, పెరుగునట్లు చేయు-రూ. క్రుంచు.

కుంట-కుండమ్ = నీటిగుంట, చిన్నచెఱువు చెలమ, దొరువు, నాల్గవపంతు యకరము-ఒఱకము, గ్రామనామాంత్యపదము, గుంట,

కుంటగించు-ఆగు. నిలుచు.

కుంటదూలము - గోడకును కడదూలము నకును పైనుంచు చిన్నదూలము.

కుంటనేల- 6 బారల చదరపునేల.

కుంటముక్కు-ఒక జాతి చేఁప.

కుంటి-కుంఠః = కుంటు-పంగువు.

కుంటికత్తియ-త్తె = కుంటెనకత్తె.

కుంటికుదువు-కుంటివాఁడు-కుంటు.

కుంటిగడపరి-కుంటివాఁడగు అనూరుఁడు

కుంటికూనమ్మ-చేతకానివాఁడు-ఎంబెన్న.

కుంటిగాము-కుంఠగ్రహః = శని-సౌరి

కుంటితనము-కాలు లేకుండుట.

కుంటిది-పంగుస్త్రీ-ఖంజ.

కుంటినకత్తియ-త్తె తార్పుకత్తె.

కుంటు - కుంఠః = కుంటివాఁడు. కుంటితనము-కాలు నేలపై బాగుగా అనకయే నడచు. చెడు. [డగు.

కుంటుగించు-కుంటు, వ్యవహారము ఆగు

కుంటుపడు-కడఁబడు, తగ్గు, చెడు, ఆఁగు, సొట్టపడు, నడువలేకుండు. కుఱుచపడు.

కుంటుపట్టు-వాసనపట్టు, జూల్మానావేయు.

కుంటుపఱుచు-చెఱుచు, ఆఁచు.

కుంటుపిచ్చుక-కాలులేనివాఁడు, అనూరుఁడు

కుంటువడు | కుంటుపడు, నీరసించు,బక్క-
కుంటువాఱు | టిలు

కుంటెన-కుట్టని = తార్పు, తార్చుట

కుంటెనకత్తె-నాయికానాయకులను కూర్చునది-తాపికత్తె-పొంతకత్తె.

కుంటెనకాఁడు-కుట్టన = తార్చువాఁడు.

కుంటెన(కమ్మలు) - ఒక విధమైన చెవి నగలు-ఈడ్పులు-కత్తెరబావిలీలు.

కుంటెనదూలము-గుంట(చిన్న) దూలము,

కుంటెననడచు-తార్పునడచు.

కుంటెననడపు-తార్చు దౌత్యముచేయు.

కుంటెనపంపు-తార్పుపనికై పనుచు

కుంటెనపని-తార్పు-తార్చుపని

కుంటెనపోవు-తార్చు, కూర్చునేగు

కుంటెనమోకు = జువ్వాయిమోకు.

కుంటెనవుచ్చు = కుంటెనపంపు.

కుంటెనీఁడు-తార్పుకాఁడు-ఎడకాఁడు

కుంటెళ్లు | స్త్రీల చెవి నగలు - కుంటెన -
కుంటేళ్లు | కమ్మలు-ఈడ్పులు.

కుంట్లు-పనికి హాజరుకాని దినాలు.

కుండ-కుండమ్ = మట్టికడవ, బండిచక్రపు గుబ్బ, స్ఫోటకపుపొక్కు, పాదు.

కుండంగి-కొండముచ్చు. కోఁతి.

కుండకడుపు-పెద్దబొజ్జ-పొట్ట.
కుండగోఁకరి-వంటవాఁడు.
కుండగడుగు-పూర్తిగ శోధించు, పూర్తిగా వ్యయము చేయు.
కుండగోలదాల్పు-సన్యాసి-గోణమువారి
కుండపులి-గుంటనక్కలను భయపెట్టెడు దిష్టిబొమ్మ.
కుండపొదుగు-కుండంతపొదుగు [ములు
కుండపోఁగులు - చెవిపోఁగులు, కుండల
కుండబంతి-కుండరూపుగల బంతి.
కుండవిరుసు-ఒకరకము బాణసంచు
కుండమార్చు-ఒకటియిచ్చి వేఱొకటిగొను.
కుండమార్పు-వినిమయము.
కుండమార్పుపెండ్లి-ఎదురు బదులు పెండ్లి.
కుండరాసి-కడవరాసి-కుంభరాశి.
కుండలు-కడవలు, గజకుంభము,
కుండవీనులజోదు = కుంభకర్ణుఁడు.
కుండవేఁగు-వేఁగుపడు.
కుండానబ } ఘటాలాబువు + -కుంభతుం
కుండానుగు } బి +, గోరక్షతుంబి +.
కుండు-కడవ, తొట్టె, మండిగ
కుండుగట్టు-గుండ్రముగా గుంటకట్టు.
కుండె-దారము-తంతువు.
కుండెవల-చేఁపలవల.
కుంతురు-కూఁతురు, కొమరిత.
కుంధ-గుంధః = రాడు, గుంజి, కంబము
కుందకము-బీడునేల, లోటు, అడ్డు, అల.
కుందటీల-ఒకదినుసు పిట్ట.
కుందనము = మేలిబంగారు-అపరంజి.
కుందము-గడ్డికుప్ప, గూఁడు.

కుందరుబీళ్లు-రెల్లుపొలము.
కుందా-తుపాకి (చివరభాగము) మొదలు.
కుందాపన-మనస్సులో తపన. [యాఁడుది
కుందాయి - కుందావలె అడ్డబలుపు గల
కుంది-తోటికుదురు, తోలు, దీపప్రమిద, రూ కుంది(య)న, కుందెన.
కుందించు-అణఁచు, ఓడించు, తేలికచేయు.
కుందిక-కంఁత-కుందు.
కుందికట్టు(కాళ్లు)-ఒక దినుసు బాలక్రీడ.
కుందికుట్టాడు-ఎన్నిగంతులు వైచినను ఒక చోటనే యుండు.
కుందియన = కుంది(న), కుందెన.
కుందిలు-ల్లు-క్రుంగిపోవు, బాధపడు.
కుందు-క్రుంగు, కుదియు, అడఁగారు, తగ్గు, కుంటు, వగచు, సడలు, లోటు, తగ్గుదల, పశురోగము, కుందురుగడ్డి.
కుందుకొను-క్రుంగు, వగచు.
కుందురు-తృణవిశేషము, కుందు +
కుందుతెల్లు-ఒకజాతితెల్లు-కాశము.
కుందు(ప)వడు-డిల్లపడు, వగచు.
కుందెన-తోటిగుంట, ఱాతికుదురు, ఉయ్యాల తొట్టె, ఒకచెట్టు, కుంది-యన.
కుందెటికొమ్ము } కుందేటికొమ్ము-హుళక్కి.
కుందెనకొమ్ము } ఒక జాతిగడ్డి.
కుందెనగిరి } ఒక దినుసు బాలక్రీడ.
కుందెనగుడి }
కుందెలు-కుందేలు-శశము.
కుందెవల-కుందేళ్లనుపట్టువల, హుళక్కి, లొటారము-కుందేటివల.
కుందేటితాల్పు-చంద్రుఁడు-శశధరుఁడు.

కుందేటివల = కుందెవల.
కుందేలు-చెవులపిల్లి. చెవులపోతు
కుంపటి-నిప్పులుంచుపాత్ర. నిత్యవ్యధ.
కుంపటికుదురు-గొంతెమగోరు +.
కుంపటెత్తుకొను-కష్టములుతెచ్చిపెట్టుకొను
కుంపించు-బాధించు. పీడించు.
కుంపిణి-ణీ
కుంపిని-నీ } వర్తకసంఘము-కుంఫిణీ.
కుంపె-తాంబూలపాత్రము-కుప్పె. కంపె.
కుంపెనలు-అంటుపోఁగులు-తమ్మంట్లు.
కుంపెరుఁగు-కుండపెరుఁగు, పల్చనిపెరుగు
కుంబ-యజ్ఞశాలచుట్టును బెట్టిన కంచె
కుంబకోణము-మోసము.
కుంబీ-బట్టను చలువచేయుట. [కుమ్ములు
కుం(బీ)బులు-పిట్టగోడలు. రూ. కుమ్మీలు.
కుక్క-కుర్కుర = వ్యు. కురకుర మనునది-
కుక్కురము, కుకురము.
కుక్కగొడుగు-పుట్టగొడుగు, పుట్టకొక్కు.
కుక్కగొట్టె-అడవిగొట్టె-కాలుగొట్టె.
కుక్కచ్చు-చంపగూడనివారికి వేయు శిక్ష.
కుక్కముద్రగల వాఁత.
కుక్కతౌల(శ)సి-మరువకము +
కుక్కనోమ-ఒకానొక కలుపుమొక్క.
కుక్కపాల-వటపత్ర, ఒక లత-కుర్కురిక
కుక్కపొగాకు-అనరువు-కుకుంద(ర)ము.
కుక్కబూరుగు-ఒకజాతి బూరుగు +.
కుక్కముండ్లు
కుక్కమల్లు-ళ్ళు } బొబ్బలు, దద్దుర్లు, పొక్కులు, చెమటకాయలువలె
ఆకస్మాత్తుగా కలుగునవి-పొక్కులవ్యాధి.
ఒక చర్మవాద్యము.

కుక్కమూతిపిందె-చెట్టు కాపు ఉడుగునపుడు
దిగిన వంకర పిందె.
కుక్కమేడి-కాకిమేడి-కాకోదుంబరిక.
కుక్కలకట్టు-కుక్కలు అఱవకుండుటకై
దొంగలుపయోగించు వస్తువు.
కుక్కవాయి(వి)ంట-శ్వానబర్బర, వావింట.
కుక్కవెఱ్ఱి-వెఱ్ఱికుక్క కాటువలనఁ గలి
గెడు రోగము-జలద్వేషము.
కుక్కి-గోయి, పల్లము, వదులు, లోఁతు
కుక్కిమంచము-త్రాళ్ళుసడలి పల్లముపడిన
మంచము.
కుక్కిరి-జల్ల-మక్కిరి. [కుక్కియగు.
కుక్కిపడు-త్రాళ్ళుతెగి వదులై పల్లమగు,
కుక్కు-అదుము. చొప్పించు.
కుక్కుడు-అమముతు-ఒత్తుడు.
కుక్కురుకో-యి
కుక్కురొకో-యి } -కోఁడి కూఁతయొక్క అనుకరణము.
కుచోద్యము-అసూయ, ఎత్తుగడ [కొలది
కుచ్చళ్ళు-ఎనిమిదిగొర్లు నేల. 32 కుంట్ల
కుచ్చి-పాక-చిన్నగుడిసె.
కుచ్చితము-కుత్సిత = కుటిలత, నీచత-నాలి
కుచ్చితుఁడు-దుండగీఁడు. అల్పుఁడు.
కుచ్చిలు-కుచ్చిలి, కుచ్చెలు.
కుచ్చిళ్ళు-గుచ్ఛ = వస్త్రపుపింజెలు. బాలికా
క్రీడా విశేషము.
కుచ్చె-కచ్చ కుచ్చెలు,పింజెమడత. కెంపు
పని. పిడకలకుచ్చె-రూ కుంచె.
కుచ్చెతీయు
కుచ్చెపెట్టు } పిడకలు మొ॥ వానిని అయి దేసి చొప్పున పేర్చు. రత్న
ములు సాన (మెఱుగు) పెట్టు.

కుచ్చెల-కుచ్చె, పింజె, గాగరా, రాశి, పిడకలు పేర్చిన గుట్ట.
కుచ్చెలమెకము-చమరీమృగము-జడలబఱ్ఱె.
కుచ్చెలి-రేఁగు-కోలి + -కు(గు)చ్చలి +
కుచ్చెలిగంత-సన్న్యాసులు తాల్చు బొంత.
కుచ్చెలు-ళ్ళు = కుచ్చిళ్లు, బాలక్రీడావిశేషము
కుచ్చము-నాల్గువస్తువులు.
కుచ్చెఁ-కంచులి = అవిక. ఓడునేల.
కుచ్చెలి = కుచ్చెలి + -రేఁగు
కుచ్చెలిగ(బొ)ంత-కుచేల = సన్న్యాసులు తాల్చు కుచ్చెలి + వంటి బొం.
కుచ్చె-గుచ్ఛః = గుత్తి, కూర్చ = కుచ్చె.
కుచ్చుతోఁక మెకము-జల్లిమెకము-
కుచ్చుమీను-పెద్దతోఁకగల చేఁప.
కుచ్చులబఱ్ఱె / కుచ్చెలమెకము } జడలబఱ్ఱె-చమరీమృగము
కుట-వర్తకుఁడు, వ్యాపారి.
కుటాక-ఒకదినుసుపక్షి.
కుటిలపడు-చెడు, భంగపడు.
కుటిలపఱచు-చెఱచు.
కుటువ-కూడిక, చేరిక.
కుట్టడము-కుట్టుట-కుట్టుపని-స్యూతి.
కుట్టారిక-గ / కుట్టారుగ } చిన్నఆరిక + - క్షుద్రకోద్రవము +
కుట్టావ(వా)లు-చిన్న(సన్న)ఆవాలు
కుట్టించు-కుట్టఁజేయు.
కుట్టిచూచు-చీల్చిచూచు.
కుట్టియ(ట్టె)-కుట్ట = కత్తి, గుద్ద-కుట్టె.
కుట్టు-కఱచు. గ్రుచ్చు, బట్టకుట్టు, పొడుచు. నొప్పి, బాధ, బూడిద.
కుట్టుకాడ = కుట్టు(తీఁగ)పోఁగు.
కుట్టుచేఁడు-చెవఁటి, తుంటరి.
కుట్టుడాకు-అంట, విస్తరి, పుల్లియ.
కుట్టుడు-కుట్టుట-సీవనము.
కుట్టుతేలు-తుంటరి, ముల్లు-కిగ్గాడి.
కుట్టుపేడు-మర్మము వెలిపుచ్చు శత్రువు.
కుట్టుపేళ్లు-కుట్టునట్టిపేళ్లు-ముళ్లు.
కుట్టుపోఁగులు-చెవిపోఁగులు.
కుట్టుపోయు-బట్టకుట్టు, కుట్టు.
కుట్టుసురు-కొనయూపిరి-కుట్టూర్పు.
కుట్టుసూల-శూలరోగము.
కుట్టూపిరి / కుట్టూరుపు-ర్పు } కొనప్రాణము-కొనయూపిరి-కుట్టుసురు.
కుట్ర = మాయ-పన్నుగడ-మోసము.
కుట్రపువాఁడు-కుట్టుపనివాఁడు-దర్జీ.
కుడ-గూఁడు. దీపస్తంభము.
కుడకె-గంధపుగిన్నె,కొబ్బరిగుజ్జు, తక్కెడపిబ్బి. రూ. కుడుక.
కుడతా-చొక్కా-కుడితిని.
కుడలు-పాత్రలు.
కుడవము-మానెఁడు. శేరుకొలఁది.
కుడిప్రక్క-దక్షిణము-వలవంక, కడుపు.
కుడికొప్పు-ధనికులగు స్త్రీలుదాల్చు కొప్పు.
కుడిచికూర్చుండు-సోమరియైయుండు.
కుడితి-కడుగునీరు, తండులీణము.
కుడితిని-చొక్కా-జుబ్బా-లాల్చీ, కుడతా.
కుడినీరు-మంచినీరు-పానీయము.
కుడిపి-కురూపి = అనాకారి.

కుడిపించు-తినిపించు, త్రాగించు.
కుడిపినవారు-అనుభవింపఁజేసినవారు.
కుడిబుజము-ముఖ్యమైన అండ
కుడిమిగాఁడు } -పాములవాఁడు, విషవైద్యు
కుడిమివాఁడు } ఁడు.
కుడిముట్టు-కంచము-భోజనపాత్ర.
కుడియ-గుడి పరిచారకుఁడు.
కుడియడుగుపరువడి-మల్లుర పదునాల్గు విన దులలో నొకటి.
కుడుక = కుడక-తక్కెడసిబ్బి, గిన్నె.
కుడుకనగోలు-కుట్ర-టక్కు.
కుడుకిలు-ముడుచుకొను. [కొను.
కుడుచు-తిను, త్రాగు, పొందు, ఫలపఱచు
కుడుచుకొను-చప్పరించు, చీకు.
కుడుపరి-కుడుచువాఁడు-కుప్పరి.
కుడుపు = కుడిపించు; విందుభోజనము, అనుభవము.
కుడుము-ఉండ్రము, ఉండ్రాయి, జిల్లేడుకాయ
కుడుము దాలుపు } గణపతి - మోదక
కుడుములతిండికాఁడు } ప్రియుఁడు.
కుడుపఁబెట్టు } కుడిపించు, విందిచ్చు, అనుభ
కుడువనిచ్చు } వింపనిచ్చు.
కుణంబము-కొయ్యతోఁటకూర.
కుతకుత-ఉడుకునప్పటి చప్పుడు.
కుతకుతమను } కుతకుతమను చప్పుడగు.
కుతకుతలాడు }
కుతగుఁడు-కృతఘ్న = చేసినమేలు మఱచువాఁడు-దుండగీఁడు.
కుతి-కోరిక, కస్తి, కుతిలపాటు.
కుతిక-కంఠ = కుత్తిక, కుతుక, కుత్తుక.

కుతికంటు - కుత్తుక నంటుకొని ఉండు హారము-అడ్డిగ.
కుతికలపాటు-చింత, బాధ, వగ.
కుతికినపడు-గొంతునందు అడ్డుపడు.
కుతికిలఁబడు-కూలఁబడు, క్రుంగఁబడు.
కుతికిలు-కూలు, చదికిలు, కుదికిలు.
కుతిదీరు-దాహముతీరు, తృప్తియగు.
కుతినీ-ఖుతినీ = పట్టు దూది కలిసినబట్ట.
కుతిల-కుతి, కుతిలపాటు.
కుతిలకుడుచు } కలఁతనొందు, గాసిచెందు,
కుతిలగొను } కుదిలపడు.
కుతిలపడు }
కుతిలపఱుచు-కలఁతపెట్టు, నొప్పించు
కుదిలపాటు-వి కలఁత, వగపు, వంత.
కుతిలపె(వె)ట్టు-కలఁచు, నొప్పించు, తొందరపెట్టు.
కుతిలము-కలఁత, బాధ, కుతి.
కుతుంబిర్లు-కొత్తిమెరలు, ధనియాలు.
కుతుబు-ప్రశంస, పొగడ్త.
కుతుక } కంఠ = గొంతు(క)కుతిక-కుత్తుక
కుత్తిక }
కుత్తికంటు-నాగవల్లినాఁడు పెండ్లికూఁతు మెడకుఁ బెట్టెడు నల్లపూసలగొలుసు - పట్టెడ-కుత్తుకంటు-కుతికంటు.
కుత్తిని-చూ. కుతిని.
కుత్తుక-ము = కుతుక, కుత్తిక, కుతిక.
కుత్తుకంటు-కుత్తికంటు-అడ్డిగ.
కుత్తుకగందువాఁడు-శివుఁడు, కాటిఱేఁడు.
కుత్తుకబంటి-కంఠమువఱకు మున్గుట.
కుత్తెము-ఇఱుకు, బిగుతు, త్రొక్కిడి.

కుదప-రొంపిదుక్కి. పెరుఁగుగడ్డ.
కుదపగట్టు-కండ్లలో కాయకాచు [చేయు.
కుదపచేయు - దమ్ముచేయు, దొంపిదుక్కి
కుదలు-చలించు-అదరు-రూ కుదులు.
కుదవ-కుదువ, తాకట్టు-ఉద్దర.
కుదించు-అదుము, బిగించు, తగ్గించు, అడ్డగించు, విదుర్చు, ముడుచు. వెతపెట్టు.
కుదికిలఁబడు | మొగముపై కెత్తుకొని గొంతు
కుదికిలు | కూర్చుండు.
కుదిచ్చు-కుదించు, తగ్గించు.
కుదియఁబట్టు-నొక్కి పట్టుకొను.
కుదియఁబడు-జంకు, కొంకు, బక్కటిలు.
కుదియించు-చూ. కుదించు.
కుదియు-ముడుఁగు, క్రుంగు.మరలు, చెడు, జంకు, బక్కచిక్కు, తగ్గు, అడఁగు, బిగియు, కుందు.
కుదిర-కుదరః = గుఱ్ఱము-అశ్వము
కుదిరించు-కుదురుచు, కుదుర్చు.
కుదిరిక-నెమ్మది, పొందిక, కుదురు
కుదిల-బాధ, వెత, గాసి-కుతిల.
కుదిలపడు-చూ కుతిలపడు.
కుదిలపఱుచు-కుతిలపఱుచు. [అదరుట.
కుదిలిక - కుదులుట, నాటుట, చలించుట,
కుదివడు-కదలు, వణఁకు, అదరు.
కుదుకనగోలు-మోసము-కికురింత.
కుదుచు-కుదించు, కుదియించు.
కుదుటఁబడు-పూర్వస్థితికి వచ్చు,శాంతించు.
కుదుప-కుదప,దుర్మాంసపిండము, మోసము
కుదుపు-కదలించు, కదలిక, ఆయాసము.
కుదుము-బిడ్డ, పాప, నిసుఁగు.

కుదురు - క్రి. నెలకొను, తగ్గు, దొరకు, చక్కఁబడు. పొఁదు, కొలము, మొదలు, నిలుకడ, కుంపటి, వరుస, ప్రాపు,చోటు, కంచము, అండ.
కుదురుకొను-కలుగు, నెలకొను, నిలుచు.
కుదురుకొలుపు-నెలకొల్పు, నిలుపు.
కుదురుచేయు-బాగుచేయు, నిలుపు.
కుదురుచు-రోగముమాన్పు. నెలకొల్పు.
కుదురుపిండు-అంతట వ్యాపించు.
కుదురుపడు-నెలకొను,కట్టుపడు,నిలుకడగా నుండు, తేలుకొను
కుదురుపఱుచు-నిలుపు, మాన్పు,కలిగించు, ఒప్పగించు-కుదుర్పఱుచు [కట్టుపాటు.
కుదురుపాటు-కుదిరిక, ఏర్పాటు, నిలుకడ,
కుదురుపె(వె)ట్టు - గింజలు చిందకుండ త్రోటిపై కుందెనపెట్టు, రక్షణపెట్టు.
కుదులు-కుదలు, కదలు. [కొట్టుకొను
కుదులుకొను-క్రి. కదలు, బెదరు, విలవిల
కుదువ-దాఁపుడుసొత్తు, తాకట్టు.
కుదువపట్టు-తాకట్టుపట్టు.
కుద్దు-పన్నులేని రోకలిబండ
కునష్టి-చూ. కునిష్టి, కునుష్టు.
కుని-సన్నని భూభాగము,వీధిమలుపు,మూల
కునికిపడు-కునుకు, కూరుకు, తూఁగిపడు.
కునికిపాటు - కునుకు, తూఁగు, సోలుట.
కునికిలవేయు-క్రుంగవేయు.
కునికిల-తల-శిరము.
కునిష్టి - కుంటివాఁడు, జబ్బుతో సర్వదా బాధపడుచున్నవాఁడు-కునుష్టు.

కునుకు - నిద్రచే తూఁగు. కనుమోడ్చు, నిద్రించు-అల్పనిద్ర. కూర్కు. కునికిపాటు.
కునుకుపట్టు-పని మందగించు. నిద్రవచ్చు.
కునుము-నిద్రించు. కునుకు. కనుమోడ్చు.
కునుష్ఠు-చూ. కునిష్టి.
కునుసు-మంచపుపట్టెయొక్క కుసి.
కున్న-(డు) } కుణకః = బిడ్డ, కూన-ముక్క.
కున్నె } కుఱ్ఱ, కందు, కొండిక.
కున్ని-చిన్నది, బాలిక
కున్నలు-కూనలు, బిడ్డలు, శిశువులు.
కుపకము-ఘోషాస్త్రీలకై తెరకట్టిన బండి.
కుపసము - కూర్పాసః = చొక్కా, అవికె, పాము శరీరముమీఁది పొర-రూ కుప్పసము, కుబుసము, కూసము
కుప్ప-ప్రోగు, వామి, ధాన్యపురాశి, వంపఁబడిన వ్రేళ్లుగల పుడిసిలి-పట్టిలి.
కుప్పఁగూరగా-కుప్పతిప్పలుగా.
కుప్పకొను-ఎక్కువగు, నిండుకొను.
కుప్పకోలు-ఆధిక్యము, పెంపు.
కుప్పకోలుగొను-మించు, నిండుకొను
కుప్పగించు-ఊఁగాడు. [లచే మ్రాన్పడు.
కుప్పగూలు - కుప్పలుగాఁ గూడు కష్టము
కుప్పగూల్చు-రాసులుగా పడవేయు.
కుప్పగొను-అతిశయించు.
కుప్పగోలుగొను-పెంపెక్కు.
కుప్పట-కూలి, ఓనబత్తెము.
కుప్పటగురిగింజ - గురివెందగింజల పందెముతో పిల్లలాడుకొను ఆట.
కుప్పతించు-కుప్పలుగాఁ జేయు, కురియు, గ్రుడ్లనుఱుము-కుప్పళించు.

కుప్పతిలఁబడు } కుప్పలుగాపడు, కుప్పలుగా
కుప్పతిల-ల్లు } రాలు, బోర్లపడు.
కుప్పతెప్పలుగా } విణ కుప్పకుప్పలుగా.
కుప్పసగూర } కొల్లలుగా.
కుప్పసగూరు-గుంపుగూడు.
కుప్పనూర్చు-వడ్లను గడ్డినుండి వేర్పఱచు.
కుప్పపెట్టు-ప్రోగుచేయు, కూడఁబెట్టు.
కుప్పము-ఊరు, చెంబడివారిపల్లె.
కుప్పలుగట్టు-ప్రోగులుపడు
కుప్పలుగొను-రాసులగు, పెంపెక్కు.
కుప్పలుగొట్టు-కుప్పనూర్చు
కుప్పలుఱుకు-మెండుకొను, ఎక్కువగు
కుప్పలువడు-ప్రోగులగు, పెంపెక్కు.
కుప్పళి(తి)ంచు-ఉమకు, ఉప్పళించు.
కుప్పవడు-ప్రోగగు, పడిపోవు.
కుప్పవేయు-కోసినపైరు మేటగావేయు.
కుప్పసము-కుపసము, కుబుసము, కూసము.
కుప్పసుడి-చూ. గోపుసుడి.
కుప్పి-త. కూపి = గాజుకుప్పె, బిరడా, మందుగుళిక, గాజుపాత్ర, పింగాణిచిప్ప, గొడుగుగుబ్బ, సదాప +, కారవీచి +.
కుప్పించు-గుంభ = దుముకు, ఊని దాఁటు.
కుప్పింట-హారీతమంజరి + -మూరుకొండ.
కుప్పింపు-గంతు, దూఁకు, దాఁటు.
కుప్పిగంతులు - బాలికల చిన్నగంతులు, బాలురపల్లటీలు.
కుప్పిగంతుగొను-గంతిడు, దూఁకు.
కుప్పిదొల్లి-పెద్దగంప, తట్ట.
కుప్పియ(ప్పె)-మెడనిడుపగు గాజుపాత్ర, గొడుగుగుబ్బ, జడనగ, గిన్నెమూఁత.

కుప్పిలు-పిల్లల క్రీడావిశేషము.
కుప్పు-దారములతోకూర్చి బిగించి కట్టు.
కుప్పె-కూపి = మందుకుప్పి, గాజుబుడ్డి.
కత్తిపిడి [ఒక దినుసు మొక్క.
కుప్పెంట = కుప్పెంట-దిబ్బలలో మొలచు
కుప్పెకోల-అలుఁగులేని బాణము
కుప్పెస-ఒక అడవిచెట్టు.
కుబిలి-పైఁడికంటి-శకునపక్షి.
కుబుసము-కూర్పాసః-రెలువుటంగీ, దుత్తా
యి, తలుపునకు క్రిందుమీఁదుల నుండెడి
కూచము-పాముకూసము- కుప్పసము.
కుబుసు-దగా, మోసము. కికురింత.
కుమడు-గుముడు +, ఒకచెట్టు
కుమారపున్నమ-భాద్రపద పౌర్ణమి
కుమారిత-ర్త-కుమారి = కూఁతురు. ఆఁడు
పడుచు. [పొందు.
కుమారిలు-ల్లు - కుములు, వగచు, ఈసు,
కుమి-గాదె, పాణక, గరిసె, బాలికా క్రీడా
విశేషము-రూ. కుమ్మి.
కుమిలించు-బాధించు, ఉడుకఁబెట్టు.
కుము = చూ. రూ.కుమ్ము.
కుముటు-వాంతియొక్క వికారము, దగ్గు.
కక్కువాయి, వికారము కలుగు,
కుముదాళ్ళు-తెలికజాతి భేదము.
కుమురు = కోమటము, కుంపటి [తపించు
కుములు-రగులు, రాఁజు, సడలు, లోలోన
కుమ్మ-నీరుపోసిన నిప్పు, ఊకనిప్పు.
కుమ్మకు(క్కు)-సాయము, గూడుపురాణి,
దొమ్మి. [నల్లనిది.
కుమ్మర-కుంభకార = కులాలజాతి-విణ.

కుమ్మరగువ్వ-కాటుకపిట్ట-ఖంజనము.
కుమ్మరత-ది. కుమ్మరజాతిస్త్రీ-కులాలి.
కుమ్మరపురు(గు)వు | -కులాలకీటము-మట్టి
కుమ్మరపుర్వు | పురుగు.
కుమ్మరపోనిక | -కుమ్మరచెట్టు - నల్లని
కుమ్మరపోలి(క)కి | ముంజగడ్డి.
కుమ్మరబూచి - కుమ్మరపురుగు
కుమ్మరవాఁడు-కుమ్మరి-కులాలుఁడు.
కుమ్మరసాన | -కులాలచక్రము, ఒకానొక
కుమ్మరసారె | బాలక్రీడ.
కుమ్మరసారెచుక్క-విశాఖ-చేఁటరిక్క.
కుమ్మరావము-కుమ్మరి కుండలు కాల్చుటకు
పేర్చిన దొంతర-ఆవాపము
కుమ్మరసారెలు-బాలక్రీడావిశేషము.
కుమ్మరి-కుంభకారః-కులాలుఁడు
కుమ్మరించు-దిగఁబోయు, ఎక్కువగా వెలు
వరించు, పోయు, ఒలికించు-క్రుమ్మరించు
కుమ్మరింత | -దిగఁబోయుట, మల్లబంధ
కుమ్మరింపు | విశేషము-రూ. కుమ్మలింత.
కుమ్మరిలు-ల్లు-జలాదులొక్కసారిగా వెలు
వడు, నీళ్లుచిందు, కాఱు.
కుమ్మరిసారి(రె) = కుమ్మరసాన,
కుమ్మరు-తిరుగు, చరించు-రూ. క్రుమ్మరు.
కుమ్మలి-కులాలకః = కుమ్మరి.
కుమ్మలించు = కుమ్మరించు.
కుమ్మి = కుమి, గొబ్బిళ్లు.
కుమ్ము-దంచు, పొడుచు, పోటునిప్పు,దెబ్బ.
క్రేటు, పెత, వివాదము,ఇబ్బంది, క్రుమ్ము.
కుమ్ముకొను-పొడుచుకొను.

కుమ్ము(కా)గాఁచు - పిడుకమంటవద్ద చలి పోఁగొట్టుకొను, కుమ్ములాడు.

కుమ్ముదుమ్ముగు-పగగొను, వైరపడు

కుమ్ముపురుగు-వు } ఒక జాతి పురుగు.
కుమ్ముపుర్వు }

కుమ్ములాడు - పోట్లాడు, క్రుమ్ముకొను.

కుమ్ములు-పిట్టగోడలు, కమ్ములు. [తము.

కుమ్ముసుద్ది-పొడుపుకథ, సంకేత వృత్తాం

కుమ్ముసుద్దులు-గుసగుసలు-గ్రుద్దులాట.

కుమ్ముసేయు-పాడుచేయు.

కుమ్మె-పోటు, నొక్కు, గంటు, కుమ్ము.

కుమ్మెలువోవు - నొక్కులుపోవు, దెబ్బలు తగులు, గంట్లుపడు, అదుముడగు.

కుయి-మొఱ, రక్షణము-కూయి, కుయ్యి.

కుయిలు-కిటికి లేక వాకిలి చట్టములు బిగించుటకు కొయ్యల చివర వేయు తొలి

కుయివెట్టు-మొఱవెట్టు-కూయిడు.

కుయి(వో)పోవు-కాపాడఁబోవు, కుయిపెట్టు

కుయో-మొఱ్ఱో-ఆర్తధ్వనికి అనుకరణము

కుయ్యన్న-పనికిమాలినవాఁడు, ఎంబెన్న.

కుయ్యాడు-చూ కుయ్యిడు.

కుయ్యాలించు-మొఱవిను.

కుయ్యి-కుయి, కూయి, మొఱ.

కుయ్యిడు } మొఱపెట్టు, బిచ్చమడుగు, కోరు-
కుయ్యు } కూయిడు, కూయు-కుయ్యాడు.

కుయ్యో-కుయో.

కుయ్యోమొఱ్ఱో-మొఱ్ఱయొక్క అనుకరణము

కురంగట-వద్ద, చెంగట, చెంత.

కురంజి-ఒకానొక స్త్రీరాగము.

కురంజియోమము-కురంజివాము-ఖురాసాని వాము-యవాని-తురుష్క-మాదగము

కురంట-కురంగట, కురఁగట.

కుర(దల)వా-వెలితి, తక్కువ, లోటు.

కుర(బ)వు-ఒక అడవిజాతివారు-కురవ.

కురము-పశువుల జలుబు రోగము.

కురవ-కొండదారి, లోయ, గొఱ్ఱెల కాపరి.

కురవకపులుఁగు-మందపిచ్చుక-ఖంజనము.

కురాకు-మాంసము, ఆకుకూర

కురాడము } మంచపు పందిరిగుడ్డ - చప్ప
కురాళము } రము.

కురాసానియోమము-కురంజివాము

కురించి-ద్వితీయావిభక్తి ప్రత్యయము.

కురించు-కురిపించు, కురియించు.

కురికుడుము-కజ్జికాయ-కజ్జాయము.

కురిచీ - = కుర్చీ, కూర్చుండు పీఠము.

కురిచీపీఁట-ఎత్తుకాళ్ల పీఁట.

కురిడి(డీ)-ఎండు కొబ్బరిగుండు-కుడక.

కురిపించు-వర్షము కురియించు.

కురిపె-త్రవ్వుగోల. దోఁకుడుపాఱ.

కురివింద-ఆలిచిప్ప, నత్తగుల్ల

కురిమిడి-గనిమ-పొలముగట్టు.

కురిమిడి(గట్టు)-మడి చుట్టును వేసినకంచె, ఆనకట్ట, చెఱువుగట్టు.

కురియించు-కురిపించు, కురించు.

కురియు-వర్షించు, ఇచ్చు, గుప్పించు, కలిగించు, రూ. కుర్యు.

కురుజు - మంచె, అరప, దూలముమీఁది నిలువుకొయ్య, గుజ్జు, పొట్టివాఁడు.

కురుకు-నిద్దుర-కునుకు-కూరుకు.

కురుగు-తొడ-ఊరువు. [ఉత్తరువు.
కురుచకత్తు - వ్రయము కావించుట కిచ్చిన
కురుజీ-చిన్న(కంట్లము)మూట. గంత.
కురుజే-జున్ను, దేగ, గూఁటిగువ్వ, ఒక దినుసు డాణసంచు, కూన.
కురుజుతేనె-పట్టుతేనె, జుంటితేనె
కురుడి-ఒకానొక సంగీతస్వరస్థాయి.
కురుత-ఒక దినుసు వేఁప.
కురుప-గొల్లవాఁడు-గోపాలుఁడు
కురుపగొఱ్ఱె-ఉన్నిగొఱ్ఱె. బొచ్చుగొఱ్ఱె.
కురుపు-కుఱుపు-వ్రణము, పుండు.
కురుబ-కురుప, కురుమ.
కురుమ-చూ. కురుప. పశువుల కళ్లనుండి నీరు కారెడు వ్యాధి. బొచ్చుగొఱ్ఱె.
కురుమగొఱ్ఱె-బొచ్చుగొఱ్ఱె.
కురుమవాఁడ-గొంగళ్లు నేయువాఁడు
కురుమాడు-ఇంటి పెణక పైకప్పు
కురుమాపు-పాతది, కొద్దిగా మాసినది.
కురుమింద-నత్తగుల్ల. ఎఱ్ఱచిల్లపురుగు.
కురులు-కురుళః = తలవెండ్రుకలు.
కురువ - మెరక. కొండమీఁది కాలిదారి-కురవ, ఉన్నినేసికొను జాతి గొఱ్ఱెలను మేఁకలను పెంచుకొను జాతి.
కురువగొఱ్ఱె-ఒడలియందు ఎక్కువ బొచ్చు పెరుఁగు ఒకతెగ గొఱ్ఱె.
కురువడములు
కురువడాలు
కురువులు } ఒక దినుసు వడ్లు. అక్కుళ్లు-అట్రగడలు.
కురువేరు - వట్టివేరువలె పరిమళించు ఒక వేరు-హ్రీబేరము.
కురువేరుదంటనారి-మన్మథునియొక్క నాల్గవదియైన వింటినారి.
కుర్చ-కొద్దికాలము, పొట్టిఅచ్చు. లొచ్చు. అశ్వగతివిశేషము, పొట్టిది. తేలికైనది.
కుర్చీ-కురుచీ, కూర్చుండు పీఠము.
కుర్తక-తివాసీ, రత్నకంబళి.
కుర్తా-వదులు అంగీ-కుడతా.
కుర్పించు-కురిపించు, కుఱియించు.
కుర్మట్టము-పొట్టిది-విన్రమము
కుఱుఁగలి
కుఱుఁగట } చెంత, అండ, దగ్గఱ-కుఱంగలి, కుఱంట.
కుఱుకుఱు-మిక్కిలి చిన్నది-బుడిబుడి. గుడిగుడి. చికిచికి, పొటిపొటి.
కుఱు-కుఱుచ, చిన్నది, పొట్టిది.
కుఱుకు-ప్రోగు, రాశి, కుప్ప.
కుఱుకులుగట్టు
కుఱుకులుగొను } గుంపులుగా నగు. కుప్పగా నేర్పడు.
కుఱుకొ(గొ)ను-వేగిరపడు.
కుఱు(ం)గడ-ఇనుపగడ, బల్లెము.
కుఱుచ - కొద్ది, పొట్టి, లోటు, అశ్వధార, కూర్పాసః = పొట్టిచొక్కా.
కుఱుచకావించు-పొట్టి(క్రింది)చేయు.
కుఱుచఁదనము - గుజ్జు, గూను, పొట్టు. గుజ్జుతనము.
కుఱువడి-పొట్టిది. గుజ్జు గిటక. [యగు.
కుఱుచపడు - కుందు, తక్కువగు, చిన్న
కుఱుచపఱుచు-తగ్గించు, పొట్టిచేయు.
కుఱుచలు-ఒక తెగ నాట్యము.
కుఱుచలుద్రొక్కు-నర్తించు, చిందులుత్రొక్కు
కుఱుచసేయు-చిన్నపుచ్చు, వమ్ముచేయు.

కుఱు(ఱి)నువ్వులు-సన్నను వ్వులు-తిలలు.
కుఱుపంది-ఒక జాతి లేడి, అడవిపంది.
కుఱుపు-చిన్నపుండు-వ్రణము, కురుపు.
కుఱుమాడు-ఇంటి మూలకప్పు
కుఱుమాపు-డు-కొంచెము మునికిళ్ళైనది.
కుఱువ-మెరక, మెట్టనేల, కొండదారి.
కుఱువు-గట్టు, గుట్ట, తొడ, పిక్క.
కుఱ్ఱ - కూన, కొడుకు, కోడెయెనుపోతు.
కుఱ్ఱఁడు-కుఱ్ఱవాఁడు-కుఱ్ఱ, కూన, కొండిక.
కుఱ్ఱి-ఆవు. పాఁడియావు-గిడ్డి.
కుఱ్ఱు-కూయు,అఱచు,మూల్గు,కూఁత, మిట్ట.
కుఱ్ఱువడు-చిట్టడవి యేర్పడు.
కులంబరము | కలగూరగంప సంసార
కులం(బ)ము | భారము. విసుగుగల
కులకరించు-సోనలువాఱు.
కులకుల-పురుగులొక్కచో కూడుటవలనఁ గటిగెడు మ్రోఁత.
కులకుల(లాడు)మను-లుకలుకలాడు.
కులపుత - కులపుత్రః = మంచికులమున బుట్టినవాఁడు-కులీనుఁడు.
కులాయించు-అభివృద్ధిపొందు.
కులాయి-టోపి-కుల్లాయి, కుళ్లాయి.
కులాలు-తక్కువజాతి కులములు
కులికించు-కులుకునట్లు చేయు-కుల్కించు.
కులిక్రిదము-నికృష్టము
కులిపి-మేఁకలు కాచువాఁడు-కురుప.
కులిరు-చల్లఁదనము-శైత్యము.
కులిరుగొను-చల్లనగు
కుళుకరించు-సోనలువాఱు-కుఱుక్కు.

కులుకు-మురియు, చిమ్ము, పూయు, తాకించు, వేయు, కదలించు, రంగరించు, చిలుకు, ఒప్పు. విలాసము, వలపు,కుదిలిక,వణఁకు.
కులుకు(ల్కు)దనము-శోభ, మురిపెము.
కులుకులాఁడి-విలాసిని, హొయలుకత్తె.
కులుకు(ల్కు)లాఁడు-విలాసకాఁడు,
కులుక్కుగుంజ-కొఱవినిప్పు-ఉల్కాగ్ని.
కులుప-వాఁపు-ఉలుపు-శోఫ-ఉబ్బడ.
కులుపు-ఊయి-రాజావర్తమణి, కుళుపు.
కుల్లా-యి | కులకః = చిన్నటోపి కుళ్లాయి.
కుల్లావు |
కుల్లిమి | ఒక జాతి మలుఁగుపాము-పాఁప
కుల్లెము | మీను, రూ. కుల్లియము
కుల్లేరు-తాపీ. సిమెంటుపూయు పనిముట్టు
కువ-ప్రోగు-రాశి-కువ్వ. కుప్ప.
కువకువ-కోకిలధ్వనికి అనుకరణము.
కువలుపడు-తెల్లిపడు, కుప్పఁగూలు.
కువాడము - వాహనపు వీఁపుపైఁ గప్పెడు చిత్రపట్రము,ఓర్వలేనితనము. కుచ్ఛితపు పని-రూ. కువ్వాడము
కువాడి-శి-మోసగాఁడు-కపటి, రూ కువ్వాళి
కువారము-కుళ్లు, కుచ్ఛితబుద్ధి.
కువాళము-చూ కువాడము.
కువాళించు-గలిబుగాఁజేయు, కప్పు, మోసగించు, లోఁబర్చుకొను.
కువిచిబు-ఒకానొక మట్టిపాత్ర.
కువ్వ-ఊరిపాఁతలు, కుప్ప-కువ.
కువ్వనేల-కుః కువలాడు నేల.
కువ్వెన-పొన్నలు, గరాటు.
కువ్వాడ(ళ)ము-కువాడ(ళ)ము.

కుళాలు-హి. సంతోషము, ఉల్లాసము.
కుష్టు-కుష్ఠమ్-ఉలుపువ్యాధి-రూ.కుస్టు.
కుసి-అవయవముల సంధి, చిక్కిపోవుట, చింత, వగపు, కన్నము
కుసించు-నీరసించు, వగచు. [గుడు.
కుసిగుంపులు-విసుగువల, బడలిక, నలఁ
కుసిని-వంటిల్లు-బానసము.
కుసినివాఁడు-వంటవాఁడు, బట్లరు.
కుసిలించు-కుసించు, కుసులు, దుఃఖించు.
కుసిలింత-అతృప్తి, పరితాపము-కుసి.
కుసుంబా - కుసుంభ = పసుపు గలిసిన ఎఱుపు, ఒకానొక పుష్పము.
కుసుని-పొట్టివాఁడు-గిటక, గుజ్జు.
కుసుమ-ఒకజాతి పైరు, ఒక దినుసు(పూల మొక్క)చెట్టు, కుసుంబి, పుండుమొలక.
కుసుమపూవు-కుసుంభపుష్పము.
కుసుమ(పూరాజనా)లు-ఒకదినుసు వడ్లు.
కుసుమము-కుంకుమపూవు రంగు.
కుసుమలు-ఒక దినుసు వడ్లు.
కుసుమ-కుసుమ = ఆర్తనము.
కుసురుకొను-ఉపేక్ష వహించు.
కుసులు - కుసిలింపు-కుశలము, కొయ్యల నొకదానితో నొకటి చేర్చియుండు నతుకులు
కుసులి-పొట్టివాఁడు-కుసుని, కురుఁజు.

కుసు(ఖు)ళ్లు-దండకడియములు.
కుస్టు-కుష్టమ్ = కుష్ఠు, పెద్దరోగము.
కుస్తరించు-ఓర్చు, ఒప్పించు, ఆనతిచ్చు, కొలుచు, కప్పు, చప్పట్లు చఱచు, తట్టు, బుజ్జగించు, వవరించు.
కుస్తరింపు-కుస్తరించుట.
కుస్తీపట్టు-మల్లురు దండపట్లు పట్టు.
కుళమ-కూలమ్ = కోనేరు, కొలను.
కుళాయ-ఖోలక = చిన్నటోపి-కుళ్లాయ.
కుళాయి-హి.టోపి, నీటిగొట్టము-కుళ్లాయి.
కుళుపు-ఉంగరపుతాయి. కుళ్పుతాయి.
కుళ్లగించు - త్రవ్వు, పెల్లగించు రేఁపు, పురికొల్పు, కదలించు రూ.త్రుళ్లగించు.
కుళ్లగింత-కుళ్లగించుట.
కుళ్లాయి } కుల్లా-య, కుల్లాయి, చిన్న టోపి
కుళ్లాయి
కుళ్లు-చెడు లోన దుఃఖించు. పండ్లు చెడిపోవుట, ముఱికి, మనోవ్యథ-క్రుళ్లు.
కుళ్లుకుళ్లు-దగ్గుయొక్క అనుకరణము.
కుళ్లు(ళ్లి)కొను-లోన బాధపడు, పొడగు, అసూయపడు-రూ క్రుళ్ళుకొను.
కుళ్లుపోతు-ఎడ్పుగొట్టు, మచ్చరగొట్టు.
కుళ్లుపోవు-అసూయపడు.

కూ

కూ-కోయిల కూఁత, మొఱ్ఱ, పిలుపు.
కూఁక-కేక, మొఱ, తిట్టు, కూఁత.
కూఁకట-నెమలిజుట్టు-సిక, చూడ.
కూఁకటి-కూటక = జుట్టుముడి, పిల్లజుట్టు, కాకిజెక్క, తల్లివేరు, నెమలిపురి, ముఖ్యము లేఁతది-హూ. కుంకటి.
కూఁకటికువ్వ - కూఁకటిగువ్వ, అంటటి జోరిగాడు-ఏట్రింత.

కూఁకటిగుడ్డంగి-కూఁకురు గుండంగి పక్షి.

కూఁకటిగువ్వ) ఏ్రటింత - పసుల పోలి
కూఁకటిముప్వ గాఁడు మంగల పిట్ట.
కూఁకటిమూఁగ చాకలపిట్ట,

కూఁకటిపేరు-తల్లిపేరు-కుంకటిపేరు.

కూఁకపెట్టు-పిలుచు-కేకవేయు.

కూఁకరించు-తిట్టు-కూఁకలువేయు. [పెట్టు.

కూఁకలిడు-కూయు, అల్లరిచేయు, చివాట్లు

కూఁకలు-పెద్దకూఁతలు, కేకలు.

కూఁక(లు)వెట్టు-కూఁకఁడు, పిలుచు.

కూఁకవేటులు-పాములలో ఒక తెగ.

కూఁకవేయు-కూఁకపెట్టు, పిలుచు.

కూఁకు-అస్తమించు-క్రుంకు, అస్తమిల్లు.

కూఁకుడు-కుంకుడు, అస్తమయము.

కూఁరుగుండంగి) వి ఏ్రటింత-పసుల పోలి
కూఁకురుగుండె } గాఁడు - కాలకంఠము,
దాత్యూహము, కుఁకురుగుండఁగి.

కూఁగుటికాయ-కుంకుడుకాయ.

కూఁటు-కుంటినడక, పొణక

కూఁత-కేక, కూయుట, మొఱ.

కూఁతకైదువు - ఊఁదినంత మాత్రముననే పగతురగుండెలువగుల్చునట్టిది-శంఖము-బూరగొమ్ము.

కూఁత(పట్టు)నేల } కేకకు అందునంత
కూఁతవేటు(దూతము) } దూరము - కోసు,

కూఁతపెట్టు-వార్తనంపు.

కూఁతలిడు-కూయు, మొఱపెట్టు.

కూఁతు-కూఁతురు, బాలిక, ఆడుఁబడుచు.

కూఁతుకూఁతురు) కూఁతురగు లక్ష్మికి
కూఁతుబిడ్డ } కూఁతురైనది-గంగ,
కూఁతురిబిడ్డ) దౌహిత్రి.

కూఁతుకొడుకు-దౌహిత్రుఁడు,మనుమఁడు.

కూఁతురు-కుమారిత, ఆఁడుబిడ్డ. ఆఁడుది.

కూఁతు(రు)కొడుకు-మనుమఁడు.

కూఁతురుబుడమ-రేణుకలు, నూగుదోస +
ఏలవాలుకము, హరివాలుకము +

కూకి(కీ)-పావురాయి-పల్లటీ

కూకీపలుకు-పావురముయొక్క రతికూజితము-మణితము.

కూకు-పాలవిఱుగు-ఆమిక్ష, తునుక.

కూకుబవత్తులు-ముక్కముక్కలు.మిక్కిలి కృశించుటలు.

కూకువు-ఎనిమిదేండ్లది-కన్య.

కూగు-కూఁతవేటునేల-క్రోసు.

కూచి(చీ)-వాఁడిమి, పదను, దాడి-

కూచికావించు) దండెత్తు, పదనుపెటు -
కూచిచేయు } కూచీచేయు

కూచిమతము-సాతాని మతభేదము.

కూచిమారము-పోకిరితనము.

కూచియగు-కూసియగు. [రించుటలు.

కూచీలు-పోరునకు సిద్ధమగుఁదవి హెచ్చ

కూచీసేయు-దండెత్తు

కూచీలుగు-ఏచ్చుకపోవు.

కూచంటి-మిక్కిలి చంటి.

కూచము-గుంజ, గూటము,కుసి, కూనము.

కూజా-సన్నని మూతిగల పాత్ర.

కూటపడు-జతకలియు, కవగూడు.

కూటఁబడయు-పొందు, కూడు.

కూటమి-చెలిమి, కూడిక, రతి, అంటు.

కూట(టా)ము-కొల్వుకూటము-చావడి.

కూట(టి)ముత్తెము-చేఁతముత్తెము.కృత్రిమ ముత్యము.
కూటికుండ-అన్నము వండెడు కుండ.
కూటికుప్పలు-ఒక దిమసుకొల్లు.
కూటినీళ్ళు-పుల్లనీళ్ళు-తరవాణి.
కూటినేరేడు-హ్రస్వజంబువు +.
కూటిపేద-కూడులేని(ది)వాఁడు.
కూటిముచ్చు-మిక్కిలి తిండిబోతు
కూటిసారా-అన్నమునుండి తీసినసారాయి.
కూటీ-చిలుకకొయ్య. నాగవాసము.
కూటు-కూటః = గాదె. వడ్లపురి. పులుసు. పచ్చడి. గుంపు.
కూటుకట్టు-వడ్లు పురికట్టు.
కూటువ(వు)-రతి. కుప్ప. మూక. బారు. దండు. గుంపు రూ. కూటువు.
కూటువమూఁక-పతికిపండల పేన.
కూటువ(లు)గొను-గుమిగూడు.
కూడ-అదియు, తోడ, సైతము
కూడఁదీసికొను / కూడఁదెచ్చుకొను } చేర్చుకొను. అనుకూల పఱచుకొను.
కూడఁబలుకుకొను-కలిసియాలోచించు
కూడఁబడు / కూడఁబాఱు } కూడు, చేరు, కుదురుపడు, కలిసికొను, అనుసరించి పరుగెత్తు.
కూడఁబెట్టు-నిల్వచేయు. తార్చు. కలుపు.
కూడని-విషిద్ధమైన
కూడముట్టు-తఱుము, వెంటాడు.
కూడమెట్టు-అనుకూలముగ వ్రాయించు
కూడలి / కూడలితావి } త్రోవ,ఎల్ల,కూడిక, నాలుగుదారుల మొగ-వచ్చు. చౌరస్తా.
కూడలిపట్టు-కచ్చేరి సావడి.　　　[కలి.
కూడలితాయి - సరిహద్దుతాయి-సీమాంత
కూడలివాయి - రెండు పంచలు కలిసిన చోటున ఏర్పఱచిన పీటిదారి.
కూడా-సహార్థకము-కూడ, తోడ.
కూడించు-కూడఁబెట్టు-కూరుచు, కూర్చు.
కూడిక-చేరిక,కలయిక, పొందిక, కూటమి,
కూడికొను-కూడు, కలియు.
కూడిమాడు-కలసి మెలసి యుండు.
కూడియుండు-కలసియుండు.
కూడివచ్చు-అచ్చివచ్చు. కలిసివచ్చు.
కూడు-కలియు, చేరు, ఒప్పు, తగు, కూడఁబెట్టు వి. బువ్వ, బోనము, బాతు.
కూడుకవచ్చు-కూడు.
కూడుకొను-కలిసికొను, రతిచేయు.చెలిమి చేయు. గుమిగూడు.
కూడుగుడుచు-తిను, సాపడు.
కూడుజీతము-కూటికొఱకిచ్చు ద్రవ్యాదికము
కూడుదల-అదా. కూడిక. ఒడుపు.
కూడునీరు-గంజి-అన్నరసము.　　　[కోడి.
కూఁతకువచ్చినకోడి-వయసువచ్చిన మగ
కూతు-వీధిభాగవతము
కూత్తాడు-నాట్యముచేయు.
కూన-కుణకః = బిడ్డ. పశుపక్ష్యాదులపిల్ల, కంటికాయ-రూ కున్న.
కూనము-జ్ఞాపకము.　　　[-కూలగుంత
కూనగుంత-మీట మొదలు అనెడు పల్లము
కూనమ్మ-కూనవలె నడువలేని యాఁడుది. కుంటిది.　　　[రాగము.
కూన(ని)రాగము - లోలోన పాడుకొను

కూనరోగము-కాయకాచెడు కంటిజబ్బు.
కూన(ణ)లమ్మ - కొలిచినవారికి కూనల నిచ్చు ఒక గ్రామదేవత.
కూనలమ్మచీర-గళ్ళచీర.
కూనలు-పిల్లలకుకండ్లలో పెరుగు కందలు
కూనారి-నంగనాచి-నంగ.
కూని-నీ-ఖూనీ-నరహత్య.
కూను-చెవిటిచి నిండుగా, పూర్తిగా.
కూపీతీయు-ఆరాతీయు, జాడకన్గొను.
కూపెట్టు-కూయు, మొఱపెట్టు- కూయిడు.
కూముడి-మాలకాకి, బొంతకాకి
కూయి-కూఁత, మొఱ. రూ. కుయి-య్యి, కూ.
కూయిడు = కుయ్యిడు మొఱపెట్టు
కూయిపోవు-వర్త వెంటవెళ్ళు.
కూయు-మొఱపెట్టు-అఱచు, ప్రేలు కూపెట్టు మాటాడు, తిట్టు, పిలుచు [నము.
కూర-కూరమ్ = వండినశాకము, వ్యంజ
కూరట-పొర్లుట, దొర్లుట, పొరలిక
కూరనెల్లి-హవిష్మంతము + -నదీయ
కూరముక్క-ఒకదినుసుచేఁప
కూరపసుపు-శాకహరిద్ర
కూరాకు-కూరగా వండుకొను ఆకు
కూరాకుచేయు-తేలికచేయు, చంపు
కూరాకుపురుగు-ఆకు కూరలకు పట్టెడు పురుగు.
కూరాడు-పులికడుగు గంజి కలి, కాఁడి,
కూరాడుకుండ - కులదేవతాస్థాపనకు బదులుగా నుంచిన అన్నపుకుండ.
కూరించు-కూరుచు, కూరు, కూర్చు
కూరిచి = కూర్చి, గుదిచి, గుదించి,
కూరిమి - చెలిమి, ప్రేమ. వలపు. మేలు. రూ. కూర్మి.
కూరిమికత్తె-చెలికత్తె, కూర్మికలది.
కూరిమికాఁడు-ప్రియుఁడు వలపుకాఁడు.
కూరు-చొప్పించు, పొందు, నిదురించు, పడు, క్రుంగు, మునుగు.
కూరుకిడు-నిద్రించు, కునుకు.
కూరుకు-కునుకు-నిద్ర. క్రి. కొంతిదక్కు, కనుమోడ్చు-కూర్కు, కురుక.
కూరుకుపాటు-కునికిపాటు-తంద్ర.
కూరుకువాఁడు-నిదురపోతు, నిద్రాళువు.
కూరుకొనిపోవు } కలుగు, క్రుక్కు, చొచ్చు.
కూరుకొను } దిగఁబడు = కూర్కొను.
కూరుచు-కూర్చు. చేర్చు. కలుపు, అమకు. ఇష్టపడు, కూర్చు, రచించు, కూడఁబెట్టు, క్రాలించు, కుట్టు, తాల్చు.
కూరుచుండఁబడు } కూలఁబడు, కూర్చుం
కూరుచుండఁబెట్టు } డఁజేయు.
కూరుచు(ర్చు)ండు-కూర్చుండు.
కూరుచు(ర్చు)కొను-ప్రోగుచేసికొను. చెలిమి చేసికొను. వెంటఁబెట్టుకొను.
కూరుచు(ర్చు)కోలు-కూర్చుకొనుట.
కూరుపరి-కూర్చువాఁడు-కూర్పరి.
కూరుపు(ర్పు)-కుట్టు, రచన, అచ్చు.
కూరుమొన-పోరసిద్ధమైన సేన,
కూరేగంట్లు-చీరపోతులు, చీరపేలు.
కూర్చించు-ప్రేమించునట్లు చేయు.
కూర్చియిచ్చుమిటారి-తార్పుకత్తె [నుండు.
కూర్చుండఁబడు-కూరుచుండు, నిలకడగా
కూర్చుండఁబెట్టు-కూర్చుండఁజేయు.

కూర్చువాఁడు-కూర్పరి కూరుపరి.
కూర్నిషాతు-మొక్కు. సలాము.
కూర్పన-ప్రోగగుట, గుమిగూడుట
కూర్పించు-కూర్చునట్లుచేయు
కూర్మికత్తియ-త్తె-ప్రియురాలు.
కూర్మికాఁడు-ప్రియుఁడు, అనుఁగు.
కూఱు-పొందు, కూడు, కొఱలు.
కూలఁబడు-చదికిలఁబడు, విరిగిపడు, నేలఁబడు, చచ్చు, కూలు.
కూలగుంత-కూనగుంత
కూలమ్ము-ఒక దినుసు బాణము.
కూలవేయు - పడఁద్రోయు, తటాలునఁ గూర్చుండఁబెట్టు.
కూలార్చు-ర్చు-కూల్చు-చంపు.
కూలి-జీతము, శిస్తు, భూమిపన్ను, బాడిగ.
కూలించు-చంపించు-కూల్చు
కూలికాఁడు-జీతకాఁడు-సంబళకాఁడు.
కూలిపడు - కూలిపనిచేయు, కూలిపోవు, విరిగిపడు.
కూలియాలు-వెలయాలు-రోయింతి
కూలివాఁడు } వైతనికుఁడు - సంబళకాఁడు,
కూలీ } కూలికాఁడు
కూలు - పడు, చచ్చు. విఱుగు, పాడగు, వెడలు, (కొడవలి) మొదలు.

కూఱుచు-ర్చు-అడఁచు, చంపు.పడఁగొట్టు, విఱుచు. [రూపము.
కూఱురూపు - అమాంతముగా మాఱినట్టి
కూవ-చూ రూ కువ్వ.
కూఁత-కూఁతురు, కుమార్తె.
కూస-కుప్ప-కువ్వ-కూవ, పట్టిమూకుడు.
కూసంత-కాసంత, కాసింత, కసింత.
కూసము-కుబుసము, కుప్పసము.
కూసలేఁబగు-పాము కూసముతో సమమగు.
కూసి-చిన్నపిల్ల. రూ. కూచి. [కూచియగు.
కూసియగు - కూఁబడు, వాఁడియగు.
కూసు-శిశువు, తక్కువ. నీచము.
కూసులు - గుజ్జులు. బండిపరములమీఁద బిగించు చిన్న నిలువులు
కూళ-ఁడు - క్రూరః = అవివేకి, చెనఁటి, దుండగీఁడు. పిసినిగొట్టు, తేలికబుద్ధివాఁడు, గరాసు, తులువ, పేద.
కూళతనము - దుండగము, పేదఱికము, పిసినితనము, తులుపతనము. [పేద.
కూళమారి-చెనఁటి, దుండగీఁడు. తులువ,
కూళము-పొట్ట. ఉముక
కూశుఁడు-ఎడ్డెవాఁడు, వెంగలి-కూళ.
కూళ్ళు-కూలీలు(తె. సామె), కూలిపనులు.
కూళ్ళాపిడలు-ఒకానొక పిండివంట.

కె

కె-కెంపుశబ్ద లుప్తశేషము. [కెంగెట.
కెంగట-తాటిటెంక - తాళబీజము. రూ.
కెంగేలు-ఎఱ్ఱని అఱచేయి-రూ. కేఁగేలు.
కెంజాయ-ఎఱుపు, తొగరురంగు.
కెంజిగురు-ఎఱ్ఱని చిగురు.
కెంజిగురులవిల్తుఁడు-మన్మథుఁడు.
కెంటలము-గర్భవతికిఏనిమిదవమాసమునఁ బెట్టెడు క్రొత్త యలంకారము.

కేకించు-కేకలువేయు, నెమలికూయు.
కేకిస. నెమలికూఁత-కిస,
కేకిసలాడు-కేకసలాడు.
కేకిసలు-కేరింతలు, కరధ్వనులు, గిడిగిళ్ళు
కేకిసలుకొట్టు-చప్పట్లుకొట్టు.
కేకూళి-గుంట, చెలమ, మడుఁగు.
కేగన్ను-క్రేగన్ను.
కేగరించు-దగ్గఱు, చెంతచేరు.
కేపి-బురద-అడుసు-రొంపి.
కేటత్రాడు-యమపాశము. [ప్రత్యేకించు.
కేటాయించు-వేఱుచేయు, మినహాయించు.
కేడ-చెడుగు, తుంటరి, తులువ.
కేడమాడు-కేరడముచేయు.
కేడము-(ఖేటక)డాలు-అడ్డనము.
కేడములుచ-మోసగాడు, తుంటరి
కేడి-ఎట్టబియ్యపు వడ్లు-క్రేడి.
కేడించు-తొలఁగు, త్రిప్పు, వదులువేయు, ఎడఁబాయు-క్రేడించు,
కేడించుకొను-పాఱు, తొలఁగు.
కేడిగింజ-ఒక ధాన్యమున కలిసిన వేఱుజాతి ధాన్యపుగింజ.
కేడిపడు-కేడిగింజపడు.
కేడియ(డె)ము-కేడెము, డాలు, పలక.
కెడు } చచ్చు-చావు, నాశము - చచ్చు.
కేడువాఱు } నీల్గు. [కేవడము, కేడము.
కేతిగాఁడు-కేదరిగాడు-తోలుబొమ్మలాటలో హాస్యగాఁడు.
కేదగిబిళ్ల-మొగలిరేకువంటి తలసగ.
కేదారి-కేదారగౌళరాగము.

కేనము-మోసము, కొఱఁత, సాటి.
కేపు-నివాసము-టెంకి.
కేపుమారి-మోసగాఁడు-కేప్మారి.
కేబేజి-క్యాబేజి-కేముకము.
కేరజేము-ఒక పక్షి-కేర్జము. [ఈసడించు
కేరడము-గేలి, నేర్పు, వంకరమాట, ఉపేక్ష
కేరడములాడు-గేలిచేయు.
కేరడములుచ-మోసగాఁడు, వంచకుఁడు.
కేరడించు } కెలయు, గేలిచేయు, చెలరేఁగు,
కేరించు } ముమ్మరించు
కేరడములుచ-మోసగాఁడు, వంచకుఁడు.
కేరణాలు-కేరింతలు.
కేరమాడు-ఎత్తిపొడుచు.
కేరాకు-నాసిరకపు పొగాకు
కేరింత-నవ్వు, గేలి, ఎగతాళి, కేరియ.
కేరింతలుకొట్టు } నవ్వు-పరిహసించు,
కేరింతలాడు }
కేరికొను-కేరుకొను.
కేరిజేము-కేరిజేము, కేర్జము.
కేరిజవ్వ-ఒక జాతి డేగ-కేరుజవ్వ.
కేరియ-కేరింత.
కేరియ(లు)వాఱు-కేరింతలుకొట్టు
కేరు - కూయు, గేలిచేయు, క్రేడిసేయు, చెలరేఁగు, దూఱు, పూను, వేడుకపడు, పిల్లలయేడ్పు, గ్రుడ్లు పెట్టుటకుముందు కోడిపెట్టయొక్క కూఁత.
కేరుకొను } వేడుకపడు, చెలరేఁగు, గొప్పగా
కేరుచు } చెప్పుకొను, పెంపెక్కు.
కేరుపు-చెలరేఁగుట, కేరుట, కైష, పూనిక.
కేర్జము-కేరి(ర)జము, అంబటి జోరిగాడు,

కేలు-కులి = చేయి, తొండము, కయి.
కేలుచూపు-నిర్దేశించు.
కేలుసండ-చేయూఁత-కైదండ-అండ.
కేలుదమ్మి-తామరవంటి చేయి.
కేలుదో(ద్లో)యి-రెండు చేతులు.
కేలుమె(ల్మె)కము-ఏనుఁగు-చేఁగలమెకము
గికురించు-మోసగించు, తప్పించు-కికురించు
గిచ్చు-గిల్లు, గీచు, గీయు, గీఱు.
గిచ్చులాట-గిచ్చుచు ఆడెడు ఆట.
గిజి(జ్జి)గాడు-బంగరుపిచ్చుక, పచ్చపిట్ట.
గిజిబిజి-నమలుటయందగు అనుకరణము.
గిజ్జిడి-ఒక దినుసు భక్ష్యము. [కరణము.
గిజెగిజె - కలత, తడబాటు, ఒక అను
గిజగిజకుడుచు- } కలతపడు, తహతహ
గిజగిజ(కొను)పడు } పడు.
గిజెగిజె(యగు)లాడు-కలతపడు
గిజ(జు)రు-గింజ, గుంజు-గుజ్జు, గుజురు,
గిజాటపడు-ఒత్తిడిచే విసుగుచెందు.
గిట-కృశింపునకు అనుకరణము
గిటక-పొట్టివాఁడు, ఎండుకొబ్బరి చిప్ప.
గిటకబారు-గిడసబారు. [మ్రోఁత, సన్నము.
గిటగిట-పండ్లుగీటుట, వణకుటయందగు
గిటగిటన-కొలఁది, సన్నని, చిక్కిన
గిటికె-కుండపిడత, దాక.
గిటగిటమను-వడఁకు, జవ్వాడు.
గిటుకుబారు-గిడసబారు ముదిరిపోవు.
గిట్ట-ఘట్టః = పశువుల కాలిగోరు డెక్క-
ఖురము, కలుపుమొక్క, పొట్టి-గిటక.
గిట్టకఱచు-దంతములు దగ్గఱపడు.
గిట్టమి-చాలమి, లాభింపమి, పగ, మచ్చరము
గిట్టించు-చంపు, భేదించు.
గిట్టింపు-గిట్టుబడి, చావు, చంపుట,
గిట్టిపట్టు-గట్టిగా పట్టుకొను.
గిట్టు-చాలు, చెందు, చచ్చు, లాభించు, వీలుపడు.
గిట్టు(బడి)బాటు-అమ్మకపులాభము-గిట్టింపు

గిడపవాఁడు-కుమ్మరి-కులాలుఁడు.
గిడస-పొట్టి-గిటక-గిఱక, గిడ్డ.
గిడసపండ్లవాఁడు-అల్పదంతుఁడు.
గిడసబాఱు-ఏపుగా పెరుగకయే ముదురు.
గిడసవల-చేఁపలుపట్టెడు వెదురుపేళ్ల బుట్ట.
గిడి-బింకము, బిగువు, బిగుతు.
గిడికొ(గొ)ను-బిగుతగు, చప్పట్లుకొట్టు.
గిడిగి-తప్పెట-గిడియ-గుమ్మె(ట)త.
గిడిగిళ్లు-చిఱుతలు, మ్రొక్కులు, గుంజిళ్లు.
గిడిబిడి-ఉరుము-ఒక చర్మవాద్యము.
గిడియ-ఒక దినుసు తప్పెట-గిడిగి.
గిడుగు-కామలేనిగొడుగు-జిడుగు.
గిడ్డ-కృష్ణ పొట్టివాఁడు-గిట్ట, గిడి
గిడ్డంగి-నిల్వకొట్టు, చెఱసాల, కార.
గిడ్డజొన్న-చిఱుజొన్న-జూర్ణక +
గిడ్డది-పొట్టిది-కుఱుచది.
గిడ్డవాఁడు-గిటక, గిట్ట, గిడస.
గిడ్డి-ఘృష్టి = (పొట్టి)ఆవు, గిడసవి.
గిడ్డు-ఒకజాతి డేగ-గిద్దు.
గిత్త-కోడెదూడ, ఎద్దు-గిబ్బ, గోద.
గిత్తతత్తడితేఁడు-శివుఁడు.
గిదరాయించు-ముట్టుకొను, వ్యాపించు.
గిద్ద(ద్దె)-పావుసోల, పిడత.
గిద్దవాన-కుండపోఁతవాన.
గిద్దు-గిడ్డు, ఈలగ్రద్ద-కణుఁజు.
గినియ-(కటభి)మానేరు + -నల్లగినియ.
గినుమాడు-మోసగించు-కికురించు.
గినుము-మోసము, అటమట, గారడము.
గిన్ని-నేరేడు +, గిన్నె.
గిన్నియ(న్నె)-పానపాత్ర, డబ్బర.

గిన్నెవారు-తీపుతాడు. [గోణి, గోద.
గిబ్బ(టీఁడు)-గిత్త,అమ్చపెద్దు, ఆఁబోతు.
గిబ్బడాల్దొర / గిబ్బతత్తడిదొర / గిబ్బబాబాజోదు / గిబ్బరవు(రా)తు | శివుఁడు-వృషభవాహనుఁడు; ఎద్దునెక్కి తిరుగువాఁడు.
గిబ్బరౌతుసకుఁడు-కుబేరుఁడు.
గిబ్బిలతేఁడు-నందీశ్వరుఁడు.
గిబ్బసిపాయి / గిబ్బవయాళికాఁడు | శివుఁడు - గిబ్బవాబాజోదు.
గిబ్బు-చంపు, కొట్టు
గిరంగు-కొండజాతి దున్న.
గిరక-నూతిరాట్నము-గిఱక.
గిర-చక్రము-గిర.
గిరకతాదు-ఈఁదాడు + -హింతాళము +
గిరకది-పొట్టిది-గిడసది, మట్టువి
గిరకపడు-పొట్టిదగు-గుజ్జుపడు.
గిరగిర-తిరిగుటయొక్క అనుకరణము.
గిరగిరతిరుగు-గుండ్రముగా తిరుగు.
గిరిజా(దా)లు-జుట్టునరుగలపొట్టి వెండ్రుకలు, గిరదాలు, గుండ్రని,
గిరతట్ట-వెదురుపేళ్ల బుట్ట.
గిరదాయించు-చుట్టి తిరుగు-గిడరాయించు
గిర(రి)వాటు-గిరగిరత్రిప్పి విసరివేయుట.
గిరవు-తాకట్టు, కానుక, గీవు, అగావు.
గిరస-పిఱికి, పంద, కోచ, పార్వోతు.
గిరసకాలు-గొడ్ల గిట్టలకు తగిలెడు జబ్బు.
గిరసటబాఱు-గిరసబాఱు, గట్టిపడు.
గరాకి-కీ = గిరాక్-పిరిము, దొరకమి,
గిరాటువేయు-ఋ(ప్పు)వ్వు, విసరు,వైచు.
గిరిగ-పాదముల పైభాగము.
గిరిగి(ర్గి)టలు-నృత్యకాలమునవాయించెడు కంచు తాళములు.
గిరిగె-మడమక్రిందిభాగము.
గిరివి-తాకట్టు, కుదువ, అగావు.
గిరిసింగన్నవత్తి-బాలక్రీడావిశేషము.
గిరిసెము-శిరీషః = దిరిసె(న)ము.
గిరుకు-రాట్నపు చక్రము.
గిర్దావరి-ఆజ్ఞాపత్రము, ప్రకటనపత్రిక.
గిఱక-నూతిగిలక, పొట్టి-గిటక.
గిఱకతాఁడు-ఈఁదాఁడు-హింతాలము.
గిఱకపడు-పొట్టిదగు, లగ్గు, చెడు.
గిఱపు-సంజ్ఞచేయు-గిరుపు,
గిఱి-గుండ్రనిరేఖ, బరి, గీఁత.
గిఱిక-చిక్కు, మెలి, పెన.
గిఱికెత్రిప్పు-గుండ్రముగా త్రిప్పు.
గిఱికొను - ఆవరించు, పాఱు, పెరుగు, నెలకొను, మెలికొను,మట్టుకొను,అరికట్టు.
గిఱికొలుపు-క్రమ్మకొనఁజేయు.
గిఱిపిల్లాడి-కాలిమట్టె-పిల్లాణి,చిటిబొద్దులు.
గిఱురసు-చప్పుడగు [గిలుసు, గిరుసు,
గిఱుకు-తప్పువ్రాఁతపై ముడుపుపెట్టు,గీఁచు-
గిఱుక్కను-గిఱుక్కని ధ్వనిచేయు.
గిఱుక్కు-వడిగా మరలుటయొక్క అను...
గిఱుక్కున-గిఱ్ఱున, గుండ్రముగా.
గిఱుపు(ర్పు)-కనుత్రిప్పు, గీఁటు,చదలించు, నిమురు, గిలుపు, గొప్పతనము.
గిఱ్ఱు-గుండ్రముగా, గీటు, గిఱవిళ్లు, గీఁత, బండిచక్రపుబాట.

గిఱ్ఱు-ముడుచుట-గుండ్రముగాఁ దిరుగుట వడిగా మరలుటయొక్క అనుకరణము
గిఱ్ఱున-గిఱుక్కున, త్వరగా.
గిఱ్ఱుపురుగు-గిఱ్ఱుమనికూయు పురుగు.
గిల-మట్టెలు మువ్వలు గిలకలు మున్నగు వాని ధ్వనికి అనుకరణము
గిలక-రాట్నపు రేకుబిళ్ల, ఒక ఆటవస్తువు, కాలి చీలమండకు వెనుకటిభాగము, ఒకానొక ఆంత్రరోగము, మోటబావిబిళ్ల, నూతిగిలక-గిరక.
గిలకచెట్టు-గిలగిల, గిలిగిచ్చ-గిలిగింత +,
గిలకట-ఒకానొక ఓషధి
గిలకబండి-చిన్నచక్రములబండి-శకటిక.
గిల(లు)కరించు-చిలుకు, వ్రేళ్లతో కలఁచు.
గిలకలపండుగ-దసరాపండుగ.
గిలకమంచము-గిలకలుగల మంచము.
గిలకసరులు-స్త్రీల కంఠాభరణము.
గిలకొట్టు-గిలకరించు, వ్రేళ్లతో కలచు.
గిలగిచ్చ / గిలగిల / గిలిగి(లి)ంత } గిలకచెట్టు - గిలిగిట్ట + - ఘంటారవ +
గిలగిలలాడు-బాధచే విలవిలతన్నుకొను.
గిలవకాయ-శరీరమందలి కండ,
గిలా(వ)బ(బా)-గోడకుచేయు గచ్చు.
గిలాబుచేయు-సన్నగా గచ్చుచేయు
గిలి-బెదరు, జంకు, దిగులు.
గిలిగించు-గగురు వుట్టించు,గిలిగింతపెట్టు.
గిలిగింత-గగుర్పాటు-చక్కిలిగి(ంత)లి.
గిలిగింత - గిలకచెట్టు-గిలిగిచ్చ-ఝుంఝుర.
గిలిగింతలార్చు-గగుర్పాటు కలుగు.

గిలిగింతవాఱు / గిలిగింతవోవు } గులగులమను, గిలిగింత కలదగు.
గిలిగి(చ్చ)ట్ట-గిలకచెట్టు-శణపుష్ప + .
గిలిగిలి-మంచపుసకినల చప్పుడు. బిల్లకట్టె ఆటలో ఆయిదవ గణనముయొక్క పేరు. గిలిగింత, గిలకచెట్టు. [చు-గిలిగించు.
గిలిగిలించు-గిలిగింతపెట్టు, పులకలు పుట్టిం
గిలుక-గిలక +, క్రార.
గిలుకు(ల్కు) - మట్టెల యలికిడి, సవ్వడి. కొక్కిరిబిక్కిరిగా వ్రాయు. [కూకీపలుకు.
గిలుకుపలుకు - రతికాలమందలి గళధ్వని -
గిలుక్కు-గిలుకు, గిల్కు. [లు.
గిలుగా(ల్గా)డు-గిలుబాడు,ముచ్చిలు, దొంగి
గిలుగిచ్చ-గిలిగిచ్చ +,గిలక + .
గిలుగుకొను - మేదుకొను, వ్రాసికొను, పూయు, ప్రేరేపించు.
గిలుపు(ల్పు)-గిఱుపు, త్రిప్పు.
గిలుబా(ల్బా)డు-మోసగించు, దొంగిలించు, ఎన్ను, ఏఱు-గిలుగాడు-గిల్గాడు.
గిలుబు(ల్బు) - దొంగతనము, మోసము -
గిలుబు(ల్బు)కొను-గిలుబాడు, అంకించు.
గిలుబు(ల్బు)కోలు-మోసము,దొంగతనము.
గిలుబు(ల్బు)సేయు-దొంగిలించు,వంచించు.
గిలువు(ల్వు) - దొంగతనము, మోసము -
గిల్లి-మెల్ల, పిల్లల ఆటలోని పెంకుముక్క.
గిల్లకన్ను-మెల్లకన్ను, కడకన్ను.
గిల్లచూపు-గిల్ల, మెల్లచూపు.
గిల్లవేయు-ఆటలో అంశ విధించు.
గిల్లాలాట-ఒకానొక బాలికాక్రీడ.
గిల్లికజ్జాపెట్టు-కయ్యమునకు కాల్దువ్వు.

గిల్లు-గిచ్చు. పూఁటకోయు. గోటితోత్రుంచు: గోటినొక్కు-గిల్లుడు.

గిల్లుడు-గోటినొక్కు. గిచ్చుట.

గిల్లుమను-చెవులు గింగురువోవు

గివుఱు-గీఁకు, బరుకు, ఱక్కు. రూ. గీఱు

గిసరి-సింగము-కేసరి-ఖేచరము.

గిసుకు - క్షు = తుమ్ముయొక్క అనుకరణము-తుసుకు-క్కు. [గేస్తు.

గిహిత - గృహస్థః ఇంటి యజమాని,

గీ - నిందార్థమున వచ్చు ఒక ఆదేశము. గంటయొక్క ధ్వనికి అనుకరణము

గింద్రు-గింగురు.

గీఁక-ఘీంకారః = ఏనుఁగుకూఁత-కీఁక.

గీఁకు-గీఁచు, గీయు, గీఱు, గోఁకు, గిచ్చు

గీఁటించు-గీఁటు, కొఱుకు.

గీఁటు-కన్నుగిఱపు,కొఱుకు,కొట్టు చిమ్ము, చీల్చు: అనాదరము.

గీఁటుకంప-కళ్లమూడ్చు చీపురు-పొలికట్టె.

గీఁటువఁబుచ్చు-త్రోసివేయు, అనాదరించు.

గీఁటుపెట్టు-మేలుకీళ్ల పరీక్షకై బంగారును ఒరగంటిపై నొక్కి గీయు.

గీట్లు-చదువుసంజ్ఞలు.

గీఁత-గీఁటు, గీఱ, గీయుట-గెఱ.

గీఁతకట్టియ-ట్టె = వడ్లవాఁడు నాములు గీసికొను పనిముట్టు-కత్తికాసు.

గీఁతకత్తి-కంద్రవాని కల్లుగీఁత కత్తి.

గీచు-గీయు, గీఱు, గిచ్చు.

గీజాడు-ఇచ్చువఱకు పీకులాడు.

గీఁ(దు)పోరు-మిక్కిలి మారాముచేయుట, విరామములేక విసుగెత్తించు పోరు.

గీటడఁగించు-చంపు, పొగరడఁచు.

గీట(ణ)డఁగు-చచ్చు, ఓడు, పొగరడఁగు.

గీట(ణ)డఁచు ⎫ చంపు, ఓడించు, పొగ
గీటణఁగించు ⎭ రడఁచు.

గీటు-నుదుటివ్రాఁత, పొగరు, అనాదరము-గీఁత, గీఱ, గెఱ.

గీటుకొట్టు-గీఁతపెట్టు, ఒల్లకపోవు. [చు.

గీటునఁబుచ్చు-పోఁగొట్టు, ఈసడించు,ఎగ్గించు.

గీటుపాటు-దురదృష్టము, ఆపద.

గీట్లబద్ద-గీఁతకట్టె-రేఖాదండము.

గీతగోవిందముపాడు-ఏడ్చు.

గీదరపెట్టు-పోరుపెట్టు, అల్లరిచేయు.

గీపెట్టించు-మొఱపెట్టించు.

గీపెట్టు-మొఱపెట్టు, గట్టిగా ఏడ్చు, కూయు.

గీమాలు-బ్రతిమాలు, దేవురించు.

గీము-(గేహః) ఇల్లు, ఇరవు, ఇక్క.

గీమువేల్పు-గృహదేవత-ఇలువేల్పు.

గీయు-గోఁకు, చెక్కు. గీచు, గిచ్చు.

గీర(ఱ)నగింజలు-బాలక్రీడావిశేషము

గీర-గర్వ = పొగరు, మత్తు, చక్రము.

గీరె-మోటబావి గిలక-గిరక.

గీఱ-గీఁత, గీటు, గెఱ-రేక.

గీఱు - గోఁకు, గీకు, చీల్చు, చీకు, నఱకు, నాటు, దువ్వు. రూ. గివుఱు.

గీఱుగాజులు-ఒక దినుసు గాజులు.

గీఱుడు-గోఁకుడు, గీకుడు, గిచ్చుడు.

గీఱు(నామము)బొట్టు - గీఁతగలనామము -

గీఱెత్తు-దిమ్మతిరుగు, మత్తెక్కు.

గీలు-ఉట్టు, కాఱు-స్రవించు

గీఱో(ర్కొ)ను-[illegible] [చ్చు.

గిలుకొ(క్లొ)లుపు-పొందించు, పుష్పాదులు
గీవు-లాకట్టు, అగావు, కానుక-గిరవు.
గీస-సగబాలు, వాటా.
గుంగురు-ఘుంఘురః = ఎద్దుమెడమువ్వ
గుంజికొను-లాగికొను, అంకించు.
గుంజిగాఁడు-పనికిమాలినవాఁడు.
గుంజిలి-దాఁపటీకము, గుంపులు
గుంజిలిపెట్టు-గుంజిళ్లుతీయు, దాఁచు.
గుంజిళ్లు-గుంజీలు; గిడిగిళ్లు, ఎరఁగుడు.
గుంజిళ్ళుతీయు-గుంజీలుతీయు.
గుంజిళ్ళుపెట్టించుకొనువేల్పు-గణపతి
గుంజీలు-శిక్షార్థము చేతులు కాళ్ళు కట్టుకొని పలుమార్లు కూర్చుండి లేచుట.
గుంజె - గుంద్ర = కంబము, కట్టుగొయ్యి, రాట్నపుకొయ్య, ఏతపుమ్రాని నిలువు కొయ్య-కొమిరి. [గొడ్డాట.
గుంజెనుసు(కు)గు-ఎగతాళిచేయు, ఎలుఁగు
గుంజేమ్మ-ఒక తిట్టు
గుంజేర-తుంగజాతి కలుపుమొక్క
గుంజలిపెట్టు-దాచు, మఱుగుపెట్టు.
గుంజా-ఒక దినుసు రంగు.
గుంజాటన-ఊఁగులాట, ఆరాటము.
గు(జ)ంజాటము-లంపట, తగులము.
గుంజాయిషు-అవకాశము-తెఱపి
గుంజు-ఈడ్చు ఉదుకు, జాడించు లాగు, కొట్టు-గుజ్జు,క్రొవ్వు, మొవ్వు, బుట్టగుంజు.
గుంపెకపోవు-బక్కటిల్లు, పట్టుకొనిపోవు.
గుంపెకొను-రోషపడు,లాగుకొను [యాట
గుంపెనుసుకు - గేలిచేయు, ఎలుగుబంటి
గుంపెపిట్ట-ఒక జాతి పక్షి.

గుంజేలాడు-లాగులాడు, అల్లిబిల్లిగొను.
గుంట - కుండమ్ - చిన్నగోయి - గుంత - కొంద్ర, ఱాతిగుట్ట, బాలిక-కుంట, భూమానవిశేషము, చిన్నది, మోసగించునది.
గుంట(కలగర)గలిజేరు-చూ. కలగర.
గుంటక్రోవ-క్రోవి-ఒక తెగ ఫిరంగి
గుంటక-మెట్టచేను చదునుచేయు పనిముట్టు
గుంటచాళ్ళు-పిల్లలాడుకొను ఒక ఆట.
గుంటకాలు-గుంటలు, గోతులు.
గుంటఁగూలు-కూలిపోవు, కూలఁబడు.
గుంటఁడు-చిన్నవాడు-పోటుఁడు.
గుంటఁబెట్టు-రూపుమాపు, చెఱచు.
గుంటనక్క-కొంకనక్క-కిఖి. [ప్రొయ్యి.
గుంటప్రొయ్యి - గుంటత్రవ్వి నిర్మించిన
గుంటయోనమాలు-తొలిమెట్టు.
గుంటలుపడు-పల్లమగు, లోఁతగు.
గుంటి-సేద్యపుపొలము, నెలవు, మడి.
గుంటికాలువ-చిన్నపంటకాలువ.
గుంటి(క)కె-చూ. గుంటక.
గుంటిక్రోవి-తుపాకి, బాణపంచు
గుంటు-ఒక దినుసు ఆయుధము.
గుంటుకాఁడు-గుంటు చేఁబట్టినవాఁడు
గుంటుగు-సేద్యకాని పనిముట్టు-గుంటక.
గుండ-గుడ్డ, బట్ట, పొడి, పంచమీ విభక్తి ప్రత్యయము.
గుండంగి | సీరుకోడి - బుద (బొల్లి) కోడి,
గుండఁగి | తోకలేని కోతివంటి జంతువు.
గుండఁడు-బంటు-గులాము, లాము.
గుండపాడు-గుంపుకట్టు
గుండక్రియ-ఒకానొక రాగము.

గుండగొయ్య - తుంటరి, బొక్కెనపైన త్రాడు కట్టెడు ఇనుప కడియము, బండి తొట్టికట్టు-గుండి.
గుండగొయ్యతనము-తుంటరితనము.
గుండతనము-మిక్కిలిక్రూరత్వము, తెగువ.
గుండతుంగ-దీర్ఘరాజము +
గుండము-కుండమ్ = నిప్పులగుంట, నది యందు లోఁతైనచోటు, తనంతట ఏర్పడిన జలాశయము, పెద్దసున్న.
గుండవ-దాసి-తొత్తు-బానిస.
గుండా-దిట్టరి, పోకిరి, గడుసరి.
గుండాడు-పొడిచేయు, గుండకొట్టు.
గుండాతనము-గుండతనము
గుండాము-యాగము, అగ్నిగుండము.
గుండారము-గుడారము.
గుండారు-చీర, కోక-వల్వ-సేల.
గుండాల-గోండాల-జలోద్భవ +.
గుండి-గుండగొయ్య, ఒక వంటగిన్నె.
గుండిగ - కుండికా = పెద్ద లోహపాత్ర.
గుండిగె-గొంతు-కంఠధ్వని.
గుండియ-గుండెకాయ, చొరవ-గుండె.
గుండీ-బొత్తాము, ఒక జాతి పువ్వు, డబ్బి.
గుండు - గండః = బండరాయి, ఉండ, ఇనుపగోళీ, లంగరు, తూకపురాయి, కొండ, పొద, గుల్మము, గుండ్రనిది
గుండుఁబులుఁగు-జక్కవ-కోకము.
గుండుఁబులుఁగులవేటకాఁడు-చంద్రుఁడు.
గుండుక-గుంటక-గుంటుగు.
గుండుకొట్టించుకొను-బుట్టగీయించుకొను.
గుండుకొను-చుట్టుకొను, అరికట్టు.

గుండుగల్లు-గుండ్రాయి, సన్నెకంటిపొత్రము
గుండుగిలు-ల్లు = చాపచుట్టగాఁబడు.
గుండుగుత్త-సర్వహక్కులతో ఇచ్చుగుత్త.
గుండుగూడు-నిలుచు, ఒక్కసారిగాపూను.
గుండుజెల్ల-పెద్దగంప, బండిజెల్ల.
గుండుపులుఁగు-జక్కవ-చుట్టుఁబులుఁగు.
గుండుబెండాడు-చలించు, కదలించు,
గుండుమల్లె-బొండుమల్లె-వృత్తమల్లి +.
గుండుములుపుగాఁడు-ఒక జాతి పిట్ట.
గుండువేయు-తుపాకిప్రేల్చు, అడ్డుపెట్టు.
గుండుసున్న - గుండ్రనిగీఁత, పూర్తిగా (లేనిది) చెడినది.
గుండుసూది-పైన గుండుగల చిన్నసూది.
గుండె - గుండియ, వ్యు. హృదయమున గుండువలె ఇమిడి యుండునది.
గుండెకాయ-కందనకాయ-గుండె.
గుండెకళ్ళు-కొఱగానివాఁడు-అంబేద.
గుండెగాలము-హృదయశల్యము.
గుండెగూడువట్టు-గుండె తల్లడపడు.
గుండెచెదరు-బెదరు, జాలికలుగు.
గుండెచేర్లు-పశువుయొక్క ఎదురుఱొమ్ము పై నుబికెడు ఉబ్బుజబ్బు.
గుండెతల-ఱొమ్ము-వక్షస్థలము.
గుండెతల్లడము-గుండెబెదరు.
గుండెదిగులు-మనోవ్యాధి-ఆధి, వైరి.
గుండెనీరగు-మిక్కిలి(బెదరు)జాలిపడు.
గుండెపగులు-మిక్కిలి(బెదరు)బెంగగొను.
గుండెబెదరు-భీతు-వెఱపు.
గుండెముక్కర } పశువుల గుండెజబ్బు
గుండెముక్కు } నెరిడె.

గుండెలు తీసినబంటు-కఠినహృదయుఁడు.
గుండెలో గాలము-హృహాయశల్యము.
గుండెవగరు-పశువుల శ్వాసరోగము.
గుండెవట్టు-ఊటముకొను, బలపడు.
గుండ్ర-కుండలమ్ = తిరుగుట, గ్రుడ్లగూబ కూఁత, ఒకానొకవెట్టు-గుండ్రనిది
గుండ్ర(న)తనము-గుండ్రన-వర్తులత.
గుండ్రతుంగ-గుండాల + -గుండ్రా +
గుండ్రని-వర్తులమైన.
గుండ్రనిది-గోళాకారవస్తువు.
గుండ్రము-కుండల = గుండ్రని. గుడుసు, ఉండ్రము, ఉంట. [కంబములు.
గుండ్రలు-పిండియుండలు, చెఱకురాట్నపు
గుండ్రలుకొను-గుండ్రయని ధ్వనించు
గుండ్రలు కొలుపు - గుండ్ర గుండ్రయని గుడ్లగూబ కూయు.
గుండ్రా(యి)-చట్రాయి, సన్నెకల్లు,పొత్రము; గుండ్రా = గుండుతుంగ + .
గుండ్రించు-కడుపులో త్రిప్పు, తిరుగాడు, త్రేచు, తిరుగఁబడు.
గుండ్రింత(పు)-గుండ్రించుట, త్రేచుట.
గుండ్లకమ్మ-ఒకానొక నది.
గుండ్లుబెండ్లాడు-కదలు, చలించు.
గుంత-గర్తః = చిన్నగోయి,కుంట; గుంట, పల్లము-గ్రుంత. వ్రంత.
గుంతపురువు-గర్తపులకమను పురుగు.
గుంతపొంగలి-ఆవిరికుడుము.
గుందరి-వైద్యుఁడు-వెజ్జు, మందరి.
గుంపించు-కుప్పవేయు. దాఁటు.
గుంపు-గుంఫః = ప్రోగు, గుబురు, గుమి.
గుంపుకట్టు-గుంపుగాకూడు.
గుంపుగూడు } గుంపుగాఁ జేరు - మల్లడి
గుంపుగొను } గొను.
గుంపుచేయు-ఒక చోటికి చేర్చు.
గుంపుచేరు-గుంపుగూడు, గుమిగూడు.
గుంపుదీర్చు } చెదరిన కురులు సవరించి
గుంపుదేర్చు } గుంపుగాఁ జేయు.
గుంపెన - పోటు, గంతు, కైపు, చెలరేఁగుట, ఉంకింపు, ఒకానొక చెట్టు
గుంబము-వాకిలి-దువారము-రూ గుమ్మము
గుక్క-నోరుపట్టునంత ద్రవము, శ్వాసకు శ్వాసకు మధ్యనున్న కాలము - గుక్కిలి
గుక్కత్రిప్పుకొను-ఆశ్వాసము పొందు.
గుక్కపట్టు-శ్వాస బిగించి యేడ్చు.
గుక్కమిక్కను } ఉక్కిరి బిక్కిరియగు.
గుక్కిరిమిక్కిరిలాడు }
గుక్కిలి-గుక్క, గుటక.
గుక్కెఁడు-గుక్కకొలఁది.
గుగ్గిలము-గుగ్గులు = గుగ్గిలపుచెట్టు, గుగ్గిలపు(పట్ట)బంక, దేవధూపము.
గుగ్గిళ్లు-ఉడికిన అనుములు మొ॥-పొళి.
గుచ్చలి-కుచ్చలి, పాలివికూర.
గుచ్చు-కూర్చు. నాటించు-గ్రుచ్చు.
గుజరి-రీ } చీఁకటివేళ, రాత్రులు తెఱచు
గుజి(లి)రి-రీ } అంగడి-దొంగబజారు.
గుజేస్తా(స్తు) - గడచిపోయిన. వెనుకటి సాలుకు సంబంధించిన.
గుజారతు-వశము-లోకువ.
గుజ్జన-ఆకులబుట్ట.విడ్డలకుసంబంధించినది

గుజ్జెనగూళ్లు-బాలికాక్రీడావిశేషము. నెలపిల్లలకు అనుకూలముగా గుజ్జువలె వండిన వంటకము. [అల్లరి, కలకలము.

గుజేగుంపు-సంకడి, గుసగుస, అడావుడి.

గుజేగుంపుపెట్టు-అల్లరిపెట్టు.

గుజేగుజే-అనుముడు, గజిబిజి, గుసగుస, త్రొక్కులాట, గులగుల, [లాడు.

గుజేగుజే(పడు)పోవు - రహస్యమంతనము

గుజేగుజేయగు - తహతహపడు. విలవిలలాడు, గజిబిజియగు.

గుజేగుజేపేకులు-ఒక బాలికాక్రీడ.

గుజేగుజేలాడు-ఇంట్రపడు, త్రొక్కుటపడు.

గుజేగుజేలు-గుసగుసలు, ఇక్కట్లు

గుజేగుజే(లు)వోవు-గుసగుసలాడు.

గుజే(జ్జ)రాతి-ఘూర్జర(భాష)దేశము, అరవము, నాట్యగతివిశేషము-గుజరి, గుజ్జరి

గుజేరానాయిచ్చు-భరణమిచ్చు.

గుజేరాని-వృత్తి, జీవితము.

గుజేరాను-(గుజరానా) = ఇచ్చుట

గుజేరానుప(వ)అచు } ఈఁగిచేయు, సమర్పించు, ఇచ్చు, వెళ్లఁబుచ్చు, దాఁటించు.
గుజేరాయించు }

గుజేరీ-చూ. గుజరాతి, గుజరు, గుజ్జరి.

గుజా(జి)డి-ధనికుఁడు-అమ్ముకుప్ప.

గుజారా-ద్వారా, చేత.

గుజేరు-గింజ, గుంజు, గుజ్జు, గిజురు.

గుజ్జనగూళ్లు-గుజ్జెనగూళ్లు

గుజ్జరి-రీ = గుజరాతి.

గుజ్జరివాఁడు-ఘూర్జరదేశస్థుఁడు.

గుజ్జు-కుబ్జః = పొట్టికోయ్య, గుంజే, కోడెదూడ-పొట్టియెద్దు, వస, గుంజు, క్రొవ్వు, పొట్టి(ది)వాఁడు, చిక్కనిది.

గుజ్జుఁదనము-కుబ్జత-పొట్టితనము.

గుజ్జుది-పొట్టిది, గిడసది.

గుజ్జుపొట్లు- పొట్టికాయల పొట్లు.

గుజ్జుప్రాలు-ఒక జాతి బియ్యము.

గుజ్జుమామిడి-పొట్టి(రాచ)మామిడి +.

గుజ్జుమెణకరి-పొట్టివడుగు-వామనుఁడు.

గుజ్జుమొలకలు-ఒక జాతి మోటువడ్లు.

గుజ్జుల(పట్టి)పీఁట-డొంకిపట్టి, కోడిపీఁటల బండికిఁ గల రెండవ దిండు.

గుజ్జువాఁడు } పొట్టిదేవుఁడు - వామనుఁడు,
గుజ్జువేల్పు } గణపతి.

గుజ్జువేల్పుతండ్రి-శివుఁడు

గుజ్జుసైదోడు-కుమారస్వామి. [మింగుట.

గుటక - ఘుట్టః = గుక్కెఁడు, నోటెఁడు

గుటకలు(మింగు)వేయు - పదార్థము తిననాశించి నోటి కందునంతలో నోట రసమూరి మింగు-ఉవ్విళ్లూరు.

గుటిక-నీటమునిగిలేచుట-ఖుటక.

గుటగుటలు-గుడగుడలు, పెద్దటికపు మాటలు, ఒక ధ్వన్యనుకరణము.

గుటు(కు)క్కు } త్రాగుట మింగుటయొక్క
గుటుకుగుటుకు } అనుకరణము.

గుటుక్కను-చచ్చు, గిటుడఁగు.

గుటుక్కున-ఒక్క గ్రుక్కలో.

గుటుక్కుమను-గుటుక్కను, చచ్చు.

గుట్ట - గోత్రః = కొండ, మెట్ట, దిబ్బ. ప్రోగు; పిటికివాఁడు.

గుట్టకూలు-గుట్టగాపడు, చచ్చు.
గుట్టకూల్చు-చంపు, పాడుచేయు.
గుట్టజాలు | గుట్టవఱద | గుట్టవఱ్లు(వాగు) } కొండవాగు, సెలయేఱు-నిర్ఝరము.
గుట్టిచ్చు-రహస్యము తెలుపు.
గుట్టు - గూఢమ్ = గోప్యము, కీలకము, అనరులు, పేరిమ
గుట్టుకీడు-రహస్య(వైరము)వైరి.
గుట్టుచెడు-రహస్యము వెల్లడియగు.
గుట్టుపట్టు-గుండె-హృదయము.
గుట్టుఁబేడు-మంత్రము వెల్లడియగుట.
గుట్టుమట్టు-లోఁతుపాతు, రహస్యము.
గుట్టుసాకిరి-గూఢసాక్షి,పొంచి విన్నసాక్షి
గుడక-గుండకః = కొబ్బరిచిప్ప, కొబ్బరి పెంకు, ఆలిచిప్ప, ఉగ్గుచిప్ప.
గుడగుడ-ఉడుకుట త్రాగుటయొక్క అను కరణము-గుటగుట.
గుడగుడలాడు-గునగునలాడు గుఱగుఱ లాడు, అజీర్తియందు కడుపులో గూం డ్రించు. [పొగాకు-తంబాకు.
గుడాకు - బెల్లముతోఁ జేర్చి మర్దించిన
గుడాణము-చిన్నమూతి బాన, కూజా.
గుడా(రము)రు-కుటీరః-డేరా, చెవిభాగము.
గుడారమెత్తు-వెనుతిరుగు, తోఁకముడుచు.
గుడారి-నీరు ప్రవహించు దోనె,
గుడాలు-గుగ్గిళ్లు చుండలు
గుడాలపంగి = దోరగా పండినగింజ,
గుడి-కుటీ = కోవెల,గుండ్రని గీఁత, గుడా రము, చంద్రుని చుట్టు వేసిన వలయము, ఆఁడుగుజి, గాలిగుడి, ఇకారపుగుర్తు.
గుడికట్టు-గ్రామసీమల ఏర్పాటు, సూర్య చంద్రులచుట్టును ఏర్పడిన గాలిగుడి.
గుడికొను-క్రమ్ము, గుండ్రముగా తిరుగు, ఎక్కువగు, ఉబుకు, అలముకొను.
గుడికొల్వు-గుడిసేవకుఁడు.
గుడిగ-చిన్నమట్టిపాత్ర.
గుడిగి(గీ)-లాగు-ఇజారు, నిక్కరు.
గుడిగుడి-ఉబుకునది, కొద్దిది-అన్నువ.
గుడిగుడి కుంచములు | గుడిగుడి గుంజము } ఒక బాలక్రీడ-అందలములు.
గుడిగుడీ-హుక్కా-గొట్టము.
గుడిగె-కట్టు, బందము-గుదికొయ్య
గుడిచెంచలము-ఒక ఆకు కూర.
గుడిచేటి-దేవదాసి, లంజ, గుడిసేటి,
గుడిచుట్టు-గుండ్రముగా తిరుగు; అశ్వ మండలాకార గతి, గాలిగుడి
గుడిజెల్ల-కుడిశ = ఒక దినుసుచేఁప.
గుడితిరుగుకొను-చుట్టుగా తిరుగు.
గుడిత్రిప్పు-గుండ్రముగా త్రిప్పు.
గుడి దిరుగు-- గుండ్రముగాఁదిరుగు.
గుడిదె-తలుపు తిరుగుటకు వేసెడు కీలు, మేకు, గూటము.
గుడిదొమ్మలు-చిన్న మంచిపీటి చేఁపలు.
గుడిపాత్ర-గుడిసాని-దేవదాసి.
గుడిపాము-ఇల్లువదలవి వ్యక్తి. [పత్యము.
గుడిమణియము - గుడిపెత్తనము, స్థానా
గుడిమాని-దేవాలయ సేవకుఁడు.
గుడివడు-గుండ్ర నగు, ప్రదక్షిణించు.
గుడివడుఁగు-పూజారి-అర్చకుఁడు,తంబళి.

గుడిసాని- దేవదాసి-భోగస్త్రీ.
గుడి(సియ)సె-కుటీ = చిన్నపాక, గుడిసె, ఒక విత్తుచింతపండు. ఒక జాతిపక్షి.
గుడిసెతెవులు-వేరుసెనగకు పట్టుచీడ.
గుడిసెవా(వే)టు(ది)-కులట, అంటిగది.
గుడిసే(చే)టి-లంజ-దేవదాసి.
గుడుక్కు = గుటు(క్కు)కు
గుడుమ-ఉరుముట,
గుడుగుడు-గంజాయి త్రాగుడుయొక్క అను కరణము, కబడీ ఆటలోని కూఁత.
గుడుగుడుకుంచ(గుండ)ములు-పిల్లలు ఇసుకలో గుండ్రముగా తిరిగెడు ఒకబాలక్రీడ.
గుడుగుమల్లప్ప-ఉరుముల అధిదేవత.
గుడుగురావిలము-ఒక దినుసుపక్షి-అంబటి జోరిగాడు. [ఇనుపదుడ్డు.
గుడుప-గుడుపము, గునుపము, గుదియ-
గుడుపు-బొప్పి, బుడిపి.
గుడుసరి-మోసగాఁడు, వంచకుఁడు.
గుడుసు - కుటీర = పాక, గుడి, గాలిగుడి. ఇకారచిహ్నము; గుండ్రనిది. [వాలు.
గుడుసుకైదువ-చక్రము-సుడికత్తి, కంటి
గుడుసుకైదువజోదు-వెన్నుఁడు-చక్రి.
గుడుసుకైదువు-విష్ణుచక్రము-చుట్టుకైదువు
గుడుసుకొండ-చుట్టుకొండ-చక్రవాళము.
గుడుసు(వ)పడు-గుండ్రమగు, తిరుగు.
గుడుసుపఱచు-త్రిప్పు, తగ్గించు.
గుడుసులుపడు-చుట్టుకొను.
గుడుసువాలు-గుడుసుకైదువు, కంటివాలు.
గుడుసువాల్దాలుపు } వెన్నుఁడు-చక్రి.
గుడుసువాల్నెఱజోదు }

గుడెము-కూటః = బోయపల్లె, పేఁట, చిన్నపల్లె-గూడెము, గుణెము.
గుడ్డ-బట్ట-పేలిక, ముట్టుగుడ్డ, చోటు, బిడ్డ.
గుడ్డబొందెము - చిక్కము కట్టిన మోటబొక్కెన. [పొలము.
గుడ్డ(డ్డా)ము - చేను, చెలక, కొండ్ర -
గుడ్డి-కాణః = గ్రుడ్డి (వాఁడు). చీఁకు, అట్టచెమ్మ ఆటలో వెలికిలఁబడ్డకాయ. మిట్టపొలము. [వరుణుఁడు.
గుడ్డికన్నాదుసా - కుబేరుఁడు- కాయకంటి.
గుడ్డికొంగ-చీకు కొక్కెర.
గుడ్డికొక్క(క్కె)రాయి } గుడ్డికొంగ - చీకు కొక్కెర.
గుడ్డికొక్కెర }
గుడ్డిదివ్వె-తక్కువ కాంతినిచ్చు దీపము.
గుడ్డిపురుగు-జొన్నతెగులు, కంకిదోమ.
గుడ్డిమబ్బు-వర్షింపని మబ్బు.
గుడ్డిలోమెల్ల-కొంతలో కొంతమేలు.
గుడ్డీఁగ-ఒక జాతి యీఁగ.
గుడ్డు - గోళః = కనుగ్రుడ్డు. పక్షిగ్రుడ్డు, చంటిబిడ్డ, సున్న, చొప్పదంటు గనుపు.
గుడ్డు కుడుచు-గర్వమణఁగు.
గుడ్డె-మిట్టపొలము-మెఱక-గుడ్డి.
గుడ్డెంగలము-ఎక్కువముల్లుగల చేఁప.
గుడ్లకాటుక-ఒక జాతి వరితెగులు.
గుడ్లగుబ్బలి } పశువులకు గుడ్లవలె నేర్పడు
గుడ్లగూబ } పుండు-పుట్టపుండు. గూబ.
గుణపడు-తగు, చక్కఁబడు, అత్తు.
గుణపడు-మెరుగుపడు, గుణియగు. [మగు
గుణపగు-నయమగు, మెరుగుపడు, ఇష
గుణహా-జరిమానా-జుల్మానా.

గుణింతము-గుణితమ్ = అంకెలను హెచ్చవేయుట, హల్లులతో అచ్చులను హల్లులను జేర్చుట. [చేయు.
గుణి(యి)ంచు - హెచ్చవేయు, ఆవృత్తి
గుణు(పిం)పు-సణుగు, బులిపింపు.
గుతాయించు-నిర్బంధించు, గూటించు.
గుతుపకట్టె-దుడ్డుకఱ్ఱ, బడితె
గుత్త-భూమిని కౌలుకు గైకొనుట, జట్టీ - ఇజారా-గుత్తగ-గుత్తవ, గుడ్డ-వలువ.
గుత్త(గా)కాఁడు - గుత్తకుఁగొన్నవాఁడు,
గుత్త(వ)గ-గుప్తిః = మక్తా, జట్టీ, ఇజారా.
గుత్తగొను-గుత్త(వట్టు)యెత్తు.
గుత్తజట్టీ-టోకుబేరము-జట్టీబేరము.
గుత్తపుసాల-వసులకొట్టము-ఇలారము.
గుత్తము-గుప్తమ్ = గట్టిది, గొప్పది, బిగువైనది, చాటైనది.
గుత్తలంజియ / గుత్తలంజె | సమూహముతోఁ బోవు కులట-దండులంజె.
గుత్తలంజెకాఁడు-కోడెకాఁడు-బొజుగు
గుత్తవట్టు-గుత్తకుఁ దీసికొను, సొంతము చేసికొను. కౌలుకు తీసికొను.
గుత్తి-గుచ్ఛః = అత్తము-మంజరి, గుంపు పీలమండ, కవ్వపుబిళ్ల, కష్టము, మనికట్టు క్రిందిభాగము, ఒక చెట్టు-గొత్తు-గుది.
గుత్తిక-గుచ్ఛకః = పాదము-గుత్తుక
గుత్తికగువ్వ-కపోతాంఘ్రి-గువ్వగుత్తి(క)
గుత్తికట్టు-అరకకట్టెడు మోకు మొ॥
గుత్తికవ్వము-గుత్తివలెనుండు కవ్వము.
గుత్తికాయలు-వేరుసెనగలు-బుడ్డలు.
గుత్తిక్రానుగ-దంతధావనము.
గుత్తిజల్ల-గుదిజల్ల.
గుత్తిపూసలు-ఒక జాతి వడ్లు.
గుత్తిబీఱ-లఘుకోశాతకి-సప్తపుత్రి +
గుత్తినెమలడుగు(మ్రాను) క్రనుగు-స్నిగ్ధపత్రము-ఫేనిలము +.
గుత్తు-గుత్తి. కొత్తు, గొత్తు, గుది.
గుత్తిమల్లెలు-ఒక దినుసువడ్లు
గుత్తివడు-ముడుఁగు, ముడుచుకొను.
గుత్తుక-గుత్తిక. [కమికరణము·
గుత్తుగుత్తు-ప్రాణములువిలవిలకొట్టుకొనుట
గుత్తు(లు)గుత్తులు-ఒక దినుసువడ్లు.
గుత్తులుగొను-గుత్తులు మొలకెత్తు.
గుదగుద-గుజగుజ-డగ్గుత్తిక.
గుదగుదపడు / గుదగుద(మను)లాడు } పరితపించు-డగ్గుత్తికతో ఏడ్చు, అనుమానపడు.
గుది - గ్రంధిః = గుత్తి, దండ, కంతి, చీలమండ, కాళ్లబందము
గుదికట్టు-కాళ్ల స్తంభించు, భారముమోపు. సమూహమగు.
గుదికా(గా)లు-చీలమండకు దిగువనుండు పాదము వెనుకటిభాగము-అడుగుకాలు
గుదికూర్పు-మాటలకూర్పు-రచన
గుదిగఱ్ఱ-గుదిబండ, గుదె, దుడ్డు.
గుదిగుంజలు-నిలువుగా పాతిన రాటలు.
గుదిగుంపులు-గుదిగా గ్రుచ్చిన గుంపులు.
గుదిగుంపులుచేయు-మాలుమూలల నున్నవాని నొకచోఁ జేర్చు-గుదిగ్రుచ్చు.
గుదిగొను-దట్టమగు, పెంపొందు, తొట్రుపడు, గుంపులగు, మీఁదపడు.

గుది[గుచ్చు-[ప్రోగుచేయు-గుదిగూర్చు.
గుదిచిపట్టు-కుదియఁబట్టు. [పాయిమేకు.
గుదిచీల-చ[క్రపుటిరుసు చివరవేయుమేకు.
గుది[త్రాడు-బందము-దూడకాలికిగట్టుత్రాడు-
గుది[త్రోయు-కాళ్లుకట్టి [త్రోయు.
గుదిపి-చేతికట్టె, గుదియ, బడితె.
గుదిబండ - పెంకెయావు మెడను గ్రట్టెడు కొయ్య-గుదిగట్టు.
గుదిమె-పూఁతకురాని మామిడి మొ॥
గుదిమోకు-జువ్వాయిమోకు. [గద.
గుదియ-గదా = కట్టె.ఇనుపదుడ్డు, యముని
గుదియకట్టెలు - గుదిగుంజల కడ్డముగాఁ జొప్పించెడు కట్టెలు.
గుదియతాలుపు } యముఁడు, దండమును
గుదియమోపరి } తాల్చినవాఁడు.
గుదియలు-ఒక జాతి వడ్లు.
గుదియించు-నిలుపు, నెలకొల్పు.
గుదిలకొను-వెతనొందు, వగచు
గుదివడు-వడఁకు, కట్టువడు, [ప్రాప్తించు.
గుదివాపు - పశువుల జొమ్మువాపు జబ్బు-గుండెముక్కెర.
గుదివెట్టు-కట్టు, బంధించు.
గుదుపులు-దెబ్బలు-పోట్లు.
గుదుముకట్టు-పైరు గుబురుగా పెరుగు.
గుదులుకొను-కూలు, ఎక్కువఅగు,సంకట పడు, వెతనొందు,
గుదులుపట్టు-కాళ్లు తిమ్మిరెక్కు.
గుదె-గదా = కట్టె.దుడ్డు.గుదిగట్టు. గుదియ.
గుదెతాల్పుపీడు-నరకలోకము.
గుదెతాల్పు-యముఁడు-దండధారి.

గుదెలవాఁడు-బద్దలవాఁడు-వే[త్రధారి.
గుద్ద-గుద = ముడ్డి,ఆఁడుగుటి-పిట్ట-
గుద్దవిల్లు-మొలవిల్లు-అంగవిల్లు.
గుద్దలి-కుద్దాలః = గునపము లు,గడ్డపలుఁగు
గుద్దలించు } పెల్లగించు, వెదకు, [త్రవ్వు
గుద్దలిగొను } కీడు చేయుటకు ఊహించు;
గుద్దు-గుమ్ము;|పొడుచు-పిడికిలిపోటు-గ్రుద్దు-
గుద్దులాట-కొట్లాట, పోట్లాట, ముష్టిముష్టి-
గుద్దువాలు-గుద్దలించు ఆయుధము-గుద్దలి-
గునకలు - చిన్నపరుగులు. ఒక దినుసు అడవివడ్లు, అమడలు. [[మోఁత.
గునగున - వేగముగా నడచుటయందగు
గునపనకోడి-అడవికోడి, గుప్పనకోడి-
గునపము - ఖనిత్రమ్ = గడ్డపాఱ-గునప ము, గుణుపము, గుదపము.
గునబాన-వెడల్పుమూతిగల బాన.
గునామొలనూలు-ఆఁడుపిల్లలకటిసూత్రము
గునియు } కులుకు, చెదరు, ఊఁగు.
గునిసాడు } ఆఁడు, గొణుగు, నర్తించు.
గునిసియాడు } చలించు, చిందుద్రొక్కు.
గునిసె-పొట్టివాఁడు-గిఱక. రూ. గొనిసె.
గునుక-చిన్నపరుగు-గునుకు(డు).
గునుకలు-ఒక దినుసు పైరు.
గునుకు - తొలఁగు, పరుగెత్తు - ఊఁగు, మూయు, మలుపు, చిన్నపరుగు, ఒక జాతి గడ్డి. మందమైనది.
గునుకుడు-గునుక, గునుకు.
గునుకుఁ[బాలు - గునుకుధాన్యము దంచగా వచ్చిన బియ్యము.
గునుకునడ } మెల్లని నడక-మంద
గునుకు(గు)నడుపు } గమనము.

గునుకు(గు)పరుగు | మెల్లని పరుగు.
గునుకుపరువు-ర్వు |
గునుకులు-ఒక జాతి వడ్లు. అమడలు.
గునుకెత్తు-పరుగుఁదీయు.
గునుగు-ఒక జాతి గడ్డి. తృణము.
గునుగుడు-గునుక. మెల్లని పరుగు.
గునుచు-గువియు, చిన్నగా ఏడ్చు.
గునుపము-గునపము. ఇనుపదుడ్డు.
గునుపు-సొగసు, కులుకు. ఒక చెట్టు.
గున్న - కుణకః = ఏనుఁగుగున్న.గున్న మామిడి. బాలుఁడు. పొడ్డిచెట్టు. పొట్టిది.
గున్నంగి-ఒకానొక(ఓషధి)పిట్ట.
గున్నవకోడి = గునప(అడవి)కోడి.
గున్నపెంకు-పూలతొట్టి. కుండీ.
గున్నపురుగు-అవిసిచెట్లకు పట్టెడిపురుగు
గుపారము-మల్లయుద్ధవిన్నాణము-కన్నాత
గుపారు-అంతటను వ్యాపించుట.
గుప్త- వైశ్యుని ఉపనామము.
గుప్పటించు-పుక్కిలించు, బట్టఉప్పళించు, చిమ్ము, కలిగించు, పెంపొందు, ఎగురు.
గుప్పన-తియ్యన-మధురిమ.
గుప్పనకూర-చిందఱవందఱ.
గుప్పిలి-గుప్పిడి-ముష్టి- గబ్బిలి.
గుప్ప(ప్పి)లించు-గుప్పటించు.
గుప్పించు-ఎక్కువగావిచ్చు,కురియు,గుప్పు
గుప్పిడి (లి) ముష్టి-పిడికిలి-గబ్బిలి.
గుప్పు - ఎక్కువగాప్రయోగించు, చల్లు. పొడుచు, కురియు, గట్టిగావచ్చు. దెబ్బ. ఒక అనుకరణము.
గుప్పుప్పున-మిక్కిగుటి తొందరగా.
గుప్పుడు-ప్రోగు-రాశి, కుప్ప.
గుప్పుతెప్పున = గుప్పుగుప్పున.
గుప్పున-వడిగా, ఎక్కువగా, [పించు.
గుప్పుమను-వార్త (వాసన) వెంటనే వ్యా
గుప్పెఁడు-పిడికెఁడు, గబ్బెఁడు.
గుబ-ఘూకః = గ్రుడ్లగూబ -కొరడు-గూబ.
గుబక-కుంభకః = తలుపుయొక్క గండ పట్టెమీఁది గుబ్బ.
గుబగుబలాడించు = తొందరచేయు.
గుబగుబ-కోకిలధ్వన్యనుకరణము.
గుబగుబలు-తొందరపములు-గడబిడ.
గుబలకమ్మ-చన్నులరానియాఁడుది.సోమరి
గుబిలి-పైఁడికంటి-గుమిలి, గుబ్బలికాఁడు.
గుబాటున-చటుక్కున, వెంటనే.
గుబాదెబ-హాయలు, టెక్కులు.
గుబారము-మల్లయుద్ధవిశేషము గుపారము
గుబార-లేనిమాటలు కల్పించుట.
గుబాలను-గుండెగుబేలను-గుబిల్లను.
గుబావరి-స్త్రీ చెవి గూబలకు తాల్చు నగ.
గుబాలున = గుబాటున, గుబ్బున.
గుబాలుమను = గుబాలను, గుబిల్లను,
గుబాళించు - గుబాలున వాసనకొట్టు, గుమాళించు, ఉక్కపెట్టు.
గుబిలి-చిఱుగూబ - గుబ్బలి; కర్ణమలము-గుమిలి, గులిమి. గులిబి. గుమ్మి.
గుబిలికాఁడు-చిఱుగూబ-సకినాలపులుగు.
గుబిల్లను-గుబేలుమను,గుండెబెదరు,
గుబుకు-గ్రుద్దు, పొడుచు-గుముకు.
గుబుక్కున = గుబాలున.
గుబురు-గుంపు, దట్టము,దొంపము;దట్టమైనది. దూ. గుముదు.

గుబురుకొను-పొదగా నేర్పడు, గుంపుకట్టు.

గుబులు-గుప్పనికొట్టువాసన, వెఱవు, పిచ్చి, ఉడుకు-బుగులు.

గుబు(ల్కొ)లుకొను-గుప్పున వాసనకొట్టు

గుబుసు-మోసము, కిటుకు, కీలు.

గుబేలను / గుబేలుమను - అకస్మాత్తుగా గుండెయందు బెదరు కలుగు.

గుబేలున-గబేలున, గబాలున.

గుబ్బ-కుంభః = చన్ను, కంతి, కొండ, గొడుగుపొన్ను, తలుపుగందపట్టెలమీఁది లోహపుగుండు, కాలిజోడుమీఁది ముడి, గుండ్రనిది.

గుబ్బకాయ-వీణ సొరకాయ.

గుబ్బగొడుగు-గుడ్డగొడుగు.

గుబ్బతి-కుంభః = కొండ-గుట్ట,

గుబ్బ(టి)తిలు(ల్లు)-పెంపొందు, ఉప్పొంగు, చింతించు, మండు, తిరుగుడుపడు.

గుబ్బనన్ = గుబాలున, క్రంచరన్.

గుబ్బపేట-కొండచఱియ, క్రేపు.

గుబ్బమేకు-గుండ్రతలగల చీల, మేకు.

గుబ్బమ్రాను-కుండలుచేయు పనిముట్టు.

గుబ్బలకొమరాలు / గుబ్బ(లాఁడి)లి - పెద్దచన్నులుగల యాఁడుది-జవ్వని

గుబ్బలికాఁడు-చిలుగూబ-పైఁడికంటి.

గుబ్బలిదొర-హిమవంతుఁడు, గట్లయేలిక.

గుబ్బలిపట్టి-పార్వతి-కొండమాలి

గుబ్బలిపట్టిగుట్టము-సింహము.

గుబ్బలియెకిమీఁడు = గుబ్బలిదొర.

గుబ్బలిరాకన్నియ-పార్వతి-అగజ.

గుబ్బలిఱేఁడు-హిమవంతుఁడు.

గుబ్బలిఱేనిగారాబుకూఁతురు-పార్వతి.

గుబ్బలివిలుకా(ల్కా)ఁడు / గుబ్బలివిలుతు(ల్తు)ఁడు - మేరు పర్వతమును విల్లుగాఁ దాల్చినవాఁడు-శివుఁడు, గుబ్బలివిల్దారి.

గుబ్బలివిల్దారి-శివుఁడు-గట్టువిల్తుఁడు.

గుబ్బలు-చనుమొనలు-అంచులు.

గుబ్బసరము-ఉత్తరిగ-మెడగొలుసు,

గుబ్బి-ఒకదినుసుచెట్టు.

గుబ్బిక(కె)-ఉచ్చు, ఉరి, వాగుర. [కంటి

గుబ్బిలి(కాఁడు) = గుబిలిగాఁడు - పైఁడి

గుబ్బిసలాడు-గుసగుసలాడు.

గుబ్బు-గుండె యదరుట పగులుటయొక్క అనుకరణము, జొన్నకంకుల (సజ్జ)పొట్టు.

గుబ్బున = గుబాలున, గుబుక్కున.

గుబ్బుర(మ)ను-గుబేలుమను.

గుబ్బెత = గుబ్బలాఁడి, కొమరాలు, గుబ్బలి.

గుభాలున / గుభిల్లున / గుభీ(భే)లున - గుబుక్కున, గుబాలున, గుబ్బున, గ్రుద్దునప్పటి శబ్దానుకరణము.

గుమంజి-ఒక పరిమళద్రవ్యము.

గుమగుమ-మండుట పరిమళించుట యందగు అనుకరణము, సువాసన.

గుమగుమలాడు-గంధము వెదజల్లు.

గుమర-మద్దెలవంటి సన్నని వాద్యము.

గుమాని-అనుమానింపఁదగిన.

గుమాను-అనుమానము, కొంకు.

గుమాయించు-పరిమళించు, ఉక్కచే చెమట పోసి తపించు, ఉక్కపోయు.

గుమాయింపు-ఉక్క, పరిమళము,

గుమాస్తా-వ్రాఁతపనిచేయు క్రింది తరగతి ఉద్యోగి - గుమస్తా.

గుమి-పొద, మడుఁగు, గుంపు-గమి.
గుమిక-గౌర్మికః = నాయకుఁడు.
గుమికట్టు-గుంపుగూడు, ప్రోగగు.
గుమికాఁడు-కాకి,వ్య గుంపున నుండునది.
గుమిగూడు } గుంపుగూడు, గుమికట్టు,
గుమిగొను } మల్లడిగొను.
గుమిడికము-విల్లు-సింగా(గి)ణి.
గుమితి-ఒక ఆయుధము-గుమ్మితి-తీ.
గుమిరిక-ఒక విధమగు నవల.
గుమిలి-శకునపక్షి, గుబిలి-గులిమి,
గుమిలించు-తపింపఁజేయు.
గుముకు = గుబుకు, పిడికిటితోఁ బొడుచు,
గుముడు-కుముదిక = తేఁకు-గుమ్ముడు.
గుమురు = గుబురు, గుమి, గమి,గుంపు
గుమురు(ర్కొ)కొను-ప్రోగగు, గుంపగు.
గుమురుగట్టు-గుమిగూడు, గుంపుకట్టు.
గుములు(కొను)గట్టు } గుంపులుగా చేరు
గుములుగూడు }
గుమ్మ-స్త్రీ, పొఁడక, పాలధార.
గుమ్మఁడు-సొగసుకాఁడు, చెన్నుఁడు.
గుమ్మకాంభోజి-ఒక నపుంసక రాగము.
గుమ్మటము-తాటాకు కాగితము మున్నగు
వానితోఁ జేసిన దీపపుగూడు.
గుమ్మటిల్లు-గుబ్బటిల్లు, గుబ్బతిల్లు.
గుమ్మడి(ళి)-కూష్మాండః = తియ్యగుమ్మడి.
గుమ్మడిరేఁగు-కట్ఫలము-కాయఫలము.
గుమ్మత(తీ)లు-కత్తెరబావిలీ, అంటుజోడు
గుమ్మను-అలసుకొను.
గుమ్మపడు-కుప్పలుగా పడు.
గుమ్మపాలు-అప్పుడు పితికిన పాలు.
గుమ్మము-వాఁకిలి-దారబంధము-గుంబము.
గుమ్మరింపు-మల్లయుద్ధవిన్నాణము.
గుమ్మసరులు-ఒక దినుసువడ్లు.
గుమ్మా(లి)ళి-పాదుక-పాదరక్ష, ఉద్దాలు.
గుమ్మి-గుంట, చెఱువు, గాదె, గరిసె.
గుమ్మితి-తీ = గుమితి, ఒక పోటుముట్టు.
గుమ్ము-కుమ్ము, పొడుచు, పోటు, ధాన్యపు
కొట్టు, వాసనకొట్టుటయందగు అను .
గుమ్ముడు-కుముదా = గుముడు +
గుమ్మె-చిన్న పీటిగుంట-గుమ్మి.
గుమ్మె(ట)త-గిడిగి-తుడుము.చిన్నగుడారు
గుమ్మెట(త)కాఁడు - తుడుము వాయించు
వాఁడు.
గుమ్మెతగుడారము-గుండ్రవి డేరా.
గుయ్యారము-గుహ్యాగారమ్-చెఱ, చీఁకటి.
గురగుర-దురద, ఇట్టిచేయు ధ్వని, పంది
యఱపు-గుఱగుఱ, గుటగుట
గురగురలాడు-గొంతులో గురకపెట్టు.
గురపిడి-అడవిగోవు-గవయము.
గురపోతు-పురుషగవయము.
గురస్తు-గృహస్థః = గేస్తు, ఇంటికాఁపు.
గురాలు-గొబ్బిబొమ్మలు, గురిగెలు.
గురి-ములక + -వార్తాకి +
గురికొచ్చ-తెలివి-అరువు-శేముషి.
గురి(క)గ } లక్క-పిడత, గొబ్బెమ్మలు -
గురిగి } గయ్యాళి, గురియ.
గురి(గిం)జె - గుంజా = గురిజపూస-బాల
క్రీడావిశేషము. రూ గురి వి(వె)ంద +
గురిజె-గృంజన = మల్లింగి +
గురిపూసి-కైడేఁపాఁడు, బత్తెగాఁడు

గురిమిడి-ఒకజాతి దుంప.
గురియ-గురిగ, లక్క-పిడుత.
గురివి(వె)ంద-గురిజ (పూస) తీఁగ; పిల్లలాడుకొను ఒక ఆట.
గురు-ఆడవియెద్దు-గురుపోతు-గోవ.
గురుకు-తుప్ప, గురక, పల్లము.
గురుగు-ఒకానొక భక్ష్యము,కలుపుమొక్క-భూరుండి, ఒక కూరాకు, బొమ్మపిడుత.
గురుగుపల్లిక, గురుచ - శ్రీహస్తిని, గురుగుపల్లిక భూరుండి
గురుజె-ఒక దినుసు కూరాకు, కంకిమీఁది మూఁగు, గట్టిపడుచున్న గింజ
గురుజా-వజ్రము-రవ్వ-మగటాయి.
గురుజి-గుజ్జు, కొయ్య, కంబము
గురుజెలు-ఒక దినుసు బాణసంచు.
గురు(ఱు)తు-గుర్తు-అంకనము.
గురువా-కత్తి-గురుజా, వజ్రాయుధము
గురుపోతు-గోన, గుఱపోతు.
గురులువాఱు-గిరగిరతిరుగు, పెంపుమీఱు
గురువు-పరుగు, హెచ్చు, వేగపుపరుగు.
గురువుదేఱు-నురుగులుగట్టు, రక్తముచిమ్ము-పరుగెత్తు, పైకుబుకు.
గురువులు దాటు-మించు, మీఱు.
గురువు(లు)వాఱు - ఉబుకు, ఎక్కువగు, పరుగెత్తు, పొగరెక్కు, అదరు.
గురువెంద-గురివెంద, గురిజపూస.
గురుసు-మొదలు,మగఁటిమి,ఆయువుపట్టు, పశువ్యాధివిశేషము, మేర, కుదురు.
గురుసువడు-కలఁగఁబాఱు.
గుర్గురించు-ఘుర్ఘుర = పంది గురగురమను
గుర్గురించుమెకము - అడవిపంది - కొమ్ముకాఁడు-బంటుమెకము.
గుర్గురింత-గుర్గురించుట, పంది.
గుర్తగు-చిహ్నమగు, గుఱుతువచ్చు.
గుర్తించు-గుఱుతుపట్టు.
గుర్తు-ఆనవాలు-చిన్నె-గుఱుతు.
దుర్వ(డ)ఱఁగించు-చెఱచు, చంపు.
గుర్వ(డ)ఱఁగు-పెంపడఁగు, చెడు.
గుర్వు-పెంపు, నిండిన ఎక్కువైన.
గుఱ్ఱెట్టు-గుఱకపెట్టు, గుఱ్ఱుపెట్టు.
గుఱక - గుడాక = కోపము నిద్ర అనివాని యందలి గుఱ్ఱు, పశువుల గొంతుజబ్బు-
గుఱకగొను, గుఱకపెట్టు - నిద్రించు, గుఱువెట్టు, గుఱుపొడుచు.
గుఱకపోతు-నిద్రపోతు-నిద్రాళువు.
గుఱకయిడు, గుఱకలుపెట్టు - నిదురలో గుఱ్ఱుమను ధ్వని చేయు-గుఱువెట్టు.
గుఱగుఱ-తీఁట-దురద,ఒక అనుకరణము.
గుఱగుఱలాడు-దురదయెత్తు.
గుఱము-ఖరుః-గుఱ్ఱము, గోడా.
గుఱాము-ఎత్తుయొక్క ఒక పరిమాణము.
గుఱాలగోచ-అశ్వపాలకుఁడు - గుల్లాము-
గుఱి-గుర్తు,ఏర్పాటు,మితి,వెరవు,నమ్మిక, మచ్చ, గిరి, సాక్షి, హద్దు, రుజువు.
గుఱించి-ఉద్దేశించి, కూరిచి, కూర్చి-గుఱిచి
గుఱించు-తలపెట్టు, మితియిడు, గుఱిగాఁ జేసికొను-రూ. గుఱియించు.
గుఱికాఁడు-అంపకాఁడు, విలుకాఁడు.
గుఱికుదురు-నమ్మిక (గౌరవ) మేర్పడు
గుఱికొండి-కొఱఁత-గఱగొఱ, అచ్చిక.

గుఱికొను-గుఱిగాఁ జేసికొను, పూను.
గుఱిచి-గుఱించి, గుఱియించి, కూర్చి.
గుఱిచెదరు-నమ్మకము తగ్గు,
గుఱిచే(సే)యు-ఉద్దేశించు,ఎన్ను,గణించు సరకుసేయు.
గుఱిపడు-ఏర్పడు, పేరుపడు.
గుఱిపఱుచు-ఏర్పఱుచుకొను.
గుఱిపెట్టు-గుఱిచూచు, గుఱిచేయు.
గుఱియగు-లక్ష్యమగు, చాలు.
గుఱియించు-తలపోయు, గుఱిగాఁజేయు.
గుఱివేయు - లోఁబఱుచుకొను, గుఱిచూచి కొట్టు, వాతపెట్టు.
గుఱివ్రాయు-గిఱిగీయు
గుఱిసేయు-లెక్కచేయు,నమ్ము, నిర్దేశించు
గుఱు = గుఱ్ఱు, గుఱక, పగ.
గుఱుక = గుఱక.
గుఱుకు-ఒకానొక పశువ్యాధి.
గుఱుకొను-ఎక్కువగు, పూను, కైకొను.
గుఱుగుఱ్ఱు-పాము బుసకొట్టుటయందగు ధ్వనికి అనుకరణము.
గుఱుతగు-ఘనమగు.
గుఱుతించు-ఆనవాలుపట్టు.
గుఱుతిడు-కోరు, గుర్తుపెట్టు.
గుఱుతు-ఆనవాలు, మేర, కీర్తి, రీతి, లెక్క, కొలఁది, మచ్చ, సాకిరి, చోటు; గొప్పది, నిజమైనది. తెల్లమైనది-గుర్తు.
గుఱుతు(ర్తు)గా-చక్కఁగా, నిజముగా.
గుఱుతుపెట్టు-ఆనవాలుపెట్టు
గుఱుతుమాట-లోకోక్తి, నానుడి, సామెత.
గుఱుతుమీఱు-తెలియకపోవు.
గుఱుతెఱుఁగు-గుర్తించు, ఆనవాలుపట్టు.
గుఱుపెట్టు | మొఱుఁగు, గుఱకపెట్టు.
గుఱుపొడుచు | గుఱ్ఱుపెట్టు-గుఱువెట్టు
గుఱు(మ)ము-గింజ, విత్తు, బీజము.
గుఱ్ఱపుఁగొంకి-పశువులకు కాలుబిగఁ దీసికొనిపోవు జబ్బు.
గుఱ్ఱపుఁజదువు-నెమరునకు రాని చదువు.
గుఱ్ఱపుఁజెక్క-అశ్విని-తొలుఁరిక్క
గుఱ్ఱపుఁజొంగ-హాలాహలము.
గుఱ్ఱపుడెక్క-పుటము
గుఱ్ఱపుఁదోఁకలు-ఒక దినుసు వడ్లు.
గుఱ్ఱపుఁబిల్ల-అశ్వపోతము-ఏరాది.
గుఱ్ఱపుఁబీఁట - దారబందముమీఁది గుఱ్ఱపు మూతి కొయ్య.
గుఱ్ఱపుఁబెరజు-ఒకజాతి పాము
గుఱ్ఱపుమూతి చేఁప-అపహారము.
గుఱ్ఱపుమూతిపురుగు-కుమ్మరపురుగు.
గుఱ్ఱపుమూతివాఁడు | కింపురుషుఁడు-
గుఱ్ఱపుమోమువేల్పు | తురంగముఖుఁడు.
గుఱ్ఱపుసొరము-ధైవతస్వరము.
గుఱ్ఱపెక్కుడు-అందలములు, ఒకక్రీడ.
గుఱ్ఱము-ఖురః - కత్తులాని జక్కి, కోడి పీఁట-కొయ్యపీఁట
గుఱ్ఱమెక్కు-గుఱ్ఱముపై నెక్కు,గర్వించు.
గుఱ్ఱమెక్కుడు-ఒక దినుసు బాలక్రీడ.
గుఱ్ఱు-గుడాక = గుఱక, పగ, రూ గుఱు.
గుఱ్ఱుకలుగు-గుఱ్ఱెత్తు, గుఱ్ఱుపట్టు.
గుఱ్ఱుగుఱ్ఱు-గుఱకయొక్క అనుకరణము.
గుఱ్ఱు(మను)పెట్టు-గుఱకపెట్టు, కోపమున గుఱ్ఱుగా మాట్లాడు

గుజ్జెత్తు-గుజ్జుపెట్టు, గుజ్జుకలుగు.
గుల-దురద-జిల-తీఁట-నస.
గులక-గుడికా = పశువులు తినఁగా మిలిగిన చొప్పదంటు; గుళికా = గువ్వరాళ్లు.
గులకనేల-మొరపనేల-గులకరేవడి.
గులకరము-మొలక, మొక్క, మోక.
గులకరములుగొను-మొలకలెత్తు.
గులకఱాయి-మొరము, చిన్నరాళ్లు.
గులకరించు-మొలకెత్తు, కలిగించు, నిండు, వెలార్చు, అందగిల్లు.
గులకరింత-చిన్న నీటిజంతువు.
గులకరేవడి-మొరపనేల, గులకఱాళ్లు కలిసిన రేవడినేల.
గులగుల-పక్షులు కూయుట, ఎలుగుబంటి, పుట్టలుకోరాడుటయందగు మ్రోఁత, దురద.
గులగులయగు-గుల్లయగు, లోఁతుగానగు, బూటకమగు, దురదెక్కు. [ప్రాకు.
గులగులలాడు-పురుగులు కుప్పలుగా నేర్పడి
గులగులలు-పొడి, ముక్కలు, అదుముదు.
గులప-గుజ్జువాఁడు-గుల్లాము.
గులాంకాయలు-నాగజెముడు పండ్లు.
గులాపువాఁడు-బిచ్చగాఁడు-గులాము.
గులాబి-రోజాపువ్వు, పన్నీరుపువ్వు.
గులాబి(నేరేడు)జామి-జంబుకము.
గులా(ల్లా)ము-బిచ్చకత్తె, బిచ్చగాఁడు, తొత్తు
గులాముసేయు-సేవించు.
గులామెత్తు-బిచ్చమెత్తు-యాచించు.
గులాలుపొడి-బుక్కా, గందపొడి.
గులి(బి)మి - కర్ణమలము-గుబిలి, గుమిలి.
గులిమికదురు-గులిమితెడ్డు, పింజూషదర్వి.
గులిమిడి-ఒక దినుసు పూలచెట్టు.
గులిమితెడ్డు-గులిమి తీసికొను పనిముట్టు.
గులివి-గులిబి, గులిమి, గుబి(మి)లి.
గులు-గురుః = పెద్దలు, గరు(శాసన).
గులుగు - లోలోనగొణుగు, కులుకు.
గులుగులుసేయు-గిలిగింతపెట్టు.
గులెదావుది-పీతమాధవియను పూవు.
గుల్క(లక)ందు-గులాబీపూల లేహ్యము.
గుల్బందు-చిన్న ఉన్నిగుడ్డ-రుమాలు.
గుల్మి-గులిమి, గుబిలి, గులివి, గుమిలి.
గుల్ల - క్షులకః = చింతగుల్ల, నత్తగుల్ల, కప్పచిప్ప, ఆలిచిప్ప, పొక్కు, తట్ట, పొల్లు;
గుల్లకాఁడు-లోనసారము లేనివాఁడు, పేద
గుల్లకావి-నలుపు కలిసిన ఎఱుపు.
గుల్లకాసు-వెలతక్కువ నాణెము, బోలుగాఁ జేసిన కాసు.
గుల్లగుట్టు-తఱుఁగు, నశించు.
గుల్లచేయు-పూర్తిగా వెచ్చించు. [నేఁత.
గుల్లనేఁత - గట్టనచేయక పలుచగా నేసిన
గుల్లపడు-బోలగు, పేదవడు, మొక్కపోవు.
గుల్లపఱచు-క్రిందుపఱచు, చెఱచు, ఏమియు లేకుండఁజేయు.
గుల్లపుటికె-చిన్నగంప-బుట్ట, సజ్జ.
గుల్లడి, గుల్లరేవడి } బిగువు తక్కువగా నున్న రేవడినేల.
గుల్లసున్నము - నత్తగుల్లలు చిటిగవ్వలు కాల్చి తయారుచేసిన సున్నము
గుల్లాము-గులాము, గుండఁడు, గుఱాలగొచ
గుల్లి-చిన్నది, తోఁకలేనిది.
గుల్లించు-కుదించు, విదుర్చు, నాటు.

గువ్వ-అడవిపావురము, పిల్ల- (గువ్వ.

గువ్వకరి - పావురముల గుంపు, ఎడతెగ కుండుట, ముమ్మరము. [చెలరేఁగు.

గువ్వకరిగొను - చుట్టుకొను, పెంపొందు,

గువ్వకుత్తుక - ఆఁకలిచేఁ గలుగు నీరస స్వరము. తీఁగయెలుఁగు [చెడిపోవుట

గువ్వకూర్చుండుట-నీరులేకుండా టెంకాయ

గువ్వకొను-గుంపుకూడు, మంతనాలాడు,

గువ్వకోలు-గుమికూడుట

గువ్వకో(లుకొ)ల్కొను-చెలరేఁగు, మంత నాలాడు, చుట్టుకొను, గుంపుకూడు

గువ్వగుత్తిక హీనస్వరము, నలియను
గువ్వగుత్తుక } గంధద్రవ్యమిమ్ము మొక్క-
గుత్తుకగువ్వ. [పోవు.

గువ్వగుత్తుకపడు - నీరసిల్లు, నోరెండుక

గువ్వగుత్తులు-స్త్రీల నగలు

గువ్వపుల్లుడు-గువ్వవన్నె చౌటినేల

గువ్వము-ముక్కలి పులుసు, ఆనెకాయ లోని పిండి, గుజ్జు.

గువ్వముసురు-తెఱపిలేని జడివాన.

గువ్వఱాయి-గులకఱాయి-మొరపఱాయి.

గుస-లోఁతుతక్కువగల చేద [ముసగెన.

గుసగుస - రహస్యపు మాటల సవ్వడి-

గుసగుసలాడు } చెవిలో మెల్లగా అస్ప
గుసగుసలువోవు } ష్టముగా చెప్పుకొను

గుసాయి-వంటచేయు ఓడ్రుఁడు

గుసి-వా. బండిగూటము.

గుసిలింత-నవ్వు-హాసము

గుసులూను-సంధి బంధములు తెగు.

గుళి(క)-ఉండ, ముత్తెము, ఆటబంతి, గోళీ.

గుళ్కారిగాఁడు-పొడుగాటివాఁడు.

గుళ్లు-కుండెనగుడియను బాలక్రీడ, గుడులు.

గుహారు-వాదు, అగడారు, గుపారు.

గూంటము-గూటము, కొయ్య(ఇనుప)సుత్తి.

గూంద్ర - గుడ్లగూబ కూఁత, కడుపులో పుట్టు వికారము-గుంద్ర.

గూంద్రించు } కడుపులో వికారముపుట్టు.
గూంద్రిలు-ల్లు } గుడ్లగూబకూయు. అర్చు.

గూఁటి-ఘృష్టిః = పంది-ఊటమెకము.

గూఁటిగువ్వ-ఈకలురాల్చిన పక్షి-అణుజు.

గూఁటిపడు-దాఁగు, మఱుఁగగు

గూఁటిపఱచు-దాఁచు, మఱుఁగుపఱచు.

గూఁటిసుడి-పశువు తోఁకక్రింది సుడి.

గూఁడు - కులాయః = పక్షి యిల్లు, ఆకు గుడిసె, పంజరము, దీపపుగూఁడు, వరి కుప్ప, బండి పైకప్పు, కళ్లజోడుపెట్టె.

గూఁడుకట్టు-సూర్యచంద్రుల చుట్టును గుడి కట్టు, చుట్టును గుడ్డకట్టు.

గూఁడుకానుపు } గూఁటిలోఁబడినది - పక్షి,
గూఁడుపుట్టువు } నీడజము

గూఁడుపురాణి-కుట్ర, మోసము,

గూఁడుబండి-పైన గూఁడుకట్టిన బండి.

గూకు-గుద్దు, దెబ్బ, గుముకు.

గూగు-రోమాంకురము, మిక్కిలి సన్నని ముండ్లు-నూఁగు.

గూగుళ్లు - నీటి పరిమాణమును దెల్పెడు చెఱువునందలి ఱాతిగుండ్లు

గూజు-చూ. గుజ్జు

గూట(టా)ము - కూటమ్ = దేరామేకు, కొయ్యమేకు, దేరగుంజ, మాదిగవాని (చద్లవాని) పనిముట్టు, చిలుకకొయ్య.

గూ (టాయిం) టించు - కూట = దట్టించు, చివాట్లుపెట్టు, నిర్బంధించి యడుగు.

గూటింపు-దట్టించుట, దూఱుట.

గూటి-పంది-కిటి, చప్పరింత.

గూటిపఱచు-కప్పిపుచ్చు, దాచు

గూటు-దూఱు, తిను, గూటించు

గూడ - తిరుపగూడ, దొప్ప, చేఁపలవల, పెద్దగంప, చేలకు నీరు తోడు పనిముట్టు. పూలసజ్జ, బండిజెల్ల, తలపై నుంచుకొను తుంగచాఁప.

గూడకట్టు-గోఁచిపెట్టని పంచికట్టు

గూడకొంగ పెద్దకొంగ-కొక్కెర, కొంచ-బలాక

గూడతోఁ

గూడదాసరి-ఒక తెగ మాలదాసరి.

గూడపాల-మామెన +, దూడపాల +

గూడబాతు-పెద్దఱెక్కల బాతు.

గూడవేయు-చేనికి గూడతో నీరుపెట్టు.

గూడార(రు)ము-(గుడాలయ) గుడారము.

గూడుకట్టు-గూడుగా కట్టు.

గూడుకళ్లము-గాఁడికళ్లము.

గూడుకాను-పు-పక్షి, పిట్ట

గూడుడిగు-గుండెబరువు తగ్గు.

గూడుపరిగె-ఒక దినుసు భక్ష్యము

గూడుపుటాని-మోసము(కుట్ర)చేయుట.

గూడుపుట్టువు-పక్షి. [పురుగు.

గూడుపురుగు-ఆముదపు మొక్కలను జెఱచు

గూ(గు)డెము-కూటః = పేఁట, బోయపల్లె.

గూద-గుదమ్ = స్త్రీకి క్రిందికిదిగిన గుదము. ఒకానొక రోగము.

గూన-జాన, పెద్దబొక్కెన, పెంకు.

గూనపులి-గూనకడుపుగల పులి.

గూని-వీఁపుపై వంకర కలిగిన.

గూనిది-గూనుకలది-కుబ్జ.

గూనివాఁడు- పొట్టివాఁడు, మఱుగుజ్జు.

గూను-వీఁపుమీఁది వంకర, పొఱడు.

గూనుగిలు-ల్లు-వంగు, గూను కలుగు.

గూనువోవు-వెన్ను వంకరపోవు

గూపము-గుంజు, గుజ్జు, గూబము.

గూపెట్టు-ప్రోగుచేయు, గుంపుచేయు.

గూబ-చెవి మొదలు, ఏతవు బొక్కెనపైన అడ్డచీల దూర్చెడు కడియము, ఘూకః = గుడ్లగూబ, చెడ్డది, తక్కువది.

గూబతడ-నులితడ +-మహాబల +

గూబజంకెన-గూబవలె బెదరించుట.

గూబము-గుంజు, గిజురు, గూపము

గూబరి-మాదిగ-ఆసాది-గోసంగి.

గూబి-ఘూకః = గుడ్లగూబ-గూబ.

గూబు-ఒక జాతి గుల్మము.

గూబ్బాలీలు-(చెవి) గూబబావిలీలు.

గూవనాఇ-ఒక దినుసు బాలక్రీడ.

గూస-అఁబోతు, బలిసిన బాలుఁడు.

గూళి-గృధ్రమ్ = బోరువ-పెద్దగద్ద.

గూళియెద్దు-దేవరపేర వదలిన అఁబోతు.

గూళ్ళతెగులు-ఆకులపై గూళ్లుపెట్టి పైరు తినివేయునట్టి పురుగులు పట్టుతెగులు.

గూళ్ళాపిడలు-ఒక దినుసు భక్ష్యము.

గూళ్లుపడు-చిక్కిపోవు, కన్నులు గుంటలు పడు. జబ్బులు నొప్పిపెట్టు.

గూళ్లు-జొన్న(సజ్జ)దంటు కుప్పలు.

గెంగమ్మ-కలరా, రూ. గంగ(న)మ్మ.

గెంగెట = కెంగె(గ)ట. [గాంజే.
గెంజాయి-కలంజః = గంజా (యి) వి.
గెంటని-ఎడతెగని-స్థిరమైన. [శూరుఁడు
గెంటరి-పగతునిగెంటివేయువాఁడు-పోటరి
గెంటసమాడు-గేలివేయు. క్రిందుచేయు.
గెంటసము-గేలి, కట్టె విరుపుమాట, ముల్లు.
గెంటించు-కడపు, త్రోయు, ఓడించు
గెంటు-త్రోయు. తీర్చు. పోవు. త్రోపు.
గెంటుగొంటు = చెక్కుచెదరు.
గెంటుప(వ)డు-తప్పుకొను, తొలఁగింపఁ బడు, తక్కు. [గోతము.
గెంటెపుబోరెములు-జములు నూలుసంచి-
గెంటె = గంటె, ఏటకట్టు.
గె(గి)ంటెము-జములు నేఁతబట్ట,గాటము.
గెంట్లము-గుడ్డు-గుడ్డు-అండము.
గెండ-(కము) | గెం(డియ)-డె | గండకః-చేఁపపిల్ల, గండుచేఁప-మగమీను.
గెంతు-క్రాంతి = ఎగురు-దూఁకు-గంతు
గెందిరి-ఉడుకుఁజోతు, ఈసుకాఁడు.
గెగ్గ(లి)లు | గెగ్గెలు | మిక్కిలిగేలి, ఎగతాళి, గడ్డలు
గెచ్చియ-చ్చె = ఒకజాతి చేఁప-గెజ్జె.
గెచ్చ-గచ్చ-గ్రచ్చ-యణకి +
గెజ్జె-అంబుపక్కెర-గెచ్చె.
గెట్టించు-బట్టించు, పలకకట్టు.
గెమ్మ-పొడవుగా పెరిగినవాఁడు.
గెట్టె-గుబ్బపుడెక్క-ఖురము.
గెడ-కాండః = వెదురు-గడ.
గెడ-దగ్గఱ.చెలిమి, వేఁటసామగ్రి జంట
గెడంచు-గడమంచి, గడవంచి.

గెడకత్తియ | గెడకత్తె | చెలికత్తె, గెడపై ఆడెడు దొమ్మరిసాని-గడకత్తె.
గెడగూడు-జతపడు, రతికూడు,వెన్నంటు.
గెడనేయు-కూర్చు, కలుపు.
గెడపులాట-కొట్లాట, పోట్లాట.
గెడయు-చమ్చు. గిట్టు-రూ. కెడయు.
గెడసాని = గెడకత్తె, గడకత్తె.
గెడి(గ)గె-కుండ. చిన్నకుండ. బుంగ.
గెడుము-గెంటు, త్రోయు, గదుము.
గెడెము-సేద్యపుసామగ్రి-గెలె(శె)ము.
గెడ్డ = గడ్డ, పెల్ల, పెడ్డ, బెడ్డ.
గెణికెలు-గనుపు గనుపునకు నలుకఁబడిన చొప్పదంటు కట్టలు. [గనెము.
గెణెము-పొలముగట్టు - గనిమ, గనిమె,
గెణుసుగడ్డ-చిలగడదుంప.
గె(గ)త్తము-ఎరువు-పెంట, గొబ్బరము.
గెదుము - అదలించు, గదుము, గొడ్లను పరుగెత్తించు, గద్దించు
గెద్దగోరు-చిన్నగొండ్లెము, నల్లఉప్పి +
గెనయు-పెంపొందు, వర్ధిల్లు, తృపిపడు.
గెన(ను)సు | గెనిసె | చిలగడదుంప, రత్నపురిగడ్డ, తియ్యకంద-గునుసు, గెణుసు,
గెపితి-జ్ఞప్తిః = గుర్తు, బుద్ధి-గెప్తి.
గెబ్బు-గర్వః = పొగరు. మత్తు, గబ్బు.
గెబ్బు-గెంటు, చంపు, దొంగిలించు, తెలిసికొను, కైకొను. ఈసడించు.
గెరవాటు-గిరవాటు, విసిరివాటు.
గెరవు-వానలేమి-వఱపు
గెరాంచి-నౌలుపొలము, నౌలు-
గెలు-గీఁత, గిజి, గీటు, సున్న, రూపు.

గెఅ(కట్టు)గొను-గిఱిగీయు, రూపేర్పడు.
గెఅ(వ్రాయు-హద్దు నేర్పఱచు, గిఱిగీయు.
గెడాయించు- చుట్టుకొను, అరికట్టు.
గె(గొ)ల-గుళుచ్ఛః = పూగుత్తి,పండ్లగుత్తి
గెలిపి(ల్పి)ంచు-గెలువఁజేయు
గెలివి(ల్వి) - సంతోషపుకేక, సంతసము, గొడవ, పూనిక, ఓర్పు-గెలివిడి.
గెలివి(ల్వి)కాఁడు-సంతోషమున గోలచేయు వాఁడు-రవణుఁడు.
గెలివి(ల్వి)డి-గెలివి, గెఱవము, ఓర్పు.
గెలుచు(ల్చు)-పుచ్చు, ఓడించు, కడుపు
గెలు(పము)పు-నెగ్గుట-జయము-గెల్పు.
గెలుపుఁ(ల్పు)గంబము-విజయస్తంభము.
గెలుపు(ల్పు)కాఁడు-జయశీలుఁడు- గెల్వరి.
గెలుపు(ల్పు)కొను-గెలుచు, ఓడించు
గెలుపు(ల్పు)పేరు(వజీరు)గలాఁడు / గెలుపు(ల్పు)బాసయొడయఁడు } అర్జునుడు.
గెలుపు(ల్పు)లచ్చి / గెలుపు(ల్పు)సిరి } జయలక్ష్మి-విజయశ్రీ.
గెఱవ(డి)ము-నెగ్గుట-గెలుపు-గెల్వడి
గెలువ(ల్వ)రి-గెల్పుకాఁడు-జేత
గెలెము-గెడెము.
గెల్ల-వైపు, ప్రక్క, చక్కి, తట్టు.
గెల్లాడు-కదలు, చలించు
గెల్లి-ఉప్పుకుప్ప-ఉప్పిలము-లవణరాశి.
గెల్లు-ఘుర్ఘః = కదలిక, రొద గొల్లు.
గెల్లుప(వ)డు-చెలరేఁగు, అంకెవేయు.
గేగులు-తాటిమొలకలు-తేగలు, తీఁగలు.
గేడి-ప్రక్క, గోడు, నిటారు, ఉబ్బెత్తు.
గేడించు-గెంటు, నిరసించు, తఱుము.

గేడి(డె)కాళ్లవాఁడు-కొంగకాళ్లవాఁడు.
గేడియ(డె)ము-నీళ్లతోడు తాటిదోనె.
గేతు-మిడత, శలభము, ధివ్వారుప్పవులుగు.
గేదఁగి-కేతకీ = మొగలి(పూవు)-గొమలి.
గేది / గేదియ-దె } బఱ్ఱె, పొట్టిబఱ్ఱె, ఎనుము, పడ్డ.
గేదెకాళ్లు-కొంగకాళ్లు, కదురుకాళ్లు.
గేదెచెలప-మూఁడేండ్ల బఱ్ఱెమాడ. [ము.
గేదెమాడ-ఏఁదాదిలోపు గేదెదూడ-కయాము
గేదెపడ్డ-నాల్గేండ్ల బఱ్ఱెమాడ.
గేదెపెయ్య-రెండేండ్ల ఆఁడు బఱ్ఱెదూడ.
గేనము-జ్ఞానమ్ = తెల్వి-ప్రజ్ఞ.
గేబు-తాటిమొలక, తేగ.
గేర-దున్నిన రెండుచాళ్ల నడిమిచోటు.
గేరకాళ్లు - పొట్టేలు మున్నగు పస్నజీవాల ముంగాళ్లు
గేరా-గిరజాలు.
గే-రచ్చ-రాచబాట, వాడ, సొమ్ము.
గేలి-కేళీ = ఎగతాళి, ఎక్కలి, శ్రేణి.
గేలించు / గేలి(గొను)కొట్టు / గేలిచేయు } ఎగతాళిచేయు, వేళాకోళముచేయు, ఎకసక్కెమాడు, వెక్కిరించు.
గేలిడు-గేలిచేయు, ఎగతాళిచేయు.
గేస్తు(ఁడు) - గృహస్థః = సంసారి, సోమయాజి, మగఁడు-రూ. గ్రస్తు.
గేస్తురాలు-ఇల్లాలు, పెండ్లాము.
గైకట్టి-ఏతపుబొక్కెన తగులుచు గడ
గైగడ్డ-పెండలము-పిండాలువు.
గైత-బోయవాఁడు, వేఁటకాఁడు.
గైరంగము-ఉమ్మకాపు, రెండవకాపు.

గైరంగామీ-అనావృష్టి, వఱపు.
గైరమ్మ-పార్వతి-గౌరమ్మ, గయిరమ్మ.
గైసు-మా రూ. గయిసు.
గైరు-మిన్నయైనది
గొ-గో (అదిగొ, ఇదిగొ మొ॥) చూపుట యందు వచ్చును, గొఱ్ఱుయొక్క సంక్షిప్త రూపము.
గొంకిమ్రాను-ఒక దినుసు చెట్టు
గొంకుమన్నుతగరు-ఒకానొక శస్త్రము.
గొంగ-పగ(ది)వాఁడు-గొట్టు, చావు.
గొం(గో)గడి-కంబళః-గొంగళి (పురుగు)
గొంగడికాఁడు-ఒకజాతి పక్షి.
గొంగళి-కంబళః-కంబడి - గొంగడి.
గొంగళిచిక్కుడు-శూకరపాదిక +
గొంగళిపురుగు = కంబళి పురుగు
గొంగి-ఒకజాతి ఆకెరువు మొక్క.
గొంచికాఁడు-ఉమ్మడి సేద్యపు పెద్ద.
గొంచిసేద్యము = సమష్టి సేద్యము.
గొంజి-ఒక అడవి పండ్ల చెట్టు.
గొంజె-గొఱ్ఱాలు, గొడ్డుటావు, గొడ్డు.
గొంజఁగి-కుబ్జకః = పచ్చపూమొగలి -
గొంజెగొడుగు-పెద్దగొడుగు
గొంటరి-కటికి, కట్టిడి, కూళ-గొంటు, గొట్టు
గొంటి-చెడ్డది, దోసకారి
గొంటు-మోంటా = మొద్దువక్క, చెడ్డది. కుంఠః = నేర్పరి, అడిగొంటు, మోస కాఁడు, కలడి కలవాఁడు అను నర్థమిచ్చు ప్రత్యయము-గొట్టు-గొంటరి,
గొంటుకాఁడు-మోసకాఁడు, నేర్పరి.
గొంటుతనము-జాలిలేమి, మోసము, నేర్పు.
గొంటు(ట్టు)పోఁక-గొట్టువక్క.
గొంట్ర-కొండ్ర-పొలము, చాలు
గొండ-కంకిపొట్టు వీడని గింజలు. జొన్న మొదలగువాని బొంతు.
గొందము-గుందము-నిప్పులగుంట.
గొండి-స్వభావార్థమునవచ్చు ప్రత్యయము. మిక్కిలి ఏటవాలుచోటు. [పాఁ.
గొండిలి(ల్లి)-క్రీడా = ఆట(కత్తె)-గొల్లి
గొండీలు-మొక్కలు-గిడిగిళ్ళు, గొబ్బిగలు.
గొండెము-తలుపు చిలుకు-గొండ్లెము.
గొండ్లికాఁడు = ఆఁటకాఁడు-నర్తకుఁడు.
గొండ్లికొను-నాట్యముచేయు, ఆడు.
గొండ్లియాడు-నాట్యమాడు
గొండ్లెము-కుంపటి గంగాళము మున్నగు వాని చెవి, గుండ్రని కడియము, తలుపు చిలుకు. రూ. గొజ్జె(ళ్లె)ము.
గొంతరించు-పెంపెక్కు, చెలరేఁగు.
గొంతాటిపోఁపు-గొంతెండు.
గొంతి-కుంతి, అతివ, పాండుపత్ని-గోఁతి.
గొంతు తడుపుకొను-దప్పి తీర్చుకొను
గొంతు-(క)-కంఠః = కుత్తుక, కంఠధ్వని. కంఠములోపలిభాగము, కుక్కుటాసనము.
గొంతుకపోఁక-కంఠము నందలి ఎముక
గొంతుకూర్చుండు } మోకాలి చిప్పలు గొం
గొంతుకొను } తువఱకు వచ్చునట్లు కూర్చుండు
గొంతుకోయు-అపకారముచేయు.
గొంతు(కోలు)క్రోవి-కంఠనాళము.
గొంతుచించుకొను-గొంతువిచ్చునట్లఱచు.
గొంతుపట్టుకొను-అపాయ మేర్పడు.

గొంతు(పోఁక)ముడి - గొంతుక యందు పోఁకకాయవలె నుండెడు ఎముక.

గొంతుమాఱు-కంఠధ్వనిమాఱు,మల్లబంధ విశేషము-రఘ్నాత.

గొంతుమూఁగవోవు-స్వరము తగ్గు.

గొంతువిచ్చు-గొంతుచించుకొను.

గొంతెండు-గొంతాఱిపోవు.

గొంతెత్తు-కంఠధ్వని పెంచు-ఎలుఁగెత్తు.

గొంతెమ-గొంతెమ్మయను గ్రామదేవత.

గొంతెమ కోర్కెలు-తగని కోర్కెలు.

గొంతెమగొమ(గో)రు-లంజెసవరము +

గొంతెమ్మ-నిప్పచ్చరము, శూన్యము.

గొంతెమ్మలుపెట్టు-గొబ్బెమ్మలు పెట్టు.

గొంది-మూల,సంది,చోటు,వంటిల్లు,ఇఱుకు

గొందిపెట్టు-దాఁచు-మఱుఁగుపఱచు.

గొగ్గాళ్లు-వంకరగా మడచినకాళ్లు-గొగ్గికాళ్లు

గొగ్గి-ఎచ్చుతగ్గులు గల ముత్తెము. బొమిడికము-ఎచ్చుతగ్గులు. కొక్కి.

గొగ్గిట-గఱుకు(మొఱకు)తనము.

గొగ్గిపండ్లవాఁడు-కొక్కికోఱలవాఁడు.

గొగ్గు-వంకరటింకర, కొక్కి.

గొజ్జెఁగ | కుబ్జికా = పన్నీటిపూమొక్క,
గొజ్జఁగ | తెకులచేమంతి + - గొజ్జంగ.
గొజ్జఁగి | గొజ్జంగి, గోజఁగి, గోజంగి,

గొజ్జ(ె)ంగి-గొజ్జఁగ, గొజ్జఁగి. [బువు.

గొజ్జఁగినీరు - పన్నీరు-పూనీరు, హిమాం

గొజ్జఁగిపూవు-పన్నీరుపూవు. గొజ్జెఁగ

గొజ్జఁగిఁబ్రాలు-ఒక జాతి వడ్లు.

గొజ్జు-పులుసు పచ్చడి-రూ. గ్రొజ్జు.

గొజ్జుఁబ్రాలు-ఒక దినుసువడ్లు.

గొటగొట-పులిగోండ్రింపు మొ॥ మ్రోఁత.

గొటిక-గట్టిగొంటుగింజ. గొటుకు.

గొట్టపురోగము-ఒక జాతి వరితెగులు.

గొట్టము-క్రోవి,మూస-తారాజువ్వ,కొళాయి

గొట్టాలపురుగు - జొన్న మొదలగువాని దంటు తొలిచి పాడుచేయు పురుగు.

గొట్టి | ఒక ముండ్లపక్షి, ఒక జాతి
గొట్టికంప | ముండ్లచెట్టు, ఒక జాతి గడ్డి.

గొట్టికాఁడు-వేగరి-చారుఁడు-కొట్టికాఁడు.

గొటికాయ-గోలీగుండు-గోలీకాయ.

గొట్టు-కటుః = గొడవ, చెట్ట, గాలి, బెడిదము, క్రూరము, గాటుగలది, చెడ్డది. స్వార్థమునను తాచ్ఛీల్యమునను వచ్చు ప్రత్యయము-గొంటు, గొంగ, ఒక చెట్టు.

గొట్టుకాలము-కఱవుకాలము.

గొట్టుసేయు-వెల్లడించు, దూఱు, బాధించు

గొట్టె-ఘట్టః = పశువులకాలిగిట్ట,రేఁగు +

గొట్టెలు-ఒక దినుసు వడ్లు.

గొ(ట్టియ)ట్టె-ఘోంటా = రేఁగు, రే(ను)వు

గొడ-హింస, బాధ, మారితెగులు.

గొడఁగు - గొణఁగు - నసుకు, గులుగు, కూయు, పలుకు, కసరు. [గొణగ.

గొడగ-కూటకమ్ = ఏడికోలలేని నాఁగలి -

గొడగర(వాఁడు)-మాదిగజాతి-గోసంగి.

గొడగిరి-మాదిగ-గొడారి, గూబరి. గోచరి.

గొడగించు-మ్రోఁగు, గిపెట్టు.

గొడగొడలాడు-వదరు, వాగు, గొణఁగు.

గొడ(బ)వ - పోరు. కీడు, తప్పు, జో[illegible], కలఁత, అల్లరి, అడ్డంకి, వెత, పగప్పు -

గొడవగొట్టు | అల్లరిపెట్టు స్వభావము కల
గొడవపోగు | (వాఁడు)వి, కయ్యాలక్రచ్చ.

గొడవు-ఛత్రము = గొడు(గు)వు.
గొడవుకామె-గొడుగు పట్టిన ఆఁడుది.
గొడసాల-గోడపాల+- దేవగంధ + ,
గొడారి-మాదిగ-గొడగరి, గోదరి,కసాయి.
గొడిగ-గులికా = గులక(మవ్వ)రాయి.
గొడిగుజ్జు-గుడికా = ఎడ్లు కాడిలోపై పునకు జరుగకుండుటకై కాడికన్నములో దిగ వేసిన కట్టు-గొడికట్టె
గొడితె-మోకు చివర వేసిన ముడి-గొణితి.
గొడిదబ్బ-మోటలాగెడు ఎద్దుల మెడక్రింద వేయు కొయ్యబద్ద
గొడిబూమి-గులకరాళ్లు గల రేవడినేల.
గొడియ-పల్లకియొక్క అంగము, నేరస్థుని చేతికి తగిలించు బంధన సాధనము.
గొడివారు-కాఁడికి కట్టెడు తోలు త్రాడు.
గొడివె-ఇక్కట్టు, అడ్డు. గొడవ,
గొడిసె-చింతకాయ, గొరిసె, గొడ్లజబ్బు.
గొడుగు-ఎండచాటు-ఎల్లి, ఒక విధమైన క్రీడ-రూ. గొడువు.
గొడుగుక్రిందిరూపు-జేఁడు, ఛత్రపతి
గొడుగుగడ్డి-గ్రుడ్డికామంచి-గుహ్యము.
గొడుగుపా(గ)వలు-అడిగట్టులు,పాదుకలు.
గొడుగు రూపురిక్క-వి. జ్యేష్ఠ*
గొడుగుబల్ల-ద్వారముమీఁది బల్ల.
గొడుగులవారు-దేవునిపల్లకివెంట గొడుగు లను బట్టుకొని నడచువారు.
గొడుగులు-నీటిబుడగలు.
గొడుగుసుడి-ఎద్దుమూఁపు క్రింది సుడి.
గొడువు = గొడుగు, ఎండచాటు పుట్టువు.
గొడె-గొడియ, ఇనుపగొలుసు.

గొడ్డ-కుట్టః = బిఱుసు,కోపము, తొడబిళ్ళ, రాయి, [బాధించునది.
గొడ్డ(క)గము-కుట్టకమ్ = దుండగము-
గొడ్డతనము = బిఱుసు (మొండి) తనము
గొడ్డము-కట్టః = కీడు, చెట్ట
గొడ్డలి-కురారః = పరశువు-గొడలి
గొడ్డలికత్తి-రెండువైపుల పదునుగలకత్తి -మడ్డుకత్తి.
గొడ్డలిచిప్ప-చిన్నకంచెమొక్క.
గొడ్డలు-కట్టెవిఱుపు మాటలు.
గొడ్డవెట్టు-అడ్డగించు, నిలుపు.
గొడ్డాఁగాఁకర = వంధ్యాకర్కోటకి +.
గొడ్డావు-వంధ్యగోవు-గోవ
గొడ్డు-సంతతిలేమి,గొంజె,పశువు. గొడ్రాలి తనము,గాటు, మొద్దు, కాఁపులేమి, వమ్ము, ఉత్త, వట్టి.
గొడ్డుఁగాఁకర-గొడ్డాఁగాఁకర-కందశాలిని.
గొడ్డుఁబోతు-గొడ్డుకాఁడు, గొడ్రాలు,అప్ర యోజకుఁడు, అంబేద, జాలిలేనివాఁడు.
గొడ్డుకారము-ఉప్పు కలపని కారము.
గొడ్డుగేదె-ఈనికలేని బఱ్ఱె.
గొడ్డుటాఁగాఁకర-పుత్రధాత్రి భ్రామరి +
గొడ్డుటావు-సంతులేనిఆవు-గొంజ,
గొడ్డుతెవులు-పైరులకుఁబట్టు తెగులు,
గొడ్డువీఁగు-సంతానవతియగు, గొడ్డుతన ము తగ్గు. [అణిడిపడు.
గొడ్డు(పో)వోవు-గొడ్రాలగు, వమ్మగు,
గొడ్డెలుఁగు-ఎలుఁగుబంటి-కరిడి.
గొడ్డేఱు-గుత్తుకఁగొను, గొడ్డువోవు, వి. చిన్నయేఱు, ఒకదినుసుచెట్టు.

గొ(డ్డురా)(డాలు-గొంజ-వంధ్య.
గొణఁగు = గొడఁగు, అస్ఫుటోచ్చారణము
గొణగ = కూటకమ్ - గొడగ.
గొణగొణ-గొణఁగుడు చప్పుడు.
గొణగొణలాడు-గొడగొడలాడు.
గొణిగలు-(మొక్కుటలు, గొబ్బిళ్లు, గిడిగిళ్లు
గొణిసె(ద)-తల్పు(గంధి తగిలించుటకై
దారబందపు నిలువులందు బిగఁగొట్టిన మీల
గొణితి = చూ. గొడితె.
గొణుఁగు + గొణఁగు, గొడఁగు.
గొణుఁగుపడు-మాటాడుశక్తితగ్గు.
గొణె(ణ్ణె)ము-గొం(డె)డ్లెము, గొల్లెము,
గొతువు-ఒకజాతి నీలమణి.
గొ(త)త్త-గో(త్రమ్ = వంశము,
గొత్తడి-సాధ్వి, పతి(వత-(కొత్తడి.
గొత్తు-కుట్టః = కట్టుగొయ్య, గూటము,
గుచ్ఛః = గుది, కుచ్చు, పాసిపోయిన వెన్న
కంపు, (క్రమము, నిశ్చయము, గుర్తు,
గొత్తుసేయు-(క్రమముగా జరుపు.
గొద-క్షుధా = ఆఁకలి, కోపము, తొందర.
గొదగొద-అసూయ, మచ్చరము, పగ.
గొదకొను-కోపించు, ఆఁకలిగొను, ఉబ
లాటపడు, పెంపొందు, తాల్చు, చెలరేఁగు,
తొ(టువడు.
గొదిళ్ళు-(మొక్కుడు-గుంజిళ్ళు, గిడిగిళ్ళు
గొనకొను-పూను, కలుగు, పెంపొందు,
ఒప్పుకొను, నెలకొను.
గొనకొలుపు-ల్పు-(పేరించు-పురికొల్పు.
గొన(ను)వ-అఱిగిన నాఁగేలు, పొట్టి, గుజ్జు.
గొనవు-విలాసము, (ప్రకాశము, గునుపు.

గొనబ-చూ. గొనప.
గొనబగు-ఇంపగు, చక్కనగు.
గొనబారు-సొగసగు, సొంపగు.
గొనబు - చక్కని, తియ్యని, ఇంపైన;
విలాసము-గొవము, గోద, గొనపు, గునుపు
గొనబువాఁడు-విలాసకాఁడు, సొగసరి.
గొనబుపాట-మధుర విలాసగీతము.
గొనమ-గొనను. [అఱిగిన మెట్టనాఁగలి.
గొనము-గుణః = సౌశీల్యము, లక్షణము,
గొనయము-గుణః = వింటి(నారి)కొప్పు.
గొనిసె-పొట్టివాఁడు-గొనప, గుజ్జు.
గొనుఁగు-గొలుగు +; గొణుఁగు.
గొనె(ణె)బిళ్ల-హాకీవంటి (క్రీడ.
గొనెము - అఱిగిన మెట్టనాఁగలి-గొనను
గొవ(ప)బ. గొనమ, గొనము.
గొప్ప-ఘనత, కీరితి, లావు, పెద్ద, వెడఁద
యైన, విలువగల. [మతిమతి.
గొప్పగా - ఎత్తుగా, బిగ్గఱగా, పెద్దగా,
గొప్పగోడులు-కొద్దిగొప్పలు.
గొప్పచేయు-పెద్దచేయు, హెచ్చించు.
గొప్పడుగు మెకము-ఏనుఁగు. [వేలుపు.
గొప్పబొజ్జగలాఁడు - గణపతి-పెద్దకడుపు
గొప్పబొ(య)జ్జ మెకము-ఏనుఁగు.
గొప్పమెయి(ప్రోడ-ఏనుఁగు, గణపతి.
గొప్పయుసులు-దీర్ఘాయువు,
గొప్పలు చెప్పు-డాబులు కొట్టు.
గొప్ప వేల్పు-పరమేశ్వరుఁడు.
గొప్పి-గొప్పు, మెట్ట, మట్టిదిబ్బ.
గొప్పించు-(త్రవ్వించు. [చూరుపట్టె.
గొప్పు - మెట్ట - మట్టిదిబ్బ - గోపానసి =

గొప్పులు-త్రవ్వటలు, ఎత్తుచోట్లు.
గొబ-గుహ,బిలము,కోణమ్, గొంది, చీఁకటి
గొబ్బ-కల్లులొట్టి.
గొబడి-ఒక జాతి పిట్ట.
గొబ్బండు-గొప్ప పండు
గొబ్బన-వడిగా-గొబ్బున, గుబాలున
గొబ్బరము-గోవరమ్-ఎరువు-పెంట, పేఁడ
గొబ్బరి-టెంకాయ-కొబ్బరికాయ.
గొబ్బి-స్త్రీల ధనుర్మాసపు వేడుక,గొలిమిడి.
గొబ్బికాయలు-ఒక దినుసు వడ్లు
గొబ్బిగింజలు-కోకి(లాక్ష)లేష్ట.
గొబ్బిళ్లు-ఒక బాలికాక్రీడ, ఒకానొక పాట, నమస్కారము-పింపిళ్లు.
గొబ్బుగొబ్బున, గొబ్బున } వేవేగ, దిగ్గున, గొబ్బన, గ్రక్కున.
గొబ్బులాడు-గంతులుపెట్టు.
గొబ్బెమ్మ-గొబ్బి యను దేవత.
గొమలి-మొగలిపూవు-కేతకి + గేదఁగి +
గొముకు-గొప్పలుచెప్పు.
గొమ్మనేల-ఏటివరదతాఁకెడు నేల.
గొయి(య్యి)-గుంట-గుంత,కుంట-గోయి.
గొ(కొ)య్యాపండు - తెల్ల జామిపండు.
గొర-ఘుర్ఘురః పందికూఁత.
గొరఁకి-గోరువంక-గోరంకి, గొరవక.
గొరక - ఖురాకః = ఇనుపబాణము, కారె నక్కు, చిన్నబల్లెము, వేఁపలుపట్టు పని ముట్టు; గలుకు, చింపిరి.
గొరకకట్టె-అలుగులకట్టు, చేతిముఁపె
గొరకచేఁప-ఒక దినుసు చేఁప.
గొరగ - మైలారుదేవతను గొల్చు (నది) వాఁడు, బిచ్చగాఁడు, శివభక్తుఁడు-గొరవ.

గొరగొర-ఘుర్ఘురః = పందికూఁత, పక్షులు బారులుతీర్చి వచ్చుట, వేగము.
గొరకే-కాలి(తోప)దారు-ఏకపది.
గొరగపల్లవము-శైవభిక్షుకుని పరివేసు.
గొరపెట్టు-మీంకరించు.
గొరమ-మిట్ట, దిబ్బ, గుట్ట.
గొరవ-దేవాలయములో పనిపాటలుచేసెడు శూద్రపరిచారకుఁడు, గొరగ.
గొరవ(ం)క-గోరఁకుః = గోరువంక- గోర్వంక,గోరింక, గోరిక, గోరక,గోరెంక.
గొరవంకతెగడణి-మన్మధుఁడు
గొరవంకరాజనాలు-ఒక తెగ వడ్లు
గొరపయ్య-ఒకశైవభక్తుఁడు,యాచకుఁడు.
గొరసకత్తి-రెండువైపుల పదునుగల కత్తి-మడ్డుకత్తి-కొడవలికత్తి.
గొరి(జియ)జె-, గొరి(జే)సె- } ఖురః = పశువుల కాలిగిట్ట-గొరిజియ-గొరిజె
గొరిసెగాలి-గొడ్ల కాలిగిట్టలకు పురుగులు పట్టు జబ్బు [గోరింక
గొ(ర)రువంక - గొరవక, గోరువంక,
గొర్తికాయ్యలు - ఆర్ద్రా*-గోరుకొయ్యలు, గొర్తికొయ్యల వలె వరుసగా నుండు మూఁడు చుక్కల గుంపు.
గొర్తినేల-మా. గొట్టు. [చునది.
గొర్తిగొగయు-అడ్డకువేసి కాఁడికిఁ దగిలిం
గొర్తిపట్టెలు - గొర్తియడ్డకువేసి బిగిలించెడు పట్టెలు.
గొర్తిపదను - గొఱ్ఱుతో విత్తుటకు వీలుగా నేల తడియుట-గోరుపదను [సము.
గొర్తిమొలలు - గొర్తికట్టకు వేసెడి నాగ

గొ_ర్తియడ్డ-గొ_ర్తికి బండ్లుతగిలించెడియడ్డ
గొఱక-కారుమన్న(యొక్క అఱపు)
గొఱకకట్టె-అలుగుగల చేతికట్టె
గొఱకవేయు-కారుదున్నవలె ఱఱచు
గొఱకు-ఝిల్లకః = తుంటరి కొంచెకాఁడు.
గొఱగయ్య-ఒక తెగ శివభక్తుఁడు.
గొఱగొఱ-గొణగొణ.
గొఱపము-కొఱనము, కోపముచె మిన్నెన.
గొఱబోతు-గురుపోతు, గవయము.
గొఱగించు - గొఱుగునట్లుచేయు, ఖచ్చ
 చేయించు, కార్యము చెఱచు.
గొఱి-గుడారము, గొల్లెన, డేరా.
